
# ఈ తరంలో
# క్రీస్తు సాక్షి సమూహం



# ఈ తరంలో
# క్రీస్తు సాక్షి సమూహం

శ్రీమతి గ్రేస్ విజయ టి యస్

ప్రచురణ
స్పందన ఆధ్యాత్మిక ప్రచురణలు
పోస్టుబాక్స్ 415,
విజయవాడ-520002

# అంకితము

**"నీవు ఆయనతో నడిస్తే ఆయనవైపు చూస్తుంటే ఆయన సహాయం చేస్తాడని నమ్మితే ఆయనెపుడూ నీకు రిక్తహస్తం చూపడు."**

**జార్జి ముల్లరు.**

నా ప్రియ యేసురాజు పాదపద్మాలకు నమస్కరిస్తూ, ఆయన ఘనమైన నామాన్ని ఆయన కార్చిన విలువైన రక్తధారల ప్రభావంతో అనేకులను రక్షించి, సాక్షులుగా తీర్చిదిద్దిన, రక్షకుని ఆరాధిస్తున్నాను. నా యీ పుస్తకాన్ని ప్రప్రథమంగా క్రీస్తుకే అంకితం చేస్తున్నాను. ఈపుస్తకంలో యిమిడిన సాక్షులందరకు, గత ఎనిమిది పుస్తకాల ప్రచురణలో ఆర్ధిక సహాయాన్నందించిన నా కుటుంబ సభ్యులు, పుస్తకాలన్నీ చదివి అభినందనలతో చిరుకానుకలతో ప్రోత్సాహాన్నిచ్చిన అమెరికా వాస్తవ్యులు, ప్రియమైన అక్కయ్య శ్రీమతి డాక్టరు కొప్పుల సుశీల గారు, డాక్టరు లీల గారు, శ్రీమతి రూపా అలిమ. మైఖేల్ గారు, శ్రీహతి శ్రీలు, శ్రీమతి ప్రేమగార్ల ప్రేమ విలువైనది. ఎంతగానో ప్రోత్సాహాన్నిచ్చిన ఈ–మెయిల్ స్నేహితులు, స్వకీయులు, చదువరులందరికీ, సవినయముగా నా చిరుకానుకగా యీ పుస్తకాన్ని అంకితమిస్తున్నాను.

ప్రభువు సదా తోడుగా ఉండుగాక.

# ముందుమాట

మనం, మనకోసం సృష్టించబడలేదు. దేవుని కోసం సృష్టించ బడ్డాము. క్రీస్తు జీవితాన్ని తన అనుచరులు ప్రతిబింబింప జేయాలని ప్రభువు ఆకాంక్ష.

ఈ తరంలో క్రీస్తు సాక్షి సమూహంలో సభ్యులంతా ప్రభువు ప్రతిపాదించిన అర్హతలకు తలొగ్గి, నిందలు, హింసలు ఎదుర్కొన్నారు. శ్రమల ద్వారా గడించిన అనుభవాలన్నీ శ్రమలో నున్న ఇతరులను ఆదరించుటకు అవకాశంగా లభిస్తాయి. ప్రతివ్యక్తి మోకాలు వంగాలి. రక్షణ ఆవశ్యకతను, బాప్తీస్మ అనుభవాలకు నడిపించిన క్రీస్తును ప్రేమించిన భక్తుల ప్రేమ, వారి సమయోచితంగా పల్కిన ఒక్కమాట ద్వారా సాక్ష్యం, చేసిన ప్రార్థన, ఎన్నో అన్యుల కుటుంబాలను క్రీస్తు ప్రేమతో ప్రభావితం చేసిన జీవిత నిజగాథలే యీ పుస్తకం. అనేకమంది జీవితాలలో ప్రభువు జరిగించిన రక్షణ కార్యం, శరీర స్వస్థలున్న, "అద్భుత రక్షణ, స్వస్థత సాక్షాలు" అను పుస్తకం ఎందరో ఆదరాభిమానాలందుకుంది. అదే హృదయస్పందన కల్గించేదిగా ఈ పుస్తకాన్ని దేవుడు దీవించాలని నా దీనప్రార్థన.

నా స్వీయానుభవాలు, సాక్ష్యాలు సేకరణలో నాకు గతంలో ఐదు స్పందనా ప్రచురణల ద్వారా నన్ను అనేక ప్రాంతాల వారికి పరిచయం చేసిన గౌరవనీయ స్పందన మాసపత్రిక ప్రధాన సంపాదకులు ఆచార్య ఆరార్కేగారు, సంపాదకులు డాక్టరు దండల దేవసహాయం గారు, వారి ముద్రణ సభ్యులు దండల సోదరులు ఎఫ్రాయిము గారు, డేవిడ్ గార్లు వీరికి ప్రత్యేక హృదయ పూర్వక కృతజ్ఞతలు. నాకింత ప్రోత్సాహాన్నిచ్చిన అమెరికాలో, స్వదేశంలో ఎందరో బంధువులు స్నేహితులు చూపుచున్న ప్రేమకు నిండు వందనాలు. వృద్ధాప్యంలో రచనలు కొనసాగించుటకు కృపనందిస్తున్న క్రీస్తుకు కృతజ్ఞత చెల్లిస్తున్నాను. ప్రభువు నామములో అందరికీ వందనములు.

ప్రభువు సేవలో

మీ సోదరి

**గ్రేస్ విజయ టి.యస్.**

# పరిచయము

క్రీస్తు పరిశుద్ధ నామములో మీ అందరకు శుభములు. వస్తు ఆయుధాల కంటె మిన్నయిన ఆయుధాన్ని ప్రభువు మనకనుగ్రహించారు. అదే ప్రార్థన. అదే యితరుల నుండి మనలను వేరు చేస్తుంది. సౌలు వంటి వారిని పౌలులుగా మార్చేది, అసమర్థులను సమర్థులుగా, అనారోగ్యము లోనివారిని సజీవసాక్షులుగా అసాధ్యాలన్నీ సుసాధ్యాలు చేసేది దేవుని ఉనికియే.

యీ సాక్షుల జీవితాల్లో వివిధ శ్రమలు శోధనలు దేవుని ఉద్దేశాలు, నిష్కారణమై గాయాలు చేస్తూ, దేవుని అధీనంలో ఉన్నాయి. అవి కొన్ని దేవుని నుండి కల్గాయి. అవి దేవునిపై మనకున్న ప్రేమను బయలుర్చుచు స్తుతిని నేర్పిస్తాయి. కొన్ని సార్లీ శ్రమలు నమ్మకస్తులు కూడా యోబు స్నేహితుల వలె అపార్థం చేసుకొనేవిగా ఉంటాయి. దేవుని ఔదార్యాన్ని గొప్పతనాన్ని సూచించేవిగా మనల్ని మలుస్తాయి. అవి స్వయంగా దేవునితో మాట్లాడిస్తాయి సహనం కల్గిస్తాయి. చివరికీ సిలువను చూపిస్తాయి. హల్లెలూయా.

గత సంవత్సరం నేను నా భర్త, కుమార్తె కుటుంబంతో పిట్స్‌బర్గ్ విడిచి, న్యూజెర్సీ చేరాము. తెలుగువారి పరిచయం మరింత సేవకు ప్రోత్సాహాన్నిచ్చిన ఫలితంగా ప్రముఖ రచయిత్రి గారైన

1. శ్రీమతి భవానీరాయ గారి భర్త శ్రీ ప్రభాకర్ గారి అద్భుత సాక్ష్యాన్ని స్వయంగా విన్నాను. వారి సాక్ష్యం "ఎందుకో నన్నింతగా నీవు ప్రేమించావో దేవా!" పాటలో భావాన్ని నిండుగా నింపిన అద్భుత స్వస్థత క్రీస్తును ఘనపరుస్తుంది.
2. యవ్వనుడైన జూనియా మోజెస్ గారి కుటుంబము బేతనీ గృహమే. అనేక భక్తులకు ఆలంబనగా నుండేవారు. వీరికి ఆకస్మికంగా ఆవరించిన గొప్ప శ్రమ గుండె ఆపరేషన్, స్థానిక తెలుగు వారిని కలవరపర్చి, ప్రార్థనను పెంచింది. నేను కూడా ఏకీభవించి ప్రార్థించిన అనుభవంతో, రావే చర్చి, యుయిసిఫ్ చర్చి ప్రతిసభ్యుని భారమైన కన్నీటి ప్రార్థన, వారి కుటుంబీకుల అచంచల భక్తి, బ్రతికించిన వైనం వీరి సాక్ష్యం మీకందిస్తున్నందుకు ఆనందిస్తున్నాను.

3, 4 కీ.శే. శ్రీ ఆల్ఫ్రెడ్ భాస్కరు గారిని అభినందించగల నాకు ప్రియమైనవిగా ముద్రిస్తున్నాను.

5. ఇ–మెయిల్ ద్వారా నాకు క్రీస్తు పనిచ్చారని తెలియజేయుటకు విభిన్న క్రీస్తు సందేశాలను అందుకొని 50 మంది సభ్యులకు పైగా దాదాపు ప్రతిదినం నూతన సందేశాలను పంచు భాగ్యమిచ్చిన క్రీస్తుకు కృతజ్ఞతలు చెల్లిస్తూ (యునైటెడ్ ఎవాంజిలికల్ క్రిస్టియన్ ఫెలోషిప్) www.uecf.net వారు నిర్వహించే వెబ్‌సైట్‌లో (నగ్మా) సినిమా వారి సాక్షం, అనేక భక్తుల (న్యూజెర్సీ, అమెరికా) సందేశాలు, పాటలు, నన్ను ప్రభావితం చేసాయి. చీఫ్ మినిస్టరు గారి తల్లి జయమ్మ గారి సాక్ష్యం, వీరిలోతాయప్పన్ గారి గొప్ప పెద్ద సాక్ష్యం 120 పేజీలలో వివరణ నా జీవిత గురిని మార్చింది. నేను క్రైస్తవురాలినే గానీ, హిందువుగా క్రీస్తును వెంబడిస్తూ, క్రీస్తు ఔన్నత్యాన్ని, క్రైస్తవుల ప్రేమను సవివరంగా తెల్పిన నేర్పు తాయప్పన్ గారి ప్రతిభగా గుర్తిస్తూ, వారి వివరణలో అనేకుల సాక్ష్యాలనిమిడ్చాను. తెరచి నిగెను ఎస్తేరు గుల్షన్ సాక్ష్యాన్ని క్లుప్తంగా, పరవస్తుగారి సాక్ష్యం, రాంబాబు సాక్ష్యం, వారి స్వీయసాక్ష్యం ప్రతి వ్యక్తి తప్పక చదివి తీరాలి. మూడు అంశాలుగా ముద్రిస్తున్నాము.

5 1) తాయప్పన్ గారి సాక్ష్యము

6 2) ముస్లిము మతం నుండి రక్షణ నందుకున్న ఫాతిమా, నేడు ఎస్తేరు గుల్షన్‌గా గొప్ప సాక్షిగా నున్నారు.

7 3) రాంబాబు క్రైస్తవులకు క్రీస్తు ప్రేమ ఎట్టిదో ఎగతాళిగా ఆరంభించి, తానే గురువును మించిన శిష్యుడగుట అభినందనీయం.

గత సంవత్సరం ప్రతి ఏడాదీ మా ఉద్యోగరీత్యా లైఫ్ సర్టిఫికెట్టు పై సంతకాల కొరకు నేను, నా భర్త విజయవాడ వేంచేసిన కాలంలో అతిప్రేమతో మా సాక్ష్య జీవితాన్ని గుర్తించి, మమ్ములను క్రొత్త విశ్వాసులకు పరిచయం చేసిన శ్రీ డి. సుందరరావు, లెక్చరరుగారు, యిటీవల ప్రియమైన భార్యను కోల్పోయారు. దుఃఖంలో శ్రమలో దేవుని సన్నిధి వెదకి విరామ సమయం క్రీస్తు సేవకంకితం చేయగా, ఒక మారుమూల ప్రాంతంలో కుష్టువ్యాధి నుండి స్వస్థత పొంది, క్రీస్తు స్వరంకు లోబడిన ప్రసాద్ గారికి వారి చిన్న సేవామందిరానికి మేము వెళ్ళి ప్రసంగించాము. మా వాక్యాన్ని స్వీకరించి మాకై ప్రార్థించారు. అద్భుతమైన రీతిగా వియ్యంకులుగా మారారు. నాలుగు

విలువైన సాక్ష్యాలు నాకు లభించినందుకు దేవుని ఘనపరుస్తున్నాను. వీరి బిడ్డల వివాహం గాస్పెలు హాలు ప్రీచరు జస్వంతరావుగారు బిందెల యేసుపాదంగారి నిర్వహణలో జరిగింది.

8. 1) శ్రీ ప్రసాద్ గారి సాక్షము

9. 2) శ్రీ సుందరరావు గారి సాక్షము.

10. 3) 4) నవదంపతులైన రవీంద్ర జ్యోతిగార్ల సాక్షాలు నవయువతీ యువకులకు దైవచిత్తాన్వేషణకు సూటిగా సందేశాన్నిచ్చి నడిపించగలవని నొక్కి వక్కాణిస్తున్నాను. వీరి అచంచల భక్తి, నన్ను ఎంతగానో వీరిని ప్రశంసించు అనుగ్రహాన్నిచ్చింది. శోధనలో, విద్యాభ్యాసంలో వివాహ నిర్ణాయాల్లో వీరికి దేవుడు నేర్పిన పాఠాలు అనేకులకు ఆదర్శాలు.

11. అమెరికాలో ఇ–మెయిల్ ద్వారా అందిన సాక్ష్యాలలో ప్రేమ విజయ్‌తల్లి భారతి గారి సాక్ష్యం గతంలో స్పందనలో ప్రచురించారు.

12. కొప్పుల స్వప్నారెడ్డి సాక్ష్యాన్ని డాక్టరు లీలా అందించారు. నేను చూడలేకపోయినా ఫోను ద్వారా వీరి భక్తిగల సాక్షాన్నందుకున్నాను.

13. అమెరికాలో ప్రతి యేడాది నిర్వహించిన కుటుంబ ఉజ్జీవ సభలు డా॥ చిగురుపాటి డేవిడ్ అన్నయ్యగారి నిర్వహణ సందర్భంగా ఎందరో విశ్వాసులతో పరిచయభాగ్యం కల్గింది. అనుకోనిరీతిగా డాక్టరు టి.డి. ప్రసన్నకుమార్ గారు, పీటరు గేరాగారు పరిచయం అపురూపం. అక్కడే మాధవి కొల్లు అనే అమ్మాయి హిందూమతంలో నుండి ఒంటరిగా క్రీస్తును వెంబడించారు. సాక్షం చాల ముచ్చట గొల్పుతుంది. ఆమెను కడప పరిచర్యలో ప్రసన్నకుమార్ గారు బలపర్చారు.

14. త్రాగి, డ్రయివ్ చేయరాదు అనే అంశంలో యిద్దరి అనుభవాలను వ్రాయుటకు ఇ–మెయిల్ సందేశాలు ఆధారము.

15. న్యూజెర్సీ అమెరికాలో మీటింగుల సందర్భంలో ప్రతి యేడాది, ముక్తి మిషన్ వారు వారి సేవను ప్రదర్శిస్తూ నెలవారి పత్రికలో వారి సంస్థలో అనాథల సాక్షాలు ఇంగ్లీషులో ప్రచురించగా, గతంలో వ్రాసినట్లే 9 మంది సాక్షాలు పొందుపర్చాను.

16. గంగిరెద్దు ద్వారా పోషణ జరుపుకుంటూ, క్రీస్తు స్వరం వినుటను రక్షన,

క్రీస్తు పిలుపు గూర్చి ఒక పుస్తకంలో సేకరించాను. వీరికి నా కృతజ్ఞతలు.

17. సినిమాలో పాటలు పాడు స్వర్ణలత గారు గొప్ప హెబ్రోను విశ్వాసి. భానుచందర్ కూడా విశ్వాసి. వారి పరిచర్యలో అరుణ్‌రాజ్ సాక్షాన్ని పుస్తకంలో చదివి సేకరించాను. వీరికి అభినందనలు.

18. న్యూజెర్సీలో యు.యి.సిఫ్ ఫెలోషిప్‌లో ఒక సాయంత్ర సమయంలో నాగజ్యోతి క్రీస్తును వెంబడించగా హెప్సీగా పేరు మారింది. సాక్షం నన్ను చాల ఆకర్షించింది. ఫిలిప్పు గారి సాహచర్యంలో రాజస్థాన్‌లో 5 సంఘాలు నిర్వహించగా, అమెరికా ప్రవేశించి అనేక సంఘాలలో సేవలో సాగిపోవు వీరి సాక్షం ఎంతో బాగుంది.

19. మన్నెం తులసమ్మ గారు ఉయ్యూరు వద్ద కాటూరు నివాసి. ఆమె నాతల్లి గంటా సంతోషమ్మ గార్కి, అన్నయ్య గంటా సుధాకర్ గారి కుటుంబానికి సన్నిహితులు. నేను కూడా వారి గ్రామం కాటూరులో వీరిని దర్శించాను. వారి హృదయంలో వెలువడిన ఆత్మీయగీతాలు స్వయంగా విన్నాను. వీరితరంలో 90 మంది విశ్వాసుల గుంపు నేడు దేవుని వెంబడించుటకు పునాది. ఏదనగా ఉయ్యూరు బేతేలు ఆస్పత్రిలో కాన్పు గదిలో నర్సు "క్రీస్తును నమ్ముకోమ్మా" యీ గొప్ప సాక్షమే. ప్రతి క్రైస్తవ వ్యక్తి సాక్ష్యమిస్తే ఈలోకం క్రైస్తవులతో నిండిపోతుంది.

20. నా స్నేహితులైన శ్రీమతి భవానీగారు ప్రేమతో అందించిన ఎ.జి. చర్చి వారి ఆధ్వర్యాన ప్రచురించిన బైమంత్లీ మ్యాగజైన్లలోని సజీవ సాక్షాలు నన్ను ఆకర్షించాయి.

21. ఆ నలుగురు

22. Walking Bible

23. ర్యాండీ స్వస్థత సాక్ష్యము.

24. ఆటల పోటీలో విజేత లారీ గారి సాక్షము.

25. వృద్ధాప్యం పెన్నిధి.

26. గత 14 సంవత్సరాల నా విశ్వాస అనుభవంతో నన్ను నాటినుండి నేటివరకు ప్రేమతో సహకారమిచ్చిన కృపానిధి సంఘం సాక్షులు, సంఘకాపరి రెవ.జేకబ్ జాన్ గారు, వారి సతీమణి గార్కి నా కృతజ్ఞతలు. 35 సంవత్సరాలు పరిచయం

కల్గి పునాదిగా, క్రీస్తు స్వరానికి లోబడిన 6 మంది సాక్షులతో నేను కలిసి ఆరంభమయి వందల సాక్షులుగా హిందూమతం నుండి క్రీస్తు అనుచరులై సాక్ష సమూహంలో ఒకరైన వై. రమణగారి సాక్షం ప్రచురిస్తున్నాను.

27. క్రీస్తు ప్రేరణచే ప్రతి యేడాది అమెరికా తెలుగువారి ఉజ్జీవ సభలలో థీమ్‌సాంగ్ ద్వారా దేవుని మహిమపర్చు అక్కయ్య డాక్టరు కొప్పుల సుశీలగారి రచనలు.

28. ఆత్మ ఫలాలేవనగా దీర్ఘశాంతం ఎంతో అరుదైన ఫలం. గొప్ప యింట్లో ఏకైక కుమార్తెగా అల్లారుముద్దుగా పెరిగిన శ్రీ రంగారావు గారి (వస్త్రలత, విజయవాడ) కుమార్తె శాంతి, వివాహ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులన్నీ ఓర్పుతో ఓర్చుకొని 7 సుదీర్ఘ సంవత్సరాల భర్త ఎడబాపును నిరీక్షణలో కనిపెట్టిన గొప్ప ప్రార్థనా వీరవనిత. విచ్ఛిన్న కుటుంబాలు సంఘప్రార్థన ఆవశ్యకత స్పష్టంగా కలిపే సాక్ష్యం.

29. ఎంత పాపినైనా యేసు చేర్చుకొనును. అంతా చాటించాలని సాక్షిగా మారిన శాంతి భర్తగారైన సుబ్బారావుగారి స్వీయానుభవాలు అపురూపమైన సాక్ష్యాధారాలు. విజ్ఞాపనా ప్రార్థనాశక్తి విలువ తెల్పు విధం ప్రశంసనీయం. ఓ స్త్రీ, నీ భర్తను రక్షించుకుందేవేమో అనేమాట అక్షర సత్యము.

30. విషమ పరిస్థితుల ఎడారిలో క్రీస్తుప్రేమ అనే ఒయాసిస్సు ఉంటుంది. కుమార్ గుండెలోతుల్లో అమ్మ లేనిలోటుతో క్రీస్తు ఆదరణ చూపువైనం హృదయం ద్రవింపచేస్తుంది.

31. అల్లిక ద్వారా ఆదరణ శ్రీమతి ఆనీగారి సాక్ష్యము సందేశాన్నిస్తుంది.

32. తండ్రి జీవితాన్ని చదివిన తనయుడు. టాము తండ్రి విశ్వాసాన్ని అనుకరించుట అనేక యువకులకు ఆదర్శం.

33. బెరెండీనా గారు వృద్ధాప్యంలో కమ్మని కల వివరణ. వృద్ధులకు ప్రత్యేక సందేశం.

34. జైలు సంకెళ్ళు సడలించే తాళం దేవుని కృప. జిమ్ అనుభవాలు – అనుకరణ యోగ్యాలు.

35. కాల్పులలో నుండి అద్భుతంగా బయటపడిన సాక్ష్యం, ఆపదలలో క్రీస్తు రక్షకుడని తెల్పుతుంది.

36. దుఃఖితులకు చిరునవ్వుగా గులాబీలందించే దంపతులు విల్సన్ జోయాన్ ఔదార్యం గొప్పది.

37. దేవుని ప్రేమ ప్రభావానికి స్పందించిన బాలిక దాతృత్వం గుర్తించ తగినది.

38. అవసరాల్లో ఆదుకున్న క్రీస్తు నా ఆరాధ్య దైవం - By శ్రీనివాస్


39. పరిశుద్ధముగా జీవించాలని పాపినై నన్ను యేసు రక్షించారు.

- By వేమగిరి రాజకుమార్, రాజమండ్రి.

40. ప్రవీణ్ సాక్ష్యం. నిన్నటి నీడల్లో నివసించే బదులు నేటి వెలుగులో రేపటి నీరక్షణతో క్రీస్తునామాన్ని రక్తాన్ని, వాక్యాన్ని ప్రయోగిస్తూ విజేతలుగా క్రీస్తు విశ్వాసులుగా క్రీస్తు సాక్షులుగా నిలుద్దాం. ఆమెన్.

41. అమెరికాలో మేము పరిచయంగా ఉండి, కొన్ని నెలల పరిచయంతో మా హృదయాలను రంజింప చేశారు, సుదీర్ఘవ్యాధిలో నిరంతర బాధలో, జీవితాన్ని ప్రేమించి ఆశాభావంతో ఆనందంతో నిల్చిన సన్నిహితులు కీ॥శే॥ సోదరి కళ్యాణపు దయామణిగారు,

# ఎందుకోనన్నింతగా నీవు ప్రేమించితివో దేవా!



*By* : సామ్యూల్ ప్రభాకర్‌రాయ,
న్యూజెర్సీ, అమెరికా.

నేను నా సాక్షాన్ని ప్రారంభించాలని తలంపు రాగానే పైపాట నా మనసులో మెదిలింది. "నా శ్రమలు వహించి నా ఆశ్రయమై నీవు నావ్యధలు భరించి నన్నాదుకొన్నావు". ఈ వచనాలు నా పట్ల సత్యమైనవిగా నాకంటి ముందు నిలిచాయి. యోబు 9:10 వచనము "ఎవడును తెలిసికొనలేని మహత్తరమయిన కార్యములను, లెక్కలేనన్ని అద్భుత క్రియలను ఆయన చేయుచున్నాడు" అని చెప్తుతుంది. ఇదినాపట్ట అక్షరాల నెరవేరిన సత్యము.

ఆగష్టు 2004 సం॥లో మేము అనగా నేను నాభార్య న్యూజెర్సీ (అమెరికాలో) ఉన్నప్పుడు జరిగిన సంఘటన యిది. మేము మాకుమార్తె కుటుంబముతో నివసించే వాళ్ళము. ఆ సమయంలో మా కుమార్తె, అల్లుడు బిడ్డలతో ఇండియాకు వెళ్ళారు. శనివారము, ఆదివారము కొంతనలతగా నిస్సత్తువుగా అనపించింది. రెండు రక్తవిరోచనాలు వలన నేను అంత బలహీనమయ్యాననుకొన్నాను. ఆదివారము లేని ఒపిక తెచ్చుకొని గుడికి వెళ్లి వచ్చాను. ఇంక మధ్యాహ్నమయ్యే సరికి లేవలేని పరిస్థితి అయ్యింది. వెంటనే ప్రక్కరాష్ట్రమైన పెనిసిల్వేనియాలో ఉన్న మా కుమారునికి నా భార్య నాస్థితినంతా వివరించి ఫోను చేసింది. మా కుమారుడు నా స్థితిని గ్రహించి, వెంటనే నన్ను ఎమర్జెన్సీకి వెళ్లమని, నేను బయలుదేరి వస్తానని చెప్పాడు. ఆదివారము సాయంత్రము నేను సమీపంలో ఉన్న రాబర్ట్‌ఉడ్‌జాన్‌సన్ హాస్పిటల్‌కు వెళ్ళడము,

ఎమర్జెన్సీలో నా స్థితిని చూచి వారు వెంటనే వివిధమైన పరీక్షలు జరిపారు. ఆవిధంగా మూడు దినాలు వివిధ రకములైన పరీక్షలు జరిపిన తరువాత వారు నిర్ధారించినది అన్నవాహికకు సంబంధించిన క్యాన్సరని, జీర్ణాశయానికి ప్రారంభములో, అది ఉందని మూడవ దశలో ఉన్నట్లు తేల్చారు. క్యాన్సరు అనేమాట వినగానే నాతో కలసి కుటుంబమంతా చెప్పడానికి వీలులేని ఆంధోళనలో మునిగిపోయాము, తల్లడిల్లిపోయాము. ఈ విధంగా యీ భయంకరమైన వ్యాధి యీ పరిస్థితులలో బయపడింది. ఈ వార్త విన్నవెంటనే మాకుమార్తె కుటుంబము వారనుకొన్న సమయానికి ముందే రావాలనుకొనిననూ రాలేక సెప్టెంబరు నెల మొదటివారంలో న్యూజెర్సీ చేరారు. సెప్టెంబరు, అక్టోబరు నెలలలో చికిత్స ప్రారంభిస్తామని చెప్పారు డాక్టర్లు. చికిత్స ప్రారంభానికి ముందు మాకుమార్తె, అల్లుడు యింట్లో ప్రార్ధనకూటాన్ని పెట్టి సంఘస్థులను ఆహ్వానించారు. విశ్వాసపరులైన సంఘస్థులు నాకొరకు కన్నీటిలో చేసిన ప్రార్ధనలు నన్నెంతో బలపరచాయి. ఆ సమయంలో భక్తుడైన యాకోబు తన పత్రికలో వ్రాసిన వాక్యము జ్ఞాపకానికి వచ్చింది". మీలో ఎవడైనను రోగియైయున్నాడా? అతడు సంఘపు పెద్దలను పిలిపింపవలెను. వారు ప్రభువు నామమును అతనికి నూనెరాచి అతని కొరకు ప్రార్ణ చేయవలెను". యాకోబు 5:14.

## 3 దశలు

చికిత్స దశలవారీగా ఉంటుందని డాక్టర్లు చెప్పారు. 30 దినాలు రేడియేషన్‌తోబాటు, వారానికి ఒక్కపర్యాయము కెమోథెరపీ, ఆవిధంగా 5 మార్లు కెమోథెరపీ. పిదప శస్త్రచికిత్స, మరల ఐదు పర్యాయాలు కెమోథెరపీ తర్వాత నాపరిస్థితి ఎంతో అధ్వాన్నంగా ఉండేది. కృపగల దేవుడు. ఈ మార్గమంతటిని దాటడానికి తన దయను నాపట్ల వెల్లడి చేసాడు. క్రిస్మస్ ముందు అనగా డిశెంబరు 20వ తారీఖున నాకు శస్త్ర చికిత్సకు తేదీ నిర్ణయించారు. శస్త్రచికిత్స ఫలితాలు, అపాయాలు ముందే హెచ్చరించారు. స్వరపేటికదెబ్బ తినవచ్చని, ప్రాణాపాయము కల్గవచ్చని, తాము దేనికి బాధ్యులము కామని చెప్పారు. సుదీర్ఘమైన ఐదుగంటల శస్త్రచికిత్స అది. ఆ భయంకరమైన మార్గము కూడ దాటడానికి దేవుడు తన దయను చూపించి "మరణము తప్పించుట నావశమని" మరియొకసారి ఋజువు చేసుకొన్నాడు. శస్త్ర చికిత్స చేసిన వైద్యుడు యూదుడు. శస్త్ర చికిత్సానంతరము నాకుటుంబస్థుల దగ్గరకు వచ్చి ఆయన అన్నమాటలు

తరువాత వారు నాతో పంచుకొన్నారు. ఆ మాటలవి వెంటనే మా కుటుంబమంతా అక్కడే ప్రభువుకు స్తుతులు సమర్పించారట. శస్త్రచికిత్స తర్వాత ఐదు పర్యాయములు కెమోథెరపీ యిచ్చారు. తిరిగి నేను మామూలు స్థితికి రావడానికి కొన్ని నెలలు పట్టింది. వయస్సును బట్టి, వచ్చిన వ్యాధిని బట్టి కొన్నికొన్ని బలహీనతలు ఉన్నాయి. ఈ సమయంలో సామెతలు 4వ అధ్యాయం, 20, 21, 22 వచనాలు మీకు గుర్తుచేయాలని ఆశిస్తున్నాను.

"నా కుమారుడా నా మాటలను ఆలకింపుము
నా వాక్యముకు నీ చెవి యొగ్గుము
నీ కన్నుల యెదుట నుండి వాటిని తొలగిపోనియ్యకుము
నీ హృదయమందు వాటిని భద్రము చేసికొనుము
దొరికిన వారికి అవి జీవమును
వారి సర్వశరీరమునకు ఆరోగ్యమును యిచ్చును".

ఇప్పటికి నాల్గు సంవత్సరాలైనది. ప్రతీ సంవత్సరము మామూలు ప్రకారము నన్ను పరీక్షించి నాలో క్యాన్సరు కణాలు లేవని వైద్యులు నిర్ధారిస్తూనేయున్నారు.

ఒంటరిగా నేను ఉన్న సమయాలలో కీర్తనలు గ్రంథము 118:17, 18 వాక్యాలు నేను పదేపదే ధ్యానిస్తూ ఉంటాను. ఆ వాక్యాలు యివి "నేను చావను సజీవుడనై యోహోవాక్రియలు వివరించెదను.

యెహోవా నన్ను కఠినముగా శిక్షించెను గాని ఆయన నన్ను మరణమునకు అప్పగింపలేదు. ఒకసారి నేను ఈ వ్యాధి ద్వారా దాటిన మార్గాన్ని వెనుకకు తిరిగి చూచినప్పుడు ఆ వ్యాధిలో ఉన్నవారి కొరకు ప్రార్థన చేసే శక్తిని దేవుడు నాకు అనుగ్రహించాడని చెప్పగలను.

"దేవుడు మమ్మును ఏ ఆదరణతో ఆదరించుచున్నాడో
ఆ ఆదరణతో ఎట్టి శ్రమలలో ఉన్న వారినైనను ఆదరించుటకు
శక్తి గలవారముగునట్లు ఆయన మా శ్రమ అంతటిలో మమ్మును ఆదరించుచున్నాడు. ఈ నా సాక్ష్యము ఎంతోమంది ఆత్మీయ జీవితానికి మేలుకరముగా ఉండి వారి విశ్వాసాన్ని అభివృద్ధి చేయాలని ఆశిస్తూ ముగిస్తున్నాను. దీనిని వ్రాయడానికి ప్రోత్సహించిన సహోదరి గ్రేస్ విజయగారికి నా కృతజ్ఞతలు.



# అద్భుత స్వస్థతనిచ్చిన క్రీస్తు నాకు ఆరాధనకు పాత్రుడు

**జూనియా మోజెస్, న్యూజెర్సీ అమెరికా**

నేను ఒక క్రైస్తవ కుటుంబములో జన్మించాను. నా తల్లిదండ్రులను క్రీస్తును అత్యధికంగా ప్రేమించి సేవించే హైదరాబాద్‌లో హెబ్రోను ఆరాధన చేయు సభ్యులుగా ఉండేవారు - వారు గొప్ప ప్రార్ధనాపరులు. నన్ను, నా తోబుట్టువులను, నాతల్లిదండ్రులు ఎపుడు దేవుని ప్రేమించాలని, క్రీస్తును స్వంత రక్షకునిగా స్వీకరించాలని హెచ్చరించేవారు. మా చదువులలో ప్రగతి సాధించుట కన్నా, దేవుని గ్రంధాన్ని చదివి, దాన్ని బట్టి మా ప్రవర్తన జాగ్రత్తగా చూచుకోవాలని తపించేవారు. మంచి ర్యాంకు సాధించాలని ఒత్తిడి చేసేవారు కాదు. మేము మాత్రం చదువుల్లో అన్ని కార్యక్రమాల్లో కూడా సమర్ధులుగానే వర్ధిల్లాము. అది కేవలము మాతల్లిదండ్రుల భక్తిగల తత్వం చేతను మంచితనం వల్లనే మేము ఆనందంగా ప్రశాంతంగా మా విద్యాభ్యాసాన్ని ముగించాము. ప్రతి ఆదివారం, క్రమముగా చర్చి ఆరాధనలలో పాల్గొనుట తప్పనిసరిగా కఠినమైన నీతుల్ని పాటించగా, మేము మా తల్లిదండ్రుల ఆజ్ఞమేరకు శ్రద్ధ చూపించేవారము. కాని మనస్సులో చాలా బాధతోనే విధేయించాము. హైదరాబాదు హెబ్రోను సంఘంలో ఎంతో శ్రద్ధగా వాక్యం బోధించుట ద్వారా క్రీస్తు ఎవరు? వారి సుబోధల సారాంశాన్ని, ప్రార్ధన, వాక్యభావాలన్నీ చాలా స్పష్టంగా నేర్చుకున్నాను. పాపమునకు శిక్ష వుంటుందనే భావం గ్రహించినప్పటికీ నిర్లక్ష్య వైఖరి అవలంబించేవాడిని.

పాపమునకు జీతం మరణము, నరకము తప్పదని తెలిసినను, ఏ మాత్రము

నా హృదయములో చలనం కల్గించలేదు. ఇక నాకు మాత్రము హాయిగా ఆటలాడుకోవాలని ఆశ ఉండేది. క్రికెట్ అంటే ప్రాణము. కాస్తపెద్దవాడనయ్యాక, సినిమాలు, సంగీతాలు, స్నేహితుల పట్ల వ్యామోహం పెరిగింది ఉన్న గుప్పెడు గుండెలో క్రీస్తుగానీ, బైబీలుకుగానీ కొంచెము కూడా ఖాళీ లభించలేదు.

మాయింటిలో కుటుంభారాధన క్రమము తప్పేది కాదు. యింటి వారమంతా వంతులవారీగా ప్రార్ధన చేయవలసివచ్చేది. అది చాలా హింసాత్మకమైన అనుభవంగా తోచేది. అనుకోని రీతిన అతిగా ప్రేమించి, క్రమశిక్షణ నిచ్చే నాన్నగారు ప్రభువునందు మరణించి మహిమతో క్రీస్తుతో నివసించడానికి పరలోకం చేరారు. అనుకోని రీతిగా సంభవించిన ఆకస్మిక మరణము ఎదుర్కొనుట వల్ల మేమంతా చాలా కృంగిపోయాము. నాన్నగారు లేనిలోటు మాకు తీరని గాయమై బాధలో నలిగిపోయాము. తాత్కాలికంగా జీవితం ఏపాటిది? అనే వైరాగ్యంతో కాస్త ఆలోచనలో పడ్డాను. అంతే, తిరిగి సాగదీసిన రబ్బరువలె యధాస్థితికి చేరి, నా స్వయిష్టాలతో విలాసాలు, కులాసా కల్గించే విభిన్న కార్యక్రమాల్లో నిమగ్నమయ్యాను.

నశించిన దానిని వెదకి రక్షించే దేవుడే నా జీవితాన్ని గమనిస్తూ తగిన సమయం కొరకు వేచియుండి నన్ను తన ప్రియమైన బిడ్డగా మార్చుటకు కొన్ని మెట్లు ఎక్కవలసివచ్చింది.

ఆరోజుల్లో అన్ని పనులకు సమయం దొరకేది కానీ, దేవుని కొరకు సమయం వెచ్చించే మనస్సు నాకులేదు. సైతాను నా మనోనేత్రాలకు గ్రుడ్డితనం కల్గించాడు. అంతేకాదు వారు వేయబడిన మనస్సాక్షితో నిర్లిప్తంగా గడుపసాగారు. నాన్నగారు లేని ఒంటరితనంలో అమ్మ కృంగిపోయేది. అమెరికాలో అన్నయ్యను చూడాలని నేను అమ్మతో 2000 సం॥లో అమెరికా చేరాము. నేను తిరిగి విసా సమయం ముగింపులోపు తిరుగుప్రయాణం చేయు సమయంలో మా అన్నయ్య ప్రేమ బలవంతం చేయగా తిరిగి అమెరికాలో ఉండుట సంభవించింది.

నేడు నేను గతాన్ని నెమరువేస్తే, నేను గ్రహించిన సత్యమేమనగా, నేను అమెరికాలో నిలిచి పోవుటకు ప్రధాన కారణము మా అన్నయ్య అభ్యర్ధన కాదు గానీ కేవలము నా ప్రియ ప్రభువేతన సంకల్పం చొప్పున తన దృష్టినిలిపి, నాకాలోచన చెప్పారు. రాత్రింబగళ్ళు కునుకక, కనుపాపవలె కాపాడ దలిచారు దేవునికే స్తుతి ఎందరో త్యాగమయుల త్యాగఫలం నేటి అమెరికాలో "In God we trust" అనే

మాట అమెరికా డాలర్లపై నిలిచినవైనం, అది దేవుని నిబంధనతో నిలిచిన ప్రజల గుండెల్లో నిలిచిన దైవభక్తి భావ ప్రభావమే. ఆ గొప్పక్రీస్తు శక్తి, ఆయన సన్నిధి నేను నివశిస్తున్న అమెరికాలో నేను పీల్చిన గాలి ప్రభావమున్నట్లు నాలో తీవ్రమైన వాంఛప్రభువు వాక్యం చదవాలని నన్ను ప్రేరేపించింది.

నాకు సంగీతమంటే ఎడతెగని యిష్టత వల్ల, అనుకోని రీతిన నా దృక్పథం మారుటచే కేవలము క్రీస్తును గూర్చిన సంగీతాలతో మాత్రమే ఆనందించాలన్న ఆశ మిగిలింది. గతంలో చాలా బోరుకొట్టే సంగీతం నేడు శ్రవణానందమై ఉల్లాసానిచ్చేవి. నాలో గణనీయమైన మార్పు నాకే వింతనాలోచింది. సాధారణంగా ఎవరైనా గొప్ప ప్రసంగీకుల బోధలు వ్యక్తిని మార్చగలవు గానీ నా వల్ల జరిగిన యీ మార్పు కేవలము నా తల్లిదండ్రులు అవిరామ దీక్షతో నా మార్పుకై ప్రార్థించారు.

యాకోబు వలె బేతలులో పోరాడి ప్రార్థించి చేసికొన్ని నిబంధన వల్ల తన సంతతి 12 గోత్రాలను నేటి యిశ్రాయేలు చరిత్రలో చిరస్మరణీయమైనది. నాలో యీ మార్పు, నేను అమెరికా సంఘాలలో చేయు సంఘ పరిచర్యలో దేవుడిచ్చిన తలాంతులను సంగీతం రూపంలో ఉపయోగించు దివ్యభాగ్యం ప్రభు క్రీస్తు దానమే. దానికి నేనెన్నడూ స్తుతి పాత్రుడను. క్రీస్తు నాకు ఆరాధ్యదైవం నాన్నగారు మహాత్ముల మాటల్ని ఆచరణలో పెట్టేవారు ఎడతెగక ప్రార్థించేవారు. మోకరించుటను బట్టి ఒంటికాళ్ళవలె మోకాళ్ళపై నల్లని మచ్చలు ఏర్పడుట బాగుగా ప్రార్థించే క్రైస్తవునికి గుర్తుగా మిగిలాయి.

జార్జి ముల్లరు భక్తుని మాటల్లో "నీవు ఆయనలో నడిస్తే, ఆయనవైపు చూస్తూంటే, ఆయన సహాయం చేస్తాడని నీవు నమ్మితే, ఆయనెపుడూ నీకు రిక్త హస్తంచూపడు" "దేవుని చిత్తం" యీ చిన్నమాటకు ఎక్కువలేదు. తక్కువ లేదు. మరొకటి లేదు. దేవునికి మన హృదయమంతా కావల్సిన మాటనిజమే అయినా ముక్కలన్నీ ఉంటే, పగిలిన హృదయాన్ని కూడా ఆయన స్వీకరిస్తాడు. ఆస్వల్డ్– చాంబర్స్ గారు అన్న మాటను బట్టి నా జీవితంలో నేర్చుకున్న పాఠముయిదే.

"మనము మన కొరకు కాదు. దేవుని కొరకే సృజింపబడ్డాయి. దేవుని సేవకొరకే సృజింపబడ్డాయి. దేవుని సేవకోసం కాదు. కేవలం దేవుని కొరకే సృజింపబడ్డాయి.

నాకై నేను ఆలోచించసాగాను. మరణము, పాపము, తీర్పు అనేవి ఏమాత్రము భయపెట్టకుండా నిక్షేపంగా ఉండగల్గుటకు ఈ భూలోకమంతటిలో ఒకే ఒకటుంది. అది కల్వరి 2000 సంవత్సరాల క్రితం కల్వరిపై తుఫాను చెలరేగింది. దేవుని కుమారుడే

స్వయంగా దాన్ని ఎదుర్కున్నాడు. నేను సిలువ చెంత నిలిస్తే నాకు శాశ్వతంగా క్షేమము. సిలువ నీడలో నాకు భయము లేదు. క్రీస్తును చేరాను. నా గత జీవితానికి సమాధి చేస్తున్నాను. క్రీస్తు నన్ను క్షమించారు. పశ్చాత్తాపబడి క్రీస్తు బిడ్డగా పూర్తిగా మారాను. రక్షణానుభవం కల్గింది. చెప్పలేని శాంతి హృదయాన్ని పూర్తిగా నింపేసింది. అద్భుతరీతిన తెలుసువాడు, అచ్చంగా తెలుగులోనే ఆరాధన నిర్వహించే రావే (Rahway) సంఘస్తుల సహవాసం లభించింది. ప్రార్థన వాక్యం సహవాసంలో ఎడతెగక నిలచేకృపతో ఆనందిస్తున్నాను. ఆదివారం ఎప్పుడొస్తుందా? అని ఎదురుచూచుట అలవాటయింది. ఆదివారం ఆరాధనలలో పాటలు నడిపించుటకు కీబోర్డును నేర్పుతో వాయించుట. అత్యధిక ఉత్సాహాన్ని కల్గించే అనుభవం ప్రభువే అట్టి అవకాశాలనిచ్చారు. గతంలో ఆదివారం చర్చికి పాల్గొనుట క్లిష్టంగా తోచిన నాకు యిట్టి గణనీయమైన స్థితి కల్గించింది. క్రీస్తు నాలో నుండి నడిపించుటను బట్టి యేసు నాకు స్పష్టంగా అవగాహన కల్గింది.

న్యూజెర్సీ, అమెరికాలో గల రెండు ప్రముఖ సహవాసాల ప్రాముఖ్య స్థానంలో నన్ను నిలిపారు. సంఘ కార్యక్రమంలో బోర్డు మెంబరుగా నేడు కార్యక్రమాలు నిర్వహించి బాధ్యతలో తోటి సహవాసుల ఆప్యాయతలను, మన్ననలను అందుకొని ఆనందించుట ప్రభువు కృపయే. 2005 సం॥ నుండి నా సంఘ యీ రీతిన నా ఆత్మీయి జీవితం చాలా ఆహ్లాదంగా సాగే తరుణమై శ్రమ ఆవరించింది. నా ఆత్మీయ జీవితానికి మెరుగుపెట్టి, నన్నొక పై అంతస్తులో నిలిపి, అనేకులకు బలమైన సాక్షిగానే జీవితాన్ని ప్రదర్శించుట క్రీస్తు చిత్తమని గ్రహించి, వినయముతో నా శ్రమకులోబడి సహించి క్రీస్తు సిలువను పూర్తిగా ఆశ్రయించాను.

ఒక రోజు 2008 సంవత్సరము మే నెల 11వ తేదీ నాజీవితాన్ని తల్లక్రిందులు చేసింది. ఒక ఆదివారం చర్చి ఆరాధనకు బయలుదేరిన సమయంలో (మధర్స్‌డే వేడుకల రోజు) గుండెల్లో వింతైన అలజడి ఆరంభమై నిలువలేక పోయినపుడు నా భార్యతో చెప్పగానే 911 ఫోను పోలీసులను రప్పించుటతో క్షణాలలో సహాయము దొరికింది. ఇంకా అస్పత్రి చేరకమును పే, నా వ్యాధి హార్ట్ ఎటాక్‌గా నిర్ణయించారు. నేరుగా ఆపరేషన్‌గదికి తరలించారు. డాక్టర్లు నన్ను చూచి చాలా ఆశ్చర్యపడ్డారు. “అరె, మీరెలా యింతకాలం బ్రతికి మామూలుగా ఉద్యోగం చేస్తూ గడిపాడో అర్ధంకావడం లేదు.

సామాన్యంగా గుండెలో ఉండే మూడు పెద్దరక్తనాళాలు పూర్తిగా మూసికొని

పోయాయి. (3 complete block in arteries) యిట్టి పరిస్థితుల్లో చెమట పట్టుట లేదు. 100 పౌనుల బరువును అవలీలగా మోయగల్గే వాడిని. యీ పరిస్థితుల్లో డాక్టరు ఏంజియోప్లాస్టీ బెలూను చికిత్స తాత్కాలికంగా చేసారు గానీ, గుండెకు ఆపరేషన్ కావాలని స్పష్టంగా తెల్పారు. బైపాస్ సర్జిరీ తప్పనిసరయింది. సరిగ్గా మే 16వ తేది ఆపరేషన్ చేయుటకు నిర్ణయించారు. ఆరోజు అనుకున్నట్లుగా ఆపరేషన్ సవ్యంగా జరిగింది. కాన ఆ తర్వాత ఆరోజులలో నాలుగుసార్లు ఆపరేషన్ తర్వాత కాంప్లికేషన్లు రాగా, మరలా ఆపరేషన్‌చేయు స్థితిలో నుండి ఖైమా చేసారా అన్నట్లు బాధలో మౌనవేదనలన్నీ ఎదుర్కొన్నాను. అని తర్వాత చెప్పారు. నాకయితే యీ వివరాలేమీ అర్థం కాలేదు. రావే చర్చి బృందము, యుసిప్ చర్చి వారంతా ఎడతెగని ప్రార్థనలు చేసేవారు. కంప్యూటరు ద్వారా సమాచారాన్ని తెలిసికొని ప్రార్థించుటను బట్టి నేడునేడు సజీవంగా ఉన్నానంటే, దేవుని అద్భుత స్వస్థతతో పాటుగా వీరందరి అచంచల భక్తితో చేసిన ప్రార్థనా ఫలమే. నా భార్య, వారి తల్లిదండ్రుల ప్రేమ, ఆప్యాయత ప్రార్థనలు నన్ను వెన్నంటే ధైర్యాన్ని తెలిపాయి. నా తోబుట్టువులు భక్తి గల ప్రార్థనలు నాకు అండగా ఉన్నాయి.

నన్ను భయంకరమైన బాధలో తప్పించి రక్షించిన క్రీస్తుకు నేనేమి యివ్వగలను?


నా రక్షణ పాత్రను చేబూని నా నిండు జీవితాన్ని 100% సంపూర్ణంగా సమర్పణ చేసికొన్నాను. గతంలో కొంత శాతం సమర్పణ కొరవైనదని ఎంచి, నేడునా జీవితం క్రీస్తుకే అంకితం చేసికున్నాను. నేడు నేను ప్రార్థనలో కనిపెట్టి, దేవుని చిత్తంతో ఆయన నన్ను చేయిపట్టి దినందినం నడిపించులాగున క్రీస్తు నా కాపరిగా, ఊపిరిగా, సన్నిహితంగా ఉండులాగున జీవించుటకు యిష్టంగా సమర్పించుకున్నాను. మనము ఏమి చెప్తున్నామో అది మన ప్రవర్తనలో, నిజభక్తి ఎట్టిదో మన చర్యల్లో మనము చూపించాలి. దీని ద్వారానే మనం అనేకులను సంపాదించుకుంటాము. పరిస్థితులెట్లున్నా, ప్రార్థనే ఆయుధంగా కలిగి, మనము దేవుడు బిడ్డలమని ఋజువుచేయాలి.

క్రీస్తు ప్రేమ నుండి మనలను ఎడబాపువాడెవడు? శ్రమయైన బాధయైనను, హింస అయినను, కరవైనను, వస్త్రహీనతయైనను, ఉపద్రవమైనను ఖడ్గమైనను మనలను ఎడబాపునా? నాపట్ల దేవుని చిత్తం నెరవేరాలని నా దేవుని వేడుకొని ప్రార్థించుచున్నాను.

కొన్ని సంవత్సరాలుగా ఫ్యామిలీ కాన్ఫరెన్సులో థీమ్‌సాంగు డాక్టరు కొప్పుల సుశీలగారు, మీటింగ్స్ నిర్వహించే డాక్టరు చిగురుపాటి డేవిడ్‌గారి సోదరి వ్రాస్తున్న

పాటలకు స్వరకల్పన గానాన్ని చేస్తూ కొన్ని వందలమందికి తెలుగు క్రైస్తవులకు పాట ద్వారా సంతోషపెట్టు ధన్యతనిచ్చారు. దేవుడీ రీతిగా నాలో నిలిపిన ప్రతిభను ఆయన మహిమార్ధం వినియోగించు ధన్యత నిచ్చారు. మరెన్నో తరుణాలు నాకై ప్రభువు దాచారు. శ్రమలద్వారా పరీక్షిస్తున్నాను. నేడు ప్రతిచోట నీ సాక్షిగా ప్రభువా నేనుండునట్లు ఆత్మాభిషేకాన్నివ్వండి. ఆత్మీయరూపుడా అని సత్యం గానం చేసుకోగల్గుతున్నాను. హల్లెలూయ.

ప్రియ చదవరీ, నాయీ సాక్ష్యాన్ని చదువుచున్న మీరంతా సంపూర్ణంగా మీ జీవితాన్ని దేవునికై సమర్పించి, ఆయన చిత్తంలో జీవించాలని నా ఆకాంక్ష. ఈ నిర్ణయం యీనాడే కావాలి లేదా ఏ క్షణంలో ఏమి సంభవిస్తుందో మనకు తెలియదు. దినములు చెడ్డవి గనుక సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలనే నేను సవినయంగా మీకు హెచ్చరిస్తున్నాను. అద్భుత కరుడా స్తోత్రం, ఆశ్చర్యకరుడా స్తోత్రం, స్వస్థతనిచ్చి సాక్షిగా నిలిపిన దేవాస్తోత్రం ఆమెన్.



**దేవుని కృపచే రక్షించబడిన క్రీస్తు సిలువసాక్షి**

**శ్రీమతి మన్నం తులసమ్మ (లీలాంబ గారు)**

క్రైస్తవ విశ్వాసికి ఉజ్జీవం కావాలంటే దేవుని వాక్యాన్ని పరిశోధించి, ధ్యానించి, ప్రార్థించి, దాని ప్రకారము నడుచుకొనుచు, యితరులకు బోధించవలసియున్నది (1 కొరింథి 9 : 27) కాని అనేకులు యెహోవా వాక్యమందు సంతోషము లేనివారై తృణీకరించు వారున్నారు (యిర్మియా 6 :10)

**1. రక్షణ ఎరుగని కాలము :** నేను కృష్ణాజిల్లా కాటూరు గ్రామ వాస్తవ్యురాలను. ఉయ్యూరు సమీపంలో నున్న గ్రామం. హిందూ ఆచారాలతో మా తండ్రిగారు గొప్ప వేదాంతి. నా జననం 1919 సంవత్సరం. మా తండ్రిగారు బాల్యం నుండి ప్రాచీన హిందూ పురాణ గ్రంథాలను క్షుణ్ణంగా పఠించి ఆచారాలన్ని తు.చ. తప్పకుండా పాటిస్తూ మా కందరకూ ఉగ్గుపాలతోనే శాస్త్రాలన్నీ నూరిపోసారు.

నిష్ఠగా విగ్రహారాధన కార్యక్రమాలన్నీ యింటివారంతా పాటించేవారం. వీటిలో ఒక అనుభవమేమనగా ఉదయాన్నే స్నానం చేసిన తర్వాత విగ్రహాలను పూజించిన వెంటనే తులసి మొక్కకు నీరు పోసి అపుడే ఆహారము పుచ్చుకొనుట ఆనవాయితీ.

దేవుడు నన్ను మంచి సందడి గల కుటుంబంగా దీవించారు. నలుగురు కుమారులు, ఐదుగురు కుమార్తెలు. అప్పట్లో యిద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలకు వివాహం జరిపించాము. ఎక్కువ మంది బిడ్డలైనందున కాన్పులవల్ల నా ఆరోగ్యం క్షీణించింది. గర్భసంచిలో పుండున్నట్లు వైద్యులు తెలిపారు. గుండెలో నొప్పి ఆరంభమైంది. గాస్ట్రిక్ బాధలు చుట్టుముట్టాయి. వీటి నిమిత్తము నాకు ఆపరేషను తప్పనిసరిగా నిర్ధారణ చేసారు.

మా గ్రామములో సరియైన వైద్యసదుపాయం లేనందున ఉయ్యూరులోనున్న

సి.బి.ఎస్.సి. ఆధ్వర్యాన క్రీస్తు ప్రేమతో నడిపించబడు ఆపేరున్న బేతేలు ఆస్పత్రిలో వైద్యసహాయముకై నా మూడవ కుమార్తె కాన్పు సమయంలో వుయ్యూరు వెళ్ళాము. నా కుమార్తె చాలా బాధతో శ్రమపడుట నన్ను బాధించింది. రెండవరోజు ఆ బాధ తీవ్రమై గుఖ్టపువాతం లోకి దించింది. సాధారణంగా జరిగే కాన్పు అసాధ్యము గనుక సిజేరియన్ ఆపరేషన్ చేయదలచామని వైద్యులు తెలిపారు.

తల్లిగా నా హృదయం తల్లడిల్లింది. "ఓ దేవుడా! నేనెన్నో దేవుళ్ళకు మ్రొక్కాను. మీలో ఎవరైనా నా బిడ్డకు ప్రాణం పోసి కాపాడలేరా?" అంటూ అందరిపేర్లు ఉచ్చరిస్తూ భారహృదయంతో దుఃఖంలో ప్రార్థించసాగాను. అపుడే క్రీస్తును గూర్చి నర్సు ద్వారా విని రక్షింపబడ్డాను. జీవము లేని విగ్రహాలు గూర్చి బైబలులో ఎన్నో వివరణలున్నాయి. అపోస్త 17:16లో పౌలు పరిచర్యలో విగ్రహాలతో నిండియున్న స్థితి చూచి ఆత్మ పరితాపం పట్టలేకపోయాడు. రక్షణ పొందిన తర్వాత నాగతం నా నమ్మకం గూర్చి చాలా దుఃఖపడ్డాను. పౌలు వంటి ఆత్మల భారం నన్ను దహించింది.

**రక్షణ సువార్త వినుట, రక్షణానుభవం పొందుట**

ఆస్పత్రిలో దుఃఖంతో దేవుళ్ళనెందరినో తలస్తూ ఏడుస్తున్న నన్ను ఒక క్రీస్తుప్రేమ గల విశ్వాసి, ఒక నర్స్ ఎంతో ఆదరించింది. యిదేనా క్రీస్తు అనుచరులతో క్రీస్తు నింపిన ప్రేమా! అని రక్షణ పొందిన తర్వాత స్పష్టంగా గ్రహించాను. "అమ్మా, మూడు రోజుల నుండి నిద్రాహారాలు మాని మనుష్యులు చేతులతో చేసిన విగ్రహాలకు మ్రొక్కితే ఏమి ఫలితముంటుంది (కీర్తనలు 115)?

నోరుండియు మాట్లాడలేవు. కన్ను యుండి చూడలేవు. చెవులున్నా వినలేవు.

క్రైస్తవులమైన మేము నమ్మిన క్రీస్తు సజీవుడు. నేనే మార్గం, సత్యం, జీవమునని నొక్కి చెప్పారు. కన్యక గర్భాన జన్మించి, ఎన్నో అద్భుతాలు చేసి మనందరి కొరకు రక్తధారలు చిందించి చనిపోయారు. ఆయన ముందుగా చెప్పినట్లు మూడవరోజు లేచారు. నేడు చాలామందికి కన్పించి మాట్లాడి ధైర్యం చెప్పారు. ఒక్కసారి ఆయనను తలంచుకో. తరతరాలలో యుగయుగాలలో దేవుడొక్కడే, ఆది అంతం లేనివాడు మహిమ, ప్రభావము, వాత్సల్యం గల దేవుడు. నీవు యేసుక్రీస్తును నమ్ముకొని ప్రార్థించి ఉంటే మీ అమ్మాయికి చక్కని సుఖప్రసవం జరిగేదే కదా!" యీ రీతిగా నన్ను క్రీస్తుకు ప్రార్థించమని హెచ్చరించగా, నా మనసులో ఈ క్రీస్తును కూడా విగ్రహాలతో పాటు ఒక దేవుడిగా ప్రతిష్టించి నైవేద్యం పెట్టె నా పద్ధతిలో పూజలు చేసాను. గంట కొట్టి

పూజ చేయుట నా అలవాటు. అంతలో మరొక నర్సు నా చెంత చేరి, “అమ్మా, మీ అమ్మాయికి సిజేరియన్ ఆపరేషన్ చేయాలని సిద్ధపర్చి లోనికి థియేటరు లోనికి తీసుకెళ్ళాలి.” అని చెప్పింది. ఆ క్షణంలో విగ్రహాలలో ఒకరినిగా క్రీస్తును తలంచిన నేను మాత్రం ఒక్కసారి దేవుని మహిమ పరీక్షగా చూడాలని తలంచి, ఒక్క యేసుక్రీస్తుతోనే మాట్లాడాను. “ఓ యేసు ప్రభువా! నీవు నిజమైన దేవుడవైతే, నా బిడ్డకు ఆపరేషను జరగకుండా గుఱ్ఱపువాతం రాకుండా నేను ఆందోళన పడని రీతిగా నాకు అవగాహన లేని స్థితిలో సుఖంగా ప్రసవించిందన్న వార్తను నేను వినాలి.” ఆ నర్స్ చెప్పిన మాటల్ని నమ్ముతున్నాను. దయయుంచి నా తప్పులన్నీ మన్నించి నా కోరిక తీర్చండి అని కన్నీటితో ప్రాధేయపడ్డాను.

ప్రభువు గొప్ప దేవుడు. చెవులతో నా ప్రార్ధన వినగల్గిన శక్తిమంతుడు. నేను అలసిపోయి మగత నిద్రలోనున్న సమయంలో చల్లనివార్త చేరింది.

నర్స్ వచ్చి “అమ్మా, యేసు ప్రభువు నీ ప్రార్ధన. ఆలకించి నీవు కోరినట్లు మంచి ఆడబిడ్డను సుఖంగా ప్రసవించునట్లు దీవించారు. ఆపరేషను అవసరత లేదమ్మా. దేవునికి స్తుతి, స్తోత్రం అంది. కళ్ళు తెరచి నా కుమార్తె పాపను పట్టుకొన్న రీతి గమనించగా మరియ క్రీస్తుతల్లి క్రీస్తును ఒడిలో లాలించిన అనుభూతి కాంతిలో బాబున్నట్లు భావించి, ఆశ్చర్యపడ్డాను. మాటలతో వర్ణించలేని ఆనందం, శాంతి నా గుండెల్ని నింపేసింది. ఆ క్షణం బిగ్గరగా కృతజ్ఞతతో ప్రార్ధించాను.

“ఇదిగో ప్రభువా, నా హృదయము నీకిస్తున్నాను. నీవు నాతోనే ఉండాలి. నేను నీతోనే ఉంటాను. నీవే నిజమైన దేవుడవు. అద్భుతము చేయువాడవు నీవే. నర్సు చెప్పినమాటలన్నీ యదార్ధములే అని ఉప్పొంగిన ఆనందంతో స్తుతిగానాలు చేసాను. ఆ రీతిగా విశ్వాసంలో 09.10.1968వ సంవత్సరములో క్రీస్తు బిడ్డగా రక్షణానుభవంలో స్థిరపడి విశ్వాసయాత్ర కొనసాగించాను.

గతంలో నా శరీరారోగ్యం క్షీణించగా గర్భసంచి దోషం గూర్చి కూడా ప్రార్ధించి సంపూర్ణ స్వస్థత పొంది దేవుని ఘనపర్చాను. యీ రెండు అద్భుత ఘటనలు నన్ను బలమైన సజీవ సాక్షిగా క్రీస్తు కొరకు నడుము కట్టుకొని సేవించు ధన్యత నిచ్చింది.

నా కుమారుడు నిజామాబాదులో స్థలాలు, పొలాలతో స్థిరపడినందున కాటూరు నుండి నిజామాబాదు సమీపంలో వెళ్లే బీర్కూరు ప్రాంతం వెళ్లే ప్రయత్నం చేసే సమయంలో సైతాను శోధన ఎదుర్కొన్నాడు.

గుండెనొప్పి ఆరంభమయింది. ప్రయాణంలో ఒంటరిగా నున్నపుడే బాధలో ప్రార్థించాను.

ప్రభువా, నీవు నమ్మదగిన దేవుడవు. నాకు విశ్వాసం ఉంది. అయినా నీ చిత్తము కనీసం మా యిల్లు చేరువరకు క్షేమంగా కాపాడండి అని అడిగాను. అపుడు సరిగ్గా పగలు 3 గంటల సమయము, బస్సులోనే ప్రయాణం చేస్తున్నాను. అకస్మాత్తుగా ఒక హస్తం నా రెండు కాళ్ళను తాకింది. ఇంజెక్షను చేయుచున్నట్లు నేను మెళకువగా నుండి చూచినట్లు కన్పించింది అంతే. ఆ క్షణంలో నా నొప్పి మాయమయింది.

గతంలో ఆసుపత్రిలో ఉన్నపుడే నర్సు నాకు ఒక పరిశుద్ధ గ్రంథాన్ని యిచ్చింది. రాత్రి పగలు ఆ పుస్తకాన్ని వదలకుండా తపనతో చదవసాగాను. ఎంతో దీక్షతో నేను చదివే తీరును మా అబ్బాయి ప్రభాకర్ గమనించాడు. "అమ్మా! ఎంతో శ్రద్ధగా చదివే ఆ పుస్తకమేమి?" అని అడిగాడు.

బాబూ, అది పరిశుద్ధ గ్రంథము అని చెప్పాను. "ఈ పుస్తకము ఎవరిది?" అని మరలా అడిగాడు. మా అబ్బాయికి మన దేవతల నుపేక్షించి వేరే మతగ్రంథాన్ని చదువుట నచ్చలేదు.

మనవెవరము? హిందువులమే కదా! ఈ క్రొత్త పద్ధతి ఏమి అని గద్దించాడు. తీవ్రంగా వాదించాడు.

ఆరాత్రి వింతైన స్వప్నం చూచాను. నేను నదిగుండా ప్రయాణమై పోవుచుండగా, నాకు ముందు మూడు విగ్రహాలు నిలబడ్డాయి. అవి నాతో మాట్లాడుతున్నాయి.

"ఇదిగో మాకు మ్రొక్కు" అని చెప్పినది. నాకు చాల ధైర్యం వచ్చింది. అది క్రీస్తును ప్రార్థన ద్వారా వాక్యం ద్వారా ధ్యానించుట ద్వారా కల్గింది. చాలా నిబ్బరంతో ఆ విగ్రహాలలో జీవం లేదని గ్రహించి సవాలు చేసాను.

"సరే, మీలో జీవం ఉంటే చూపించండి. నిరూపించండి. అపుడే నేను మీ మాట విని మిమ్ములను మ్రొక్కుతాను. వెంటనే ఆ మూడు విగ్రహాలు మాయమయి పోయాయి.

యిది కేవలము నా విశ్వాసానికి ఒక పరీక్ష అని గ్రహించాను. ఈ ఆత్మీయ పరీక్షలో నేను గెలుపొందాను. అపుడు ఆ గొప్ప సృష్టికర్త మెల్లని మృదు మధురస్వరాన్ని విన్నాను. "అమ్మా! కీర్తనలు 115 అధ్యాయము చదువు." విగ్రహాలను గూర్చి స్పష్టంగా వివరించిన దైవవాక్యం చాలాసార్లు చదివాను. నాకు 150 కీర్తనలు కంఠతగా

నేర్చుకున్నాను. ఈ అనుభవం నాకు తెలిసిన క్రైస్తవ విశ్వాసము కుటుంబమైన గంటా జాను గారు, సంతోషమ్మ గారు నన్ను, నా కుటుంబాన్ని అత్యధికముగా ప్రేమించిన వారి కుమారుడు కోడలు గంటా సుధాకర్ డాక్టరు రత్నవేణి గార్లను ఆశ్చర్యపరచింది.

ఉయ్యూరులో సిబియం స్కూలు హెడ్‌మాస్టరు గారు గంటా జాన్‌గారి సతీమణి శ్రీమతి సంతోషమ్మ పంతులమ్మ గారు కాటూరులో మా మధ్య దైవసేవ చేసేవారు. మా బంధువులైన కనకమ్మ గారు వెంకమ్మ గారు వారికి స్నేహితులు. నేడు వారి సమాధులు రోడ్డు ప్రక్క పొలములో క్రైస్తవ పద్ధతిలో నిలిపిన సాక్ష్యం ఎంతో విలువైనది. యెహోషువా ఇశ్రాయేలీయులు సముద్రంలో నడిచి వచ్చిన అద్భుతం అనేక తరాలవారు గుర్తుంచుకొనే రీతిగా రాళ్ళు నిలిపి ప్రార్ధించి స్తుతించినట్లుగా భావిస్తాము. అనుకోని రీతిగా సంతోషమ్మ గారి కుమార్తె గ్రేస్‌విజయమ్మ యింటికి అపుడపుడు నేను, నా భర్త, పిల్లలము దర్శించి సాక్ష్యాలు పంచుకొని ఆనందించేవారం. నా జీవితం యీ రీతిగా ఎన్నో అద్భుతాలు ఆశ్చర్య కార్యాలు కంటికి కనబడనవి, హృదయానికి గోచరము కానివి, ప్రభువు మహిమార్ధము నా పట్ల జరిగించారు. ఒకరాత్రినన్ను త్రాచుపాము విషకీటకము కరిచింది. అందరూ నేను తప్పక చనిపోతానేమోనని భయపడ్డారు. మందు వేసుకో, పాముల మంత్రం చేయించుకోమన్నారు.

**బైబిలులో మార్కు 16:**

ఆ వాక్యంలో వాగ్ధానం పట్ల స్పష్టంగా నెరవేరింది విషకీటకాల ప్రభావం నన్నంటలేదు. నేను ప్రభువు శక్తిని సమ్మాను. ఎవరి మాటల మీద ఆధారపడలేదు. ప్రార్ధన నా ఊపిరి. ఉజ్జీవమనగా క్రీస్తు జీవితము మానవ హృదయంలో పోయబడి జయ జీవితం జీవించుటకు మన స్వంత చిత్తము క్రీస్తుసిలువ దగ్గర విరుగగొట్టి యింకా క్రీస్తు స్వభావాన్ని ఆశించుటయే ఉజ్జీవము పాము కరిచిన సందర్భములో నీ చిత్తమైతే నన్ను తీసుకో. అని దినముతో ప్రార్ధించాను. నాకు చాలా సంతోషం కల్గింది. నాకే ప్రమాదం సంభవించలేదు. అందరూ ఆశ్చర్యపడ్డారు. ఉదయాన్నే నాపనులు నేను చేసుకొన్నాను. గ్రామస్తులంతా నా సాక్ష్యాన్ని శ్రద్ధగా విన్నారు. క్రీస్తు అద్భుతాలు చేయువాడని సాక్ష్యమిచ్చుటకే నాకీ ప్రమాదాన్ని అనుమతించారని గ్రహించి దేవుని కీర్తించి మహిమపర్చాను.

అప్పట్లో నాకు ఏ క్రైస్తవునితో పరిచయం లేదు. సంఘ సహవాసం అసలే లేదు. ప్రతి అనుభవం క్రీస్తే స్వయముగా నేర్పించారు.

"నీ పాపములు క్షమించబడినవి." (యోషయా 6 : 6).

"చదువమ్మా" అని ప్రభువే చెప్పారు.

నీ పేరు తులసమ్మ కాదు "లీలమ్మ" అన్నారు. శుద్ధి చేయబడిన హృదయం గలదాన్నని అర్థం తెలిపారు. నా హృదయం పరిశుభ్రంగా కడిగినట్లుగా చూపించారు. నాకు ప్రభువుపై అధిక ప్రేమావేశం కల్గిన వేళల్లో ఏవేవో మాటలు భావాలతో నా స్వంతరాగాలతో పాటలు పాడేదాన్ని. నా బిడ్డలు, అనేకులు ప్రత్యేకించి గంటా సంతోషమ్మగారి బిడ్డలు నాపాటలు విని ఆనందించి, ఆశ్చర్యపడేవారు.

ఆది క్రైస్తవులు ప్రార్ధనలో, వాక్యం సహవాసంలో రొట్టె విరుచుటలో ఎడతెక ఉండేవారు అని చదివినపుడు నమ్మి బాప్తీస్మం పొందాలి. ఆ తర్వాత రొట్టెతో సహవాసం కావాలి అని నేను బైబిలులో అపో 2:42 లో చదివాను అంతేకాదు స్నేహితులు స్పష్టంగా చెప్పారు.

నా భర్తగారు నా విశ్వాసాన్ని నమ్మక చిరాకుగా ఉండేవారు. బాప్తీస్మం అనుభవం కావాలి అంటూ అనుమతి కోరాను.' నా కంటితో చూడను. నీమాట నా చెవితో వినను." అన్నారు.

నేను ఎంతో వేదనతో ప్రార్థించాను. తెలియని రీతిగా నిజామాబాదులో విశ్వాసిగా నున్న పాస్టరు గారు నాకు బాప్తీస్మం యిస్తానన్నారు. నాకయితే బొట్టు తీయాలని లేదు. హిందువులకు బొట్టు అనేది భర్త సజీవుడు అని ముంగుర్తుగా నిలుస్తుంది. నేను ఆందోళనలో నున్న వేళ ఆ రాత్రంతా ప్రార్థించాను. తెల్లవారు ఝామున ప్రభువు తిరిగి స్వరంతో మాట్లాడారు. "అమ్మా, అయితే నీవు బొట్టు బొట్టు నీ బొట్టు నీ స్వాధీనం తప్పించేది. ఎవరికి పెట్టదలచావు?" యీస్వరం ముఖాముఖిగా అనుభవించాను.

అప్పటికే పాస్టరుగారి నియమాలను పాటిస్తూ "అమ్మా, బొట్టుతో బాప్తీస్మం యివ్వము" అన్నారు. ఆ తర్వాత ప్రభువు మాట్లాడిన తీరు బట్టి నేను తిరిగి హిందువులను ప్రోత్సహిస్తూ బొట్టు వాడతాను. క్రీస్తు సన్యాసిని గనుక క్రీస్తు మాటకు లోబడ్డాను. అయితే, ఒక భారతీయురాలిగా "ప్రభువా, నా భర్తను బ్రతికించండి. బొట్టులేకుండా నేను జీవించాలని నిర్ణయించుకొన్నాను. ఎన్ని అవాంతరాలు ఎదురైనా నీ కొరకు నిలుస్తాను. ఆమెన్ అన్నాను. 17.03.1974 వ తేదీ బాప్తీస్మం అనుభవాన్ని పొందాను. దేవుని స్తుతించాను. ఆ నెలలోనే మరొక శోధన ఎదురైంది. ఒకపిచ్చికుక్క కరచినది. అపుడు కూడా విశ్వాసంలో మందులు వాడలేదు. అద్భుతంగా క్రీస్తు నన్ను స్వస్థపరచారు.

ఒకరోజు దేవుని స్వరం వినిపించింది. "అమ్మా! ఒక్కపూట మాత్రమే భోజనం చేయి. ఆనాటినుండి దేవునితో నిబంధన చేసుకొని ఒకపూట భోజనం చేస్తూ, రాత్రివేళల్లో ఉపవాసముండి, మెళకువలో ప్రార్థించసాగాను.

క్రైస్తవ విశ్వాసంలో ఉజ్జీవంతో సాగిపోవు వేళల్లో ఒకస్థలాన్ని ప్రభువే చూపించారు. పరిశుద్ధ ఆలయాన్ని నిర్మించమని బోధించారు. 04.06.1981 తేదీ ఆలయ ప్రతిష్ఠ చాలా ఘనంగా అనేక విశ్వాసుల మధ్య జరిగింది. అందరూ దేవుని మహిమపర్చి ఆరాధించారు. "ప్రార్థనా మందిరము" అని పేరు పెట్టాము. కొంతకాలం గడిచాక, మరలా నాకు అనారోగ్యం సంభవించింది. రక్తస్రావం వల్ల నీర్సించాను. విశ్వాసంతో నిలిచాను. మందులు వాడలేదు. ఆస్పత్రిలో చికిత్సకై మా వాళ్లు బలవంతపెట్టారు. వారి మాట వినలేదు. మద్రాసులో ఉజ్జీవ సభలకు వెళ్ళాను. ప్రభువు ఆ సమయంలో స్వస్థతనిచ్చి నా విశ్వాసాన్ని బలపరచారు.
నా జీవితాన్ని దేవునికే సంపూర్ణ సమర్పణ కావించాను. ఎంతో శాంతి, ఆనందం పొందాను. అనుభవాలు తెలుసుకోక నా భర్త నన్ను చాల శోధించారు.

ఒకసారి నా భర్త కాలుకు దెబ్బ తగిలి సెప్టిక్ అయింది. గ్యాంగరిన్ వల్ల కాలు తీసివేయాలని డాక్టర్లు తెలిపారు. నాకున్న ఒకే ఆయుధం ప్రార్థనయే. నా భర్త స్వస్థతకై ఉపవాసంతో ప్రార్థించాను. ప్రభువా, నా భర్త కాలు తీసివేయకుండా సహాయం చేయండి. నా ప్రార్థన ఆలకించి నా భర్తకు సంపూర్ణ స్వస్థత నిచ్చారు. **యాకోబు 5:12లో నీతిమంతుని ప్రార్థన బహు బలంకలదై రోగిని స్వస్థపరుస్తుంది. అది నిజమైంది.** నన్ను తెల్లని వస్త్రాలు ధరించమని ప్రభువే చెప్పారు. నా ఉనికి, ఆ ఆకృతి లోకానికి వింతగా ఉండటాన్ని బట్టి నా ప్రత్యేక సాక్ష్యం వినుట కాశించు వారనేకులుంటారు. దేవుని ప్రత్యేక ప్రణాళికను దేవుని హృదయాన్ని గ్రహించి లోబడ్డాను. యీబలహీనతల్లి స్వస్థపర్చాక 16 సుదీర్ఘ సంవత్సరాలు నన్ను ఆరోగ్యంగా ఉంచారు. ఏదైనా ప్రార్థన సమావేశాలకు హాజరయిన సందర్భాలలో "అమ్మా, మీరే సంఘం నుండి ఆహ్వానం అందుకున్నారు. మీ సంఘం పేరేమి? అని అడుగుతారు. "ప్రభువా, నేను ఏమని జవాబివ్వాలి" అని దేవుని ప్రశ్నించాను.

అమ్మా, నీవు "సాక్షి సంఘం" అని చెప్పు. అన్నారు.

తత్వజ్ఞానంతో విగ్రహారాధనతో నిండిన ఏథెన్స్ పట్టణమునకు సాక్షిగా నుండునట్లు తమరిని దేవుడు ఏర్పరచుకున్నాడు (అపో 17:6).

కాటూరు నిజామాబాదు ప్రాంతాలలో మన్నెం తులసమ్మ గారి పేరు మార్చి జీవితం మార్చి, గొప్ప అద్భుత సాక్షిగా నిలిపారు. వారమ్మాయి ముగింపులో కొన్ని వాక్యాలు తెల్పారు.

**కుమార్తె సాక్ష్యం :** "మా అమ్మ గొప్ప విశ్వాసి ఒకరోజు బియస్ పాలు గారు అమ్మ నీర్సంగా ఉన్నపుడు ప్రార్థించారు. ఎక్కడకి వెళ్ళినా ప్రసంగం ఏనాడూ చెప్పలేదు. ఎడతెగక సాక్ష్యం చెప్పేది. బాప్తీస్మం అన్నయ్య యింట్లో తీసుకొని బొట్టు తీసింది. భర్తకన్నా దేవుడే ఎక్కువని తలచింది. పాస్టర్‌గారు దేవుని చిత్తంలో అమ్మమరణంగూర్చి చెప్పారు.

"అమ్మా, అమ్మగార్కి మరణము ఆసన్నమయింది. రేపే ప్రభువు సన్నిధికి వెళ్తారు అని స్పష్టంగా తెల్పారు." అదేరీతిగా ప్రభువునందు నిద్రించారు.

ఎల్లప్పుడూ స్తుతి చేసే, స్తోత్రం చేసే మామ్మ చనిపోయింది అని నా పిల్లలు అన్నారు.

అట్లే మరుసటి దినం పాస్టరు గారు అంత్యక్రియలకై సిద్ధపడి వచ్చారు. 25.10.1994 అందరమూ ప్రార్ధనలో ఉన్న సమయంలో రాత్రి 11 గం॥ 40 నిముషాలలో అమ్మ చాల ప్రశాంతంగా ప్రభువు నందు నిద్రించారు.

నీతిమంతుని మరణం దేవుని దృష్టిలో విలువైనది. ఆమె ధన్యురాలు. దేవునికి స్తోత్రం హల్లెలూయ.

ముగింపులో తులసమ్మ గారి ఆత్మ ప్రేరణచే పాడిన పాటలు సేకరించారు. ఆమె స్వయముగా వ్రాసారు.

**ఆత్మతో నింపబడిన పాటలు**

పల్లవి : హల్లెలూయా – హల్లెలూయ అని పాడుచునూ
ఆనందముతో – పరమానందముతో
నీ హృదయామనెడి – తోటల్లో నన్నుండనిమ్ము

1. ఆత్మతో – పరమాత్మ – నీగానపాసము – త్రాగుచూ
   తినుచూ – నీ హృదయామనెడి తోటలోనన్నుండనిమ్ము
2. నీ సేవాగానములు – చేయుచునూ
   అన్ని సమయములందునూ ॥ నీ హృద॥
3. అందరియందు ప్రేముంచి – ఆవేదనలూ తీర్చుము

రక్షణ పాత్రనుచేబూని - అక్షయముగా తనపక్షము జేర్చినా ॥సేవా॥

4. పరమాత్మ - నాయందు - మాయందు - ప్రేముంచి
పరలోకజ్ఞానంబునాకిమ్ము ॥ నీ హృద॥

5. పరలోకపట్టణములో - ప్రవేశపెట్టుము
స్థిరముగాను ॥నీ హృద॥

2. పల్లవి : ప్రతి తనువూ - ప్రభునెరిగి - నిశ్చలమైనా
నిజస్థితిని - గ్రహియించి - కనుగొనుమూ ॥ప్రతి॥

1. కంటికిరెప్పగ - కాచినప్రభుని - కల్మషములన్ని
కడిగిన ప్రభునే - మరువకఎప్పుడు - సేవించండి ॥ప్రతి॥

2. వ్యాధి భాదలన్నీ - తొలగించిన - ప్రభునీ - ఎరిగి ఎప్పుడు సేవించుడి
కష్టనష్టములన్ని-గమనించిన ప్రభునీకరుణతో-
నెప్పుడు-కనుగొనుడి ॥ప్రతి॥

3. పాపభారంలన్నీ - పారద్రోలినప్రభునీ - పశ్చాత్తాపములో ప్రవేశించుండి
మోక్షామార్గము - చూపిన - ప్రభునీ - మరువకఎప్పుడు ప్రార్ధించుడీ॥ప్రతి॥

పల్లవి : దేవుడు - భలే - మంచివాడు
అన్నిటినీ - ఇచ్చువాడు - అందరిలో ఉన్నవాడు
అడిగినవన్నీ ఇచ్చువాడు

1. కోపము - తాపము - లేకాఉండువారికి - కోరికలన్ని తీర్చువాడు
కొండకు - మెట్టెలు - వేసేవాడు - చేయ్యపట్టి నడిపించువాడు ॥దే॥

2. వెదకి - వెదకి - పట్టువాడు - వెలితీ లేకా - నిచ్చువాడు
నిశ్చనకు - మెట్టెలు వేసేవాడు - నిర్భయముగానుంచువాడు ॥దే॥

3. ఎక్కిదిగెవారికి-బాటవేసిఉంచువాడు-సంతోషించేవారికిసర్వముతానై ఉన్నాడు.
సకలకోటి - జీవులను - కాపుకాయుచున్నాడు - వచ్చువారినందరినీ
వెంటనుంచుచున్నాడు ॥దే॥

4. నిన్ననేడు మారనివాడు - అన్ని చూచుచున్నాడు
రూపుమాపులేక ఎప్పుడు - ఏకరీతిగానున్నాడు. ॥దే॥

4. పల్లవి : ఆశాజోతి - ఆరనిజోతి - ఆత్మల దీప్తి ఆయనే
అందమైన - ఆత్మతో పొందియున్నది ఆయనే

1. దిగులుపడిన మనస్సునా - కలతదీర్చునాయనే
నలిగియున్న మనస్సునా మొలకవేయునాయనే ॥ఆశా॥
2. మూఢులైన వొడులైన - బండరాతి గుండెలైన
అమరశిలిపి ఆయనే ॥ఆశా॥
3. కల్లలేని మనస్సునా - పిల్లవాడు ఆయనే
వల్లకాని మనస్సునా - సిలువమోయు ఆయనే ॥ఆశా॥
4. వీరులైన చోరులైనా - అహంకారజ్ఞానులైన
క్షమాదాత ఆయనే ॥ఆశా॥
5. పల్లవి : సంఘమా - సంఘమా - క్రీస్తుసంఘమా
పరిశుద్ధపరిపూర్ణులైన - పరమసంఘమా
1. కళకళలాడే - కన్య సంఘమా
2. సాక్షమిచ్చే - శాంతిసంఘమా
జయమునిచ్చే - సాధుసంఘమా - సంపూర్ణసంఘమా ॥సం॥
3. రానున్న రాకడతో - వేవేల పరిశుద్ధులతో
ఎత్తబడే పరమసంఘమా - సంఘమా ॥సం॥
6. పల్లవి : కరుణామయుడే - యేసునాధుడు
కనికరముతో - నేడే చేరుము
1. చేరినీవు - నిశ్చలముగా ఆఆఆ
అర్థాలుంచుము - అన్నీవేలలో ॥క॥
2. ఏసుని ప్రేమా - ఎప్పుడు మరువక ఆఆఆ
ఆరాటముతో - ఆశతో ॥క॥
3. ప్రేమామయునీ - ప్రీతితోపెంచి ఆఆఆ
పొందుమునీవు - జీవాధారలు ॥క॥
4. త్రాగుచు తినుచు - బలము నొందుము
శాంతితో నీవు - త్యాగము చేయుము ॥క॥
5. కట్టుమునీవు - ప్రేమ మందిరము ఆఆఆఆ
నిశ్చలముగా - నుండుటకును ॥క॥
7. పల్లవి : పరిశుద్ధగ్రంధము - బాగుగాబట్టి

పరమాత్మజ్యోతిని – వెలిగించరండి

1. మంచి మనసు ఉంచి – మార్గమేయండి
సాత్వికముతో – మీరుసాగిపోరండి ॥పరి॥

2. దయదాక్షణ్యముతో – మీరు దారిచూపండి
సత్యమార్గములో – మీరు సాగిపోరండి
నిశ్చమార్గమునకు – పరుగులెత్తండి ॥పరి॥

3. ఆత్మఫలములు – మీరు అందుకొనండి
ఆత్మశక్తితో మీరు – ఆవరించండి
పరమాత్మజ్యోతిని ॥పరి॥

# కృపగల ప్రభువు నన్ను రక్షించి నడిపిస్తున్నారు



*మాధవి.కె. అమెరికా (ఫిలడల్ఫియా)*

అపో. 2 అధ్యాయంలో, వీరందరును వీరితో కూడా స్త్రీలు యేసుతల్లి మరియయు ఆయన సహోదరులను ఏకమనస్సుతో ఎడతెగక ప్రార్ధన చేయుచుండిరి."

నా బాల్యం ఖమ్మంలో హిందూ సాంప్రదాయాలలో గడిచింది. జ్యోతి బాలమందిర్ స్కూల్లోను, ప్రతిభ కాలేజీలో హిందూ స్నేహితులతో సాధారణ జీవితాన్ని గడిపాను. నా తల్లిదండ్రులు విగ్రహారాధికులుగానే ఉన్నారు. నన్ను మాత్రం క్రీస్తు ప్రభువు వెదకి రక్షించి, తన ప్రియమైన బిడ్డగా మార్చుకొని నన్ను ప్రార్థించిస్తుతించు వ్యక్తిగా మార్చారు. నాకు అక్క ఒక తమ్ముడు ఉన్నారు.

నేను ట్యూషన్‌కు వెళ్ళే దారిలో క్రైస్తవుల దేవాలయం ఉండేది. అప్పుడప్పుడు క్రైస్తవులు నిర్వహించే స్వస్థత ప్రార్ధనలు గూర్చిన పోస్టర్లు గోడపై చదివేదాన్ని.

ప్రార్ధనలు, స్వస్థత వీటితో దేవునికి సంబంధమేమి? మన ఆరోగ్యానికి దేవునికి పొత్తు ఎట్లుంటది? సృష్టికర్త మనలను పుట్టించారు కదా! యీ అనుభవాలకు అర్ధము ఉందా? నాతో ఎన్నో విభిన్న ఆలోచనలు కల్గాయి. అప్పుడప్పుడు ఆత్మీయన్యూనతా భావాలతో బాధపడేదాన్ని.

"నన్ను, నా భావాలెవరూ అర్ధము చేసికోలేరు అనియు, దేవుడు కూడా నన్ను పట్టించుకోడని", ఆ పుట్టించిన దేవుడిని ప్రశ్నించాలనిపించేది.

నేను పూజిస్తున్న విగ్రహాలెన్నో ఉన్నాయి. వీటిలో నిజంగా నన్ను సృష్టించిన

సృష్టికర్త ఎవరు? నేను ఒక అల్పజీవిగా నున్న చీమనయితే పెద్దజంతువు ఏనుగుగా దేవుడిని భావించేదాన్ని చీమ ఏనుగును చూడగలదో, లేదోగానీ చీమ మాట్లాడితే ఏనుగు వినగలదు గనుక నేను మాట్లాడితే దేవుడు వింటారు అని తలంచాను.

ఒకరోజు ఒంటరిగా ఉన్న నేను ఆదేవుని ప్రశ్నించదలిచాను. "నన్ను పుట్టించిన దేవుడా? అంటూ సంబోధిస్తూ కాసేపు తిట్టాను. "నన్ను ఎంతో చక్కగా పుట్టించావు. కాని నన్ను సరిగా పట్టించుకోలేదు. నీవేమాత్రము మంచిదేవుడవు కావు అని చెప్పాలనుకున్నాను. నీవు ఏమాత్రం మంచి దేవుడవు కాదయ్యా యీ మాట నాలోనే ఉంది. మధ్యలో "మంచి" అనే మాట నా నోటికి రాకమునుపే, నా ప్రార్థన అకస్మాత్తుగా ఆగిపోయింది. నేను చాలా ఆశ్చర్యపడేంతగా దేవుని ప్రసన్నత ఆయన సన్నిధి నన్ను బలంగా ఆవరించింది. ఏదో భావము నన్ను స్పష్టంగా తాకింది.

"నేను నీకు జీవితమిచ్చాను కదా ప్రాణమిచ్చింది నేనేనమ్మా" అన్నట్లుగా తెలిసికున్నాను. చాలా ఆశ్చర్యంతో నిజమేకదా! దేవుడా, నేను సారీ చెప్తున్నాను. నేను నీకు నిజంగా కృతజ్ఞత కల్గియుంటాను. నాకు ఏమాత్రం ధైర్యంలేని పిరికి దాన్ని దేవుడా, నిన్ను నేను ఎలా సంతోషపెట్టాలి? పోనీ నేను పెద్దదాన్నయిన తర్వాత నీకిష్టమైన పనులు చేసినిన్ను ఆనందపర్చగలనంతే, ఇకనా ఆలోచన సరళిమారింది. నాగమ్యం, నాలక్ష్యం దేవుని సంతోషపెట్టాలి. ఎలా? నా చదువులో అంత తెలివైన దాన్ని కానందున చాలా డల్‌గా ఉండేదాన్ని. ఒక రోజు స్కూలులో ఇంటర్‌వెల్ సమయంలో నాతోటి విద్యార్థులంతా ఆటలు, పాటలతో సరదాగా గడిపేస్తున్నారు. నాకయితే ఏమీ చేయాలనిపించలేదు. వారంతా క్రొత్తగా వచ్చిన సినిమా కథలు చెప్పుకుంటున్నారు. నాకయితే వారితో ఏకీభవించాలనిపించలేదు. అకస్మాత్తుగా నాకు గతంలో దేవుడిని తిట్టాలనిపించినపుడు 'మంచి' అన్నప్పుడు దేవుని సన్నిధి ప్రసన్నత ఆవరించిన ప్రత్యేక అనుభవం మళ్ళీ నేను స్పష్టంగా అనుభవించాను. యీ వింత అనుభూతి దేవుని ఉనికిగా నాకు స్పష్టంగా తెలుస్తుంది. నా దేవునికి సూక్తులు చెల్లించడానికి నేనిపుడూ, ఎపుడూ సిద్ధంగా ఉంటున్నాను.

"నీవు ఆ స్నేహితులతో ఏకీభవించి సినిమా కథలు వింటూ కాలయాపన చేస్తే దేవుడు సంతోషపడగలరా? అనే భావం వెంటాడింది. నేనేమిచేస్తే దేవుని సంతోష పెట్టగలను? జవాబు కూడా నాకే తోచింది. నీ పని నీవు చేస్తే? అనగా నీవు

చేయవలసినది నీవు చేయాలి.

ఇక నేను చేయవలసిన బాధ్యతలేముంటాయి? నాయింటిపని స్కూల్లో చెప్పించి చేయాలని ధృఢంగా నిర్ణయించుకున్నాను. యీ సంఘటన తర్వాత మా ఉపాధ్యాయుని నన్ను నాపనిని చాల మెచ్చుకున్నారు. నాతోటి విద్యార్థినుల కూడా నన్ను చాలా అభినందించారు. నాకయితే ఆ దేవుని సన్నిధి నాకు కర్తవ్యాన్ని బోధించి నన్ను నిత్యమార్గంలోనికి నన్ను నడిపించింది. యీ అనుభవం వల్ల మొద్దుగా ఉండే నేను మంచి విద్యార్థినిగా తెలివైన దానిగా దేవుడే మార్చాడు. హల్లెలూయా.

నేను ఇంజనీరింగు కోర్సులో చేరుటకు కడప చేరాను. కాలేజీ హాస్టలులో నారూములో ఉండే విద్యార్థిని క్రైస్తవులమ్మాయి క్రీస్తు ప్రేమగూర్చి రక్షణానుభవం గూర్చిన అవగాహన ఆమెకులేదు. స్నేహితుల ఆహ్వానాన్ని మన్నించి క్రీస్తు ఎవరో తెలిసికోవాలని వెళ్ళాను. కృపాపరిచర్యల అధినేత టి.డి.ప్రసన్నకుమార్‌గారు టి.వి. ప్రసంగీకులు పరిచయం కల్గింది. పరిశుద్ధాత్మ శక్తితో మంచి ఉదాహరణలతో సాక్ష్యాల అనుభవాలతో ప్రార్ధనా శక్తి గూర్చి యేసుక్రీస్తు ఎవరు? ఎందుకీలోకంలో జన్మించి, బోధించి, సిలువలో రక్తంచిందించి శ్రమలుపొంది మరణించి తిరిగి లేచి తన శిష్యులందరిని గొప్ప విశ్వాసులను చేసారని పేతురుగారి గూర్చి వివరించారు. ప్రార్ధన చేయు విధానాల్ని తెలియచేసారు. ప్రార్ధన వల్ల మనకు రాగల శక్తిని గూర్చి వివరించారు. వీరి భావాలన్నీ వారి పుస్తకము అజేయమైన ప్రార్ధనా శక్తితో “అధ్యాయాల్లో వివరించారు. నిద్రాణంగా ఉన్న ప్రతి జీవితాన్ని చెలరేపే ప్రార్ధన ఫలితాలు విలువైనవి. సంఘ చరిత్ర గమనిస్తే యాజకులు పరిసయ్యులు, శాస్త్రులు సువార్త శక్తికి ప్రణమిల్లారు. అపోస్తలులు, విశ్వాసులంతా ఎడతెగక ఏక మనస్సులో ప్రార్ధించేవారు. విశ్వాసులు ప్రార్ధించే విశ్వాసులను తయారు చేసారు.

విశ్వాసంతో నిరీక్షణలో పరిశుద్ధాత్మకొరకు ప్రార్ధిస్తే దేవుడు ఇస్తాడని ఎదురు చూడటమే ఆమహిమకరమైన అనుభవమైయున్నది.

చాలాకాలం నిద్రాణంగా మాట్లాడిన ఒక శిష్యుడు పేతురు ఇపుడు కార్యోన్ముఖుడైనాడు. ఎలాంటి వ్యక్తికైనా ప్రార్ధన. ముందుకు నడిపించేట్టుగా చేస్తుంది. నాయకునిగా మార్చగలదు. ప్రార్ధన దేవుని సాధనంగా తయారు చేయగలదు. ప్రతి పనిముందు ప్రార్ధించాలి. ప్రార్ధన ఒక వ్యక్తిని మరింత ప్రార్ధన చేసేట్టుగా చేస్తుంది.

యేసు పోలికలోకి మార్చగలదు. ప్రార్థన చేయుట నూతన అనుభవంలోనికి వెళ్ళుట అనేక మెట్లు ఎక్కి వెళ్ళేట్లుగా చేయుట ప్రారంభిస్తుంది. యీ ప్రసంగం సూటిగానా హృదయాన్ని తాకింది. గత అనుభవాల్లో రెండుసార్లు దేవుని ఉనికి ప్రసన్నత ఆవరించిన అనుభవం తీవ్రంగా అనుభవించాను. అదే, ఈ క్రీస్తు నిజమైన దేవుడు నన్ను తెలివిగా మార్చి వివేకాన్ని బోధించినది క్రీస్తు రక్షకుడు. క్రీస్తును నేను పూర్తిగా నమ్మాలి క్రీస్తును నా స్వంతరక్షకునిగా స్వీకరించాలన్న తీవ్రవాంఛ కల్గింది. ఒక్కసారి మాత్రమే ఆరోజువిన్న పాట నన్ను తాకింది. మరలా ఎన్నడూ ఆపాట వినే అవకాశం రాలేదు. “కొనయాడి కీర్తించెదను ఆత్మతో సత్యముతో ఆరాధించెదను” రక్షణానుభవం అంటే యిదేనా అన్నట్లు వింతశాంతి ఆనందం నాలోకల్గింది. క్రీస్తును నిజంగా ఆత్మతో సత్యంతో ఆరాధించి స్తుతించి ఘనపర్చాలనే మనస్సుతో ఎన్నడెన్నడూ ఈ క్రీస్తు నా దేవుడని నిర్ణయించుకున్నాను. నన్ను ప్రభావితం చేసిన బైబిలు వాక్యాలు “రేపటిని గూర్చి చింతింపకుండా ఏమి తిందుయో యేమి ధరించుకుందుమో అని చింతింపకుడి ఇవన్నియు కావలెనని మీ పరలోకపు తండ్రికి తెలియును. మీరు ఆయన రాజ్యము నీతిని మొదట వెదకుడి అప్పుడన్నియు మీకనుగ్రహింపబడును.

దేనిని గూర్చి చింతింపకుడి గాని ప్రతివిషయములోను పార్దన, విజ్ఞాపనల చేత కృతజ్ఞత పూర్వకముగా మీ విన్నపములు దేవునికి తెలియజేయండి. దేవుని వాక్యము తేనెవలె మధురముగా నుండుటను బట్టి క్రమంగా బైబీలు చదువుట ప్రార్థించుట కృఫాఘడియల పరిచర్యకు శ్రద్ధగా హాజరగుటను బట్టి ఆత్మీయంగా నా చదువు పూర్తిగావరకు సహవాసంతో బలంపొందాను. మోసంతో సంపాదించిన సొమ్ము తేనెవలె తీయగా ఉంటుంది కానీ అది నోటికి సున్నంగా శూన్యంగా మిగిలేదితప్పదన్న సామెతను నేను అక్షరాలా పాటించేదాన్ని. నా జీవితంలో చాలా అపజయాలెన్నో చవిచూచాను. దేవునికి అవమానాలు లక్ష్యంకాదు కానీ, అవిధేయత సహించలేదని అర్థమయింది. అవిధేయతే దేవునికి అవమానం ఆపాదించడం అని గ్రహించి విధేయతతో వినయంగా దేవుని వెంబడించడం ఆరంభించాను దేవునికి మహిమకరంగా జీవించాలంటే అవమానాల గుండా కూడా సాధ్యమేనని గుర్తించాను. ఏపనికైనా దేవుని చిత్తానికి విధేయతతో లోబడుట జీవితంలో అతి ప్రాముఖ్యమైన అవసరము దేవుని నామానికి మహిమతెచ్చు రీతిగా జీవించాలి.యివి నా ఆశయాలు పాపము వల్ల వచ్చు జీతము మరణము. అనగా దేవుని నుండి పాపం మనలను దూరం చేస్తుంది. దేవుని బిడ్డలముగా

మనము పాపం చేస్తే వేరేవారికి అనగా మన సన్నిహితముగా నిలిచిన బంధువర్గానికి మలినము సన్నిహితముగా నిలిచిన బంధువర్గానికి తప్పక అంటుకుంటుంది. అందుకే మన ప్రవర్తన అతి జాగ్రత్తగా గమనించుకొని దేవుని చిత్తం చేయుట క్రీస్తుకు ఆహారమైన రీతిగా కాగలదు. రెండవదిగా పరిశుద్ధాత్మను ఎన్నడూ కోరుకోవాలి, మరియు పరిశుద్ధాత్మ నడిపింపుపై ఆధారపడాలి.

నేను 1996 సంవత్సరములో బాప్తీస్మ అనుభవాన్ని పొందాను. కృపా ఘడియల పరిచర్యతోనే ఆత్మీయానుభవాలన్నీ క్షుణ్ణంగా నేర్చుకున్నాను. ప్రసన్న కుమార్‌గారి అవిరామంగా యిచ్చిన ప్రోత్సాహం వల్ల క్రీస్తు సాక్షిగా నిలిచాను. దేవునికి, ప్రసన్నకుమార్ అంకుల్ గార్కి సదా కృతజ్ఞురాల్ని. నిరుత్సాహం తెచ్చిపెట్టేది ఎపుడూ సైతాను అని గ్రహించి ఎల్లప్పుడు స్తుతించాలి అంటూ నేర్చుకున్నాను.

2003 సంవత్సరంలో శేఖర్‌గారితో నాకు వివాహం జరిగింది. అద్భుతంగా ఆమెరికాలో స్థిరపడ్డాము. నాకయితే ఉద్యోగం లేదు. ప్రతి పనికి అనుభవం కావాలి. లేదా వీసా గ్రీన్‌కార్డు అయిన ఉండాలి. యివన్నీ మోసంతో ఉద్యోగం వద్దుగానీ నన్ను, నా చదువు గుర్తించి దేవుడే సహాయంచేయాలని ఆశతో ఒకనెల రోజులుగా ప్రసన్న కుమార్ అంకుల్ సలహా పాటించి ప్రతి దినము ఒక గంట ప్రార్థించుటకు వల్ల ఆశీర్వాదాలు పొందుకుంటావన్నారు. అట్లే ప్రార్థించిస్తుతించాను. ఒక నెల తర్వాత ఉద్యోగం వచ్చింది. దేవుని గొప్పదయను బట్టి దేవుని ఘనపరచి మహిమ పర్చాను.

నాకు అమెరికా జీవితంలో దేవుడే తోడుగా ఇమ్మానుయేలుగా ఉండి నడిపిస్తున్నారు. అమెరికారాక మునుపు వీసాకొరకు మద్రాసు వెళ్ళినపుడు నా భర్తనేను యేసు పిలుచుచున్నాడు. ప్రార్థనా గోపురం దర్శించి దీవెనలు పొందాము.

నేటికినీ నా భర్త శేఖర్ అండదండలతోనే సంపూర్ణంగా స్వేచ్ఛగా క్రీస్తును ఆరాధిస్తున్నాను. నాకు ఒకబాబు పుట్టుట ఉద్యోగంలో స్థిరపడుట, నా భర్త భక్తిలో సహకరించుట, యివన్నీ దేవుడే సమకూర్చాడు. ఆయనను విధేయతతో వెంబడిస్తే ఏమేలు చేయకమానరు. కడపలో శ్రీటి.డి.ప్రసన్న కుమార్ అంకుల్‌గారి ప్రసంగాలు యాహూ మెసెంజర్ ద్వారా కంప్యూటర్‌లో క్రమం తప్పక వారానికి మూడుసార్లు చూచి ఆత్మీయంగా ఎదుగుచున్నాను. యిటీవల నూజెర్సీలో జరిగిన ఫ్యామిలీ కాన్ఫరెన్సులో ఒక స్పీకరుగా కడపనుండి విచ్చేసిన డా॥ టి.డి.ప్రసన్న కుమార్ అంకులు

గారి ప్రసంగాలకు నేను హాజరుకా గల్గాను. అనేక మంది విశ్వాసులతో దేవుని ఆరాధించాను. నా భర్త శేఖర్ గారితో నేను అనేకమంది విశ్వాసులతో పరిచయం కల్గింది. ఈతరం క్రీస్తు సాక్ష్యులైన, రుచిచూచి ఎరిగితిని వ్రాసిన బాలగారు, స్వస్థత రక్షణ పొందిన రూపమైఖిల్‌గారు గ్రేస్ విజయాంటీ గార్ల పరిచయం ఆనందాన్నిచ్చింది. నేను కూడా ఈ సాక్షి సమూహంలో సభ్యురాలిగా నున్నందుకు దేవునికే స్తుతి మహిమ.

నా ఆత్మీయ జీవిత యాత్రలో చాలాసార్లు విఫలమయ్యేదాన్ని కొన్నిసార్లు ప్రభువు కొరకు బ్రతకాలని హతసాక్షిగానైనా క్రీస్తు కొరకు మహిమార్థంగా ఉండాలనే కోరిక ఉండేది. పరిశుద్ధాత్మ ఎలా పొందాలి, పరిశుద్ధాత్మకు ఎలా విధేయత చూపాలి? అని దీర్ఘంగా ఆలోచించేదాన్ని. దానిపై ప్రార్థించాను, "అమ్మా, అది శ్రమల మార్గము అరణ్య మార్గము. ఎన్నో క్రూరజంతువునెదుర్కొవాలి. పాములు మొదలగు విషజంతువుల కాటుకు గురికాగల ప్రమాదాలుంటాయి. నడిస్తే తప్పవు, దేవుని శక్తితో వెళ్ళితేనే కాపాడుబడగలము. పరిశుద్ధాత్మ శక్తితో సైతానును కూడా ధైర్యంగా ఎదిరించగలము". అని హెచ్చరించారు. మీలో ఆత్మ నివసిస్తుందనీ మీరెరుగరా? అని సౌలుఅన్నారు. నాకయితే ఆత్మను పొందిన కొందరి ప్రవర్తన, యితరులను హేళన చేసిందిగా ఉండుట. గమనించి, నాకీ పరిశుద్ధాతమ్మ వద్దులె అన్నట్లుండే దానిని. నేనయితే పౌలు, దావీదు యిద్దరూ ఆత్మాభిషేకాన్ని పొంది కూడ. సౌలు అవిధేయత వల్ల దేవుని ఆశీర్వాదాలకు దూరమై, పతనమయ్యాడు. దావీదు విధేయతతో దీవెన పొందాడు.

పరిశుద్ధాత్మ పొందాక విశ్వాసంతో నిలబడాలి లేకపోతే అన్యులు అసహ్యించుకోగలరని భయం, నాకు సుపరిచితమైన వ్యక్తికి సరియైన ఆత్మీయ ప్రార్థన అందనందున ఆత్మహత్యచేసికొని స్వస్థత లేక చనిపోవుట చూచాను. యీ అనుభవాన్ని బట్టి పరిశుద్ధాత్మ కోరుట అవసరమని ప్రభుని ప్రార్థించాను. ఒకరు ప్రయానించే కారు బ్యాటరీ పాడవకుండా వుండాలంటే వాడాలమ్మా పరిశుద్ధాత్మ సాధన చేసికో అని ప్రసన్నకుమార్ అంకుల్ హెచ్చరించారు. ప్రభువు కూడా నాకు మంచి పాఠాన్ని నేర్పారు.

"అమ్మా, నీముందు అరణ్యమార్గముదనుకో, నీవు నడిచి వెళ్తే ప్రమాదాలు తప్పవు. కాదు నేను నడిచే వెళ్తాను అని మొండితనం చూపరాదు.

దేవుడు నీకు యింటి ముందుగా హెలికాప్టరు ఉంచారనుకో అది ఉపయోగించుకొని పైకి వెళ్ళినపుడు ఆ సమస్యలన్నీ పై నుండి చూడగల్గినపుడు నీ

దృక్పదము తప్పక మారుతుంది. నీ పరిస్థితులు చక్కబడతాయి హెలికాప్టరు ఎక్కాలి. అది వాడాలి. 3 సంవత్సరాల సహవాసానుభవంలో ఆత్మతో నింపబడ్డాను.

కానీ దానిని పెంపొందించుకోలేదు. దానికై విధేయతతో ప్రస్తుతం ప్రార్థిస్తున్నాను. అజేయమైన ప్రార్థనాశక్తినన్ను మార్చింది. క్రీస్తు బిడ్డగా విశ్వాసంలో నిలబెట్టింది. నేను నమ్మిన నా క్రీస్తు “ఆశ్చర్యకరుడు. ఆలోచన కర్త, బలవంతుడైన ప్రభువు. నిత్యడగు తండ్రి, సమాధానకర్త నా రక్షకుడు. యెషయా 9:6

# నన్ను సేవకై పిలిచిన క్రీస్తు సమర్థుడు



హెప్సిబా ఫిలిప్పు, న్యూజెర్సీ, అమెరికా.

"ప్రేమతో నన్ను పిలిచితివి ప్రభూ,
ప్రీతితో నన్ను రక్షించితివి
హేతువు లేకయే ప్రేమించిన నా యేసుకు
నేనేమి యివ్వగలను?
నా రక్షణపాత్రను చేబూని నీకై
కృతజ్ఞతలర్పిస్తాను.

నేను నమ్మిన యేసు గొప్పరక్షకుడు. నా జీవితగమ్యం సూటిగా తెలియజేసి, తన సేవలో నడిపిస్తున్న క్రీస్తు వందనీయుడు.

1. నా బాల్యం : హైందవ సాంప్రదాయాలలో నిష్ఠగల ఆచారాలు, పూజలు చేసే కుటుంబంలో జన్మించాను.

శ్రీ హనుమారెడ్డి సుజాత గార్లకు డిసెంబరు 11వ తేదీ 1973లో గుంటూరు జిల్లాలో పెనుమాక అనే గ్రామములో జన్మించాను. నాకన్నా పెద్ద అక్క రత్నకుమారి నేటికి క్రీస్తు లేని హిందువుగానే జీవిస్తుంది. రెండవ సంతానంగా నేను జన్మించాను. నా పేరు కల్లం నాగజ్యోతి. క్రీస్తు రక్తంలో కరుగబడి రక్షణ స్థిరతను పొంది ముంచుట ద్వారా బాప్తీస్మం పొందాను. పేరు హెప్సీబా (Hepsiba) గా మారింది.

వారు నా జనులనియు అబద్ధములాడ నేరని పిల్లలనియు అనుకొని ఆయన వారికి రక్షకుడాయెను. నేడు మాకు క్రీస్తు రక్షకుడయ్యారు. తండ్రి వ్యవసాయకుడు మా వూరిలో మంచిపేరున్న పెద్దగా, ఆర్థిక స్తోమత గల సామాన్య గృహస్థ జీవితంలో సవ్యంగా మా జీవితం సాగించేవారము. క్రీస్తును అంగీకరించుటకు దేవుని ప్రణాళికలో

ఎన్నో విభిన్న పద్ధతులుంటాయి. తల్లిదండ్రుల ప్రార్ధనలు గానీ, గొప్ప ప్రసంగాలు గానీ, వ్యాధిగ్రస్తులనుట గానీ యితరుల నీలాపనిందలు గానీ, ఎన్నో అసహనాల అనుభవాలు, ఆందోళనలు యిట్టి బాధ సమస్యలతో క్రీస్తు ప్రేమకు ఆకర్షింపబడి, క్రీస్తు బిడ్డలుగా నిలిచి, వారికి క్రీస్తు రక్షణకర్త కాగా, ఆయనే ఆదరించి ప్రేమించు సమర్థుడని తెలుసుకోగలరు. ఆ రోజుల్లో తుఫానులు, సునామీ ప్రభావం వల్ల పొలాలలో పంటలన్నీ పాడయిపోయాయి. మాకున్న ఆస్తులన్నీ తరిగిపోయాయి. అప్పులపాలయ్యాము. మా అమ్మమ్మ తాతయ్య గారు విజయనగరం జిల్లాల్లో సాలూరులో ఉండేవారు. మా కుటుంబము వారితో కలసి అందరం కలసి జీవించేవారం. క్రొత్త ప్రాంతానికి అలవాటు చేసుకొనే రోజుల్లో, మా యింటి ప్రక్క నివసించే క్రైస్తవ కుటుంబముతో పరిచయం ఏర్పడింది. వారు కుటుంబ ప్రార్ధన సక్రమంగా చేసుకొంటూ కమ్మని సంగీతం మిళితమైన అర్ధవంతమైన పాటలు శ్రావ్యంగా పాడేవారు.

“నా ప్రాణ ప్రియుడా యేసురాజా
అర్పింతును నా హృదయార్పణా....

విరిగి నలిగిన ఆత్మలోను, హృదయ పూర్వక ఆరాధనతో సత్యముగా మరొకపాట, నాతల్లి మరచినా, నా తండ్రి విడచినా, నన్ను విడువక కాపాడిన నా ప్రేమస్వరూపా, నా కష్టమందు నా బాధలందు, కనుపాపవలె కాపాడిన నా ప్రేమస్వరూపా, యెహోవా నా కాపరి, నా ఊపిరి నాకు లేమి లేదు. ఆ పాటలు పాడు సందర్భంలో వారిలో ఆనందం, సంతృప్తి శాంతి కన్పించేది. ఏ చీకు చింత లేనివారై ఈ క్రైస్తవులెంతో సంతోసభరితులై సంగీతాలు పాడుటకు హేతువేమి? అంటూ ఆలోచించేదాన్ని. నాకయితే పాటలంటే చాలా యిష్టంగా ఉండేది. మా పెంపకంలోకి క్రైస్తవులు నిమ్న జాతీయులని క్రైస్తవులు వారి దేవుడుగా, నమ్మేవారు అని భావించాను. మా ఆళ్ళంతా వారితో కలసి ఉండేవారు కాదు. ప్రక్కింటి వారితో పరిచయంగా ఉండుట మా స్వకీయులకు నచ్చేది కాదు. మా యింటిప్రక్క నివసించే సంఘకాపరి గారి పేర్లు శ్రీ ప్రసాద్‌కుమార్‌గారు, భార్య పేరు స్వర్ణలత గారు. చాలా ప్రేమగల వారు. స్నేహభావంతో ఎపుడు చెరగని చిరునవ్వుతో ఆప్యాయత కనపర్చేవారు. వారి ప్రేమను చూచిన తర్వాత నా స్వంత యింటివారు గానీ నా బంధువర్గం గానీ ఎన్నడూ అంతటి ప్రేమను ప్రదర్శించలేదు. మా యింట్లో నిర్మలమైన ప్రేమతో కేరింతలు కొట్టగల ఆనందోత్సవాలు ఏనాడూ కన్పించలేదు. యింటినిండా స్వంతవారున్నను ఒకరితో

ఒకరు మనస్సు విప్పి మాట్లాడుకోలేని ఒంటరివాళ్ళుగా నుండేవాళ్లు. సముద్రములో ప్రయాణిస్తూ త్రాగేనీరు కరువైన స్థితి అనిపించేది ఎవరి గోల వారిదే. ఎవరి వుద్యోగాల హడావుడిలో సమయాన్ని గడిపేవారు. నా భావాలైనా యిష్టాలైనా మనస్సు విప్పి చెప్పుకొనే గతి లేని స్థితిలో గమ్యంలేని జీవితంగా ఉండేది. నిరాశలో నిస్పృహలో నిలిచాను. ఒకరితో నొకరు మాట్లాడేందుకు సమయాన్ని కేటాయించడానికి కష్టంగా ఉండేది.

అట్టి అసహాయస్థితిలో పాస్టరుగారి కుటుంబం నా మనస్సుకు దగ్గరయ్యారు. వారి విలువైన సమయాన్ని నాకోసం హెచ్చించడానికి యిష్టపడేవారు. ఆత్మల సంపాదన భారంగల మంచి క్రైస్తవుల ఉన్నత ఆశయము క్రీస్తు ప్రేమ చూపుటయేనని గ్రహించాను.

పాస్టరు గారికి నలుగరు సంతానము అయినా, నన్ను కూడ వారి బిడ్డలతో సమానంగా ప్రేమ కనపరచేవారు. ఆరోజుల్లో వీరు కనపరిచే ఆప్యాయతకు అర్ధం తెలిసేది కాదు.

ఎందుకో నన్నంతగా వీరి కుటుంబం అంతా ప్రేమిస్తున్నారు? అన్న ప్రశ్న నాలో ఉండేది. క్రమముగా క్రీస్తును పరిచయం చేయుట కారంభించారు. నాకయితే క్రైస్తవుల దేవుడిని గూర్చి తెలుసుకోవాలనే ఆసక్తిలేదు. “బైబిలు చదువుకో” అని చెప్పేవారు. నాకసలు యిష్టంలేకపోగా కోపము వచ్చేది. “అమ్మా, చూచేవా? బైబిలు చాలా అర్ధవంతంగా ఉంటుంది. ప్రయత్నించు.” అనగానే తప్పించుకోదలచి, “చదివానండి” అని చెప్పేదాన్ని. కాని ఒక్కమాటయినా తలలోకి ఎక్కేది కాదు.

**<u>రెండవ మెట్టు :</u>**

మా అమ్మమ్మ గారి తల్లి వృద్ధాప్యంలో యింటింటికి సువార్త బోధించే క్రైస్తవుల ప్రభావం వల్ల విశ్వాసిగా క్రీస్తును వెంబడించింది. ఆమె వృద్ధురాలు. ఆమెను జేజి అంజమ్మ అని పిలిచేదాన్ని. ఆమె అమాయక భక్తి విశ్వాసాలు, సహ విశ్వాసులతో ఆరాధించాలనే తపన ఆశ్చర్యపరిచేది. ఒకరోజు నా చెంత చేరి, “అమ్మా జ్యోతీ, మీ యింటికి సమీపంలో క్రైస్తవులు ఆరాధించి చర్చికి నన్ను తీసుకొని వెళ్ళగలవా? అని ప్రాధేయపడింది. బాప్తీస్మ అనుభవం, ఆ తర్వాత దేవుని ప్రేమలో సహవాసానికైన తపన ఊపరి వంటిదని అర్ధమయింది. చేపకు నీటిలో ఉండే స్వేచ్ఛ నేలపై ఉండని రీతిగా విశ్వాసికి ఆరాధన అవసరము. మా యింటి ప్రక్కగా నివసిస్తున్న పాస్టరు గారు

నడిపించు సంఘారాధనకు జేజి అంజమ్మను తీసుకొని, నేను కూడా వెళ్ళాను.

అది 1990 ఫిబ్రవరి నెల. అదే రోజున మా నాన్న నన్ను అతిగా ప్రేమించిన నాన్నగారి మరణం నన్ను కృంగదీసింది. క్రీస్తు గూర్చి తెలియని నేను, మా కులదేవతల ఉగ్రత వల్ల మా నాన్న మరణించాడని అపోహలో పడిపోయాను. పలు భయములు బలముగా ఆవరించాయి. కానీ సమస్త జ్ఞానమునకు మించిన క్రీస్తు సమాధానం నాలో నెలకొంది. ఎందుకో నాకు క్రీస్తు ఆరాధనకు వెళ్ళాలనే ఆశ అంకురించింది. ఆదరణనిచ్చి ధైర్యపరచి ప్రోత్సహించుటకు పాస్టరు కుటుంబము సహకరించారు. అన్నిటికంటె మించిన క్రీస్తు ప్రేమ నన్ను నిలబెట్టింది. క్రమంగా క్రీస్తును ప్రేమించుట కారంభించాను. నాకు "ఆశియా" అనే మంచి స్నేహితురాలుండేది. ఆమె ముస్లిము అమ్మాయి. ఆమె లోకాశలతో జీవిస్తూ అక్రమ సంబంధాల నేర్పరచుకొని పతనమగు స్థితి చేరుట నన్ను చాల బాధించేది. ఆమె జీవితం సరియగుటకు ఎవరు బాధ్యత వహిస్తారు? నాకు చాలా దుఃఖంగా, వేదనగా ఎండేది.

**మూడవ మెట్టు :**

ప్రార్థన చేయాలని ఒకరోజు ఆశ కల్గి నా స్నేహితురాలిని మంచి వ్యక్తిగా ప్రార్థించుట కారంభించాను. గదిలో కన్నీటితో ఒంటరిగా ఏడుస్తున్న వేళల్లో అకస్మాత్తుగా గదంతా దేదీప్యమానమైన కాంతి నిండింది. ఒక వ్యక్తి ఆకారాన్ని స్పష్టంగా చూచాను. ఆ వ్యక్తి ఆకృతి క్రమంగా కదలివచ్చి నేను ప్రార్థిస్తున్న పడక చేరింది. నా కాళ్ళను సమీపించి నా పరుపు తాకింది. ఆ వ్యక్తి స్వరం చాల మృదుమధురంగా మెల్లగా మాట్లాడసాగింది.

"నా కుమారీ, భయపడకు. నిన్ను బలపరచు దేవుడను నేనే. నీకు సహాయకుడను నేనే." ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాను. దిగ్గున లేచి, ఎవరా వ్యక్తి అని తేరి చూచుసరికి ఆ గదినిండా చీకటి మిగిలింది. చేసేదేమీ లేక తెల్లవారే వరకు కనిపెట్టాను. పెందలకడనే లేచి, పాస్టరు గారింటికి పరుగెత్తాను. నా హృదయంలో కలవరాన్ని, ఆ వ్యక్తి నాతో పల్కిన మాటల్ని అర్థం చేసుకోగలవారు. ప్రేమగల పాస్టరు గారేనని నాకు నమ్మకముంది.

"అమ్మా, జ్యోతి, భయపడకు అనే మాట బైబిలు గ్రంథంలోనిదే. దేవుడే నీతో స్వయంగా మాట్లాడారు. చాలా గొప్ప అనుభవం పొందావు. ధన్యురాలవు." బైబిలు

తెరిచి సరిగ్గా అవే మాటలు చదువుట నాకు పరమాద్భుతముగా తోచింది.

నేను నీతో చెప్పియున్నాను. "భయపడకుము. నేను నీ దేవుడనై యున్నాను. దిగులు పడమకుము. నేను నిన్ను బలపరతును. నీకు సహాయము చేయువాడను నేనే. నీతియను నా దక్షిణ హస్తముతో నిన్ను ఆదుకొందును.

**యోష 41:8** – నేను నిన్ను ఏర్పరచుకున్నాను. భూదిగంతముల నుండి నిన్ను పిలిచానని" వివరాలు బైబిలలో నాకై ఉంచారు. నమ్మాను. దేవుని వాక్యం నా పాదములకు దీపము నా త్రోవకు వెలుగు నేనే లోకానికి వెలుగును. మీరు లోకానికి వెలుగై యున్నారు. నేనే మార్గాన్ని, సత్యాన్ని, జీవాన్ని, అని చెప్పిన క్రీస్తు బోధల సారాన్ని గ్రహించుటకు లూథియా వలె నా హృదయాన్ని తెరిచాను. ఆత్మీయ అంధకారాన్ని తొలగించారు. నాలో గల బలహీన పాపాలన్నీ గ్రహించగల్గారు. నా పాపహృదయం అపనమ్మకము, అశాంతి, ఆనంద విహీన జీవితాన్ని క్రీస్తుపాదాల చెంత అర్పించాను. క్రీస్తు బోధల సారాంశాన్ని అందలి సత్యాలను గ్రహించుట కారంభించాను. నాలో అశాంతి ఎందుకు నిలిచిందో స్పష్టంగా అవగాహన కలిగింది.

**రోమా 1 : 29, 30 రోమా 3 : 9, రోమా 5 : 9** – పౌలు మహాభక్తుడు, పాపాల జాబితాను అందరూ గుర్తించాలని వివరంగా పత్రికలలో వ్రాసారు. నా పాప దుస్థితికే మోకరించి ప్రార్థించి పశ్చాత్తాపంలో క్రీస్తు పాదాలనాశ్రయించాను. మాట తప్పువారు, అనురాగ రహితులు, పాపము చేయువారిని సమ్మతించు వారిగా ఉండరాదని గ్రహించాను. అందరూ పాపానికి లోనై యున్నారు. నీతిమంతు డొక్కడైనా తరు దేవుని వాక్యంచే పట్టబడి క్రీస్తు రక్తంలో కడుగబడిన అనుభవం కల్గింది. చెప్పనశక్యమైన శాంతితో హృదయం నింపబడింది.

క్రీస్తు రక్తధారల అనుభవంతో ఆక్షణంలో నన్ను తన బిడ్డగా నీతిమంతురాల్నిగా తీర్చబడ్డానన్న స్థిరనిశ్చయత కల్గింది. రాబోవు ఉగ్రత నుండి తప్పించబడే యోగ్యత పొందానని నమ్మాను. ప్రతివ్యక్తికి క్రీస్తుతో మారుమనస్సు అనుభవం అత్యవసరమైన అనుభవము.

## నాల్గవ మెట్టు :

**రక్షణ స్థిరత :** క్రైస్తవ విశ్వాసిగా రక్షణానుభవాన్ని పొందిన వ్యక్తి దేవుని వాగ్దానాలను పూర్తిగా నమ్మగల్గితే అద్భుతాలను చూడవచ్చును. నాకు ఒక సంవత్సరం

చాల భారంగా గడిచింది. ప్రభుని మాట చొప్పున మా ఊరికి వెనుకనున్న పాఠశాలలో నా డిగ్రీ పూర్తయిన వెనువెంటనే ఉద్యోగం లభించింది. కనీసము ప్రక్కింటికయినా వెళ్ళడానికి యింటివారి అనుమతి లభించేది కాదు. దేవుని ప్రార్థిస్తూ కనిపెట్టగా, మా అమ్మ తాతగారి అనుమతితో విజయవాడలో ఉద్యోగానికి అతికష్టంమీద ఒప్పుకొన్నారు.

దేవునికసాధ్యమైన దేమైనా కలదా! నేనయితే ఎంతో సంబరపడ్డాను. దేవుని సేవించడానికి తగిన స్వేచ్ఛ లభించింది. ఎంత సమయమైనా దేవుని ఆరాధించే తరుణాలు లభిస్తాయని ధైర్యపడ్డాను. ఒకరోజు ఆదివారాధానలో వాక్యం నన్ను ఉజ్జీవపరచింది. పేతురు పత్రికలో అమూల్యమైన రక్తంతో కడుగబడ్డారని ఏడుసార్లు ఉచ్చరిస్తాడు. 1 పేతురు 1:4 2 పేతురు 1 : 4. మొదటిగా అమూల్యమైన విశ్వాసం 1 పేతరు 1 : 7 నశించిపోవు సువర్ణము పరీక్షకి నిలుచునట్లు విశ్వాసము నిలిచినవై మెప్పు మహిమ ఘనతకు నిలుస్తుంది. 1 పేతురు 1 : 18, 19.

**అమూల్యమైన వాగ్దానము 2 పేతురు 1 : 4 అమూల్యమయిన రాయి 1 పేతురు 2 : 7**

5వ మెట్టు :

**ఉద్యోగము - సేవ :** గతంలో పాస్టరు గారి ప్రసంగాల ఫలితంగా దేవుని సంపూర్ణ చిత్తానికి నన్ను సమర్పించుకొనుటకు నా హృదయాన్ని సిద్ధపరచింది. విజయవాడలో నా ఉద్యోగ సమయంలో విశ్వాసిగా నున్న నా జీవితం దేవుని సేవకురాల్నిగా మార్చింది.

If all can be teachers
Who can be peachers

నా జీవితాన్ని క్రీస్తు కొరకే జీవించాలని ఆశించి ఆయన చెప్పినట్లుగా విధేయతతో చిత్తము ప్రభువా అని ఏ సమయమైనా, ఆయన పనిని నిర్లక్ష్యం చేయకుండా క్రమంలో బాధ్యతగా చేయడానికి సిద్ధపడ్డాను.

గొప్ప విశ్వాసుల సాక్ష్యాలు, వారి నడిపింపు వల్ల బైబిలు అర్థవంతంగా చదువుట, ధ్యానించుట నేర్చుకొన్నాను. వారిలో జోసఫ్ శ్రీనివాసరెడ్డిగారు రాజమండ్రి పాస్టరు గారు నన్ను బాప్తీస్మానికి నడిపించారు. సంపూర్ణ సేవకై నాకు ప్రేరణనిచ్చింది. వీరి సందేశాలు వింటూ,మంచిసహకారిగా ఉంటూ, స్వంత సోదరి వలె మెలిగాను.

మరికొందరి నూతన విశ్వాసులతో పరిచయం ఆశించాను కానీ శ్రీనివాసరెడ్డి గారు చాల ప్రత్యేక పద్ధతిలో తన సేవ వరకే నన్ను పరిమితం చేస్తూ ఎక్కడికీ పంపుటకిష్టపడేవారు కాదు.

అప్పట్లో IEM క్యాంపస్ క్రూ నేడు కార్యక్రమాల్లో చాల ఆసక్తి చూపించాను. గొప్ప దైవ జనుల ప్రసంగాల సారం నన్ను ఆకర్షించింది.

లూకా 5 : 28 – సమస్తము విడిచి దేవుని వెంబడించుటలో పరలోకంలో దాగిన బహుమతి పట్ల ఆశకల్గేది దాని ప్రభోదానికి లోడాలనిపించింది. నా కుటుంబీకులకు చెప్పాలంటే చాల భయపడ్డాను.

సమస్తం విడిచి క్రీస్తును వెంబడించుట అవివాహితగా చాల క్లిష్టపరిస్థితియే. అందుకే పాస్టరుగారు నన్ను వెళ్ళవద్దని ఆటంకపరిచారు. యీ పోరాటంలో ఒకటిన్నర సంవత్సరాలు నిర్లిప్తంగా గడిపేసాను. ఏదోరీతిగా సేవ చేయాలని నిశ్చయించుకున్నాను. గతంలో అప్రయోజకురాల్నిగా నున్నాను గానీ నేడు నా పనులో సేవలో క్రమేణా ప్రయోజకురాల్నిగా తీర్చిదిద్దుటలో క్రీస్తు నన్ను మలచారు.

నా జీవితాన్ని గ్రహించిన అమ్మ విశ్వాసంతో స్థిరపడి బాప్తీస్మం తీసుకొంది. కానీ ఆత్మీయపరిపక్వత పూర్తిగా లేదు. దేవుని ప్రేమను మాత్రం గ్రహించి శాంతిని పొందింది.

నాకు ఆత్మీయతతో సాగుటకు నాకు అమ్మ మంచి తోడుగా నున్నందుకు పరమానంద భరితురాలనయ్యాను. నాకు వివాహం చేయాలని నాన్నగారు లేనందున తాతయ్య బాధ్యత వహించారు. నాకు మాత్రం వివాహజీవితం పట్ల ప్రత్యేక కోరికలుండేవి. నాకు కాబోయే భర్త తప్పక క్రైస్తవుడిగా వుండాలి అతడు దైవజనుడై ఉండాలి. గొప్ప, పేద, జాతి, మత కులానికతీతుడై వుండాలి. ఇదే నా మాటగా అమ్మతో తాతయ్యతో స్పష్టీకరించాను. ఏ కులమైనా సరే క్రీస్తును అంగీకరించిన తర్వాత క్రైస్తవులపై గల ఏహ్యాభావాల్ని దూరపరచుకొని క్రీస్తు స్వారూప్యంలోకి ఎదిగిన గొప్ప మనస్సుతో ప్రేమజీవులుగా రూపాంతము కాగలరని నమ్మాను. నా వలె సంపూర్ణ సేవా భారం వహించగల దైవప్రీతిగల వ్యక్తి భర్తగా రావాలని సవినయముతో ప్రార్థించాను. నా భావాలను గౌరవించి ప్రోత్సహించుటకు పాస్టరుగారి సహకారం ఎంతో ఉంది.

అనుకోనిరీతిగా మంచి క్రైస్తవ సంస్థ OM (Operation Mobilization) (సికిందరాబాదు) వారి కార్యక్రమాలతో పరిచయం కల్గింది.

వీరి సంస్థలో చేరాలంటే దరఖాస్తు పెట్టాలి. దానికి సిఫారసు పాస్టరుగారే వ్రాసి యివ్వాలి. యిది వారి ప్రత్యేక పద్ధతి. నన్ను వేరేప్రాంతంలో సేవార్థం పంపుటకు పాస్టరుగారు చాల వ్యతిరేకించేవారు. నా సహకారం లోపిస్తుందని ఆయన పేరాశ. నాకు మాత్రం క్రొత్త ప్రాంతంలో క్రొత్తవ్యక్తులలో క్రొత్త అనుభవాలు పొందాలి, ఆత్మీయంగా ఎదగాలనే కాంక్ష తీవ్రం కాసాగింది. ప్రార్థన చేసుకొని, స్వంతంగా దరఖాస్తు పంపించేశాను. నా స్నేహితురాలు పద్మతో ఒకరాత్రి ఉపవాసముండి గోజాడి ప్రార్థించాను. ఎస్తెరు చెలికత్తెలలో చేసిన ప్రార్థన సఫలత నిచ్చినరీతిగా 4 నాలుగు రోజులలో అంగీకారం తెలిపారు. పాస్టరుగారితో చెప్పకుండా యీ కార్యక్రమాల్ని నిర్వహించుటను బట్టి భీతి చెందాను. పాస్టరుగారి ప్రమేయం లేకుండా నేను బయటకు వెళ్ళలేదు. నాకున్న ఒకే ఆయుధం ప్రార్థనే మరలా వినయంతో ప్రార్థించసాగాను. “ప్రభువా, పాస్టరుగారి మనస్సు నాకు అనుకూలంగా మారి కోపం లేకుండా నా అభ్యర్థన అంగీకరించి ఆమోదించి నన్ను సేవకై దూరంగా పంపునట్లుగా సహాయం చేయండి. ఆమెన్. నేను సేవలో తర్ఫీదు పొందుట నీ చిత్తమయితే పాస్టరుగారు అంగీకారంతో వెళ్తాను. లేనిచో మౌనంగా నీ చిత్తం అదేనని సరిపెట్టుకోగలిగాను. “ నీ చిత్తమే సిద్ధించుగాక ప్రభూ” అంటూ గెత్సమని ప్రార్థన చేసుకున్నాను. దేవుడిచ్చిన మొండి ధైర్యంతో పాస్టరుగారితో సంప్రదించాలని వారింటికి వెళ్ళాను.

నేను వారింటికి వెళ్లేసరికి పాస్టరుగారు వారి బిడ్డలతో సర్దాగా గడిపే విరామ సమయంగా చూచాను. నన్ను చూచి చాల ఆప్యాయంగా పలకరించి ఆహ్వానించారు. నా అభ్యర్థనను త్రోసిపుచ్చలేదు. ఆనందంగా అంగీకరించాను. యిది కేవలము దేవుడే తన చిత్తము నెరవేరుటలో పరిశుద్ధాత్మ తన వంతు కార్యక్రమాన్ని అద్భుతంగా సిద్ధం చేయగలరని దృఢంగా నమ్మి, దేవుని మనస్సారా స్తుతించి ఘనపర్చాను.

కొండలను పెకలించగల ప్రార్థనాశక్తి ఫలితంగా క్రీస్తుతల్లి మరియను చేర్చుకొనుటకు యేసోబుకు రాత్రి దర్శనం ద్వారా బోధింపబడుట యిట్టి రీతియే నని గ్రహించాను. పాస్టరుగారి మనస్సు మార్చింది ప్రార్థనా ప్రభావమే.

పాస్టరుగారికి ప్రభువే బోధించి ఒప్పించారని పాస్టరు సాక్ష్యం చెప్పారు. దేవుని సేవలో కొనసాగుటకు వివాహ జీవితం ఒక మంచి మలుపు కాలగలదని ఆశించాను. వివాహం ద్వారా పర్వతానుభవాలు లోతైన ఆత్మీయతత్వాలు చేర్చుకో గలరని దృఢంగా విశ్వసించి నిరీక్షించాను.

మంచి బోధకుడిగా యౌవ్వనంలో క్రీస్తును వెంబడించు దైవజనుడైన ఫిలిప్‌గారి సంబంధం స్నేహతులైన ప్రభువు బిడ్డలద్వారా దేవుడే పంపారు. నా బంధువులెవ్వరూ యీ వివాహానికిష్టపడలేదు. కారణమేమనగా క్రైస్తవులంటే దురభిప్రాయాలుండేవి. నా సంఘస్తులు, నా తల్లి సమ్మతితో 30 దినాలు ఉపవాసంతో కనిపెట్టిన తర్వాత వివాహానికి సంసిద్ధమయ్యాను. నేను ప్రార్థన ద్వారా నిరీక్షణతో కనిపెట్టిన శుభఘడియ రానే వచ్చింది. అదొక అద్భుత అనుభవం. 1999 సంవత్సరం ఫిబ్రవరి 11 వివాహం జరిగింది. తండ్రి లేనిదాననే ప్రేమతో బంధువులంతా వచ్చారు. పెండ్లి కూతురిగా నేను నిలిచి నా క్రైస్తవ సాక్ష్యాన్ని అందరికి వివరించాను. ఐదుమంది ఆత్మపూర్ణుల సందేశాలు మా బంధువుల హృదయాల్ని చలింపచేసాయి. ఆరోజు కొందరు రక్షింపబడ్డారు. మరికొందరు హృదయాల్లో వాక్యం విత్తబడింది.

నా వివాహవేదిక నా బంధువర్గానికి రక్షణానుభవానికి అనుకూల అవకాశాన్నిచ్చినందుకు దేవుని స్తుతించాను.

## భర్త ఫిలిప్ గారితో సేవారంభం

**6వ మెట్టు :**

అవివాహితుడుగా నున్న నా భర్త ఫిలిప్ గారు దేవుని పిలుపు నందుకొని ఉత్తరభారతాన అమృత్‌సర్ పంజాబులో సువార్త సేవ ఆరంభించారు. మారుమూల గ్రామాల్లో నున్న క్రైస్తవ విశ్వాసులను బలపర్చేవారు. ఆ రోజుల్లో పొలిటికల్ పార్టీ విభేదాలు విస్తృతంగా ఉండేవి.

క్రీస్తు సేవకు వ్యతిరేకత ముమ్మరంగా ప్రబలిన రోజులను బట్టి దేవుడు పాములు పావురాలవలె వివేకం నిష్కల్మషత్వాన్ని కల్గియుండాలనే ఆదేశాలకు లోబడ్డాము.

దాతృత్వంతో సహకారాన్నందించు. స్వచ్ఛంద సేవకులైన ఎమ్మాయి ఛారిటబుల్ సొసైటీలో చేరాము. స్థానిక ప్రజలకు అండదండల నందిస్తూ క్రీస్తును గూర్చి సాక్ష్యమిచ్చుటకు ఆత్మల రక్షణభారంతో సేవ కొనసాగించాము.

ఈ ప్రణాళిక వల్ల ఉచిత నేత్రచికిత్స శిబిరాలు, కుటుంబ సంక్షేమ కార్యక్రమాల వల్ల సువార్త కొరకు మార్గాలు తెరవబడునట్లు కన్నీటితో ప్రార్థించి కనిపెట్టాము. యిట్టి సేవలో ఆత్మ సంతృప్తి ఆనందం మెండుగా లభించేది.

దేవుని మహిమార్థం నేను కోరిన సేవ, నాకు దేవుడిచ్చిన భర్త

సహకారంతో ఆహ్లాదంగా సంతోషంగా సాగించు కృప ఆ ప్రభువే నాకిచ్చారు. నేటికి ఆ సేవా ఫలితంగా ప్రభువు మాకు గొప్పధన్యతనిచ్చి ఆరు సంఘాలను స్థాపించుటకు సహాయం చేశారు. ఒక సంఘం సిక్కుల పుణ్యక్షేత్రమన బడు అమృతసర్‌లోను, మిగిలిన సంఘాలు దానికి సమీప ప్రాంతంలో గల గ్రామాలలో క్రీస్తుకు సాక్ష్యాలు ఏర్పడ్డాయి. విశ్వాసులు ఎడతెగని ప్రార్ధనాత్మ గల గుంపులుగా నేడు ప్రార్ధిస్తున్నారు.

**2003 సంవత్సరంలో మలాకీలో 3 : 12.** లో వాగ్ధానం స్వతంత్రించుకున్నాను.

ఆనందకరమైన దేశములో మీరు నివసించెదరు. అన్య జనులందరును మిమ్ములను ధన్యులందురు సుదూర ప్రాంతమయిన అమెరికాలో ప్రవేశం కల్గించు ధన్యతనిచ్చారు. అమెరికాలో విభిన్న సంఘాలలో నున్న వివిధ భాషలు మాట్లాడు వారి మధ్యను ప్రవాసాంధ్రుల మధ్యను పరిచర్య చేయు భాగ్యం ప్రభువు కల్గించారు. యీ ప్రత్యేక పిలుపును మాకు అనుగ్రహించిన విశ్వాసులకు మేము కృతజ్ఞత కల్గియున్నాము. జత పనివారమై సేవలోనే ఉన్నాము. శ్రీ విజయరాజుగారు గతంలో ఇండియన్ ఎయిర్‌ఫోర్సులో పనిచేసేవారు. సేవ పిలుపునందుకొని ఉద్యోగము విరమించి మేము రాజస్థాన్‌లో స్థాపించిన సంఘాల బాధ్యతలన్నీ ఆనందంగా స్వీకరించారు. నిర్విఘ్నంగా ప్రభువే నాయకుడై ఆ పరిచర్యను కొనసాగించుటను బట్టి దేవుని స్తుతిస్తున్నాము. 2007 సంవత్సరము ఫిబ్రవరి 2వ తేదీ మాకొక పాపను దేవుడిచ్చారు. బ్యూలా అని పేరుపెట్టాము.

**యెషయా 62 : 4 – విడవబడిన దానివని ఇకమీదట నీవనబడవు.** పాడైనదని ఇకను నీ దేశమును గూర్చి చెప్పబడదు. 'హెప్సీబా' అని నీకును బ్యూలా అని నీ భూమికిని **పేర్లు పెట్టబడును.** నేడు నా పేరు నాగజ్యోతికి

బదులుగా బాప్తీస్మం అనంతరం హెప్సీబాగా మారింది. మేము నా పాపకు బ్యూలా అని నామకరణం చేసాము.

మా అమ్మగారి సహకారం వల్ల పాప సంరక్షణాభారం అమ్మ వహించుటను బట్టి స్వేచ్ఛగా దేవుని సేవించగల్గుచున్నాము. అమెరికాలో అట్లాంటా సిటీ అనే న్యూజెర్సీ ప్రాంతంలో అనేకులకు ఆశీర్వాదకరంగా దేవుడు నిలబెట్టుటను బట్టి కృతజ్ఞత కల్గి ఉన్నాము. మేమున్న ప్రాంతంలో తెలుగు పాస్టరుగారైన రెవ. ఇశ్రాయేలు రెవ. ఇశ్రాయేలు యస్ గారు గారి కుటుంబము ప్రెస్బిటేరియన్ సంఘానికి సహాయ, పాస్టర్ సేవ చేస్తున్నారు. వారి సహకారం, ఆదరణ అండ పుష్కలంగా నేడు పొందుకుంటున్నాము.

దైవ రాజ్యప్రాప్తికై మేము యేసుక్రీస్తుని మంచి శిష్యులముగా క్రీస్తు పోలికలోకి మార్చబడునట్లు ప్రార్థించండి. అనేక ఆత్మల భారం గల్గి ప్రభువుకు సాక్షులుగా సమర్ధవంతమైన ఫలవంతమైన సేవ పిలుపుకు తగినట్లుగా జీవించుటకు మీరు దయతో ప్రార్థించ మనవి.

మాకొక చెల్లెలు గలదు. దానికింక వయస్సు రాలేదు. వివాహకాలము వచ్చినపుడు వాని విషయము ఏమి చేయగలము? రక్షణ లేనివారంతా మన చెల్లెళ్ళవంటి వారే రక్షణానుభవం గల వారమైన మనము పెద్ద అక్కయ్యలుగా ఆత్మీయ అనుభవాలు కల్గియుండాలి.

ప్రాయము వచ్చినపుడు పెండ్లి చేసుకొని, నిబంధన చేసుకొని, క్రీస్తు ప్రజలమైన మనము క్రీస్తును ఎరుగని వారిపట్ల భారము వహించు క్రైస్తవునిగా సాగిపోవాలి. మా సేవ ఫల భరితమగుటకు ప్రార్థించ మనవి.

యెహోవా కొరకు సహనముతో కనిపెట్టగా, ఆయన చెవియొగ్గి నా మొఱ్ఱ ఆలకించెను. దేవునికే స్తుతి స్తోత్రం, హల్లెలూయా.

# నేను రక్షింపబడుట దేవుని అనాది సంకల్పములోని ఆయన కృపను బట్టియే!




బ్రదర్ అనీల్ రాజ్ (నటరాజు), చెన్నై

*నా పేరు నటరాజు. నేనొక నిష్ఠకలిగిన బ్రాహ్మణ కుటుంబములో జన్మించాను. మా నాన్నగారి పేరు డా॥ అమర్‌నాథ్, ఊరు పాండిచ్చేరి. ఉద్యోగరీత్యా మద్రాసుకు వచ్చారు. జనరల్ హాస్పటల్ లో డాక్టర్‌గా ఉద్యోగం చేసేవారు. మా అమ్మ గారి పేరు స్వర్ణలత. ప్రముఖ సినీ నేపధ్యగాయని. మా అమ్మగారిది కర్నూలు జిల్లా, చాగలమర్రి. సినీ నేపథ్యగాయకురాలిగా మద్రాసుకు వచ్చారు. మా అమ్మ గారేమో తెలుగు బ్రాహ్మణులు, మా అమ్మగారు, మా నాన్నగారు ప్రేమించుకొని వివాహం చేసుకొన్న తర్వాత తొమ్మిది మంది సంతానం కలిగారు. ఆరుగురు కొడుకులు, ముగ్గురు కూతుళ్ళు, మా అమ్మగారిని సినీ రంగంలోనికి తీసుకొని వచ్చింది మ్యూజిక్ డైరెక్టర్ వేణు గారు. ఆ వేణుగారి కొడుకే నటుడు భానుచందర్ గారు. భానుచందర్ గారి ఇల్లు మా ఇల్లు ప్రక్కప్రక్కనే. మేము బాగా పూజలు చేసేవారం. దేవాలయాలకు వెళుతుండే వాళ్ళం. మా కుటుంబంలో మా పెద్దక్క గారికి పుట్టుకతోనే నత్తి ఉండేది. అక్కగారిని తీసుకొని పాటలు పాడే సహ గాయకులు ఎస్.జానకి గారు, జిక్కి, సినీనటి అంజలీదేవి గారితో పుట్టపర్తి సాయిబాబాను దర్శించి ఆయనిచ్చే విభూది వల్ల అక్కయ్య నత్తి పోతుందని ఆశతో వెళ్ళింది. మా అమ్మగారి ఉద్దేశమేమిటంటే ఏ దేవుడైనా కనికరించకపోడా నా కూతురి నత్తి పోదా అని. సాయిబాబా విభూది తీసుకొచ్చి నోట్లోవేసినా బాగు కాలేదు.* భానుచందర్ గారి తల్లి మంచి విశ్వాసి. ఒక మ్యూజిక్ డైరెక్టర్ భార్య అయ్యుండీ

ఇంటింటికీ వచ్చి యేసుప్రభువు వారి గూర్చి వాక్యం చెబుతూ వుండేది. మా ఇంటి దగ్గరకు వచ్చి సాయిబాబా దగ్గర చాముండేశ్వరి నత్తి పోయిందా స్వర్ణలతగారు అని అడిగింది. పోలేదమ్మా అన్నారు. చాముండేశ్వరి నత్తి పోవాలంటే బాగు చేసే ఆయన ఒకాయన ఉన్నారు. ఎవరమ్మా ఆయన ఎంత డబ్బైనా ఖర్చు చేస్తాను అన్నారు మా అమ్మ. మాకు కావల్సినంత ఉంది. ఆ దినాల్లో మా అమ్మగారు ఒక్కపాట పాడితే 500/- ఇచ్చేవారు. ఆయన ఎవరో కాదు పరమ వైద్యుడైన యేసుక్రీస్తు ప్రభువు వారు అని చెబితే మా అమ్మగారికి చాలా కోపం వచ్చింది. మేము బ్రాహ్మణులమని మీకు తెలుసు. మా ఇంటికొచ్చి యేసుప్రభు గురించి చెబుతావా అని నా కూతురు నత్తి బాగైనా, కాకపోయినా మేము యేసుప్రభువును నమ్మము అని సినీ నటులు భానుచందర్ గారి తల్లితో మా అమ్మగారు కొన్ని సంవత్సరాలు మాట్లాడలేదు. అయితే వాళ్ళింట్లో ప్రార్థన జరుగుతుంటే మా అక్క కూడా అక్కడకు వెళ్ళి ప్రార్థనలో కూర్చునేది. కొన్న రోజుల తర్వాత కొత్త నిబంధన, బైబిలు పుస్తకాలు తీసుకొని వచ్చింది. ఆ బుక్స్ చూసిన వెంటనే మా తల్లిదండ్రులకు కోపం వచ్చింది. అప్పుడు అక్కయ్యతో మన కులానికి సంబంధించిన దేవతలు మనకున్నారు. అలా క్రైస్తవుల ఇంటికి వెళ్ళొద్దని చెప్పారు. ఎన్ని సార్లు చెప్పినా వినకుండా మళ్ళీ వెళ్ళేది అయితే ఒక దినాన మా తల్లిదండ్రులు కన్న కూతురని కనికరం లేకుండా ఇంటి నుండి నెట్టివేశారు.

భానుచందర్ గారి తల్లి శకుంతలమ్మగారు, అక్కయ్యను తీసుకువెళ్ళి జెహోవాషమ్మా అనే ప్రార్థన మందిరంలో విడిచిపెట్టింది. అక్కడకు వెళ్ళిన తర్వాత విశ్వాసులను, చూచి దైవసేవకుల మాటలను విని అక్కయ్య యేసు ప్రభువును అంగీకరించి తాను రక్షించబడింది. దైవజనులు భక్తసింగ్ గారు అక్కకు బాప్తీస్మము ఇచ్చి మరియమ్మ అని పేరు పెట్టారు. యేసుప్రభువు నమ్మిన తర్వాత నత్తి పోయింది. దై॥భక్తసింగ్ గారు అక్కకు ఒక దైవజనునికి ఇచ్చి వివాహం చేశారు. ఆయన పేరు పి.పాల్ గారు.

ఒకసారి బావ కొన్ని ఇల్లు దర్శించి వచ్చేటప్పటికి అక్క ఏడుస్తుంది. ఏ మరియమ్మ ఏడుస్తున్నావు మీ తల్లిదండ్రులు గుర్తుకొచ్చారా అని అడిగాడు. కాదండీ, మనం పొందిన రక్షణ ఆనందం, యేసుప్రేమ మా కుటుంబంలోని వారు కూడా పొందాలి. లేకుంటే నరకానికి వెళతారు కదా! మీ ఇంటికి వెళ్ళాలంటే పర్మిషన్ ఉండాలి, బయట పోలీసులుంటారు కదా అన్నారు. మాది పెద్ద బంగ్లా, బహు మంది పనివారు.

మా కుటుంబంలో మా పెద్దన్నయ్య కూడా సినీ నటుడే మీకు తెలుసు కదా! గజ ఆనందరాజు. ఈయన పెద్దాయన. ఒక సినిమాకి 40 లక్షలు తీసుకుంటారు. మిగతా నలుగురు అమెరికా, న్యూయర్క్‌లో డాక్టర్లు, ఒక అక్క అమెరికాలో డాక్టర్. ఒకరోజు అక్కా బావ రక్షించబడిన మా ఇంటికి వచ్చి మా నాన్నగారు కాంపౌండ్‌లో పేపరు చదువుతుంటే మావయ్య మీరు కూడా ప్రభువును నమ్మండి అన్నారు. వీడెవర్రా మామయ్య అంటున్నాడు అని మొహమ్మీద కాండ్రించి ఉమ్మివేస్తే ముఖం తుడుచుకొని దేవుని వాక్యం చెప్పారు. మామయ్య మీరు డాక్టర్ కావచ్చు, బ్రాహ్మణుడు కావచ్చు. యేసుప్రభువును నమ్మకపోతే నరకానికి వెళతారు. అయితే మా నాన్నగారు నెట్టి వేసిన తరువాత మా అక్క అమ్మగారి దగ్గరకు వెళ్ళింది. మా అక్క మాట్లాడుతుంటే అమ్మకు చాలా ఆనందమేసింది. ఎవరూ చేయని గొప్ప కార్యం యేసుప్రభువు చేశాడని అమ్మ చాలా సంతోషించింది. మా బావ అమ్మ దగ్గరకు వెళ్ళి అత్తయ్య మీకు కూడ సినీ గాయకురాలిగా మంచి పేరుంది. యేసుప్రభువును నమ్మకపోతే నరకానికి వెళతారని మా బావ మొహమాటం లేకుండా చెప్పాడు. అక్క బావ మాటలు విని వారితో పాటు అమ్మ కూడా హెబ్రోనుకు వెళ్ళింది. హెబ్రోను చర్చి ప్రక్కనే రామకృష్ణ స్టూడియో వుండేది. అక్కడుండే విశ్వాసులు అమ్మ పాటలు విన్న అభిమానులు ఉన్నారు. సినీ నేపథ్యగాయని స్వర్ణలతగారు వచ్చారని కూర్చోబెట్టి దేవుని వాక్యం చెప్పారు. 1976 మా అమ్మగారు రక్షింపబడ్డారు.

దైవజనులు భక్తసింగ్ గారు అమ్మకు బాప్తీస్మమిచ్చారు. అప్పటి నుండి మా కుటుంబంలోని వారికి మా అమ్మగారు యేసుప్రభువును గూర్చి చెబితే తిట్టేవాడిని. ఒక బ్రాహ్మణ కుటుంబానికి చెందిన దానివై వుండి యేసుప్రభువును గూర్చి చెబుతావా అని అనేవాడిని. నేను 4వ తరగతిలోనే డాన్స్ నేర్చుకొన్నాను. కాస్త వయసొచ్చిన తర్వాత రంగస్థలాల్లో చంద్రమతిగా నటించేవాడిని ఒక దినాన కాలేజిలో ప్రపంచ సుందరి వేషం వేయవలసి వచ్చింది. ఆ వేషానికి స్నేహితులు, ప్రిన్సిపాల్ గారు నవ్వి ప్రిన్సిపాల్ గారితో, అమ్మాయి కాదండీ అబ్బాయే గాయని స్వర్ణలత గారి అబ్బాయి నటరాజ్ అని చెప్పారు. సినిమా అంటే అర్థం తెలుసా అన్నారు. తెలుసు అన్నాను. అప్పుడాయన సి=సిగ్గు లేనిది, ని=నీతి లేనిది, మా=మానం లేనిది చేస్తావా అన్నారు. అవును అన్నాను. మా అమ్మగారు తను పొందిన ఆనందం నా బిడ్డలు కూడా పొందాలని ప్రార్థనలు చేసేవారు. అమ్మ నాతో యేసుప్రభువు గురించి చెబితే నమ్మేవాడిని

కాదు. అమ్మ నేపథ్యగాయని అన్నయ్య గజ ఆనందరాజ్ మిగిలినవారు డాక్టర్లు, చెల్లి గాయని నేను డాన్సర్. నేను ఒక సినిమాలో నటిస్తే రూ.30,000 తీసుకొనేవాడిని. అక్క, బావ, అమ్మ ఎంత చెప్పినా యేసుప్రభువుని నమ్మేవాడిని కాదు. నన్ను రక్షించిన ప్రభువా నా కుమారుడు నటరాజ్‌ను రక్షించు అని అమ్మ ప్రార్ధన చేయుచుండగా విన్నాను. డైనింగ్‌హాల్ లోకి వచ్చినప్పుడు అమ్మా యేసుప్రభువుకు రక్షించడం తప్ప వేరే పనేమి లేదా? నన్ను రక్షించడానికి గేట్ దగ్గర ఇద్దరు వాచ్‌మెన్‌లు ఉన్నారు కదా! అన్నాను. నీవు షూటింగ్, కొరకు వెళ్ళేటప్పుడు కార్ యాక్సిడెంట్ అయితే ఎవరు రక్షిస్తారు అని అన్నది. అయితే నేను షూటింగ్ నిమిత్తం సింగపూర్ వెళ్ళవలసి వచ్చింది. మద్రాసులోనే నేను స్త్రీ వేషం వేసుకొని నేను, షకీల గారు, జయలలిత, మాడ వెంకటేశ్వర రావు గారు విమానం ఎక్కాం. ఎక్కిన తర్వాత విమానంలో పనిచేసే కొంత మంది సిబ్బంది నా దగ్గరకు వచ్చి మేడమ్ మీరు మిల్క్ తీసుకుంటారా అని అడిగారు. ఇదేంటి నన్ను మేడమ్ అంటుందని నన్ను నేను చూసుకుంటే అచ్చం అలాగే వున్నాను.

ఎక్కడకు వెళ్ళినా క్రీస్తు ప్రేమ నన్ను ఆకర్షిస్తూ వచ్చింది. ఎందుకంటే నన్ను నరకంలోకి త్రోసివేయటం ఇష్టం లేక యేసుప్రభువు వారు నన్ను ప్రేమిస్తూ వచ్చారు. సింగపూర్ నుండి ఇండియాకు వచ్చిన తర్వాత కర్తవ్యం సినిమాకు డాన్స్ కంపోజ్ చేయవలసి వచ్చింది. పాటకు నేను 'బోరింగ్ పాప అట్లాంటి ఇల్లాంటి కాదు మేస్త్రీ' పాటకు డాన్స్ చేస్తున్నా. నేను నల్ల చీర కట్టుకున్నా ఆ దగ్గరలో మైకులో దైవ జనులు ఒక మాట చెబుతున్నారు. స్త్రీ పురుష వేషం, పురుషుడు స్త్రీ వేషం ధరించకూడదు అన్నాడు. అప్పుడు పాపగారు నీ గురించి ఎవరో పొగుడుతున్నారు అన్నారు. ఎవరు గురించి పొగిడితే మనకెందుకు మనకు సిగ్గు, లజ్జా వుండకూడదు. ఎవరు ఏమనుకుంటే మనకెందుకు. ఇంతలో మరొక మారు అదే మాట మరలా నాకు వినిపించింది. నేను చీర కట్టుకున్నానని వాడికెవరు చెప్పారు. పదేపదే అదేమాట అంటున్నాడు అని చాలా కోపపడ్డాను. బహుశా నా దగ్గర వుంటే కొట్టేవాడినేమో అది విశాఖపట్నంలో షూటింగ్ జరుగుతుంది. ఎయిర్ పోర్ట్‌కు పోవడానికి కార్ సిద్దం చేశారు. ముందుకారులో విజయశాంతిగారు, వినోద్‌కుమార్ గారు వెనుక కారులో నేను బోరింగ్ పాపగారు, వెళ్తున్నాం. నేను స్త్రీ వేషం వేశాను కదా చాలా మంది స్టూడెంట్స్ ఉన్నారు. మాకు బందోబస్తు పోలీసులున్నారు. వారిలో ఒక యౌవనస్తుడు పరిగెత్తుకొని వచ్చి ఎక్స్‌క్యూజ్‌మి మేడమ్ అని పిలిచాడు. రెండవసారి పిలిచాడు. పలుకలేదు. యౌవనస్తుడు

పిలుస్తున్నాడు పలకవచ్చు కదా అన్నాను. బోరింగ్ పాప నన్ను కాదు అన్నది. నేను ఫుల్‌గా డ్రింక్ చేసియున్నాను. అతను చక్కగా డ్రస్ చేసుకొని వచ్చి మేడమ్ ఈ బుక్స్ తీసుకోండి దేవుడు మీ జీవితాన్ని మారుస్తాడు. బ్రతుకు మారుస్తాడు అన్నాడు. డోర్ తీసుకొని వచ్చి మగాడ్ని పట్టుకొని అమ్మాయి అంటావా అని బాగా కొట్టాను. అతని నోటి నుండి రక్తం వచ్చింది. అతడు ఒక మాట అన్నాడు. దేవుడు నిన్ను దీవించును గాక! పోలీస్ వ్యక్తికి నేను తెలుసు పోలీస్ కూడా ఆ వ్యక్తిని కనికరం లేకుండా తలపైన కొట్టాడు. తల పగిలి రక్తం కారింది. రక్తం కారుతుండగానే అతను దేవుడు నిన్ను దీవించును గాక! అన్నాడు. తిరిగి కొట్టాల్సిన వయస్సు తనలో వుంది. నేను కొట్టగా నిస్సహాయంగా, ఏమనుకోకుండా వెళ్ళిపోయాడు. ఆ దృశ్యాన్ని చూచిన నేను క్రైస్తవులలో ఇంత మాధుర్యమైన జీవితం ఉంటుందా. ఇంత విధేయత వుంటుందా అని ఆశ్చర్యపోయాను.

నిజంగా తాగిన మైకం ఎటు పోయిందో 1 రోజు కాదు 2 రోజులు కాదు 6 నెలలు నన్ను మరణ భీతి వెంటాడుతూ వచ్చింది. నేను మైనే ప్యార్‌కియా షూటింగ్‌కి వెళ్ళి వచ్చిన తర్వాత యేసుప్రభువు వారి స్వరం నేను నిద్రలో విన్నాను. ఈ రాత్రి చనిపోతే ఏమైపోతావ్. నిద్రలో అటు ఇటు చూస్తే ఎవరూ లేరు. అమ్మను నిద్ర లేపాను, నిన్నెవరూ పిలువలేదు ఒంటి గంట అవుతోంది వెళ్ళి పండుకోమన్నది. మరలా కొంత సేపటికి అదే స్వరం మరలా వినిపించింది. నా కుమారుడా ఈ రాత్రికి చనిపోతే ఏమైపోతావు. ఈ సారి గజ (ఆనంద్‌రాజ్) అన్నయ్యను లేపాను. మా అన్న సినిమాలో ఎలా వుంటాడో ఇంట్లో కూడా అలాగే వుంటాడు. నేను పిలువలేదు బాగా తాగి వున్నావు వెళ్ళి పడుకో అన్నాడు. మూడవసారి అదే స్వరం, అవే మాటలు ఈ సారి చిట్టి చెల్లెలు స్వర్ణలతను లేపాను. తను కూడా నేను పిలువలేదు రాత్రి ఒంటి గంట అవుతోంది పడుకోమంది. నేను వెళ్ళి పడుకొన్న కొంత సేపటికి అగ్ని జ్వాలలు మంచం చుట్టూ కమ్ముకున్నాయి. భయంతో యేసుప్రభువా నన్ను క్షమించమని అడిగాను. ఎన్నడూ లేనిది మోకరించి యున్న నా తల్లి గారితో నేను మోకరిల్లినాను. మా అమ్మగారు ప్రార్థన చేయుచుండగా నా కళ్ళ వెంట నీళ్ళు వచ్చాయి. మా అమ్మగారు ఆమెన్ అన్న తర్వాత నేను ఆమేన్ అన్నాను. దేవుడు నాకు సంతోషాన్ని కల్గించాడు. మా అమ్మగారు చూచి ఏమిటి నటరాజ ఇక్కడ గోల చేయడానికి వచ్చావా అన్నది. కాదు యేసుప్రభువు వారు నాతో మాట్లాడారు అని అన్నాను. అప్పుడు అమ్మ నన్ను

గట్టిగా కౌగిలించుకొని ప్రార్థన చేసింది. యథా ప్రకారం మేకప్ వేసుకోవడానికి వెళ్ళాను. ముఖం దురదగా అనిపించింది. త్రాగడానికి బాటిల్ తీస్తుంటే మనస్కరించలేదు. దేవుని స్వరం నాకు వినిపించింది. రాత్రి నీ పాపాలు క్షమించబడ్డాయి అన్నారు. ప్రతి ఆదివారం జెహోవాషమ్మా ప్రార్థనా మందిరానికి వెళ్ళాను. రక్షించబడిన తర్వాత బాప్తిస్మమిచ్చి నా పేరు అనిల్ రాజ్ అని పేరు పెట్టారు. ఎవడైననూ క్రీస్తు నందున్న యెడల వాడు నూతన సృష్టి, పాతవి గతించి ఇవిగో సమస్తము కొత్తవాయెను. నేను రక్షింపబడిన రెండు సంవత్సరాలకు యేసుప్రభువు వారు సేవకు పిలిచారు. సేవ అంటే చావు అంటే శ్రమలు ఉంటాయి అని మా అక్కబావ అన్నారు. దేవుడు సేవకి పిలిస్తే నేను వెళ్ళలేదు. నాకు భయంకరమైన జబ్బు వచ్చింది. అది డాక్టర్ వల్ల నయం కాని జబ్బు. నా కన్న తండ్రి డాక్టర్. నా అన్నలు డాక్టర్స్ మా అమ్మ నన్ను అమెరికా తీసుకొని వెళ్ళింది. అమ్మా ఇది మందులకు నయం అయ్యే జబ్బు కాదు అన్నారు. ఇండియాకు తీసుకువచ్చింది. చనిపోతే భూస్థాపన చేద్దాం బ్రతుకుంటే చూచుకుందాం అన్నారు. అమ్మగారు నేను ఏడుస్తూ ప్రార్థన చేయుచుండగా ప్రభువు "నన్ను వెంబడించుము నేను మనుషుల పట్టు జాలరులను చేస్తాను" అని అన్నారు. నేను సేవకు వెళ్ళాను. నా జబ్బు తెలియకుండానే తగ్గిపోయింది. నేను ప్రతి ఆదివారం మందిరానికి వెళ్ళేవాడిని. అప్పుడు నాన్న ప్రతి ఆదివారం ఎక్కడికి వెళ్తున్నావు అన్నారు. మందిరానికి అన్నాను. అప్పుడు నాన్న ఈ జబ్బు ముందు మీ అక్కకు, తర్వాత మీ అమ్మకు ఇప్పుడు నీకు వచ్చింది అన్నారు. మా నాన్న గారు కాలితో తంతే ఫుట్‌బాల్ లా ఎగిరేవాడిని. యేసుప్రభువును నమ్మితే చనిపోతావు, దేవుడు కాదంటే ఇంట్లో వుంటావు అన్నారు నేను నాన్నతో ఎవరైతే రక్షించారో, బ్రతికించారో ఆయనే నా దేవుడు ఆయన తప్ప ఇంకే దేవుడు లేడు అని చెప్పాను. మా అమ్మగారిని సినీ రంగంలోని తీసుకొని వచ్చింది భానుచందర్ గారి తల్లి మా అమ్మగారిని చీకటి నుండి ఆశ్చర్యకరమైన వెలుగులోకి తీసుకువచ్చింది భానుచందర్ గారి తల్లిగారు. నేను రక్షించబడిన తర్వాత సినిమా వాళ్ళ సేవ చేస్తున్నాను. నేను నమ్మిన క్రీస్తు సజీవుడు. అందరూ రక్షణపొంది క్రీస్తులో సాక్షులుగా నిలవాలని ప్రార్థిస్తున్నాను. దేవునికే స్తుతి మహిమ కల్గునుగాక! ఆమెన్!

# క్రీస్తు చేసిన అద్భుతము నన్ను మార్చింది

**రాంబాబు,** మద్రాసు

*బాల్యం నుండి హిందూ ధర్మశాస్త్రాల పట్ల అమిత ప్రేమతో వేదాలు, ఉపనిషత్తులు, ఫిలాసఫీ నేర్చుకున్నాను. అత్యున్నత భావాలతో పెరిగాను. అగ్రజాతివాడిననే అహంకారంగా ఉండేది. తక్కువ కులస్తులను హీనంగా చూచేవాడిని. ఒకరోజు చాలా వృద్ధుడైన క్రైస్తవ బోధకుడి ప్రసంగము యాదృచ్ఛికముగా వినుట సంభవించింది. నేను చదువులో చాలా చురుకుగా ఉండేవాడిని. మెకానికల్ ఇంజనీరుగా ఒకరోజు చదువుతున్న కాలేజికి వెళ్తున్న దారిలో చాలామంది ట్రాఫిక్ ఆగిపోయినట్లు వృద్ధుని ప్రసంగాన్ని వింటున్నారు. మెల్లగా ఒక ప్రత్యేక ప్రకటన నా చెవులను సోకింది.*

*"మీరు విశ్వసిస్తే అద్భుత స్వస్థత చూడగలరు. క్రీస్తు స్వస్థపర్చు గొప్ప దేవుడు. రండి రోగులను తెండి." ఒక్కసారిగా ఆశ్చర్యపడ్డాడు. నమ్మలేని కబుర్లు చెప్తున్నాడీ ముసలాడు అంటూ చిరాగ్గా నా చేతికి రెండు రాళ్ళు అందుకొని ఎవరికైనా తగిలితే ఏమవుతుందీ? అంటూ చిలిపిగా విసిరి కొట్టాను. అనుకోని రీతిగా అది యిద్దరిని తాకింది. మీటింగ్ ధ్యాసలో ఉండి ఏమీ పట్టించుకోలేదు సరికదా! ఎంతో సహనంతో నా వైపు చూచి, ఏమీ మాట్లాడలేదు. కోపపడలేదు. నేను హాని చేసాను కదా "యిది మంచి పని కాదు పిల్లవాడా" అంటారని తలచాను. నాలో అల్లరి భావం మరింత*

పెట్రేగిపోయింది. వెంటనే నాకు ఎదురుగా నున్న ముస్లిం స్నేహితుని సంప్రదించాను.

"అరె, మీ చెల్లి ఒకమ్మాయి పుట్టుక నుండి మూగతనంతో బాధ పడ్తుంది, నిజంగా బాగు చేయగలవాడే నా ఈ క్రీస్తు? ఈ ముసలాడి కబుర్లన్నీ నిజమేనా? చూద్దాం పద రేపు మీ చెల్లిని తీసికొని సరిగ్గా యిక్కడికే వద్దాం." అని సవాలు విసిరాను. పిరికివాడైన ముస్లిము అబ్బాయి మాత్రం భయపడ్డాడు. "ఒరేయి! మనుష్యులతో ఆటలాడితే పరవాలేదు దేవునితో చెలగాటమా? వద్దు. నాకు భయం బాబు!" సరేలేరా? నేనేమీ అల్లరి చేయాలని కాదులే, ఊరికే గమనించడంలో తప్పులేదుకదా? యిద్దరము చెల్లితో వెళ్దాం. నేను చెల్లిని చూస్తూ దగ్గరగా నిలబడి ముసలాడు ఏంచేస్తాడో చూస్తాను. నన్ను నమ్ము. సరేనని ముగ్గురు మరుసటి రోజు మీటింగుకి వెళ్ళాము.

మరుసటి రోజు నేను, ముస్లిము స్నేహితులతో పాటు 13 సంవత్సరాలు వయస్సు గల వాళ్ళ చెల్లి తరలివెళ్ళాము. నేను ఆమెను ఆనుకొని నిలబడ్డాను. ఆ వింత చూడాలని చాలా ఆశతో కనిపెట్టసాగాను.

పరిశుద్ధాత్మతో నిండినవాడైన పాస్టరుగారు మౌనంగా నిలిచి ముస్లిమ్ మూగమ్మాయి పై తన చేయి నుంచగా ఆమెలో సన్నని వణుకు ఆరంభమయింది. పాస్టరు గారు మెల్లగా కళ్ళు విప్పి ఆ అమ్మాయిని తేరిచూచాడు తన చేతిలో నున్న మైక్ వెంటనే ఆమె చేతిలో పెట్టాడు.

"అమ్మా నీవు మాట్లాడగలవు నోరు తెరిచి దేవునికి వందనాలు చెప్తూ హల్లెలూయా అని చెప్పాలి" అన్నాడు. అద్భుతంగా, ఆశ్చర్యంగా ఆమె పుట్టినది మొదలు నోటిద్వారా స్వరంతో పలికిన అనుభవం ఏనాడూ లేదు. ఆమె మృదు మధురంగా "హల్లెలూయా" అంటూ స్పష్టంగా పలికింది. నాకు ఒళ్ళంత చెమటలు పట్టాయి నిశ్చేష్టుడనై తేరిచూడసాగాను. అంతలో, పాస్టరు గారు నన్ను గమనించి చూచి మెల్లగా దగ్గరకు చేరారు. చూచావా బాబు! అన్నట్లుగా ఆ దృశ్యము కన్పించింది. వెంటనే నా పై కూడా ఆయన హస్తాన్ని మోపి ప్రార్థించారు. నన్ను పరిశుద్ధాత్మ స్పర్శ బలంగా తాకింది. నిలువెల్ల సన్నగా ఒణుకుట ఆరంభించింది. ఈ నమ్మలేని నిజాన్ని చూస్తూ వెంటనే అప్రయత్నంగా నేలపై కూలబడ్డాను. ఆ తర్వాత తల వంచి మోకరిల్లాను. ఆ గొప్ప స్వస్థపర్చు దేవుని అద్భుత శక్తి ప్రభావం ముందు నా నిజస్థితి, నా అహంకారం, నా స్వనీతి స్పష్టంగా కన్పించాయి. కన్నీటితో క్రీస్తు పాదాలు కడిగాను. నా హృదయంలో దాగిన మలినమంత క్రీస్తు శిలువలో కార్చిన పవిత్ర రక్తము నన్ను

ప్రక్షాళన చేసింది. చెవులు గలవాడు వినును గాక. బైబీలు పఠనం ఆరంభించాను. ఆత్మీయంగా మరెక్కువ తపన తృష్ణతో, బైబీలు చదువగా దాని సారాంశము నన్ను ఆత్మీయ స్థితిలో మరొక స్థాయికి నన్ను నడిపించింది. ఊహలతో, కల్పనా కథలతో వ్రాయబడిన సాధారణ పుస్తకం కాదిది, వాస్తవమైనది, శక్తి గలది, బైబీలు గ్రంథము.

"ప్రభు, నీకు సాటియైన వారీ లోకంలో ఎవరూ లేరు. బలి నైవేద్యం నీవు కోరవు, నేనే మార్గం, సత్యం జీవమని బోధించిన క్రీస్తు బోధల సారాన్ని పూర్తిగా అవగాహన చేసుకుంటున్నాను. నా పాపాలు క్షమించి విమోచించి పరిశుద్ధాత్మ చే తన చిత్తాన్ని బయలుపరచి నన్ను, నా జీవితాన్ని సరిచేయగలరని పూర్తిగా క్రీస్తు పై ఆధారపడ్డాను." ఉద్యోగం అన్వేషిస్తున్నానని యింట్లో చెప్పాను. కానీ ఒంటరిగా గదిలో తలుపు మూసికొని వాక్యం చదివి ప్రార్థించసాగాను. ఉదయం 9 గం॥ నుండి సాయంత్రం 5 గం॥ వరకు ఒంటరిగా క్రీస్తు ప్రార్థనలో గడిపాను. ఈ రీతిగా 3 సంవత్సరాలు గడిచాయి. "ప్రభువా, నేను చూచిన వృద్ధుడైన పాస్టరు గార్కి స్వస్థత వరాన్నిచ్చావు అడిగిన అందరికీ యిచ్చు సమర్థుడవని ఎరుగుదును. నాకు కూడా వారికున్న వరాలన్నీ కావాలి నేను కూడా క్రీస్తు అనుచరునిగా మారి అనేక రకాల అవసరాల్లో అనేకులను ఆదుకొని అద్భుత సేవ చేయాలి. యీ రీతిగా బేతేలులో యాకోబు నిన్ను నేను విడువను. దేవా నీవు నన్ను దీవించేవరకు నీ కొరకు కనిపెట్టగలను. దయ చూపండి." యీ ప్రార్థన పదేపదే చేసేవాడిని. నేను మంచి క్రైస్తవ సాక్షిగా ప్రపంచంలో ఏ మూలకైనా, ఏ మత వాదుల ముందైనా, ప్రతి చోట క్రీస్తు సాక్షిగా నిలుస్తానని నిబంధన చేసుకున్నాను. బయలు దేవత ముందు దేవుని శక్తిని నిరూపించిన ఏలియా వలె సవాలు చేయాలి అని ఆశతో ఉండేవాడిని. ప్రభువు అద్భుతంగా నన్నుGod's Channelలో నిలబెట్టి సింహగర్జనతో గంభీర సాక్షాన్నందించాను. దేవునికే మహిమ హల్లెలూయ. అలనాడు మోషె ఫరో యెదుట చేసిన అద్భుత మహిమ గల సాక్ష్యాలను ప్రజలముందుంచాను. నేడు పరిశుద్ధాత్మ అభిషేకముతో నింపబడి అనేక స్థలాలలో నేను క్రీస్తు సాక్షిగా సాక్ష్యమిస్తే దేవుని ఘనపర్చుట చూసిన మా స్వకీయులు ఆశ్యర్యంగా వింతగా క్రీస్తు మాటలు వింటున్నారు.

నన్ను బలపరచు వాని యందే సమస్తము చేయగలను. ఫిలిపి. 4:13.

ఇకను జీవించువాడను నేను కాను. క్రీస్తు నా యందు జీవించుచున్నాడు. యీ రీతిగా చదువరీ, నీవు కూడా గొప్ప సాక్షిగా నిలిచి దేవుని మహిమ పర్చాలని నా ప్రార్థన. ఆమెన్.

# అవసరాల్లో ఆదుకున్న క్రీస్తు నా ఆరాధ్యదైవము

By **శ్రీనివాస్, రాజమండ్రి**

నేను హిందూ సాంప్రదాయాలలో నా బాల్యాన్ని గడిపాను. నాపేరు శ్రీనివాస్. రాజమండ్రి సమీపాన డెండిగొయ్య గ్రామవాసిని. ఎందుకో అందరూ పూజలు చేస్తున్నప్పటికీ నాకేనాడూ విగ్రహాల జోలికి పోవు మనస్సు రాలేదు. నాలో ఒకే ఒక ఆలోచన ఉండేది. ఏదనగా మనస్సులో దేవుడ్ని తలిస్తే చాలు. బహిరంగంగా భక్తి చాటించే అవసరత లేదని తలంచాను.

నా తల్లిదండ్రులు వారిస్నేహితుల పరిచయంలో నిజదేవుడైన క్రీస్తును పరిచయం చేయగానే అమాయకమైన పసిపిల్ల వంటి విశ్వాసంలో నా తల్లిదండ్రులు 1992 రక్షణానుభవంలోకి వచ్చారు. వారు క్రమంగా దేవాలయానికి వెళ్ళి భక్తితో జీవించుట గమనించేవాడిని. వారికి మంచి బోధలు విశ్వాసంలో స్థిరతను కల్గించాయి. నాకు కూడా ఆ వాక్యప్రభావం తాకింది. దావీదు గొల్యాతు కథలో యేసునామంలో దావీదు గొర్రెల కాపరిగా 5 రాళ్ళు తీసుకొని, ఒక రాతిలో గొల్యాతును నొసటిపై రాయి విసిరి చంపుటలో వివరాలు తెల్పారు. అట్టి కథలలో నీతి, యేసు నామాన్ని వుపయోగించుటలో నిజము గూర్చి గ్రహించాను. కానీ క్రీస్తును నమ్మలేకపోయేవాడిని.

నాకు శ్రద్ధలేని రీతిలో చదువు ఆగిపోగా, వర్క్‌షాపులో పనిచేయసాగాను. నాకీ బండ చాకిరీ వల్ల జీవితం మీద విరక్తి కలిగింది. ఎందుకీరీతిగా జీవించాలి? ఏం చేయాలి? నా భవిష్యత్తు ఎట్లుంది? అనే ప్రశ్నలు వేధించగా, చాల నిరుత్సాహంతో కృంగిపోయాను. ఆత్మహత్యా ప్రయత్నం చేయాలనిపించేది. అదే సరియైన మార్గమని తలంచేవాడిని. ఒక్కసారి క్రీస్తును తలంచుకొని దేవుని వద్ద ఒక తీర్మానానికి వచ్చాను.

"దేవుడొక స్థిరమైన దారి చూపించితే బాగుండును." అని తలంచాను. వెంటనే కేబులు ఆపరేటరుగా ఉద్యోగం వచ్చింది. అనుకోని రీతిలో మా చిన్నాన్న గారి షాపులో లీజుకుదుర్చుకొని, నెలకు 3000 రూ. అద్దె చెల్లిస్తూ పనిచేయమన్నారు. అది దేవుడే యిచ్చిన పనిగా ఎంచినష్టం వచ్చినా లాభము వచ్చినా సరే ఓపిగ్గా పనిచేసాను. ఆదివారాలు కూడా షాపులో పనిచేసేవాడిని. దేవుడు నా ఆశ తీర్చాడు కదా! ప్రతివారం దేవునికిచ్చేవాడిని.

షాపు దగ్గర జనాలు పోగవుట సహజము కావున అనేకమంది స్నేహితులయ్యారు. పార్టీలు, త్రాగుడు, సిగరెట్లు అనే వ్యసనాలకు బానిసగా మారాను. గతంలో సిగరెట్లు త్రాగేవాడిని. కాని యీ రోజుల్లో నా కోరికలు పెరిగిపోయి వ్యర్థుడనయ్యాను. యీ స్థితిలో ఉన్న షాపు అమ్మకానికి నిలిచింది షాపు నేను స్వంతం చేసే స్థితి లేదు. నిరాశ ఆవరించింది. ఏమి చెయ్యాలో తోచలేదు.

ఆ సమయంలో దేవుని నమ్మిన విశ్వాసులతో పరిచయం కల్గింది. వారు నాకు దేవుని విషయాలెన్నో తెల్పేవారు. వారి పరిచయం ఉన్నపుడు కాస్త నెమ్మదితో, భక్తిగా ఉండేవాడ్ని. లోకాశలపై ఏమాత్రం జయం లేని వానిగా ఉన్నాను. ఆ సమయంలో క్రైస్తవ విశ్వాసులెందరో నన్ను ఆత్మీయంగా బలపరచి, హెచ్చరించేవారు. దేవుని ఆశ్రయించి ప్రార్థించగా వాగ్దానమిచ్చి స్థిరపరిచి నన్ను నిలబెట్టి శాంతితో నింపుతారు. ప్రార్థించు. ఉపవసించు అనే మాటలు ఆధారంగా ఉపవాసంతో ప్రార్థించసాగాను. కీర్తనలు 91 చివరి భాగంలోనున్న 7 వాగ్దానాలు స్వతంత్రించుకున్నాను. శ్రమలో మొఱపెడితే విడిపిస్తాను. దీర్ఘాయువుతో దీవిస్తాను. యిట్టి వాగ్ధానాలతో పాటు, పురుగు వంటి యాకోబూ, నీకు తోడుగా ఉంటాను అనే వాక్యాలు నన్ను శూన్య జీవితంలో నుండి అద్భుతరీతిగా ప్రభువైన క్రీస్తు దీవించి ఆర్థికంగా బలపరచి బానిసగా ఉండే నన్ను ఓనరుగా నిలిపాడు.

దేవుడు నా మొర ఆలకించి నాకు ఉన్నతమైన స్థితిని కలుగజేసినప్పటికి నేను అవసరాల కొరకు మాత్రమే ప్రారంభించినపుడు కొందరు ఆత్మీయులు నన్ను రక్షణ (బాప్తిస్మము) పొందాలని లేకపోయినట్లయితే మన జీవితం వ్యర్థమని చెప్పారు. అయితే నేను మాత్రం రక్షణను అంగీకరించక వాక్యాన్ని ధ్యానిస్తున్నపుడు నాకు బైబిల్‌లో ఒకమాట కనబడింది." నేను పరిశుద్ధుడను గనుక మీరును పరిశుద్ధులు కండి." అనే వాక్యం నా హృదయాన్ని సంధించి నేను పరిశుద్ధుడిగా జీవించిన తరువాత నేను

బాప్తిస్మము పొందుదాము. అని తలంచాను తరువాత మళ్ళీ లోక మును, పాపాన్ని ప్రేమించే ఆలోచనలతో తిరిగేవాణ్ణి. అయితే ఒకరోజు నా ఆత్మీయ తల్లి నన్ను ఉద్దేశించి వాక్యానుసారమైన మాటలు చెప్పి ఆయన లేకుండా ఏమి సాధించలేము అని చెప్పినప్పుడు నేను రక్షణ పొందడానికి నా హృదయం సమ్మతించి ఎలాగైనా ఆయన నాలో ఉంటేనే ఈ లోక ఆశలు జయించగలను అని కన్నీటితో ప్రార్ధించి పాపక్షమాపణ పొందాను. 2004 మే 5న రక్షణ పొందాను. అప్పుడు నేను దేవుని మహిమను ఇంకా తెలుసుకున్నాను. క్రొత్త జీవితాన్ని ఆరంభించాను.

నా జీవితంను ఆశీర్వదించినప్పుడు బిజినెస్ చేస్తూ ఉన్నపుడు దేవుడు ఒకరోజు ఆయన వాగ్ధానాల ద్వారా నాతో మాట్లాడారు. యిర్మియా 1 : 4, 5. యెషయా 42:5,6,7. ఇంకా అనేక వాగ్ధానాలతో నాతో మాట్లాడినపుడు నన్ను తనయొక్క పనిని చెయ్యమని దేవుడు సూటిగా మాట్లాడుతున్నారు. అయితే నాలో నేనే భయపడుతున్నాను. అప్పుడు నేను మళ్ళీ ఉపవాసం ఉండి ప్రార్ధనలో కనిపెట్టునప్పుడు మరొక వాగ్ధానం ఇచ్చారు. యెషయా 49:8 ద్వారా మాట్లాడారు. అప్పుడు నేను దేవుని నా జీవితం అంకితం చేసి, నా బిజినెస్‌లో షాపు దేవుని ప్రార్ధనాకేంద్రంగా మార్చి అందులో మిషన్‌లు అమ్మివేసి, 2008 జనవరి 21న నన్ను ఆత్మపూర్ణులైన దైవజనులు అభిషేకించి నన్ను దేవుని ప్రతినిధిగా ప్రభువు కుమారుడుగా ఏర్పరచుకున్నారు.

దేవుని సేవకు నన్ను సంపూర్ణంగా సమర్పణ చేసుకొన్నాను.

దేవునికే స్తుతి మహిమ.



# అద్భుతకరుడు ఆలోచన కర్త
# ఆదరించు ఆత్మీయుడే నా క్రీస్తు

By : Sri D.S. **సుందరరావుగారు**

నా పేరు డి.యస్. సుందరరావు. పూర్తిపేరు దోనెపాటి సోమ సుందరరావు. నా తల్లిదండ్రులు అన్నమ్మ, వందనము. వారికి కలిగిన అయిదుగురు సంతానములో నేను చివరివాడిగా బాపట్ల తాలూకాలోని ఖాజీపాలెం అను గ్రామములో జన్మించాను. నా తల్లిదండ్రులకు చదువు లేదు. ఒక 1/2 ఎకరం పొలం వుండేది. వ్యవసాయ పనులు చేసేవారు. నా తల్లి ప్రార్థనాపరురాలు. నా తండ్రి నన్ను బాగా చదివించాలి అనే ఆశ కలిగినవాడు. మా అన్నయ్య డేవిడ్ గారు పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగా చేయడం వలన ఆయన దగ్గర వుండి చదువుకొనేవాడిని. నా హైస్కూలు, కాలేజి చదువులు చీరాలలో జరిగినాయి.

మా అన్నగారు అందరికన్న పెద్దవాడు. ఆయన దగ్గర వుండి చదువుకున్నాను. మా వదినగారు తల్లిలాగ చూచేది. మా అన్నగారు చాల ఎక్కువగా పుస్తకాలు చదవడం వలన నాకు కూడా అదే అలవాటు వచ్చింది. కథలు, నవలలు, డిటెక్టివ్ నవలలు, అంబేద్కరు సాహిత్యము విపరీతంగా చదివేవాడిని. దుడుకు స్వభావం, అహంభావం, గర్వం వచ్చినవి. ఎవరిని లెక్కచేసే వాడిని కాదు. చిన్నతనంలో సండే స్కూలుకు వెళ్ళేవాడిని. ప్రార్థన చేసేవాడిని. అది మామూలు ప్రార్థన. నేను కాలేజీలో చదువుకొనే రోజులలో మిలటరీకి పోవాలని, నక్సలైటుగా మారాలని, ఇలా నా ఆలోచనలు, అశాంతితో వుండేవి. సంఘములో నిమ్నజాతులకు జరుగుతున్న అన్యాయాలను

సహించలేక ధిక్కార స్వభావం, కక్ష తీర్చుకోవాలనే స్వభావం, కోపం వచ్చాయి. ఒక భయంకరమైన పనిచేసాను. కాలేజీలో ఉండగా కొన్ని సంఘ వ్యతిరే పనులు రహస్యంగా చేసేవాడిని. అరెస్టు కావలసినవాడిని దేవుడు కాపాడాడు. నా మార్గము వక్రమార్గంగా వుంటుంది. కాని దేవుడు తన మహా కనికరంతో, కృపతో నా మీద జాలిపడి ఎప్పటికి అప్పుడు నన్ను ఆ మార్గముల గుండా తప్పిస్తూ వచ్చాడు. నేను డిగ్రీ చివరి సంవత్సరములో ప్రవేశించబోయే ముందు యశోదాదేవితో వివాహమైనది. శ్రీ పేర్లి జాన్, భారతి గార్ల ఏకైక కుమార్తె.

ఆమె తల్లిదండ్రులు నన్ను ఎమ్.ఏ. చదివించారు. నేను ఆంధ్ర యూనివర్శిటీ విశాఖపట్నంలో ఇంగ్లీషు ఎమ్.ఎ. చదువుచుండగా దేవుడు నా దుడుకు స్వభావాన్ని అహంకారాన్ని మార్చివేశాడు. ఒక రోజు ఫైనల్ ఇయర్‌లో వుండగా ఒక స్నేహితుని వలన క్రిస్టియన్ ఫెలోషిప్‌లో చేరాను. ఇదే నా జీవితానికి మలుపు. అనుకోని విధంగా నేను ఆ ఫెలోషిప్‌లో చేరిన రోజే నన్ను సెక్రటరీగా ఎన్నుకున్నారు. తరువాత ఆరోజు సాయంత్రం దానికి ప్రెసిడెంట్‌గా వుండి ప్రస్తుతం ఇండియన్ రివైవల్ మినిస్ట్రీస్ నడుపుచు, నిప్పురవ్వలు అను పత్రిక సంపాదకులుగా ఉన్న సహోదరులు అబ్రహాం వెస్లీగారు ఆరోజు సాయంత్రం నాతో అన్నమాట "బ్రదర్ నేను ప్రార్థన చేస్తూ వుండగా నీకు కావలసిన వానిని నేను ఏర్పాటు చేశాను అని దేవుడు చెప్పాడు." అని నాతో అన్నారు. అది 1976 వ సంవత్సరము.

ఇక్కడి నుండి దేవుడు నా జీవన విధానం మార్చాడు. అహంకారం, దుడుకు స్వభావం, పగ, ద్వేషం, కక్ష తీర్చుకోవాలి అనే తత్వం నుండి నా ప్రభువు నన్ను బయటకు తీశాడు. తన రక్తంతో నన్ను కడిగాడు. ఆంధ్ర యూనివర్శిటీలో మేము ప్రతి శుక్రవారం ప్రార్థన కూటం జరిపేవారము. ఉపవాస ప్రార్థనలు చేసేవారం. మధ్య మధ్యలో రిట్రీట్ కూడ నడిపించేవారం. దేవుడు నా జీవితములో అనేక అద్భుతాలు చేశాడు. ఎమ్.ఏ. అయిన తరువాత నాకు జాబ్ వెంటనే అవసరం అయింది. ఉపవాసం వుండి ప్రార్థించా. "ప్రభువా నాకు 5 రోజులలో జాబ్ ఇప్పించు. నీ సేవ చేస్తాను." అని ప్రార్థించాను. నేను ఎక్కడికి అప్లికేసన్ కూడ పంపలేదు. కాని 4వ రోజు నేను లైబ్రరీకి వెళుతుంటే చీరాల కాలేజీలోని ఒక లెక్చరర్‌గారు "నీకు విజయవాడలో ఉద్యోగము వచ్చింది. మా కాలేజి ప్రిన్సిపాల్ గారు నిన్ను కలవమన్నారు." అని అన్నారు. ఆ విధంగా 1977 నవంబర్ 4న జరిగింది. ఏ విధమైన ఇంటర్వ్యూ లేకుండానే

విజయవాడ సయ్యద్ అప్పలస్వామి కాలేజిలో లెక్చరర్‌గా చేరడం జరిగింది. నేను పర్మినెంట్ అవడానికి ఇంటర్వ్యూ జరుగుతుంది. ఆ రోజు నా రూమ్‌మేట్ ఒక బ్రాహ్మిన్ అన్నాడు. "ఈ రోజు మీ దేవుడు మీకు సహాయం చేస్తాడా?" అని అన్నాడు. తప్పక చేస్తాడు అన్నాను. ఏమి జరిగిందో నాకు తెలియదు గాని నా ఇంటర్వ్యూ సమయానికి వచ్చిన 6 గురిలో ఒక్కరు లేరు. ఆ విధంగా దేవుడు నన్ను సెలెక్ట్ చేశాడు. దేవునికే స్తోత్రం. దేవుడు చేసిన మేళ్ళు ఒకటి కాదు. రెండు కాదు. లెక్కలేనన్ని మేళ్ళు చేశాడు. ఒక సందర్భంలో నన్ను డిగ్రీ కాలేజీకి ప్రమోట్ చేయాలి. మేనేజిమెంటులోని వ్యక్తుల మధ్య గొడవల వలన నాకు ఇబ్బందికర పరిస్థితులు వచ్చాయి. ప్రభువుకు ప్రార్ధన చేశాను. మా కాలేజి ప్రిన్సిపల్ ఆర్.యస్.యస్.కు చెందిన వ్యక్తి. అనగా క్రైస్తవుల మీద ద్వేషము వుండే వ్యక్తి. ప్రభువు ఆయనను నా ప్రక్కన నిలబెట్టాడు. ఆయనతోనే ప్రమోషన్ ఇప్పించేవిధంగా చేశాడు. దేవునికి వేలాది వందనాలు. మా జూనియర్ కాలేజి నుండి ఎంతోమంది మా డిగ్రీకాలేజికి ప్రమోషన్ మీద వచ్చుటకు ప్రయత్నించారు కాని ఈ రోజు వరకు కూడ నా ఒక్కడిదే ఆ ప్రమోషన్. దేవునికే మహిమ కలుగును గాక.

నేను పుట్టినది ఒక చిన్న పల్లెటూరు. నా తల్లిదండ్రులు విద్యలేని పామరులు. పేదవారు. ఇంగ్లీషు చదువంటే తెలియనివారు. అలాంటి కుటుంబములో పుట్టిన నాకు దేవుడు తన కృపచేత ఇంగ్లీషులో ఎమ్.ఫిల్ డిగ్రీ అనుగ్రహించాడు. ఆ రోజులలో విజయవాడలోని డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న ఇంగ్లీషు లెక్చరర్లలో నేను మరియు ఇంకొక వ్యక్తి మాత్రమే ఎం.ఫిల్ డిగ్రీ కలిగియున్నవారము. దేవునికే మహిమ కలుగును గాక. అంతేగాక నా విద్యార్ధులు విజయకృష్ణ మరియు శ్రీ చైతన్య కాలేజీలలో ఇంటర్మీడియట్‌లో స్టేట్ ఫస్ట్ ర్యాంకు వచ్చినవారు వున్నారు. అనగా 100కి ఇంటర్మీడియట్‌లో 95% పైన మార్కులు ఇంగ్లీషులో వచ్చినవారు. ఇది దేవుని కృప వలన మాత్రమే జరిగింది. నేను కేవలం ఆయన పాదదాసుడను.

మా పెద్ద అమ్మాయి పేరు మెర్సి రజని. తను 9వ తరగతి చదువుచున్న రోజులలో ఒక జబ్బు వచ్చినది. డాక్టర్‌గారు గొంతుదగ్గర ఆపరేషన్ చేయాలి అని అన్నారు. నేను 3 రోజులు ఉపవాసము. ఉండి ఆయన పాదముల దగ్గర విలపిస్తూ ప్రార్ధించా. "ప్రభువా! నా కుమార్తెకు ఆపరేషన్ జరుగకూడదు. స్వస్థపరచు." అని ప్రార్ధించా. నా ఉపవాసము రెండవ రోజు డాక్టర్ దగ్గరకు తీసుకొని వెళ్ళవలసి వచ్చింది.

“రేపు రండి ఆపరేషన్ చేస్తాను.” అన్నారు. నేను ప్రార్థిస్తూ “డాక్టర్ గారు ఆపరేషన్ తప్పనిసరిగా చేయాలా?” అని అన్నా. ఆయన నా వైపు విచిత్రంగా చూచి కాసేపు ఆలోచించి, “నేను ఒక ప్రయత్నం చేస్తాను. అది సక్సెస్ అయితే ఆపరేషన్ అవసరం లేదు.” అని అన్నారు. తరువాత రోజు దేవుని కృప వలన ఆయన ప్రయత్నము ఫలించింది. ఆపరేషన్ అవుసరం లేకుండానే నాకుమార్తె స్వస్థత జరిగింది. దేవునికే మహిమ ఘనత కలుగు గాక.

మా పెద్దబాబు రవీంద్ర. 8వ తరగతి చదువుచున్నపుడు కడుపునొప్పి వచ్చి విపరీతంగా బాధపడుచున్నాడు. డాక్టర్‌కు చూపించాను. ఆయన వెంటనే ఆపరేషన్ చేయాలి అన్నారు. వెంటనే నేను మరల 3 రోజులు ఉపవాసం వుండి ప్రార్థించా. రెండవరోజు చాల బాధపడుచున్నాడు. డాక్టర్ దగ్గరకు తీసుకొని వెళ్ళా. 1 గంట వెయిట్ చేసినా గాని డాక్టర్‌ను కలవలేకపోయాం. అలాగే ప్రార్థిస్తూ3వ రోజు విజయవాడలో పేరు పొందిన ఒక డాక్టర్ దగ్గరకు తీసుకొని వెళ్ళా. నేను చెప్పకముందే ఆయన అన్నమాటలు “ఈ అబ్బాయికి ఆపరేషన్ అవసరం లేదు.” అని చెప్పాడు. స్వస్థపరచిన దేవునికే స్తుతులు.

దేవుడు తన సేవలో నన్ను వాడుకుంటున్నాడు. చర్చెస్ లో ఇంగ్లీషు మరియు తెలుగులలో ప్రసంగిస్తున్నాను. దేవుడు నాకు ఎన్నో మేళ్ళు చేశాడు. అయితే 2006లో నా భార్య, నన్ను అమితంగా ప్రేమించిన భార్యకు కిడ్నీ వ్యాధి వచ్చింది. ఉపవాసం ఉండి ప్రార్థించాము. ఎంతో మంది ప్రార్థించారు. నా భార్య యశోదాదేవి చక్కగా పాటలు పాడుతుంది. తనను స్వస్థపరిస్తే తను దేవుని పాటలు పాడి సాక్ష్యము చెపుతూ నేను వాక్య పరిచర్య చేయాలనుకున్నాము. కాని 2006 మార్చి 5వ తారీఖున నా భార్య ప్రభువు సన్నిధికి చేరింది. నేను నా ముగ్గురు బిడ్డలు బహుగా దుఃఖించాము. మాది చాల ఆనందకరమైన కుటుంబం. దేవుడు చాలమందికి లేని ఆనందం కుటుంబపరంగా నాకిచ్చాడు. నా పిల్లలు దేవుని కృప వలన బాగా చదువుకున్నారు. పాప ఇంగ్లీషు ఎం.ఎ. చేసి లెక్చరర్‌గా సిద్ధార్థ కాలేజిలో మంచిపేరు తెచ్చుకుంది. బాబు బి.ఫార్మసీ, ఎం.బి.ఎ. చేశాడు. చిన్నబాబు ఎం.యస్. సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్ చేస్తున్నాడు. ఇంతటి ఆనందకర కుటుంబములో నా భార్య మరణం మా అందరికి బహుదుఃఖాన్ని కలిగించింది. ఎన్నోరోజులు ఏడ్చాము. బైబిల్ చదవలేకపోయాను. ప్రార్థించలేకపోయాను. ఎంతోమంది దైవసేవకులు వోదార్చారు. అయినా దుఃఖము

నుండి బయటపడలేక పోయాను. దేవుడు యేబు గ్రంథము ద్వారా మాట్లాడాడు. ఎంతో ఆనందాన్ని ఇచ్చిన దేవుడు దుఃఖాన్ని కూడ కొన్ని సందర్భాలలో ఇస్తాడు. ఆయన చిత్తమును బట్టి ఆమెను తన దగ్గరకు పిలుచుకోవడం. ఆయన రాజ్యంలో ఆయన సన్నిధిలో ఆయనను స్తుతిస్తూ సంతోషంగా వున్నదిగా భావించాను. ఒకరోజు సడెన్‌గా దేవుడు ప్రార్ధనలోకి నడిపించాడు. మరల ఆయన సేవలో వాడబడుచున్న దేవునికే మహిమ కలుగుగాక. ఈ శేషజీవితం ఆయన పాదాల దగ్గర గడపాలని, ఆయన సేవలో తరించాలని ఆశ. దయచేసి అందు నిమిత్తము మీరు కూడ ప్రార్ధించండి. ఆమెన్.

"యేసుని కొరకై యిల జీవించెద

భాసురముగ నేననుదినము"



# దేవునికి స్తుతి మహిమ, ఘనత కలుగును గాక!

శాంతి పాదర్తి.

క్రీస్తు నందున ప్రియ క్రైస్తవ విశ్వాసులందరికి నా హృదయ పూర్వక వందనములు. దేవుని నామమున మీకు. శుభములు కలుగును గాక!

నాపేరు శాంతి పాదర్తి. నేను చింతలపూడి బుచ్చి రంగారావు, శివకుమారి గార్లకు ఏకైక కుమార్తెను నాకు ముగ్గురు అన్నయ్యలు ఒక తమ్ముడు, మాది హిందూ సంప్రదాయ కుటుంబము, విగ్రహారాధన చేసే కుటుంబముగా వుండేవారము. ఒక్కతే అమ్మాయిని కావడం వలన మా తల్లిదండ్రులు, సోదరులు నన్నెంతగానో గారాబంగా చూసుకునేవారు, నాకు 1984వ సం॥ డిశంబరు 16వ తేదీన సుబ్బారావు గారితో వివాహము జరిగినది. ఇక్కడ పెరిగిన వాతావరణానికి, అత్తగారింట్లో వాతావరణానికి నాకు చాలా వ్యత్యాసముగా అనిపించటం వలన భార్యాభర్తలం. తోటికోడళ్ళతో ఇమడలేక పోయేదానిని, ఏమీ అర్ధమయ్యేది కాదు. అనుకోని విధంగా అత్తగారి కుటుంబములో ఆర్ధికపరమైన కుటుంబ కలహాల వలన నా భర్త నేను పుట్టింటికి రావలసి వచ్చింది. ఆ సమయంలో నేను 3వ నెల గర్భవతిని. ఆ తరుణంలో నా భర్త, నా తమ్ముడు కలసి మందుల వ్యాపారం ప్రారంభించారు. కొన్నాళ్ళు బాగా అభివృద్ధి మార్గంలో నడిచింది. కుటుంబంలో అందరం ఎంతో సంతోషంగా గడిపే వారము, నా 3వ అన్నయ్య డా॥ గిరిధర్ యేసే. నిజమైన రక్షకుడని వారి స్నేహితుని ద్వారా తెలుసుకొని దేవుని అంగీకరించారు. ఆ సమయంలోనే మా అత్తగారి కుటుంబ సమస్యల దృష్ట్యా మా అన్నయ్య ప్రార్ధన చేశారు, నా చెల్లెలు కుటుంబంలో గొప్ప కార్యము జరగాలని ప్రార్ధన

చేశారు. ఆ ప్రార్థన నా హృదయంలో సంతోషం కలిగింది. అది నేను బలపడటానికి కారణం అయింది. మా అన్నయ్య ప్రార్థన వలననే ముందుగా నా తల్లిదండ్రులు, నేను, నా అన్నదమ్ముల కుటుంబములు నిజమైన దేవుడు యేసుక్రీస్తు ప్రభువేనని తెలుసుకోవటానికి కృప జూపించారు. నేను ప్రభువును రక్షకుడుగా అంగీకరించి, బాప్తీస్మం తీసుకొన్నాను.

నా భర్త అనుకోని విధంగా 1995 సం॥ నుండి కొన్ని డ్రగ్స్‌కు బానిసై, వాటికి లోబడి, సాతాను కబంధ హస్తాల్లో చిక్కుకుని సాఫీగా జరుగుతున్న షాపులో అభిప్రాయభేదాలు రావటం నా భర్తవల్ల నష్టం జరిగింది. ఆర్థికంగా ఎంతో నష్టపడాల్సి వచ్చింది. అయినా కాని అప్పుడప్పుడే ప్రభువులో బలపడుతున్న మాకు ఇదొక సవాల్‌గా మారింది. నా భర్త వ్యసనాలకు బానిసకావడం, డబ్బు గురించి మా భార్యభర్తలకు ఎన్నో రకాలుగా గొడవలు జరగడం మొదలైంది. దుర్భాషలాడడం, కొట్టుకోవడం జరిగేది. నీతినియమం కోసం హింసించబడిన వారు ధన్యులు అనే దేవుని వాక్యం ఒక కరపత్రికలో చదివాను. మనమేమీ తప్పు చేయలేదు కదా అని నాలో ఎంతో విశ్వాసం పెరిగింది. ఆ సమయంలో నాకు 2వ కాన్పు, అట్టిస్థితిలో అపవాది నా కుటుంబాన్ని ఎంతగానో శోధనలోకి తీసుకువెళ్ళటం, ఆ సమయంలో నేను ఋజుదర్శిని, తెరచినిగెను. లోక పాపమును మోసుకొనిపోవు దేవుని గొర్రెపిల్ల అను పుస్తకాలు చదివాను. అప్పుడు నా విశ్వాసము పెరగటానికి దేవుడు ఎంతగానో సహాయం చేశారు. దేవుడు ఏమి చేసినా మంచే చేస్తాడు అని దేవుని చిత్తానికే అప్పజెప్పుకొని ఎదురుచూసి నిరీక్షించే దానిని, ఇలాగ ఎన్నో సంఘటనలు జరిగినవి, ఉద్యోగరీత్యా హైదరాబాదు వెళ్ళాము. అనుకోని పరిస్థితుల వలన ఆ కంపెనీ షిఫ్ట్ అవటం వలన, ఒక పేపర్ మిల్‌లో జాబ్‌లో జాయిన్ అయినాము. అది ఒక అడవి లాంటి ప్రదేశం. అక్కడ జనావాసం తక్కువ. ఏది కావాలన్నా 5 కి.మీ. దూరం వెళ్ళవలసి వచ్చేది. అమ్మతో, పిల్లలతో సామాన్లతో వెళ్ళాము, అక్కడ 10 రోజులు గడిచినా మాలో భయం పెరిగిపోయింది. ఆ సమయంలో అమ్మతో, నేను కలిసి దేవుని దగ్గర మొరపెట్టాము. అప్పుడు దేవుడు మాకు గొప్పకార్యం చేశాడు. ఆ వాతావరణం నుంచి బయటకు రావటానికి దేవుడు ఎంతో గొప్ప సాయం చేశాడు, అక్కడ నుండి సిటీలోకి వచ్చిన తదుపరిజీవితంలో ఏదో ఒక గొప్ప వెలుగులోకి వచ్చినట్లైంది. ఆపదకాలంలో మొరపెడితే ఆదుకోదగ్గ సహాయకుడుగా వుంటానని ఈ సంఘటనల ద్వారా నాకు అర్థమైంది. 46వ కీర్తన

1వ వచనము ద్వారా దేవుడు ఎంత గొప్ప సహాయకుడుగా వున్నది నాకు తెలియపరచాడు. ఆ ప్రాంతము నుండి నా భర్తను కూడా అద్భుతరీతిలో బయటకు రప్పించారు. మేము ఆ అడవిలోకి వెళ్ళకుండా మా ప్రార్ధన ఆలకించి నా భర్తనే ఇక్కడకు వచ్చేలా సాయం చేసారు. అప్పటినుండి విజయవాడలోనే వున్నాము. నా భర్తకు మా అమ్మ, నాన్నగారు, అన్నదమ్ములు ఎన్నో విధములుగా నచ్చజెప్పినా మనసు స్థిమితం లేదు. ఎన్నో ప్రదేశాలు తిరిగి కుటుంబమునకు దూరంగా వెళ్ళిపోయారు. తెలిసిన ప్రతివారి దగ్గర డబ్బు సాయం పొంది సైతాను బందకాల్లో కూరుకుపోయారు. డబ్బు ఇచ్చిన వారు ఇంటికి వచ్చి నానా ఇబ్బందులు పెట్టినారు. ఆ సమయంలో, ఆయన విషయంలో ఎంతో బాధపడి, వేదనపడి వచ్చిన వారితో మా విషయం అర్ధం చేసుకుని, యేమీ అనలేక వెళ్ళిపోయేవారు. ప్రతిరోజు కుటుంబప్రార్ధనలో నా భర్తగురించి ప్రార్ధన చేసేవారము. ఈ అగ్నిలాంటి మహాశ్రమలో దేవుడు నాకు తోడుగా వుండి నన్నెంతగానో సంఘకాపరులు రెవ. జాకబ్ జాన్ గారు వారి సతీమణిగారు ఆత్మీయ తల్లిదండ్రులుగా వుండి మరియు విశ్వాసులు నన్నెంతగానో ప్రేమించి ధైర్యపరచారు. యేసుప్రభువు మాట్లాడే దేవుడు. క్రుంగిపోయినవారి లేవనెత్తుతాడని వాక్యం ద్వారా దేవుడు మాట్లాడి నన్ను ఎంతగానో ప్రేమించి బలపరచారు. ఒక సమయంలో అయినవాళ్ళు లోకులు విడాకులు ఇచ్చేయమని, ఆ వ్యక్తి, ఇక మారరు అని నన్ను ప్రోద్భలం చేశారు. అయినా కాని దేవుని యొక్క వాక్యం పాడైపోయిన కుటుంబాన్ని, కడతానని, మనుషులు వేరు చేయాలని చూస్తారు, దేవుడు జతపరచేవాడని అని వాక్యం చెప్పుతుంది. అని దేవుడు నాకు ధైర్యం కలిగించారు. ఇంట్లో నుంచి వెళ్ళిపోయినాక, చాలాకాలం ఎటువంటి సమాధానం లేదు. పేపరులో కొన్ని ఆ ప్రకటనలు చూసి ఎంతో భయపడి పోయేవారము. ఎలా చూస్తామో అని, ఆ సమయంలో దేవుడు నాతో అబ్రహముని దేవుడు. స్నేహితునిగా భావించి నేను నీకు తెలియకుండా చేయను అని అబ్రహాముతో చెప్పిన విధంగా ఆ వాక్యము చదివేటపుడు దేవుడు నాకు తెలియకుండా ఏదీ చేయడు అని కుటుంబ సభ్యులతో చెపుతూ ధైర్యపడేవారము. విశ్వాసజీవితంలో దేవుని దృష్టికి ఎలా వున్నామో? అని నేను బాధపడుతున్నపుడు దేవుడు గొప్పదర్శనం ద్వారా విశ్వాసము ఎంతగానో బలంగా వున్నట్లుగా చూపించారు. మరునాడు పాస్టరు గారు ద్వారా ఆరాధనలో శాంతి విశ్వాసము దేవునిలో బలంగా వుందని తెలియపరిచారు. విగ్రహారాధనలో వున్నప్పుడు మాకు ఇలాంటి అనుభవాలేమి

కలుగలేదు. కాని యేసుని ఎరిగినప్పటి నుంచి ఆత్మీయ జీవితంలో మాకు యేసయ్య వెన్నంటి వుండి ఎన్నో గడ్డు సమస్యల నుండి మమ్ము ఆదరించి, ప్రేమించి బలపరచి నడిపిస్తున్నారు. ఒక అన్యురాలుగా వున్నపుడైతే ఆశ్రమలకు తాళలేక ఆత్మహత్య చేసుకునేదాన్నేమో, కాని యేసయ్య నా జీవితంలో ఇలాంటి శ్రమలు వస్తాయనేమో ముందుగానే నన్ను ఏర్పరచుకొన్నారు. కుటుంబంలో ఒక భయంకర శోధనలో వున్నప్పుడు బయటకు వచ్చి ఎక్కడకు వెళ్ళాలో తెలియక, దేవుడు నన్ను తన మందిరంలోకి నడిపించారు. యేసయ్య నాకు ఎంతగానో తోడుగా వుండి నన్ను కాపాడుచు ఈ విధంగా నా భర్త ఇల్లు వదిలి 7 సంవత్సరములు గడిచినవి. నా ప్రతి అవసరతలో, నా బిడ్డల చదువుల విషయంలో, నా తల్లిదండ్రులు, నా సహోదరుల ద్వారా యేసుప్రభువే నా మార్గము తెరచి నాకు గొప్ప సహాయం చేశారు. యేసయ్యని ఆనుకొని అనుసరించే వారిని ఆయన ఎన్నటికి త్రోసివేయడు. నా భర్త విషయంలో మా అమ్మగారు యేసయ్యకు ఎంతగానో మొరపెట్టి ప్రార్థించేవారు. నా అల్లుడు మారు మనసు పొంది నా కూతురు జీవితం బాగుపడాలని ఎంతగానో రోదించేవారు. అన్యజనులు తన కూతురు కుటుంబాన్ని చూసి ఎంతో హేళన చేసేవారు. విగ్రహాలు విడిచారు. యేసు ప్రభువును నమ్మారు. అందుకే ఇలా జరిగిందని అనేవారు. ఆ మాటలు యేసయ్య ముందు పెట్టి నా కుమార్తె కుటుంబం బాగుచెయ్యి. అన్యజనుల్లో నీ నామమును మహిమ పరిచే విధంగా చేయమని ప్రార్థించినారు. ఎంతో విశ్వాసముతో దేవుని యందు ఎదురు చూసేవారు. కొంతకాలానికి హార్ట్ఎటాక్‌తో ప్రభువునందు నిద్రించారు. ఆ సమయంలో నా భర్త కుటుంబానికి దూరంగా అందుబాటులో లేరు. ఈ విషయాన్ని తెలియజేయలేక పోయాము. కొన్నిసార్లు అయితే 2 నెలలకు, 3 నెలలకు కూడా సమాధానం అందేది కాదు. వున్నారో, లేదో తెలిసేది కాదు. నేను ఏ మనిషి దగ్గరకు వెళ్ళి అడగకుండానే వువవాస ప్రార్థనల ద్వారా దేవుడు నాకు ఫలానా స్థలంలో వున్నట్లు, వెంటనే ఫోన్ ద్వారా నా భర్తతో మాట్లాడించేవారు. ఇంట్లో అందరం ఆశ్చర్యపడేవాళ్ళం. వుపవాస ప్రార్ధన ద్వారా వెంటనే సమాధానము అందేది రెండుసార్లు నా భర్త భయంకరమైన మరణాపాయములో వున్నట్లు దేవుడు నాకు సంఘానికి తెలియపరచి సంఘ ప్రార్ధన ద్వారా కుటుంబ ప్రార్ధన ద్వారా వాక్యంలో వున్నవిధంగా సంఘం అత్యాశతో ప్రార్ధన చేసినపుడు పేతురు ఎటువంటి విడుదల పొందుకున్నారని వాక్యము చెప్పబడుతుందో, నా భర్తను మరణం నుండి జీవంలోకి నడిపించారు. 107

కీర్తనద్వారా, 1 పేతురు 2వ వచనం ద్వారా, దేవుడు నేను వెళ్ళి ఆయనను తీసుకు వస్తానని, నాకు దర్శనం ద్వారా చెప్పారు. అప్పుడు నాకు ఎంతో ధైర్యం వచ్చింది. హృదయం మీద దాడి చేసిన శత్రువులను బలమైన ప్రార్థన ద్వారా ఎదుర్కోవాలని దేవుడు తెలియపరచారు. అప్పుడు నేను ఉపవాసముండి ఉపవాస ప్రార్థన ద్వారా దెయ్యాలు వెళ్ళగొట్టబడతాయని వాక్యం చెప్పబడింది. అప్పుడు సంఘ ప్రార్థన జరిగింది. ఆ విధంగా రాబోయే శోధనలు ముందుగా తెలియపరచి సాతాను తంత్రాలను తన బిడ్డకు దేవుడు ఎలా తెలియపరుస్తాడో నా జీవితము గొప్ప సాక్ష్యము. దేవుడు ఎటువంటి కీడును నా దరిచేరనీయకుండా కుటుంబాన్ని, అటు భర్తని తన రెక్కల క్రింద కాపాడుకుంటూ వచ్చారు. దేవునికి విరుద్ధకరమైన పాపములో పడిపోతే సాతాను వాళ్ళ హృదయాన్ని చిక్కించుకొని, ఏ విధంగా బలహీనపరుస్తుందో నా భర్త జీవితమే ఒక సాక్ష్యము. నా బిడ్డలు కూడా తన తండ్రి గురించి ఎంతగానో వేదనతో ప్రార్థించేవారు. అటువంటి కృపను దేవుడు అనుగ్రహించారు. ఆ విధంగా నా జీవితం ఇలా గడిచింది. అనుకోని విధంగా నా తండ్రిగారికి జనవరి 2008లో గుండె ఆపరేషన్ జరిగింది. అప్పుడు దేవునికి ఎంతగానో మొరపెట్టుకున్నాను. అమ్మ నీ దగ్గర వుంది. నాన్న అనారోగ్యంగా వున్నారు. దగ్గర భర్త లేరు, అప్పుడు యేసుక్రీస్తు రక్తమే ప్రతిపాపము నుండి విడిపిస్తుందని నాతో మాట్లాడారు. నాకు నా భర్త పట్ల ఎంతో గొప్ప కార్యం చేస్తారని విశ్వాసం కలిగింది. ఈ పరిస్థితులలో నా సహోదరులు, వదినలు, మరదలు ఎంతగానో సహకరించి, ఎంతగానో ప్రేమిస్తూ వచ్చారు. దేవుడు ఒకప్పుడు నాకు ఇచ్చిన వాగ్ధానం ప్రకారం నేను వెళ్ళి ఆయనను తీసుకువస్తానని యేసయ్య చెప్పిన విధంగా నేను నా భర్తదగ్గరకు వెళ్ళకుండానే ఆయన్ని ఇక్కడకు అద్భుతరీతిలో మార్చి 6వ తేదీ, 2008న తీసుకువచ్చారు. కాని గతంలో జరిగిన సంఘటనల దృష్ట్యా మాకు తనను అంగీకరించటానికి మా కుటుంబ సభ్యులకు, నాకు ధైర్యం చాలలేదు. ఎక్కడ వుండాలో తెలియక, ఆయనకు దేవుని సంఘమే సహాయం చేసింది. అప్పటికి ధైర్యం చాలలేదు. ముందుగానే దేవుడు నాకు ఎఫెసి 5:10 ద్వారా దేవునికి ప్రీతికరమైదనేదో ఆ విధంగా పరీక్షించి నడుచుకోవాలని, వెలుగు సంబంది వలె నడుచుకోవాలని దేవుడు తెలియపరచారు. అప్పుడు ఈ వాక్యానికి అనుగుణంగా ఏ విధంగా నిర్ణయం తీసుకోవాలో ఆయన విషయంతో గత పరిస్థితులను బట్టి ఏ నిర్ణయం తీసుకోవాలో తెలియక జేబులో డబ్బులు పెట్టి ఎక్కడైనా వుద్యోగం చూసుకో అని

పంపివేశాను. ఆ సమయంలో నేను ప్రవర్తించిన దానిని బట్టి తీసుకున్న నిర్ణయం తప్పో రైటో తెలియక చాలా వేదనపడ్డాను. ఆ సమయంలో సంఘ పాస్టరు గారు, విశ్వాసులు కుటుంబ సభ్యులు ఎంతగానో బలపరచారు. అప్పుడు సంఘము ద్వారా దేవుడు 12వ రోజున తీసుకువస్తానని, నీతిసూర్యుడుగా ఆయన హృదయంలో ఉదయిస్తానని, అన్నివేళల ఆయనకు తోడుగా వుండి నడిపిస్తానని 12ఇవ రోజు రాత్రి పాస్టరమ్మ గారి ద్వారా ఇల్లు తీసుకోమని చెప్పినట్లు, ఉద్యోగం వచ్చిందని పాస్టరు గారితో చెప్తున్నట్లు దర్శనం ద్వారా దేవుడు తెలియపరచారు. ఆ మరునాడే నా భర్త రైల్వే స్టేషన్ నుండి ఫోన్ చేసి నేను వచ్చాను అని చెప్పారు. అది కరెక్టుగా 12వ రోజు. అప్పుడు నాకెంతో ఆశ్చర్యం వేసింది. దేవుడు తన బిడ్డలకు ప్రతిది చెప్పి, చెప్పి చేస్తాడని నా విషయంలో ఎంతో విశ్వాసం ధైర్యం పెరిగింది. ఈ సూచక క్రియల ద్వారా ఇంత గొప్ప రక్షకుడు యేసు ఒక్కడే అని తెలిసింది. ఒకనాడు భయపడిన నేను ఏదీ ఆలోచించకుండా నా భర్త మారతాడా లేదా అని ఆలోచించకుండా, నా భర్త ద్వారా ఏదైనా తేడా వస్తే కుటుంబంలో ఎలా సమాధానం చెప్పాలా అని భయం వుండేది. అదేదీ ఆలోచించకుండా దేవుని చిత్రమైన మాటకు లోబడి ఒక రూమ్ (చిన్నది) తీసుకొందామని అన్వేషించినా దొరకలేదు, కాని అద్భుతంగా నా భర్తకు చూపించి ఒక చిన్న రూమ్ దొరికేలా ఒకరి సాయంతో దొరికేలా అద్భుతకార్యం చేశారు. ఉద్యోగం దొరికింది. దేవుడు చెప్పినవిధంగా, "ఐక్యతలేని కుటుంబాన్ని కడుగుతున్నాను అని చెప్పి మరీ కుటుంబాన్ని కడుగుతున్నారు." ఇంత త్వరలో ఈ అద్భుతం జరుగుతుందని నేను వూహించలేదు. నా సహోదరులందరూ కుటుంబముతో కలిసి దైవారాధనకు వెళ్ళుతుంటే నేనెప్పుడు నా కుటుంబంతో వెళతానా అని ఎంతగానో బాధపడేదాన్ని. క్రిందటి సం॥ ఉపవాస ప్రార్ధన ద్వారా నా భర్తకు మారు మనస్సు ఇచ్చి ఫిలదెల్ఫియో సంఘం, కృపానిధి సంఘాలకు వెళ్ళి దైవారాధనలో పాల్గొనే ధన్యత నాకనుగ్రహించారు. డిప్రెషన్ కు లోబడిన వ్యక్తిని. వైద్యుని ద్వారా కాకుండా యేసయ్య ద్వారానే శాశ్వతమార్పు కలుగుతుందని సమాధానం లేని వ్యక్తి హృదయానికి సమాధానమిచ్చేది యేసుప్రభువేనని. పాపంలో పడిన వ్యక్తిని వ్యసనాల్లో పడిన వ్యక్తి, జీవితాన్ని యేసు ప్రభు యొక్క రక్తప్రోక్షణ ద్వారానే స్వస్థత జరుగుతుందని, దేవుని సన్నిధిలో పాపాన్ని ఒప్పుకొని విడిచిపెట్టినప్పుడే ఇంత గొప్ప నూతనమైన అద్భుతమైన జీవితాన్ని జీవించగల ధన్యత యేసు ప్రభువు ద్వారానే సాధ్యపడుతుందని, మనం గ్రహించాలి. భార్యాభర్తల ఐక్యత లేని కుటుంబాన్ని

ఓర్పుతో సహనంతో దీర్ఘ శాంతముతో, నిరీక్షణతో యేసు ప్రభునందు నిరీక్షించినపుడు దేవుడే మన కుటుంబ విషయంలో జోక్యం చేసుకొని, ఎంత గొప్పగా కుటుంబాన్ని కడతారో నా కుటుంబమే ఒక గొప్ప సాక్ష్యం ఇది చదువు వారిలో విశ్వాసం బలపడాలని, మా బంధువులు కూడా విశ్వాసంలోకి రావాలని ఐక్యతలేని కుటుంబాలు, వ్యసనమనే పాపంలో పడినవారు, దేవునియందు నిరీక్షిస్తే గొప్ప అద్భుతాలు జరుగుతాయని, నా కుటుంబమే గొప్ప సాక్ష్యం.

నా కుటుంబ సమస్యకి, ఒక లాయర్ దగ్గరకు వెళ్ళకుండా, నా భర్త ఆరోగ్య విషయంలో ఒక డాక్టర్ దగ్గరకు వెళ్లకుండా సమాధానం కోసం ఒక మనిషి దగ్గరకు వెళ్ళకుండా యేసుక్రీస్తు వల్లనే సమస్తము సాధ్యమని హృదయపూర్వకంగా సాక్ష్యం చెప్తున్నాను. ఆమెన్.

దేవునికే స్తుతి మహిమ కలుగును గాక. ఆమెన్.....

**పి. శాంతి**

"స్తోత్రం చెల్లింతును
యేసు నాధుని మేలులు తలచి స్తోత్రం చెల్లింతును.
గాఢాంధ కారములో
కన్నీటి లోయలలో
కృషించి పోనీయక
కృపలతో బలపరచితివి"

# (1) శ్రీ భాస్కర్ అంకుల్ గార్కి శ్రద్ధాంజలి



**శ్యామ్, వర్జీనియా, USA**

శ్రీ భాస్కర్ అంకుల్ గారు UECF ఫౌండరుగా నాకు గత 8 సంవత్సరాలుగా సుపరిచితులు. వారు నాకు ఆధ్యాత్మికంగా ఒక గైడుగా, నాయకునిగా, హీరోగా గొప్ప ప్రోత్సహాన్నిచ్చిన క్రీస్తు విశ్వాసి. నేను న్యూజెర్సీలో నివసించిన రోజుల్లో నేను పొందిన అనుభవాలన్నీ నేడు వర్జీనియాలో నివసిస్తున్న నాకు మరువలేని మధురజ్ఞాపకాలు. వారి స్ఫూల, నడిపింపు నన్ను వెన్నంటి నడుస్తుంది. ప్రప్రథమ స్థానాన్ని కోరే ప్రథమ వ్యక్తిగా తన ప్రతిభను, ప్రత్యేకతను చూపేవారు. అందరూ తన వలె పట్టుదలతో పనిచేయాలని ఆశించేవారు. తన ప్రత్యేకత ... ప్రదర్శించుటలో నేర్పు ఓర్పు గలవారు. ఏ పని చేసినా "సరి రారు లేరెవ్వరూ" అన్నట్లుగా ప్రత్యేకత చాటి చూపించేవారు.

వీరి వీరగాధలు చరిత్రగా మిగిలాయి. వీరు సాధించిన అనుభవాల్లో ప్రథముడిగా ఎట్లు పేరు పొందారో కొన్ని మీకు వివరించాలని నా అభిలాష.

1. యు.యి.సి.ఎఫ్ నిర్మాణంలో ప్రప్రథమ మూలస్తంభంగా ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించారు. శ్రీ భాస్కర్ గారు అధికముగా ప్రేమించిన క్రీస్తు పట్ల అచంచల భక్తి భావం, యీ సంస్థ పట్ల దర్శనాన్ని దృష్టిలో ఉంచుకొని దీని అభివృద్ధికై అవిరామంగా అచంచల దీక్షతో, శ్రద్ధాసక్తులతో అకుంఠిత దీక్షతో నడిపించిన నేర్పు వల్ల నేడు నిర్విఘ్నంగా జయకరంగా యు.యి.సి.ఎఫ్. వర్ధిల్లుట గమనార్హం.

2. ప్రప్రథమంగా యు.యి.సి.ఎఫ్.లో మరణాన్ని పొందిన ప్రథమ వ్యక్తి శ్రీ భాస్కర్ అంకుల్ గారే. ఆయనే నియమ నిబంధనలను పాటించిన నిర్మాణకుడు, ఆధ్యాత్మికతకు శిల్పియు, నిర్మాణకుడైన క్రీస్తుకు అనుచరుడు. క్రీస్తు అందించిన పరిశుద్ధాత్మ నడిపింపు

నందుకొని స్వయముగా సావనీరులో 10వ వార్షికోత్సవములో సావనీరులో వారు రచించిన రచన.  వారి మనోభావాలకు అద్దం పట్టింది. వారు జ్ఞాననిధి కావున, కేవలము 30 నిముషాలలో విలువైన భావాలు వ్రాయగల్గిన నేర్పుకై నేనెంతో ఆశ్చర్య చకితుడనయ్యాను.

శీర్షిక పేరు :

We are the final innings of the game.

"ఆటలో చివర గోలు అందుకోవలసిన వారము మనమే.  వారి రచనలో కొన్ని ప్రశ్నలు జీవితానికి సవాలుగా నిలుస్తాయి.

సృష్టికర్త అయిన దేవుని ఎదుర్కొనుటకు నీవు సంసిద్ధమా? నీ జీవితంలో నీ ప్రణాళిక ఏమి?

యీ ప్రశ్నలకు తనే జవాబుగా ఎదుర్కొనే సిద్ధపాటుతో 10వ వార్షికోత్సవాన్ని జయకరంగా నడిపించిన ఆదివారం తర్వాత రోజు ప్రభువు చెంత చేరారు. దేవుని ప్రణాళికలో మంచి పోరాటము పోరాడి తన పరుగు ముగించి క్రీస్తు అడుగు జాడలలో నడిచిపోతూ  ఆ అడుగుల జాడలన్నీ మనకై దారి చూపుటకు వచ్చారు.

## చనిపోయిన రోజు

మొదటిసారిగా శ్రీ భాస్కర్ గారి సతీమణి శాంతాంటీ గారు కిడ్నీ బలహీనతతో సుదీర్ఘకాలం బాధలో ఉండినను స్వయముగా డయాలసిస్ వారినికి మూడుసార్లు చేయించుకోగల ధైర్యం, ఓర్పు అభినందించదగినది.

తన వ్యాధి గూర్చి ఎవరూ గమనించలేనంత ఆరోగ్యంగా కనిపించి అందరినీ నవ్విస్తూ గడిపేవారు.

10వ వార్షిక వేడుకలో తను వ్రాసిన పాట చివరిసారిగా పాడారు. ఆ రాత్రి అందరితో కలసి సరదాగా భోంచేసారు. యిల్లు చేరారు. ఉదయాన్నే చాలా నీర్సంగా ఉన్నారని శాంతాంటీ గుర్తించారు. వెంటబెట్టుకొని, ఆస్పత్రికి తరలివెళ్ళారు. అంతే తిరిగి రాలేదు. ఆ రోజు ఆస్పత్రి దగ్గర "నాకు మరణం సమీపించిందని" స్పష్టంగా చెప్పారు. నర్సుని పిలవాలని లోనికి పరుగెత్తారు అదే  క్షణంలో కూలిపోయి చనిపోవుట భార్య శాంతాంటీ చూస్తూ కూలిపోయారు. ఆకస్మిక మరణము మాత్రమే కాక తన మరణాన్ని ప్రభువు పిలుపు ఎరిగిన వ్యక్తిగా మంచముపై శ్రమించక దేవుని సన్నిధి చేరిన గొప్ప విశ్వాసి. మరణించక మునుపు కొన్ని రోజుల క్రితం భార్యతో ప్రేమగా

మాట్లాడి మంచి జ్ఞాపకాన్నిచ్చారు. "నీవు చాల మంచి వ్యక్తివి శాంతా" అన్నారట.

వర్జీనియాలో ప్రప్రథమంగా ఈ క్రైస్తవ సహవాస కూడికలు నేను ప్రెసిడెంట్‌గా నిర్వహించు సమయంలో భాస్కర్ అంకుల్ గార్ని ఆహ్వానించాను. వారు చాలా దూరం ప్రయాణం చేయాలని డయాలసిస్ చేయుట ఒక రోజు ముందుగా ప్లాన్ చేసుకొని,, మా మీటింగుకై హాజరయ్యారు. వారి ఉనికి ఎంతో గొప్ప నిండుదనాన్నిచ్చింది. స్టేజీపై తన శైలిలో గొంతెత్తి పాట పాడారు. మా అందరికీ ఎంతో ప్రోత్సాహాన్నిచ్చారు. వారి ప్రేమకు సహకారానికి నేను సర్వదా కృతజ్ఞుడను. అమాయకంగా, పసిపిల్లల వంటి ప్రేమతో పాట పాడు తీరు అందరినీ ఆశ్చర్యపరిచేది. పాటలతో దేవుని ఆరాధించి స్తుతించు తీరు మా కందరికీ నేర్పించారు.

అంకుల్ మరణవార్త విన్న రోజు రాత్రి మా పాపతో రోజూ అలవాటుగా చెప్పే కథలలో ఒక కథగా చెప్పాను. అంకుల్ గంభీరత్వానికి దర్పణమని భావిస్తాను.

ఒక అడవిలో ఒక సింహం ఉండేది. అది అందరికీ పెద్ద నాయకురాలు. అట్టి జంతువు కూడ సింహం ఆదేశాలను పాటించేది.

చిన్న కుందేళ్ళు, గొర్రెలు, జిరాఫీలు, లేళ్ళు, చింపాంజీలు వచ్చి చేరేవి. వారికి పాటలు నేర్పించి పాడించేది. ఎవరైనా సరిగ్గా పాడకపోతే చాలా కోపపడేది. మరలా వారంతా సింహం కోరినట్లు పాడేవరకు పదే పదే పాడించేది.

అకస్మాత్తుగా ప్రమాదవశాత్తూ సింహం చనిపోయింది. ''అయ్యో చనిపోయిందా? అందరినీ వదిలిపెట్టి పాట వినిపించే ఛాన్సు లేకుండా పరలోకానికి వెళ్లిపోయిందా డాడీ?" అని మా పాప ప్రశ్నించింది.

"ఔనమ్మా! పరలోకంలో దేవుని దగ్గరకు వెళ్ళిపోయింది."

"అయితే డాడీ, పాటలు పాడడం సింహానికి చాల యిష్టం కదా! అక్కడ కూడ పాటలే పాడుతుందా?

"ఔనమ్మా! పరలోకం శృంగార నగరము. అందాల నగరిలో అంతం లేనిదే సమాధి. కన్నీరు, కష్టాలు లేవు. ఆనంద గాన తరంగములే ఉంటాయి. ఎల్లపుడు స్తుతి గానాలే ఉంటాయి. దూతలు పాడుతూ ఉంటారు. బంగారు వీధులలో తిరుగుతారు. భక్తుల గుంపులో చేరి స్తుతిగానాలు చేస్తారు. ఎంత ధన్యత!

సింహం లేకపోతే, వారే తమంతట తాము పాటలు పాడుకోవాలి. అంతే కదా! డాడీ! అంటూ పాప నిద్రలోకి జారింది.

సజీవంగా మన మధ్య భాస్కర్ అంకుల్ లేకపోయినా, వారు చూపిన బాటలో నడవాలనీ, పాడుతూ పారిపోవాలని ఆకాంక్షించే ఉంటారు.

మనము తరచుగా పాడే పాటలలో

పాడెద హల్లెలూయా

మరనాతా హల్లెలూయా

మరణానంతరము హల్లెలూయా

అన్నట్లు మరణం (అంతము) తర్వాత కూడా హల్లెలూయ పాట యేసయ్య పాట పాడాలి ప్రతిచోట, యిహం పరంలో కూడా పాడాలని నిరూపించారు. మరణాన్ని కొన్ని గంటల ముందు ఆదివారం నేను వారి ప్రక్క నిలిచి థీమ్‌సాంగ్ వారు వ్రాసినది పాడాను. వారి ప్రక్కన నిలబడి పాడాను. అది నాకు దేవుడిచ్చిన భాగ్యంగా భావిస్తాను. దేవునికే వందనాలు.

నా అనుభవంలో 2000 సం॥లో నా అత్తగారు మరణించిన దుఃఖంలో మునిగి వున్నాము. యు.యి.సి.ఎఫ్ వారు మమ్ములను చాలా ఆదరించారు. అందరిలో అంకుల్ గారి మాటలు చాలా ఊరటనిచ్చింది.

“బాబూ శ్యామ్, అమెరికా దేశంలో దుఃఖాన్ని పంచుకోవాలంటే పుష్పగుచ్ఛాలు పంపుతారు కదా సానుభూతి కార్డులు అందిస్తారు. కానీ, యు.యి.సి.ఎఫ్. సభ్యుల కుటుంబాలు నిజంగా జాగ్రత్త వహించి నమ్మకమైన ప్రేమ కనపరుస్తారు. హృదయ లోతుల్లో నుండి దయగల ఆర్ద్రతాభావం గుండె భారాన్ని పంచుకొని మన భారం తేలిక చేస్తారు. అది నిజ క్రైస్తవ ప్రేమతత్వం.

అదే అన్ని ప్రేమలలో ప్రత్యేకత సంతరించుకొన్న తాజా ప్రేమ విలువ ఒక్కొక్కసారి చాలా పనిబాలుడి వలె ప్రశ్నించేవారు.

ఒక సందర్భంలో యు.యి.సి.ఎఫ్. సభ్యుడనైన నేను? అన్నారు. అది! ప్రతి హృదయాల్లో నిండుగా చిరస్మరణీయంగా ఉండాలనే ఆయన వాంఛ. భాస్కరుడు అనగా సూర్యుడు అస్తమించాడు. కానీ అంకుల్ జీవితకాంతి కిరణాలు దేవుని యొద్ద పతనమై మనవైపుకు పరావర్తనమై నిరంతరం కాంతిని వెదజల్లగలదన్న నిజం వాస్తవం.

అమెరికాలో నివసించే తెలుగువారు ఎందరో స్వకీయాలను ఆత్మీయులను ఇండియాలో వదులుకొంటారు. కాలచక్రంలో వడిగా పరుగెత్తి బ్రతికే జీవులకు గుప్పెడు ప్రేమకై ఆశతో ఎదురుచూచేవారికి పెద్దల ప్రేమ అపురూపంగా భావించి గౌరవిస్తారు.

అట్టి ఆప్యాయతనిచ్చి ప్రేమించిన ప్రేమమయుని మా గుండెలలో దాచుకున్నాము. భాస్కరంకుల్‌తో అనుభవాలు యు.యి.సి.యఫ్. వారికి, అంకుల్ గారి పరిచర్య ఒక బహుమానం.

క్రీస్తు ప్రేమ ఎన్నడెన్నడూ
మారనిదే.
ధరలోని ప్రేమలన్నియు
స్థిరము కాదు తరగిపోవును
క్రీస్తు యేసు కల్వరిప్రేమ
కడవరకు నిలిచియుండును
ఆ ప్రేమ ఆదరించును.
అట్టి ఆదరించే ప్రేమ
శాంతాంటీ గార్కి వారి

పిల్లలకు, యు.యి.సి.యఫ్. సభ్యులందరికీ ప్రభువు నిరంతరం తోడు నీడగా ఉండి దీవించాలని దేవుని ప్రార్థిస్తున్నాను.

## శ్రీ భాస్కర్ గారు, క్రీస్తనే నీతిసూర్యుని కిరణకాంతి



### మీరు లోకానికి ఉప్పయి ఉన్నారు. వెలుగై యున్నారు.

మీ సత్క్రియలలో పరలోకమందు దేవుని మహిమపర్చే లాగున మీ వెలుగు ప్రకాశింపనీయండి అని బైబిలు చెప్తుంది. అల్పకాలము యీ లోకంలో జీవించి తనదంటూ ప్రత్యేకతలో అమెరికాలో స్థిరపడిన తెలుగు వారిగా ఎందరో మన్ననల నందుకున్న శ్రీ ఆల్ఫ్రెడ్ భాస్కరుగారు ధన్యులు.

అమెరికాలో నివసించడానికి తరలి వచ్చిన ఆంధ్రుడుగా మరపురాని మరువలేని మమతల పెన్నిధిగా నిలిచారు. శ్రీదామరపు భాస్కర్ గారు ఏప్రిల్ 11వ తేదీ 1934 సంవత్సరము జన్మించారు. 2007 సం॥ అక్టోబరు 29వ తేదీ మరణించారు.

వీరి విద్యాభ్యాసం మద్రాసులో 1955 సంవత్సరంలో ఇంజనీరుగా గొప్ప

పదవులు స్వీకరించారు. గాంధీ కాలేజీ లో ఎం.ఇ. చదివిన ఘనతతో పాటు మైక్రోవేవ్, వైర్‌లెస్ ఇంజనీరింగు ఉస్మానియాలో చదివారు. 1961 సం॥ శ్రీమతి శాంతిగారితో వివాహం తర్వాత నలుగురు మగబిడ్డలు సంతానంతో వాలంటరీ రిటైర్‌మెంటు తదనంతరం 1983లో అమెరికా చేరారు. బోస్టను ప్రాంతంలో కొంతకాలమంటూ 1984లో తనకంటె తక్కువ వయస్సు వారితో కలసి విద్యాభ్యాసం చేసిన ధైర్యం సాహసం ఎన్నదగినవి. కంప్యూటరు విద్యలో అత్యంత ప్రావీణ్యాన్ని సంపాదించి, 1985లో బోస్టను నుండి న్యూజెర్సీ తరలి వచ్చారు. 16 సంవత్సరాలు తిరుగులేని ప్రముఖ అధికారిగా ఎందరో అభిమానాన్ని పొందారు.

లెక్కించలేని అవార్డులు పొందారు. అప్పట్లో ఇండియన్ క్రైస్తవ సేవా కార్యక్రమాల్లో ఆసియాలో ఇండియన్ చర్చి (Asian Indian) 1996 వరకు కొనసాగింది. తన వంతు ఆ సంస్థకు చేయూతనిస్తూ తన ఆధ్యాత్మికతను పెంపొందించుకొన్నారు. నేడు 11 సంవత్సరాల నుండి నిర్విఘ్నంగా నిర్వహింపబడు యునైటెడ్ తెలుగు క్రిస్టియన్ ఫెలోషిప్ UECF సంస్థకు పునాదిగా నిలిచారు. తెలుగులో పాటలు రచించుట, పాడుట చాలా ప్రియంగా ఎంచేవారు. క్రీస్తు ప్రేమను క్రియారూపంగా చాటి చెప్పిన వ్యక్తి. భార్య బిడ్డలలో క్రైస్తవ విలువలు నమ్మకంగా నిలిపారు. అలుపెరుగక ఆదివారాలు సంఘు కార్యక్రమాల్లో క్రమంగా హాజరయ్యేవారు.

విభిన్న ప్రాంతాల నుండి వచ్చు దైవజనులకు ఆర్థికంగా సహాయము చేసేవారు. భక్తులను ఆహ్వానించి, తమ యింట్లో ప్రార్థనలలో ఆత్మీయబలాన్ని పొందేవారు.

గొప్ప నాయకత్వ లక్షణాలు గలవారు. సహజ ప్రేమతత్వంతో పాటు హాస్యధోరణి ఛలోక్తులు అనేకులను అమితంగా ఆకర్షించేవి.

భక్తుల మరణం దేవుని దృష్టికి విలువైనది. వీరి మరణం చాలా విలువైనదిగా దేవుని దృష్టిలో భార్య బిడ్డల దృష్టిలో అనేకుల దృష్టిలో మరుపురాని విలువైన వ్యక్తిగా నిలిచి ధన్యుడయ్యారు.

అకాల మరణానికి గురైె అమరలోకాన్ని చేరి దూతలలో సేవలు చేసి, అందరి మన్ననలను పొందిన సోదరుడు భాస్కర్ గారు కాంతి కిరణమే.

**చదివే పత్రికలు మీరే కారా?**

**నడిచే బైబిలుగా ఉన్నావా?**

**దైవవాక్యం కంఠస్థం చేయుటలో**

**గొప్ప ఫలము దాగి ఉంది.**



**యోషయా 61 : 1-2**

బంధింపబడిన వారిని ఆదరించు సేవ చేసే బాబ్ హోలీఫీల్డ్ (Holy Field) 6వ అమెరికాలో నమ్మకమైన పాస్టరు. గొప్పవిశ్వాసి. దాదాపు 23 రాష్ట్రాలలో జైలులో మగ్గిపోవు వారికి రక్షణ సువార్తతో పాటు కనీస జీవిత సత్యాల కోర్సు చేస్తూ ఉండేవారు. వ్యక్తిత్వ వికాసం గూర్చిన మెళకువతో కూడిన కోర్సు కూడా నేర్పించేవారు. బైబిలు సత్యాలతో పరిచయం, ఆర్థిక యిబ్బందులెదుర్కొనుట అన్నిటికన్నా మిన్నగా బబిలు వాగ్దానాలు అధ్యాయాలతో సహా కంఠస్థము చేయుట విధిగా పాటించేవారు.

జైలు జీవితంలో ఒంటరితనముతో ఉన్నవారందరితో చెప్పింది చెప్పినట్లు అక్షరాలా పాటించిన ఏకైక వ్యక్తి పేరు విలియం పియర్సన్. ఒకసారి పాస్టరుగారు జైలు దర్శించినపుడు బైబిలు గ్రంథములో ఒకవాక్యాన్ని ఎత్తిపెట్టి చూపించి "యీ వాక్యాన్ని నమ్మవచ్చాండీ?" అని ప్రశ్నించాడు.

**ఈ ధర్మశాస్త్ర గ్రంథములో వ్రాయబడిన వాటన్నిటి ప్రకారము నీవు జాగ్రత్త పడునట్లు దివారాత్రము దాని ధ్యానించినయెడల నీ మార్గమును వర్ధిల్ల చేసుకొని చక్కగా ప్రవర్తించెదవు. నీవు నడుచు మార్గమంతటిలో నీ దేవుడైన యెహోవా నీకు**

**తోడై వుండును.** యెహోషువా 1 : 8,9 "విల్లీ, తప్పక వాక్యాన్ని నమ్ము." అన్న పాస్టరు గారి మాటల్ని గాఢంగా విశ్వసించాడు.

విలియం పియర్సన్, తన బాల్యంలో తొమ్మిదవ యేట నుండే చైన్ స్మోకింగ్ అలవాటు చేసుకొన్నాడు. ఆ తర్వాత కొన్ని సంవత్సరాల్లో కోకైన్ వంటి పెద్ద మత్తుపదార్థాలకు బానిసయిపోయాడు. తనే మత్తుమందులు తయారుచేస్తూ కొనుక్కొని వాడే పరిస్థితి దాటిపోయాడు. అనుకోని రీతిగా పోలీసులకు పట్టుబడ్డాడు. అతనికి యావజ్జీవ ఖైదీగా బందీగా ఉండిపోయాడు. దేవుని సంకల్పంతో నున్నందున కేవలము 3 నాలుగున్నర సంవత్సరాల పరిమితిలోనే జైలు నుండి విడుదల పొందాడు. జైలు శిక్షా సమయంలో క్రీస్తును ఆశ్రయించి పాపాలన్ని క్షమించమని ప్రార్థించి రక్షణానుభవంలో నిజమైన శాంతిని పొందాడు. జైలులో బందీల మధ్య సేవ చేసిన సమర్థుడైన ప్రసంగీకుడు హోలీ ఫీల్డ్ గారు. 58 సం. వయస్సు కలవాడు. అతనే గొప్ప హీరోగా నిలిచారు. స్వంత తండ్రి ప్రేమ నోచుకోని విల్లీకి 41 సంవత్సరాలు. అతను అతి త్వరలో పాస్టరు బోధలకు ప్రభావితుడై "The Walking Bible" "నడిచే పరిశుద్ధ గ్రంథమితడే." అను పేరు పొందాడు. అతను నేర్చుకొని వల్లించగల బైబిలు వాక్యాలు అనేకము.

ప్రారంభంలో అక్కడక్కడ వాగ్దానాలు నేర్చుకొన్నాడు. క్రమేపీ, రోమీయుల పత్రిక యోహాను సువార్త మొత్తము కంఠతా పట్టేసాడు. నేడు ఎఫెస్సీ, యాకోబు, హెబ్రీ పత్రికలు చూడకుండా చెప్పేయగలడు. ప్రతి రోజుకు రెండు గంటలు వాక్యం నేర్చుకోవడంలో గడుపుతాడు. కొన్ని వాక్యాలను కార్డులపై వ్రాసి అందరికీ అందించడంలో ఆనందించేవాడు. యిలా వాక్యాన్ని తన హృదయంలో భద్రపరచుకున్న స్థితిలో తన జీవితవైఖరి విధానమంతా గణనీయంగా మార్పు చెందింది. సిగరెట్లపై అసహ్యత కల్గింది. కామవికారపు దురాశలు దూరమయ్యాయి. చేతులనిండా పచ్చబొట్లు అతనిని ప్రభావితం చేయలేకపోయాయి. బైబిలు కోర్సులలో చేరి మరింత ఆధ్యాత్మిక సంపదను పొందాడు.

"విల్లీకి వాక్యమునందున్న పరిజ్ఞానానికి ఆశ్చర్యపడుతున్నాను. యింతటి నేర్పుగల వానినెవరినీ చూడలేదు" అంటూ పాస్టరు సాక్ష్యమిచ్చారు. పాస్టరుగారు అతని ప్రముఖ భక్తిగల స్నేహితులకు విల్లీ గూర్చి చెప్పేవాడు. విశ్వాసము గల జీవితాన్ని జీవిస్తున్న విల్లీ, ఖైదీ గూర్చి చెప్పగానే, అతనికి దేవుని సేవ పిలుపు వుందని తలుస్తున్నాను

అనేవారు. 2003 జూన్‌లో విల్లీకి జైలునుండి పూర్తిగా స్వేచ్ఛ లభించక పూర్వమే, అతని సత్ప్రవర్తనను బట్టి అక్కడ యవ్వనులు గల 50 మందికి ఆత్మీయ అవసరతలు తీర్చుట, సంప్రతించుట వాక్యం బోధించే అవకాశాలు లభించాయి

విల్లీ ఆ తర్వాత డిబ్బీ అనే అమ్మాయిని వివాహం చేసుకొన్నాడు. ఒక్కసారి చూచిన చూపుతో ప్రేమపుట్టిన వైనము కాదు గానీ, ఒకసారి డెబ్బీ ఆఫీసుకు పనిమీద వెళ్లగా విల్లీ మీద పచ్చబొట్లు చూచి ఆకర్షణ కలుగలేదు. అతని మాటలు దేవుని హృదయానుసారుడిగా ఉండుట గమనించింది. తరువాత రోజు విల్లీ డిబ్బీ మాట్లాడుతూ, బైబిలు వాక్యాన్ని గూర్చి ముచ్చటించాడు. అంతేకాదు. ప్రేమ విల్లీ వెళ్ళే చర్చి ఆరాధనలకై ఆహ్వానించాడు. డిబ్బీ యిచ్చిన సాక్ష్యాన్ని బట్టి, దేవుడిని ప్రేమించి, వాక్యాన్ని నేర్చుకున్న వ్యక్తులలో విల్లీ వంటి వారినెన్నడూ చూడలేదు. నా భర్తను వాక్యం కంఠత పెట్టుటకు ప్రోత్సహించాను. **"ప్రతిదినము దేవుని వాక్యం చదివిన తర్వాత రోజు కార్యక్రమాల్ని ఆరంభిస్తాము."**

క్రీస్తులో వెనుకబడిన వారిని ప్రోత్సహించు కోర్సులు, క్రీస్తును జీవితంలో ఆహ్వానించుటలో మెళకువలను గూర్చి జైలులో బాధితులలో సాక్ష్యం ద్వారా క్లాసులు తీసుకొనుటలో విల్ బాధ్యతగా దైవసేవ నిర్వహించేవాడు. అందం ఆత్మీయ అభివృద్ధి పట్ల ఆసక్తి కనపరచేవాడు. వారికి చెప్పు సుబోధలలో సారాంశం ఏమనగా "వారు మత్తుపదార్థాల నుండి దూరమగుటయే కాక, దేవునిరాజ్యంలో చురుకైన సభ్యులుగా సమాజానికి సహాయపడు సమర్థులుగా రూపొందాలి. అదే నా ధ్యేయం" అనేవాడు. ఒకసారి ప్రార్థనా సమావేశంలో చర్చించిన ప్రధానాంశము.

"Spiritual Power is supernatural Prayer" అసాధారణ ప్రార్థనతోనే ఆత్మీయ శక్తి దాని క్రింది (అద్భుత ప్రార్థనాత్మతోనే అజేయమైన ఆత్మీయశక్తి యిమిడి వుంది.)

నీవు దేవుని బిడ్డవైతే పాపముతో జీవించడానికి సాకులు లేవు. భక్తిగల సందేశాన్నిచ్చే ప్రసంగీకుడు వినే వారి ఆసక్తిని పెంచి, హృదయాలని స్పందించే వాక్యం అందించాలి. నీవు జైలులో ఉన్నా, జైలు బైట నిలిచినా, దేవుడే మన సంరక్షకుడు. నన్ను దేవుడు మత్తు పానీయాల సమాధి నుండి లేపి ప్రసంగవేదికపై నిలిపాడు.

విల్లి ప్రసంగ సారాంశాన్ని విన్న ప్రజలు ఆమెన్ అంటూ అరుస్తూ అభినందిస్తూ చప్పట్లు కొట్టేవారు. విల్లీ, ప్రవర్తన, ప్రసంగాలు, వినేవారిని చాల ఆకర్షించేవి. అతనిలో క్రీస్తుపట్ల ప్రేమ స్పష్టంగా గుర్తించేవారు. జో (Joe) అనే వ్యక్తి యావజ్జీవ ఖైదీగా

ఉండేవాడు. 11 సంవత్సరాల్లో జైలులో జీవిస్తున్నాడు. “నేను క్రీస్తును స్వీయరక్షకునిగా అంగీకరించిన నాటి నుండి నా అధికారాన్ని ఆత్మీయాధిపతిగా క్రీస్తుకు అప్పగించుటతో పాటు జైలు అధికారులకు సంపూర్ణంగా లోబడుటను నేర్చుకున్నాను.


గెన్ అనే మరోవ్యక్తికి జైలు నుండి 2032 సంవత్సరం విడుదల కాగా, వారికి ఓర్పుగా జీవించాలంటే ఆత్మీయజ్ఞానం కావాలి. అది విల్లీ ద్వారా పొందానన్నాడు. 35 సం“ వయస్సుగల మైఖేల్ అనేవ్యక్తి “గొప్ప నిరీక్షణ క్రీస్తుతో ఉంది.” అని స్పష్టంగా చెప్పగానే విశ్వాసి విల్లీ. నాలోదాగిన పగ, కోపం దేశాన్ని విరిచి వేయగల శక్తి దేవుని వాక్యానికి ఉందని చూపించాడు. నేను దయాకనికరాలు నిండిన వ్యక్తిని” అన్నాడు. బైబిలు జ్ఞానమును జైలువారికి నేర్పుటకు జైలులో ఖైదీగా ఉండి భక్తి విశ్వాసాలు గల విల్లీ పరిచర్య శ్లాఘనీయము.

“నన్ను మనిషిగా మార్చి క్రీస్తుతో పరిచయం చేసి, ఉన్నతాశయాలలో ఎందరినో క్రీస్తుకు పరిచయం చేయుటలకు యోగ్యత నందించిన పాస్టరు హోలీఫీల్డు నాకు నిజమైన హీరో” విల్లీ తన పాస్టరు గారిని ఎంతో ప్రేమించి అభిమానిస్తాడు.

దైవచిత్తానుసారులుగా గుణవంతులుగా సుబుద్ధిగలవారిగా జ్ఞానవంతులుగా దేవుని సహవాసంతో అనేకులకు మానసిక శారీరక ఆత్మీయ వికాసానికి, స్వస్థతకు హేతువులగు విశ్వాసుల సాక్ష్యాలు కావాలి. విశ్వాసులు తేవాలి. యితరులకు యేసు మరిచి సాక్షులుగా మీరంతా నిలవాలి. యేసుక్రీస్తుకు మంచి శిష్యులముగ విశ్వాసంతో సాగిపోదాం. మనమంతా విల్లీవంటి విశ్వాసులం కావాలనే మన క్రీస్తు ఆశయం. హల్లెలూయ.

## క్రీస్తుతో కలలు కనే కళ్ళున్నాయి

### జిమ్మీ,యు.యస్.ఎ.




జిమ్మీ మంచి కుటుంబంలో తొమ్మిది మంది సభ్యులు గల పెద్దకుటుంబంలో చిన్నవాడు. మత్తు పానీయాలకు బానిసగా, వ్యర్థజీవితాన్ని జీవిస్తూ అందంచే తృణీకరించబడిన వాడిగా మిగిలాడు. కాని నేను మంచి క్రైస్తవసాక్షిగా సేవ చేసుకుంటున్నాడు. న్యూయార్కు లాంగ్ ఐలాండులో, యింటికి ఓనర్సుగా గణనీయంగా విచ్ఛిన్న జీవితాలకు వెలుగు అందిస్తున్నారు. అతని జీవితం "can dream again" ఎందరికో ఆదర్శంగా ఆనందాన్నిస్తుంది.

జిమ్మీ జీవితచరిత్ర సంగ్రహము :

జిమ్మీ యవ్వనంలో మత్తుమందులకు డబ్బు చాలని వేళ అతని అక్కయ్యను ఆశ్రయించాడు. ఒక మంగళవారం రాత్రి రెండువందల డాలర్లు కావాలని దయానాని అడిగాడు. “జిమ్మీ, యిది ప్రత్యేక క్రైస్తవ కార్యక్రమము చర్చిలో జరుగుచున్న రోజు. నేను నీతో బేరమాడుతున్నాను. నీవీరోజు నాతో ఆరాధనకు వచ్చేవంటే అపుడే నీకు డబ్బులిస్తాను. సరేనా?”

ఆరోజు నేను నా స్నేహితుడు బిల్లీతో నాలుగు పెద్ద పేకెట్లు త్రాగుడు పేకెట్లు కొనగల్గాము. వంటిలో నరాలలో ఇంజెక్షను ద్వారా ఆ మత్తుమందు ఎక్కించుకోవాలని నా స్నేహితుడు బిల్లీ విశ్వప్రయత్నాలు చేయసాగాడు. చేతికి త్రాడు కట్టి నరం కోసి మత్తుమందు ఎక్కించుకున్న బిల్లీకి అకస్మాత్తుగా ప్రమాదకరమైన పరిస్థితి ఎదురైంది. జిమ్మీ భయపడినట్లే, బిల్లీకి మోతాదు మించి ఎక్కించుకున్న విషపదార్థాల ప్రభావం

వల్ల బ్లూరంగుగా మారుచున్న బిల్లీ "జిమ్మీ" అని అరుస్తూ విరుచుకొని పడిపోయాడు. స్పృహ కోల్పోతున్నాడు. అది న్యూయార్కులో మన్‌హాటన్ ప్రాంతం. పిచ్చెక్కిన వాడివలె గట్టిగా అరుస్తూ ఏడుస్తూ ఖంగారులో ఉంటున్న జిమ్మీకి వారి అక్క ప్రేమించిన క్రీస్తు, అమ్మ నమ్మిన క్రీస్తు, బాల్యంలో ప్రార్థించని క్రీస్తు జ్ఞాపకము వచ్చారు.

"ప్రభువా, నా బిల్లికి మరణానికి అప్పగించకండి." అద్భుతం చేయు దేవుడు వెంటనే జవాబుగా మొబైల్ ఆస్పత్రిగా నున్న వ్యాన్ ఆరోడ్డుపై కన్పించేరీతిగా దీవించాడు. కీ. 91 : నాకు మొరపెట్టుము. శ్రమలో ప్రార్ధన వల్ల నేను విడిపిస్తాను. తోడుగా ఉంటానన్న గొప్ప వాగ్దానం క్రీస్తును అడుగుడి. మీకు యిస్తానన్న జాలిగల దేవుడు జవాబునిచ్చేవాడని జిమ్మీ నమ్మాడు. మెడికల్ వ్యానులోని వ్యక్తులు ప్రశ్నించారు. "ఏమి జరిగింది? పరిస్థితి ఏమి? మత్తు ఎక్కువయిన ప్రమాద స్థితి" అంటూ తెల్పిన వెంటనే ఆక్సిజన్ ఎక్కించి బిల్లీకి పరిచర్య చేయసాగారు. బిల్లీని చేతుల్లోకి తీసుకొని వెంటనే బిల్లీ కొరకు చేసిన ప్రార్ధన విజ్ఞాపన గుర్తుకు తెచ్చుకున్నాడు.

జిమ్మీ అనుభవం :

గతంలో నేను ప్రార్థించిన క్షణాన్ని నేనెన్నడూ మరువలేను. చాల బిగ్గరగా కేకవేస్తూ, నా అమ్మ, అక్క నమ్మిన దేవుడా, బిల్లీని రక్షించు ప్రభూ" దయచేసి బిల్లీని మరణించనీయకు. నీ కొరకు నేనేమయినా చేస్తాను. పొగత్రాగుట మానివేస్తాను. దొంగతనాలు మానివేస్తాను. మత్తుమందులు ముట్టను. నా మనస్సాక్షి నమ్మకంగా నిలుపుకొని క్రీస్తు చిత్తాన్ని చేయుటకు సంసిద్ధుడనయ్యాను. నేను ఎలా బ్రతకాలో నీవు నిర్దేశించినట్లు ఏమి చేయుటకైనా సంసిద్ధమే." అని నా హృదయం కేకను దృఢపరచుకున్నాను. ఒక క్షణం మరొక అద్భుతం జరిగింది. నిర్జీవంగా ఉన్న బిల్లీలో ఈ జీవం నిండుకొని, నీలికండ్లు తెరచి జిమ్మీని తేరిచూచాడు. పునరుద్ధరణ శక్తి అతని శరీరాన్ని తాకింది. ఒక్కసారిగా ఎగిరి గంతులేస్తూ లేచాడు. చేతిలో సూదుల్ని లాగిపడేసాడు. అంబులెన్సులో నుండి ఒక్కసారిగా బయటకు వచ్చి సామాన్యంగా నిలిచాడు. అకస్మాత్తుగా దేవుని స్వరం విన్పించింది. అది నా ఆత్మతో వినగల్గాను.

"I Showed You నేను నీకే చూపించాను" ప్రభువు మాటలు ఆనందాన్నిచ్చాయి. ఆ రోజు దేవాలయంలో ఆరాధనకు సకాలంలో హాజరయ్యాను. పాస్టరు జోగారు నా కోసం ప్రార్ధించారు. నేను కన్నీటితో మౌనంగా ప్రార్ధించాను.

"నీవే నిజమైన దేవుడవైతే నాక నీవు కనపరచుకో." అదే నాకు దొరికిన

జవాబు బిల్లీ బ్రతుకుట ఒక అసాధారణ అద్భుతం. సరే యింటికి వచ్చానే గానీ నేను చేసిన వాగ్దానం బట్టి సన్నగా ఒణుకు ప్రారంభమయింది. నా మాటలు నాకే వెనక్కు వస్తున్నాయి.

"ప్రభూ, బిల్లీని బ్రతికిస్తే.... దేవుడు నిజంగా బిల్లీని బ్రతికించాడు. ఇక నేను చేయవలసిన పని నేను దేవుని పట్ల చేయాలి. నేను త్రాగుడు వ్యవహారాలన్నీ ముగించుకొని పునరావాస ప్రాంతంలో తిరిగి మామూలు మనిషిగా జీవనం సాగించే పథకం చేపట్టిన ప్రాంతంలో బర్రీ అనే స్నేహితుని కలిసాను. అతని అపార్టుమెంటు చేరాను. నేను ఉపయోగించిన వ్యాన్ తాళాలతో సహా ఆ ప్రాంతంలోనే వుంచేసాను. ఆ ప్రాంతంలో నాకు చాలా మందిలో సుపరిచితం. వారు నా వ్యాన్ దొంగిలించుట నన్ను ఆశ్చర్యపరిచింది. నేను ఒక వడ్రంగి పనివాడుగా ఉండుటను బట్టి నా వస్తువులన్నీ వ్యానులోనే ఉండిపోయాయి. నా డబ్బు పర్స్, కారు డ్రయివింగ్ లైసెన్సు కూడ అందులోనే ఉన్నాయి. నా జీవితానికి అవసరమైనవన్నీ పోగొట్టుకొన్నాను.

నా పాత అలవాట్లు పూర్తిగా మానివేయలేదు గానీ బెర్రీతో కొకైన్ స్మోక్ చేసి రోడ్డు రోమియోలమయ్యాము. ఆశ్చర్యంగా ఒక స్క్రూ డ్రైవర్ క్రింద దొరికింది. పోలీసు రిపోర్టిచ్చాను. కానీ ఫలితం లేదు. పోలీసు సహాయంలో బస్సు ద్వారా మా అక్క డయానా స్థలానికి వెళ్లు ఏర్పాటు చేసుకోగల్గాను. నేను నా స్నేహితురాలిలో నివసించే స్థలం దగ్గరలో ఉంది. చాలా నీరసంగా నిరుత్సాహంగా సిగరెట్టు కంపుతో ఒక బార్‌లో దూరాను. ఒక అనామక ఆగంతకుడు నన్ను వింతగా చూడసాగాడు. అపుడే జార్జ్ అనే గొప్ప విశ్వాసి నాలాటి మత్తుమందులకు పాడుపడినవారిని వుద్ధరించే ప్రయత్నం చేస్తూ నన్ను అకస్మాత్తుగా కిటికీ నుండి చూచాడు. నేను త్వరగా జార్జిని తప్పించుకోవాలని ప్రయత్నించాను. గతంలో చర్చిలో నన్ను చూచాడు.

"జిమ్మీ, ఆగు" అని అరచాడు. ఏమీ చేసుకోవద్దు. నీకు సహాయం చేయు వ్యక్తి ఒకరున్నారు. గుర్తుంచుకో." అన్నాడు. ఎంతో నిరీక్షణతో ఆసక్తిగా అడిగాను.

"యేసు, యేసును వెంబడించు విశ్వాసబృందంలో నీకు తప్పక సహాయం చేస్తారు. నా చేతిలో నున్న స్క్రూ డ్రైవర్ వెంటనే క్రింద వదిలిపెట్టాను. నా హృదయం లూదియా వలె తెరిచాను. జక్కయ్యవలె తక్షణము క్రీస్తును ఆశ్రయించి వెంబడించాలని తలంచి నా చేతులను పైకెత్తి, నన్ను నేను పూర్తిగా సమర్పించుకొన్నాను. నా గుండె పశ్చాత్తాపంతో కరిగిపోయి నా కన్నుల ద్వారా కన్నీరు రూపంగా ప్రవాహంగా మారింది.

"జార్జ్, నా దుఃఖ పరిస్థితుల్లో నా అక్కను రమ్మని చెప్పగలవా. నాకీ స్థితిలో ఆమె తప్పక సహాయపడగలదు. నా అక్కతో పాటు వెనువెంటనే నా కాబోయే భార్య మిరియామ్ నా స్నేహితురాలిగా ఉంటుంది గనుక నన్ను చేరారు. అది మధ్యరాత్రి ఒంటిగంట సమయం. అయితేనేమి? యవ్వనస్తులను కౌన్సిలింగ్ ద్వారా ఆదరించే వ్యక్తులు అన్నివేళల్లో ఆత్మీయసహకారాన్ని అందించుటకు సిద్ధంగా ఉంటారు.
యెషయా 61 :1,2 నలిగిన వారిని దృఢపరిచి, చెరలో వారికి విముక్తి నిచ్చుట విశ్వాసుల కర్తవ్యం.

జిమ్మీ వంటి త్రాగుబోతులకు క్రీస్తు చెంతకు చేర్చుటకు కొందరి విశ్వాసుల పరిచర్యను క్రీస్తు సిద్ధపరుస్తారు. దీనులను ఆదరించి కనికరించుట క్రైస్తవ విశ్వాసుల ప్రత్యేక పరిచర్య గనుక సువార్తను ప్రకటించు వారి పాదాలు అతి సుందరమైనవి అని బైబిలు వివరిస్తుంది.

శ్రావ్యమైన పాటలు పాడువారు ఆ మీటింగులో యింకా ఉన్నారు. కొందరు ఆదరించారు. మరికొందరు నా కొరకు కన్నీటితో ప్రార్థించారు. "హాని కరుడను, హింస కరుడగు నన్ను క్షమియించిన యేసు ప్రేమ.
ప్రేమ ప్రేమ ప్రేమ ప్రేమ యేసయ్య – దివ్యప్రేమా ... నా యేసుని మారనిప్రేమ – రుధిరము చిందిన ప్రేమ. సెలయేరులైన ప్రేమ నన్ను సూటిగా తాగింది. ఆరోజు మగతలో జారిన సమయంలో నా అక్క డయాన, స్నేహితులు మిరియాలు నన్ను వదలి వెళ్ళిపోయారు. ఉదయం 4 గంటల వేళ నాకు మెళకువ వచ్చింది. నేనెక్కడ ఉన్నదీ నాకు అర్థం కాలేదు. నన్నెవరో తట్టి లేపి "లేమ్మా, లేచి పరుగెత్తు." అన్న స్వరం విన్పించింది. మరలా మత్తు పదార్థాల మగత నన్ను తాకింది. యీ పోరాటంలో క్రీస్తు అపారశక్తి నన్ను నిలబెట్టి, సైతాను శోధనను జయించు కృపనిచ్చింది. ఆ ప్రాంతంలో రెండు స్థలాలు గుర్తించతగినవి. ఆత్మీయంగా ప్రాముఖ్యమైనవి. అవేమనగా ఒకటి దేవాలయ ప్రాంగణము, రెండవది పోలీసు కారు వెనుక భాగము. ఏదెట్లున్నను ఆ తర్వాత రోజు ఉదయం ప్రార్థనలో పాల్గొన్న అనుభవం గత అనుభవాల కన్న భిన్నమైనది. నా హృదయం దేవునియందు స్థిరమై, పాడుచు కీర్తించు రక్షణానందంతో తేలియాడుతుంది. నాకు అందమైన జీవితాన్ని జీవించాలనే ఆశకల్గింది. నన్ను నిజంగా దేవుడు క్షమించి తన బిడ్డగా స్వీకరించాడను నిశ్చయత కావాలనిపించింది. నేను నా కుర్చీ నుండి లేచేసరికి నాలో వింతైన భావం ఆశ్చర్యపరచింది. నా బంధకాలు, పాపాలు,

నా నేరాలు అవన్నీ నా కుర్చీలో వదిలివేసాను కదా! అని తలంచాను. నా మనస్సు పక్షి రెక్కలాడిస్తూ స్వేచ్ఛగా ఆకాశంలో ఆనందంగా ఎగురుచున్నట్లు భావించాను.

పాప క్షమాపణ దొరికింది. క్రొత్త జీవినని క్రీస్తు బిడ్డగా నుండగలనని పూర్తిగా నమ్మాను. నాతోటివారంతా నన్ను గుండ్రంగా చుట్టుముట్టి ప్రార్ధించారు. నేను చాలా మురికి వస్త్రాలతో, దుర్వాసనతోనిల్చిన నేను నా హృదయంలో ఎంతో పరిశుద్ధంగా వున్నానని తలంచాను. అది నవంబరు 4, 1984 సం. నా హృదయాన్ని ఆత్మను, నా జీవితాన్ని క్రీస్తుకే సంపూర్ణంగా సమర్పించాను. నా కలలను పునరుద్దీకరించారు. అద్భుతాలు ఆరంభమయ్యాయి.

2007 సం. నాటికి గొప్ప ఉజ్జీవ సభలలో 10,000 మంది సభ్యుల మధ్య సాక్ష్యమిచ్చి క్రీస్తువార్తను ప్రచురించు వైనం సాంటిమార్గో డొమినకన్ రిపబ్లిక్ 2007 (Rock the block tour) ప్రత్యేకత అనేకులను ఉత్తేజపరచింది.

**కీర్తన 116 : అతను పాడిన పాట యిదే.**

ఏమిత్తునయా ప్రభూ, నా రక్షణ పాత్రను చేబూని అర్పించెదను నా నిండు కృతజ్ఞతలు.

1. క్రమంగా 1985లో యవనస్తుల ప్రార్ధనా గుంపు `Ç లో చేరాను.
2. ఆ తర్వాత 1989లో Central Bible College లో దైవ సేవార్ధం కోర్సు పూర్తి చేసాను.
3. 1994 నాటికి Freedom - Chapel వ్యవస్థాపకులయ్యారు. పుస్తకాలు సాక్ష్యాలు ప్రచురించారు. క్రీస్తు సాక్షిగా జీవిస్తున్నాను. ఎంత పాపినైనను యేసు చేర్చుకొనును. అంతటా సువార్తను చాటాలి. అవి ప్రతి క్రైస్తవ విశ్వాసి బాధ్యతగా చాటు భారం దేవుని ఆదేశం. నీవు నేను ఆత్మల భారంతో సాగిపోదామా. ప్రభువు కృప తోడుగా నుండుగాక. ఆమెన్.

# క్రీస్తుతో నా విశ్వాసయాత్ర



కొప్పుల స్వప్నారెడ్డి,
USA

నడిచెదనే ప్రభు యేసునితో
నడిచెదనే ప్రభు హస్తముతో
యేసు మాత్రమే నా రక్షకుడు.

క్రీస్తు అడుగు జాడలలో నడిచే విశ్వాసిగా నన్ను ఎంచుకున్న నా ప్రభువునకు సదా స్తుతి మహిమ కల్గాలి.

మాది మధ్యతరగతి కుటుంబము. హిందూ ఆచారాలతో నా బాల్యాన్ని గడిపాను. నా పేరు కొప్పుల స్వప్నారెడ్డి. నాకు ఒక అక్క. ఒక అన్నయ్య ఉన్నారు. చదువులలో ముందంజ వేస్తూ బాధ్యతగా మంచి విద్యార్థినిగా చదువు కొనసాగించు సమయాల్లో, అనగా 1999 వ సంవత్సరము నేను డిగ్రీ చదువుచుండగా నా సీనియర్ విద్యార్థిని ద్వారా యేసుక్రీస్తు సువార్తను గూర్చి పరిచయము కల్గింది. నా ఆసక్తి గ్రహించి నన్ను ఆమె క్రిస్మస్ వేడుకలలో పాల్గొనుటకై క్రిస్మస్ సమయంలో పండుగ ప్రోగ్రామునకు ఆహ్వానించింది.

**2 తిమోతి 2:18** "మన క్రియలను బట్టి కాక తన స్వకీయ సంకల్పమును బట్టి అనాది కాలములోనే క్రీస్తు యేసునందు మనకు అనుగ్రహింపబడినదియు, యేసుక్రీస్తను మన రక్షకుని ప్రత్యక్షత వలన బయలు పర్చబడిన కృపను బట్టి, మనలను

రక్షించి, పరిశుద్ధమైన పిలుపుతో పిలిచారు. ఆ పిలుపు ఒక మంచి దైవ వర్తమానము కావచ్చు, స్నేహితుల హెచ్చరికలు కావచ్చు. టి.వి.లో ప్రసంగాలు, పాటలు కావచ్చు కదా వ్యక్తిగత సమస్యలు, కృస్టాలు, బాధలు, రోగాలు, ఏదో రీతిగా దేవుని ఆశ్రయించు సదవకాశం క్రీస్తు మనకిచ్చి తన స్వకీయులుగా రక్షణ భాగ్యమిచ్చి కాపరిగా నడిపించగలరని నా అనుభవం ద్వారా నమ్మాను.

మొదటిసారిగా చర్చి ఆవరణములో క్రీస్తు పట్ల భక్తిభావం కల్గింది. నాకు మరలా వచ్చి ఆరాధనలో పాల్గొని పాటలు వినాలని వివిధ విశ్వాసుల సాక్ష్యాలను ఆసక్తిగా గమనించుట ద్వారా క్రైస్తవులు చదువు బైబిలు గ్రంథాన్ని చదవాలనే ఆశకల్గింది. 2001 సంవత్సరానికి బైబిలంతా చదివినా ఏమీ అర్థము కాలేదు. అసెంబ్లీస్ ఆఫ్ గాడ్ ఆరాధనలకు వెళ్లుట ఆరంభించిన తర్వాత, ఉత్సాహంగా పాడుపాటలు పాపజీవితాన్ని విరమించి క్రీస్తుతో నూతన జీవితమారంభించిన వారి జీవితాల్ని గమనిస్తూ లూదియా వలె నా హృదయాన్ని తెరిచాను. వాక్యం క్రమంగా అర్థం కావడం వల్ల, ప్రార్థన, సహవాసం ద్వారా నా నిజ జీవితం, ఎట్టిదో క్రీస్తు వెలుగులో నా బలహీనతలన్నీ గ్రహించగల్గాను. నాలో స్వార్థమైన కోరికలు, నిర్లక్ష్య స్వభావము మొండితత్వము, అహంకారము అడ్డుగా నిలుచుట ద్వారా రక్షణ పొందుటకు అర్హత లేదని పశ్చాత్తాపంతో క్రీస్తు శిలువను ఆశ్రయించాను.

రక్షణానుభవం అంటే పూర్తిగా అర్థం కాని రోజుల్లోనే మా అక్కయ్య జీవితంలో జరిగిన అద్భుతం ద్వారా క్రీస్తుపై దృఢంగా నమ్మకం కల్గింది. ప్రార్థన చేయుటలో క్రమంగా దేవునికి దగ్గరయ్యాను. మా అక్కయ్య ఎం.యస్.సి. (బయోటెక్) చదివి అమెరికా ప్రవేశమునకు వీసాకై ప్రయత్నించగా రెండుసార్లు నిరాకరించబడింది.

నేను చాలా భారంతో ప్రార్థించిననూ జవాబురాలేదని నిరుత్సాహం కల్గినను అది ప్రాణం పోయినంత బాధాకరమైన విషయం కాదని గ్రహించాము అయిననూ, మా ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేనందున, అక్క ఉద్యోగంలో స్థిరపడి ఆదుకోవాలని ఆశ ఉండేది. నేను కుటుంబలో ఆఖరి అమ్మాయిని గనుక అందరిపై ప్రేమ ఎక్కువ. అందరి గూర్చి భారంతో ప్రార్థించేదాన్ని. ఆరాధనలకు వెళ్ళి వాక్యాన్ని శ్రద్ధగా వినేదాన్ని. ఒకరోజు పాస్టరు గారి వాక్యం దేవునికి భయపడువారు, ఆశీర్వాద సంపద గూర్చి వివరించారు.

ప్రతివ్యక్తికి భయం భక్తి రెండు కావాలి భయభక్తులు గలవారికి దూత కావలి

యుండి సహాయపడుతుంది. బాహ్యంగా కనబడే భక్తి కల్గి, లోపల స్వార్ధమైన ఆలోచనలుండరాదు. సుంకరి వలె వినయం గల ప్రార్ధన కావాలి. రక్షణ పొందిన స్థిరత కావాలి. అపుడే సమస్యలకు జవాబు వస్తుంది. నమ్మిక కల్గి ఊరకుండి రక్షణ చూడాలి. కానీ దేవుడు ఊరకుండడు. కునుకడు నిద్రపోడు.

రూతు 3:18 "నా కుమారీ, ఏది ఎలా జరుగునో నీకు తెలియు వరకు ఊరకుండుము." యీ వాక్యం ద్వారా దేవుని చిత్తము అక్కపట్ల జరుగు వరకు కనిపెట్టుట ఆరంభించాను.

**యెషయా 62:1, 2** : సియోను పక్షమందు మౌనముగా నుండను. జనము నీ నీతిని కనుగొంటారు, రాజులు నీ మహిమ చూస్తారన్న వాక్యం నన్ను బలపరచింది.

నిజముగా నాతో పాటు నా జనము రక్షణ పొందుట దేవుని ప్రత్యేక చిత్తము గనుక విడీవిడని చిక్కులు పరీక్షించి అందరం రక్షణ పొందుట దేవుని సంపూర్ణ చిత్తమని నమ్మాను.

**కీర్తన 46 శ 1, 10, 11 :** ఊరకుండి ఆపత్కాలంలో దేవుని నమ్మాలి అంతే కాదు మోషె చెప్పినట్లుగా ఊరకుండి దేవుని రక్షణ స్వయంగా చూడాలి.

**నిర్గ 14:11,12 :** ఎంతో గొప్ప నిరీక్షణలో పాస్టరు గారి ప్రసంగానంతరం ప్రత్యేక ప్రార్ధన చేయించుకొనుటకు వెళ్ళగా

అమ్మా! క్రీస్తు సజీవుడైన దేవుడని నమ్ముచున్నావా? అర్ధం కాకపోయినా "అవునండి" అన్నాను. నా ప్రశ్నలకు జవాబు యివ్వగల యిద్దరు విశ్వాస దంపతులను పాస్టరు గారు పరిచయం చేసారు. వారు దేవుని పరిచారకులుగా గుర్తించి తగిన వ్యక్తులను తగిన సమయంలో తగిన అవసరత కోసం నా కోసం పంపారని తలంచి దేవుని స్తుతించాను.

దైవజనులు ఆత్మచే నడిపించబడుటను బట్టి అవసరమైన వారికి తగిన సలహాలిచ్చి దేవుని చిత్తం గ్రహించు అనుకూలత కల్గిస్తారు. "అమ్మా స్వప్నా, దేవునికి మీ అక్కపట్ల ప్రత్యేక ఉద్దేశం ఉందనిపిస్తుంది. నేనొక అనుభవం చెప్పనా?

"ఒక తండ్రి తన చిన్న బిడ్డ అల్లరి పనులు చేస్తుంటే గమనించి సరిచేసేవాడు. ఎపుడూ ఆట వస్తువులన్నీ చెడగొట్టి శ్రమలో యిరుక్కునేవాడు.

ఒకరోజు స్విచ్‌బోర్డుతో ఆటలాడుచూ, దానిపై వ్రేళ్ళుంచడానికి ప్రయత్నించడం అతని తండ్రి గమనించాడు. అనుకున్నట్లే చేయిపెట్టాడో లేదో వెంటనే చళ్ళున చెంపపై

కొట్టి పిల్లవాడిని పొదివి పట్టుకుని ఒడిలో దాచుకున్నాడు.

తండ్రి వింత ప్రవర్తన బిడ్డకేమీ అర్థం కాలేదు. వాడు జ్ఞానవంతుడయిన తర్వాత వయస్సు వచ్చాక గ్రహించగలడు. సరిగ్గా పరలోకపు తండ్రి కూడా సరిగ్గా అదేరీతిగా ఆపత్కాలములో సంభవించు ప్రమాదాలు, యిబ్బందులను తప్పించి రక్షించి ఆదరించు సమర్ధుడు. మా అక్క వీసా నిరాకరణ గురించి ఆలోచించగా అధికారి ప్రశ్నలకు జవాబు దొరికింది. "ఇండియాలోనే పోస్టు గ్రాడ్యుయేషన్ ఉండగా అమెరికా కావాలా?" నిజమే. క్రొత్తకోర్సుకై ప్రయత్నించవచ్చు. అదే డాక్టరేటు చేయవచ్చు" అని తలంచి అమెరికాకు తిరిగి వీసాకు ప్రయత్నం చేయగా అద్భుతంగా ప్రార్ధనలకు ఫలితం దేవుడే యిచ్చారు. ఈ అనుభవం వల్ల ప్రార్ధనలకు యేసే జవాబుగా మా అక్క, మా తల్లిదండ్రులతో క్రీస్తుపట్ల గురి యేర్పడింది.

యెహోషాపాతు ప్రార్ధన చేసినట్లు నీవే మాకు దిక్కు అని చేసిన విజ్ఞాపన ఫలితాన్ని మొదటిగా చూచాము.

వాక్య పరిచర్య చేస్తున్న పాస్టరు గారి బోధలు, సంఘారాధనలో పాటలు, సాక్ష్యాలు నాలో సంచలనాన్ని కల్గించి రక్షణానుభవాన్ని, రక్షణ స్థిరతకు సిలువ చెంత చేరాలని, క్రీస్తు పవిత్ర రక్తధారలచే పాపక్షమ, విమోచన, పరిశుద్ధాత్మ నింపుదల పొందగలనని అనుభవపూర్వకంగా ఒకరాత్రి స్వప్నం ద్వారా క్రీస్తు సన్నిధిని అనుభవించాను. వింతైన ఆనందం, శాంతి, నెమ్మది నాలో నెలకొంది. దేవునికి స్తోత్రం నేను పూర్తిగా క్రీస్తుకు చెందిన వ్యక్తిని ఆయిన నాడు, యేసుక్రీస్తు నా కాపరి, మేపరిగా నడిపిస్తున్నారు.

నాలో క్రీస్తు పట్ల అపరిమిత ప్రేమభక్తి భావాల్ని గమనించిన మా అక్క తల్లిదండ్రులు కూడా హిందూ ఆచారాలను దూరపర్చి క్రీస్తును ప్రేమించుట కారంభించారు. ప్రభువు క్రీస్తును వెంబడించిన ఐదు సంవత్సరాల తర్వాత బాప్తీస్మము తీసుకున్నాను. దేవుడు బహిరంగంగా నన్ను ఆయన సాక్షిగా నిలబెట్టినందుకు డిసెంబరు 9, 2007లో బాప్తీస్మము వెంటనే 10వ తేదీ అమెరికాలో ఉన్నత విద్యావకాశమిచ్చి ఆనందపర్చారు. ఎన్నో గొప్ప అద్భుతాలు చేస్తున్న క్రీస్తు బలిష్టమైన చేతిక్రింద దీన మనస్సుతో విశ్వాస జీవితాన్ని కొనసాగిస్తున్నారు. నా జీవితంలో ముఖ్యఘట్టాలు:

1. 1988లో స్నేహితుల ద్వారా క్రీస్తును గూర్చి విన్నాను. 1999లో స్వప్నంలో ఒకసారి క్రీస్తు నన్ను దర్శించారు. నా విశ్వాసయాత్ర ఆరంభమయింది.

2000 సంవత్సరం బైబిలు పఠనాసక్తి కల్గింది. 2001లో క్రిస్మస్ వేడుకలో సాక్ష్యాలు, గొప్ప ప్రసంగాలు వినుట ద్వారా విశ్వాసం లభించింది. 2002 గొప్ప భక్తుల జీవితాల రక్షణానుభవాలు నన్ను ప్రభావితం చేసాయి.

2003 దైవిక సహవాసాన్ని ఉపేక్షించి క్రీస్తుకు సన్నిహితంగా లేనపుడు సహవాసం చాలా అత్యవసరమని గుర్తించాను. మా యింట్లో అన్నయ్యకు వీసా అనేకసార్లు నిరాకరించారు. నాన్నగారు అనారోగ్యం పాలయ్యారు. అప్పుల పాలయ్యాము. ఆత్మీయంగా నా నిజస్థితి గుర్తించాను.

2005 నాన్నగారి ఆరోగ్యం కుదుట పడుటకు విశ్వాసుల సహవాస ప్రార్ధనా శక్తియే. ఆస్తులన్నీ అమ్మి, అప్పులు తీర్చాము అక్కయ్యకు అమెరికా ప్రవేశము.

2006 మంచి వ్యక్తితో అక్కయ్య వివాహము అన్నయ్యకు మంచి ఉద్యోగం, యివన్నీ దేవుడిచ్చిన బహుమానాలే. వీటితో పాటు ఆత్మీయంగా ఎన్నో మేలులు పొందాము. శాంతి సుఖ సంతోషాలన్నీ దేవుని ప్రేమలోకి దైవభక్తితో లభిస్తాయని అందరము అనుభవంలో తెలుసుకొని క్రీస్తును గుర్తించి ఘనపర్చాము.

2007 నా బాప్తీస్మము, విశ్వాస సాక్ష్యము అమెరికా ప్రవేశం యివన్నీ దేవుడు చూపిన కృపయే. మేము నేర్చుకొనిన జీవిత సత్యాలు మీరు సత్యం తెలుసుకొంటారు. సత్యం మిమ్ములను స్వతంత్రులను చేస్తుంది. సత్యదేవుని గూర్చి తెలిసుకో విగ్రహారాధాన నుండి విడిపించబడ్డాం. మానసిక దుష్టత్వం నుండి దేవుడు విడుదల చేయువాడు. దీనులకు అండగా ఉంటాడు. నైతిక విలువల నుండి విడుదల.

**మత్తయి 11:5** శరీరక బలహీనతల నుండి విడుదల.

**హె. 9:15** అపరాధముల నుండి విడుదల.

**యోహా 8 : 33** పరిశుద్ధత అను అనుభవంలోని విశ్వాసి రావాలి. అది నిత్య జీవమిస్తుంది. పరలోక వారసులకు రక్షణ అనే వీసా కావాలి. ఏ జాతి అయినను, ఏ కులమైనను, ఏ స్థితికైనను అందరికీ క్రీస్తే ప్రభువు. నిజమైన రక్షకుడు.

యేసుతో ఠీవిగాను పోదమా – అడ్డుగా వచ్చు వైరి గెల్వను
యుద్ధనాదంబులో పోదమా – ఓ యువతి యువకులారా
క్రీస్తేసు రాజ్యవార్త చాటుడి.

# దేవుడే నా పట్ల ప్రణాళికను సిద్ధపర్చారు.



నాకు మొఱ్ఱ పెట్టుము నీకుత్తరమిచ్చెదను. నీవు గ్రహింపలేని గొప్ప సంగతులు గూఢమైన సంగతులను నీకు తెలియజేతును. దేవుని ప్రేమించు వారికి అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువబడిన వారికి మేలు కలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవని ఎరుగుదుము.

నరేష్‌పట్ల దైవవాక్యం అక్షరాలా నెరవేరింది. బాల్యంలో చేదు జ్ఞాపకాలను దేవుడు శక్తితో ఎలీషా చేసిన అద్భుతం వలె యెరికో నీరు చెడ్డవైనపుడు ఉప్పువేసి మంచిగా మార్చారు. తన పూర్తి క్రైస్తవ విశ్వాసంతో వివరాలు తెలియదు గానీ ఆత్మవిశ్వాసంలో నిలబడుట చూస్తాం.

నేడు గూగుల్ కంపెనీలో ప్రముఖ ప్రతిభగల విద్యార్థిగా ఐఐటి కోర్సు చేస్తున్న 21 సంవత్సరాల నరేష్ ప్రత్యేకత ఏమిటో తెలిస్తే ఎంతో ఆశ్చర్యచకితులము కాగలము.

నరేష్ పూర్తిపేరు నాగ నరేష్ కారుటూర. నేడు ఐఐటిలో మద్రాసులో కంప్యూటర్ కోర్సులో ఉత్తీర్ణుడయ్యాడు. బెంగుళూరులో ఐ.ఐ.టి. కంపెనీలో జాయిన్ అయ్యాడు. నరేష్ అన్ని విషయాలలో ప్రత్యేకత గలవాడు. అక్షరజ్ఞానము లేని తల్లిదండ్రుల పెంపకంలో పెరిగాడు. అతనికి మోకాళ్లనుండి క్రింద భాగం కాళ్లు, పాదాలు లేవు.

అన్ని అమరికలు గల జారుడు కుర్చీలో కూర్చుని వివిధ ప్రాంతాలు తిరుగుతాడు. కాళ్లతో నడువలేనందుకెన్నడూ విచారించలేదు. శోభ అనే మహిళ "నరేష్ నీవు పనిచేస్తున్న ప్రాంతానికి వచ్చి నీతో మాట్లాడాలి. ఎలా రావాలి? అనగానే "శోభగారు దయతో ఫలానా స్థలానికి రండి."అంటూ మొబైలు ఫోనులో మాట్లాడి, క్షణాల్లో శోభను కలిసాడు. శోభ ఆశ్చర్యపడింది.

చెరగని చిరునవ్వుతో ఆశావాదంతో నిండైన ఉత్సాహంతో, నరేష్ శోభతో చెప్పిందేమనగా, "దేవుడే నా కొరకు ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నారు. అందుకై నేను భాగ్యవంతుడినని తలుస్తాను. ఎందుకీ మంచిమాటలు చెప్పగల్గాడు.

**స్వగ్రామములో బాల్యము :**

ఆంధ్రప్రదేశ్‌లో టీపర్రు గ్రామములో జన్మించాను. అది గోదావరి గట్టు. మా నాన్న లారీ డ్రైవరుగా పనిచేసేవాడు. తల్లి కుమారి యింటిలో గృహిణిగా ఉన్నారు. వారిద్దరూ చదువుకోపోయినా, అక్క నిరీషా, నేను విద్యావంతులు కావాలని చాల తపించేవారు.

ఈ రోజుల్లో నా గతం గూర్చి ఆలోచిస్తే నేను ఒకటి రెండు తరగతులు చదివేరోజుల్లో పుస్తకంలో ప్రశ్నలు ప్రశ్నించుట దిగ్భ్రాంతిని కల్గిస్తాయి. కేవలము నన్ను సంతోషపెట్టుటకే నన్ను ప్రశ్నించేవారని అర్థమయింది. గతంలో ముళ్లమధ్య పండ్లు కోసుకోవడం, సాధారణంగా అప్పుడప్పుడు వచ్చే వరదల కారణంగా నేను ఆవులపై ఎక్కి మా మామయ్యతో ప్రయాణించడం చాల సర్దాగా ఉండేది. నా స్నేహితులలో ఆటలు పాటలతో అల్లరి చేయడం నాకిష్టంగా ఉండేది. మధ్యాహ్నం కాస్త కునుకు తీసి నిద్రపోయే పెద్దవారి నిద్ర చెడగొట్టుట చాల చిరాకు కల్గించేది.

స్కూలు హోమువర్కు త్వరగా ముగించుకొని ఉపాధ్యాయుని ఒడిలో చేరి నిద్రపోయేవాడిని. జనవరి 11, 1993 సం. నా జీవితంలో తీరని విషాదం చోటు చేసుకుంది.

ఆంధ్రప్రదేశ్‌లో సంక్రాంతి పండుగ చాల ప్రాముఖ్యమైనది. బంధువులతో పిండివంటలతో అమ్మమ్మ యింట్లో సంబరంగా గడుపుట సంతోషంగా ఉండేది. బస్సులన్నీ రద్దీగా ఉండుటను బట్టి మా నాన్న స్నేహితుల లారీలో ఆయన ప్రక్కనే ఎక్కువమంది పాసింజర్లతో లారీలో ప్రయాణించవలసి వచ్చింది. నా స్థానం ద్వారం ప్రక్కనే ఉంది. నేను అల్లరివాడిగా చేసిన గొప్ప పొరపాటు నా జీవితాన్ని చిన్నాభిన్నం



చేసింది.

ఒకసారిగా పెద్దగాలికి తలుపు బార్లాగా తెరచుకోగా నేను తలుపుదగ్గర నిల్చియున్నందున లారీలోనున్న యినుపచువ్వలు కాళ్లపై గీరుకున్నాయి. అంతేలే అని సరిపెట్టుకున్నాను. అయినా దగ్గరలో ఉన్న గవర్నమెంటు ఆసుపత్రికి వెళ్లగా యిది ప్రమాదము గనుక మేము చేర్చుకోమని స్పష్టంగా చెప్పి నిరాకరించినారు. ఆ తర్వాత పోలీసువారి సహాయంతో ఆస్పత్రికి చికిత్సకై వెళ్ళాము. నా కడుపులో పేగుల కదలికలో మడతలకై ఆపరేషన్ జరిగింది. నా కాళ్ళకు కూడా బేండేజీ వేసారు. ఒక వారం రోజులు ఆసుపత్రిలోనే జాయినయ్యాను. మా తల్లిదండ్రులకు వైద్యం గురించి సరైన అవగాహన లేనందువల్ల నా కాళ్ళలో జరిగే మార్పులు తెలుసుకోలేక పోయారు. కాళ్ళంతా సెప్టిక్ అయి గ్యాంగరిన్ అనగా కాలు ప్రయోజనం లేనిదై మోకాళ్ళ వరకు తీసివేయాలనే డాక్టర్ల నిర్ణయం వల్ల చాల దుఃఖం కల్గింది. పెద్ద ఆస్పత్రి జిల్లాలో ప్రముఖస్థానంగా నిలిచిన డాక్టర్ల సహాయాన్ని కోరాము.

అనుకోనిరీతిగా తొడలవరకు రెండు కాళ్ళను పూర్తిగా తీసివేసారు. మెళకువ రాగానే నేను అమ్మను ఖంగారుగా అడిగాను. "అమ్మా, నా కాళ్ళేవి?" ఆ ప్రశ్న విని అమ్మ గట్టిగా ఏడ్వసాగింది. గుండె పగిలేలా ఏడుస్తున్న అమ్మతో మాట్లాడే మాట నాకు లేదు. ఆ రోజు మరువలేని రోజు. క్రొత్తరీతిగా జీవితాన్ని చూచినరోజు. మనుష్యుల జీవితం ఏపాటిది? క్షణంలో సమసిపోయే నీటి బిందువు వంటిదేకదా! ఏది ఎట్లున్నా ప్రాణం నాకిచ్చిన దేవునికి వందనాలు.

**రెండవ జీవితం :** కాళ్లులేని అంగవైకల్యంతో నిలిచిన నరేష్. ఒక డ్రామా వంటి జీవితంగా మారిన క్రొత్త జీవితంలో అందరివలె నడువలేని బాలుడనే. అందరూ ఆటల్లో, పాటల్లో, స్కూల్లో సరదాగా జీవించే సామాన్య జీవితం కరువైన అభాగ్యుడనా? చిన్న పిల్లవాడిని గనుక ఎందరో జాలితో నన్ను చేరి, పండ్లు, బిస్కట్లు యిస్తూ అతిప్రేమగా

గారాంగా చూస్తుంటే నాకు విచారం దూరమయింది. అరె, నన్ను చాల ప్రత్యేకంగా చూస్తున్నారు కదా! అందరి దృష్టి నా మీద కేంద్రీకృతమైంది కదా! అంటూ ఆనందంతో ప్రశాంతంగా గడుపుట అలవాటయింది.

జూలై 28, 2008 :

ఆత్మ న్యూనతాభావం నాకెన్నడూ రాలేదు (సెల్ఫ్ పిటీ). ఆస్పత్రిలో మూడు నెలల తరువాత నా గ్రామాన్ని చేరాను. కండ్లనిండా నీరు నింపుకొని రోదిస్తూ గుంపులు గుంపులుగా మమ్ములను చుట్టేసారు. కాళ్లు లేని వ్యక్తి ఎట్లుంటాడోననే కుతూహలంతో చేరినవారి సానుభూతి కబుర్లు నాకేమీ బాధ కల్గించలేదు.

నా స్నేహితులను చూచి చాలా సంతోషించాను. నేను ఆడిన ఆటల్లో నన్ను కలుపుకునేవారు. వారంతా కలసి నన్ను మోసుకొని తీసుకెళ్ళేవారు.

**దేవుని అపారదయ :** నాకు దేవునితో అచంచల విశ్వాస ప్రేమలున్నాయి. మంచి భవిష్యత్తు గమ్యం నాకున్నాయని చాలా నమ్మాను. నా యీ అంగవైకల్యము ఫలితంగా గ్రామ నివసం వదలి సమీపంగా ఉన్న తణుకు చేరాము. నేను తణుకులో క్రైస్తవ సంస్థలో చేరాను. క్రైస్తవుల ప్రార్ధనలు, వారి దైవభక్తి, బైబిలు పఠనము వారి సందేశాలు, క్రీస్తు చిన్నపిల్లలను ప్రేమించి, వారిని ఆటంకపరచక నాయొద్దకు రండని చెప్పు వాక్యాలు ఆకర్షించేవి. పేదలపై, రోగులపై పాపులపై ఆ క్రీస్తు కనికరం నన్ను కదిలించింది. నాకు స్కూలు ప్రాంగణంలో అంతులేని ఆనందంగా ఉండేది. క్రీస్తు అనుచరులు క్రీస్తు చూపుప్రేమతో నన్ను చాల దయతో ప్రేమతో పాఠాలు నేర్పించేవారు. అది దేవుడు నాకొరకు సిద్ధపరచ్చిన గొప్ప అనుభవాలు దేవుని స్మరిస్తాను. నా స్నేహితులు తర్వాత వారంతా వంతులు వేసుకుంటూ చిన్న చేతులతో ఆపేక్షగా నన్ను మోస్తూ నాకు సేవలు చేసేవారు. నా అక్క ప్రేమ త్యాగానికి నిదర్శనమేమనగా నాకన్నా రెండు సంవత్సరాలు పెద్దదయిననూ, అధికారులు నా స్థితికై జాలిపడి మా అక్క నాకు అన్ని విషయాల్లో సహాయము చేయగలదనే నమ్మకంతో నా తరగతిలోనే ఉంచారు. యిద్దరమూ ఒకే తరగతి చదివాము. నా సపరిచర్యలకై గానీ చదువులో చేదోడు వాదోడుగా ఉండుటకు ఏనాడూ విసుక్కోలేదు. అంతటి గొప్ప సహనశీలి మా అక్క "అది క్రీస్తు ప్రేమయే మీ అక్కలో మంచితనం చాల గొప్పది అంటూ అందరూ ప్రశంసించేవారు. 10వ తరగతి వరకు ఆ క్రైస్తవ సంస్థలోనే విద్యాభ్యాసం చేసాను. నా కొరకై నా తండ్రి స్కూలు పక్కనే యిల్లు కట్టి నివాసాన్ని స్థిరపర్చారు. అది నాభాగ్యం. మా తల్లిదండ్రుల ప్రేమకు చాల

కృతజ్ఞత కల్గి యుంటాను. మా పల్లెటూరిలో నివసించి ఉంటే నాకు పెద్ద చదువులు చదివే అవకాశం కల్గేది కాదు. పల్లెటూరిలో వ్యవసాయపు పనులుచేయవలసి వచ్చేది. దేవునికి నా పట్ల ప్రత్యేక ప్రణాళిక కల్గి ఉందని దృఢంగా నమ్ముతాను. నాతోబుట్టువుగా నా అక్క నాకు ఆత్మీయమైన స్నేహితురాలు. చాలా కాలం వరకు నన్ను మా అక్క మోసుకొని స్కూలు తీసుకొని వెళ్లేది. నా జీవితాన్ని ప్రభావితం చేసిన యిద్దరు వ్యక్తులలో ఒకరు లెక్కల మాస్టారు "ప్రమోద్‌లాల్." ఆయన వివిధ టేలెంట్ టెస్టులలో ప్రవేశావకాశాన్నిచ్చి ప్రోత్సహించేవారు. మరొకవ్యక్తి నాసీనియర్ చౌదరి అనే కుర్రవాడు.

నేను పదవతరగతిలో స్కూలులో ఫస్టు ర్యాంకులో 542/600 మార్కులు పొందాను. 90% పైగా మార్కులు దేవుడే నాకిచ్చారు. నా సీనియర్ గౌతమి కాలేజిలో ఇంజనీరింగు కోచింగుకై జాయిన్ అగుట నాకు ప్రోత్సాహాన్నిచ్చింది. మా లెక్కల మాస్టారి రికమెండేషన్‌తో 50 వేల ఫీజు బదులు ఉచితంగా ప్రవేశాన్ని పొందాను. రెసిడెన్షియల్ కాలేజీలో మా అక్క స్వంత వారి సహాయం లేకుండా చదవడంలో నేను ఆ పరిస్థితులకు అలవాటగుటకు కొంత కష్టపడ్డాను. సమాజంలో కలియుట అది ప్రప్రథమం.

## మద్రాస్‌లో ఉన్నతాభ్యాసం – ఐఐటిలో ప్రవేశం :

నా స్నేహితుల సహకారంతో నా అవసరాలు గుర్తించి నాకు సహాయపడుటలో తెలివైన వారితో కలసి చాల శ్రద్ధగా చదువుకొన్నాను.

సమాజంలో చాల మంచివారే ఉన్నారు. నేను అడుగక ముందే సహాయంగా చేయూతనిచ్చే ఎందరో అపరిచితులు క్రీస్తు ప్రేమను నేను మరువలేను.

సుందర్ అనే వ్యక్తి నా హాస్టలు సదుపాయాలన్నీ చేసేవాడు. ఎందరో సమాయకులలో చాండీ ప్రొఫెసర్ గారి సహాయంతో శక్తిగల జారుడు కుర్చీ ఉచితంగా అందింది.

యీ ప్రపంచమంతా మంచి వారితో నిండి ఉంది. నాలాటి కాళ్లు లేనివాడిని గొప్పస్థితిలో స్థిరపరచి దీవించిన దేవుడు ప్రతి ఒక్కరినీ సమర్ధంగా జీవించు ధన్యతనిస్తారు. మనము యితరులలో మంచిని చూస్తే అంతా మంచివారే.

– శోభ

# ఎక్కలేని కొండ నన్నెక్కించిన ప్రభువే నా రక్షకుడు



– జ్యోతి

కీర్తనలు 61:2 నేను ఎక్కలేని కొండ నన్నెక్కించుము.

ఎన్నికలేని నన్ను క్రీస్తు ప్రభువు తన బిడ్డగా స్వీకరించి, ఎన్నో అద్భుతానుభవాలలో నన్ను ఆనందపర్చిన క్రీస్తుకే నాస్తుతి. ఆరాధన కృతజ్ఞతలు చెల్లిస్తున్నాను. నా బాల్యంతో నా తల్లిదండ్రుల పెంపకము దేవుని మహాకృప వలన దైవజనుడైన నాన్నగారు, ఆయనకు తగిన సహకారిగా అమ్మ కూడ ఉగ్గుపాలలో భక్తిని నేర్పినందును బట్టి నేనెంతో సంతోషముతో శాంతితో ప్రభువు పాదాలను ఆశ్రయించాను. మా నాన్నగారి పేరు శ్రీ నమ్మి ప్రసాదరావు గారు, అమ్మపేరు శిరోమణి వీరి ప్రథమ పుత్రికగా వారి ప్రథమ ప్రేమను అనుభవించాను. నాకు పేరు పెట్టుటలో కూడ దేవుని చిత్తాన్ని గ్రహించి దర్శనము ద్వారా జ్యోతి కన్పించిందని జ్యోతి అని పేరు పెట్టారు.

మా నాన్న గారికి గొప్ప ఆత్మీయ అనుభవాలున్నాయి. భయంకరమైన కుష్టువ్యాధికి గురైనపుడు బైబిలులో క్రీస్తు వారిపై అసహ్యత చూపక ముట్టి స్వస్థ పర్చిన రీతిగా వారి స్వస్థత సాక్ష్యము నేడు అనేకులను ప్రభువు చెంతకు నడిపిస్తుంది. బాల్యం నుండి బైబిలు వాక్యాలను కంఠస్తం చేయుట ప్రార్థించుట, యింటిలోనే కాక, సండే స్కూలు నందు తర్ఫీదు పొందగల్గాను. నేను చదువులో శ్రద్ధ చూపిస్తూ క్రైస్తవ విశ్వాసములో సాగిపోవు తరుణములో మారు మనస్సు గూర్చి ఆలోచించాను. రక్షణానుభవం ప్రతి విశ్వాసికి అత్యవసరమని గుర్తించాను.

క్రీస్తు ప్రేమతో నింపబడాలి. దాసుని మనస్సు కల్గియుండాలి, ఎల్లపుడు కృతజ్ఞత స్తుతి కల్గి జీవించాలి. ప్రతి విషయంలో ప్రార్ధనకు ప్రాధాన్యతనివ్వాలి, దశమ భాగం దేవునికివ్వాలి. నశించు ఆత్మలపట్ల భారం కల్గియుండాలి, యితరులను క్షమించాలి, వారికై ప్రార్ధించాలి. శుద్ధ హృదయాన్ని మంచి మనస్సాక్షిని కాపాడుకోవాలి. నమ్మకంగా నిలవాలి. ముఖస్తుతి పొగడ్తలు కోరరాదు. ప్రతివిషయంలో దైవచిత్తం తెలుసుకొని నడుచుకోవాలి. ఇక జీవించేది నేను కాదు. క్రీస్తే నా యందు జీవించుచున్నాడను భావంతో జీవించుటకు ముందుగా రక్షణ భాగ్యం కావాలని ఉపవాసంతో ప్రార్ధన ఆరంభించాను. పాపక్షమాపణకై ప్రార్ధిస్తున్న సమయంలో క్రీస్తు ప్రేమ, ఆయన సన్నిధి నన్ను తాకింది. పరిశుద్ధాత్మ ఉనికి అనుభవించాను. దర్శనము చూచు భాగ్యమిచ్చారు. ప్రభువే నా పాపములను క్షమించి ఆయన నీతి వస్త్రమును నాకు ధరింపజేసి ఒక ప్రేత్యేక స్థలము యొద్దకు నన్ను తోడ్కొనిపోయారు. ఆ స్థలములో ఆకాశము కంటె ఎత్తైన కొండను చూచాను. దాని ప్రక్కగా లోతైన లోయ ఉంది. ఓక కొండకు లోయకు మధ్యగా ఒక పెద్దనిచ్చెన కన్పించింది. వెంటనే ప్రభువు కన్పించారు. ఆయన చేతిలో ఒక ఉలి, ఒక సుత్తి ఉంది. అది నా చేతికి అందించారు. అమ్మా, యీ వస్తువులతో నిచ్చెన ఎక్కి పైకి వెళ్ళాలి. మార్గంలో నీవు యీ కొండను శిల్పంగా చెక్కాలి." యీ వింతైన బాధ్యత నాకిచ్చారు. సంతోషముగా క్రీస్తు నాకిచ్చిన దర్శనాన్ని ధ్యానిస్తూ ప్రార్ధించాను. వెనువెంటనే మరొక దర్శనము ప్రభువు నాకు చూపించారు. ఒక ఘటసర్పము నన్ను మ్రింగివేయాలని, నాపైకి రావడం చూచాను. వెంటనే బిగ్గరగా "ప్రభువా, నన్ను రక్షించండి." అని అరుస్తూ ప్రార్ధించాను. వెంటనే నా చేతికి అద్భుతరీతిగా కత్తి అందింది. పాము నోరు తెరచి ఉంది. ఆ నోటిని నా ఖడ్గంతో తలనుండి తోకవరకు చీల్చి వేయగల్గాను. రెండు భాగాలుగా నరికాను. యీ రీతిగా ఎవరిని మ్రింగుదునా అను సైతాను తల చిదగకొట్టు భాగ్యాన్ని ప్రభువును ప్రార్ధించగా, నా పక్షంగా జవాబునందించి, జయంకరమైన ముగింపును చూచి దేవుని స్తుతించి ఘనపరచాను. నేను యవ్వనప్రాయంలో నుండగా ఎన్నో రీతులుగా సైతాను శోధించాడు. "దేవా నాయెడల నీ చిత్తమేమిటని ప్రార్ధించగా "నా కుమారీ, భయపడకు. నేను నీ కొరకు నా కుమారుని సిద్ధపరచియున్నాను. అతడు ఎల్లపుడు ప్రభువునందు ఆనందించుచు, నిన్ను గూడా ఆనందింపజేయును." అను వాగ్దానం నాకిచ్చారు.

యీ రీతిగా కొనసాగుచుండగా మా నాన్నగారు పూర్తిగా ప్రభువు పిలుపును

బట్టి ప్రభువు సేవకు అంకితమైనపుడు ఉద్యోగమునకు రాజీనామా చేసారు. దేవుడు మా కుటుంబమునకు నన్ను చిన్న సహాయకారిగా ఏర్పాటు చేసారు. చిన్న ఉద్యోగము, ఇంటర్ పూర్తికాగానే చేరాను.

ఉద్యోగములో కష్టాలు, యిబ్బందులు, బాధలు, అవమానాలు వీటిని తట్టుకొనే శక్తిని దేవుడు నాకనుగ్రహించారు. తరువాత అనుకోనిరీతిగా నేను లాబ్ టెక్నీషియన్ కోర్సు పూర్తిచేసాను. హైదరాబాదులో జరిగిన ఇంటర్వ్యూలో పాల్గొన్న 5000 మందిలో 20 మందికి ఉద్యోగాలిచ్చారు. వారితో నాకు కూడా దేవుడు తగిన స్థానాన్నిచ్చి నన్ను ఆనందింపజేసారు.

అందరికీ వేర్వేరు జిల్లాలలో వారికి ఉద్యోగాలనివ్వగా నాకు మాత్రం చాల సమీపంగా ఉద్యోగాన్నిచ్చారు. జిల్లాలోనే మొట్టమొదటి సెంటరుగా మమ్ములను దేవుడు ఆశీర్వదించారు.

నా ఉద్యోగములో మంచి గుర్తింపునిచ్చారు. పలు సమర్థత నిచ్చారు. నన్ను మొదటిగా ఉద్యోగములో బాధలు యిబ్బందులు కల్గించినవారితోనే నేను నమ్మిన దేవుడు గొప్పవాడని తెలియజేసారు.

నా జీవితంలో ప్రతియవ్వన వనితలు ఎదుర్కొనే శోధనలు ఎదురయ్యాయి. చదువులో ఉద్యోగంలో సమాజంలో విభిన్న శోధనలు ఎదుర్కొనగా దానికైఎంతో దుఃఖించేదాన్ని. కానీ నేను నమ్మిన దేవుడు అను క్షణం నాతోను నా ఆలోచనలతోను ఉండుట వలన నా చూపుల వలనైననూ, నా తలంపుల వలనైనను, నాక్రియల వలనైనను ఎలాటి సైతాను ఊబిలో పడకుండా దేవుడే నన్ను ప్రతిక్షణం కాపాడుకుంటూ వచ్చారు. అటువంటి సమయంలోనే నేను ధైర్యంగా ఉండుటకు యించుమించు 3 1/2 సం. క్రితం దేవుడు తన కుమారుని నాకిస్తానని చెప్పుటయే కాకుండా తన పేరు రవి అని నీకు అతనిని భర్తగా వస్తారని తెలియజేసారు.

నాలోని కలవరమంతా ప్రభువే తీసివేసి నెమ్మదినిచ్చారు. ఈ కలవరింతను చూచి నాయింటి వారంతా కంగారు పడ్డారు. కానీ ఆ పేరుగల వ్యక్తి ఎవరో నాకు తెలియదు. నా పరిచయస్తులలో కూడా ఆ పేరు గలవారెవరూ లేరు. ఆశ్చర్యకరమైన సంగతి ఏమనగా తర్వాత మూడు రోజులలో మా మామయ్యగారు దోనెపాటి సోమసుందరరావు (లెక్చరరుగారు) తన పెద్దకుమారుని వివాహ విషయము మా యింటికి వచ్చి ప్రస్తావించక మునుపే వారి అబ్బాయిని నా కొరకు ఏర్పరచినందున నాకు

పరిశుద్ధాత్మ ద్వారా నడిపింపునిచ్చారు. అది నాస్వంత ఆలోచనగా భావించాను. కాని, సరిగ్గా మూడు రోజుల తర్వాత నాకు కాబోయే భర్త రవీంద్ర దోనెనపాటి గార్కి కూడా అటువంటి దర్శనమే దేవుడిచ్చారు. యోసేబునకు దూత ద్వారా తెల్పినట్లు సంశయాలన్నీ తొలగిపోయి దేవుని సంకల్పంగా యిద్దరమూ పూర్తిగా గ్రహించుకొనగల్గాము. అది దేవుని ప్రత్యేక చిత్తమే. మరొక ఆశ్చర్యకరమైన విషయమేమనగా, ఒకరినొకరము పరస్పరము చూచుకొనకుండగానే యీ వివాహము దేవునిచే నిశ్చయమైనది. నేను అనుకోని రీతిగా అత్యంత వైభవంగా వివాహాన్ని దేవుడే జరిపించారు. అనేక వాగ్దానాలిచ్చారు. కాని ఆయన చిత్తములో నుండి ఆయనలో ఆత్మీయంగా ఫలించుటకు ఆయన సేవలో వాడబడి వర్ధిల్లునట్లు మీరంతా దయతో ప్రార్థించ మనవి. ఈ సాక్ష్యాన్ని మీతో పంచుకోగల అవకాశాన్ని ఆ ప్రభువే నాకిచ్చినందుకు క్రీస్తుపాదాలకు వినయంగా నమస్కరిస్తూ స్తుతి ఆరాధన నా రక్షకుడైన క్రీస్తుకు సమర్పిస్తున్నాను. దేవునికే మహిమ. ఆమెన్.

# త్రాగితే జరిగే నష్టం జీవితాన్ని బాధగా మార్చింది




జాక్విలిన్, ఒక అందమైన యువతి పాడుతూ, ఆడుతూ ఉండే 18 సంవత్సరాల వయస్సులో స్నేహితులతో సర్దాగా గడపాలని ఆశించేది. నాన్నంటే ప్రాణం ఫోటోచూస్తే నాన్నతో తీయించుకున్నపుడు ఆమె నిబ్బరం, ఆనందం స్పష్టంగా కన్పించగలదు.

ఆమె పుట్టిన రోజు పండుగలు ఘనంగా జరుపుకునేది. ఒకరోజు 1999 సంవత్సరంలో 17 సంవత్సరాల వయస్సున్న యువకుడు విదేశీ పద్ధతిలో స్వతంత్ర జీవితాన్నిష్టపడి త్రాగుడులో మైకంలో కారు డ్రైయివ్ చేయసాగాడు.

అదేరోజు జాక్విలిన్ తన స్నేహితులతో కారులో ప్రయాణమయిన సందర్భంలో ఆమె కారును త్రాగుబోతు యువకుని కారు ఢీకొన్న ఘోరప్రమాదం ఎదుర్కొన్నారు.

భయంకర మంటలు రేగాయి. 45 సెకన్ల కాలంలో ఆమె ఒళ్ళంతా తీవ్రంగా కాలిపోయింది. ఎలాగో బ్రతికి బహు భయంకర రూపంతో బయటపడింది.

ఆమె ఆస్పత్రిలో కోలుకోవడానికి 20 విభిన్న ఆపరేషన్లు అవసరమయ్యాయి. తల్లిదండ్రుల ప్రేమ ఆప్యాయతలు పరిచర్య వర్ణించలేనిది.  2000 సంవత్సరంలో

ఆమె వికృతరూపాన్ని ఫోటోలతో చూడగలము. రెండు కన్నులలో ఒకటి లేదు. మరొక కంటికి మందు కావాలి. నేటికి 21వ సంవత్సరంలో దీనస్థితిలో బ్రతికే ఉంది. 20 సంవత్సరాల వయస్సు గల త్రాగుబోతు, జాక్విలిన్‌ను దర్శిస్తూనే ఉండేవాడు. తన్ను తాను క్షమించుకోలేని అసహాయ స్థితిలో కుమిలిపోతున్నాడు. ఆర్ఫన్ అనే కార్యక్రమంలో ఆమె ప్రేమకు, క్షమకు ప్రతినిధిగా సాక్ష్యమిచ్చింది.

మనకు తెలిసిన ఎన్నో సంఘటలనలో కొందరు మరణించవచ్చు గానీ కొందరు అంగవైకల్యంతో జీవితాంతం మరొకరిపై ఆధారపడి జీవించాలి. క్రీస్తు వారి జీవితాలు ఘనపర్చుట గమనార్హం.

అమెరికాలో జోనీ ఎరక్సన్ అనే ఆమె తన 16వేట సర్దాగా గుఱ్ఱపుస్వారి చేసేది. ఒకరోజు స్విమ్మింగ్ ఈత కొలనులో రాతిపై పడి వెన్నుపూస విరిగి జీవితాంతం జారుడు కుర్చీలో నేటికి 40 సంవత్సరాలుగా క్రీస్తును మహిమపరుస్తూ జీవిస్తుంది.

www.joniandfriendstv.org. లో ఆమెను చూడగలము. ఆమె చేయు పరిచర్య ఆశ్చర్యపరుస్తుంది. త్రాగుడు మనిషిని పతనము చేసేది నిజము.

జానీ చాల మంచి వ్యక్తి. ఒకరోజు షాపులో వస్తువులు కొనుటకు వెళ్ళాడు. అక్కడ 5 లేదా 6 సంవత్సరాలు వయస్సులో నున్న బాలుడు గళ్ళాపెట్టె వద్దనున్న కాషియరుతో మాట్లాడుట చూచాడు.

"అయ్యా, నాకీ బొమ్మ కావాలండీ నా దగ్గర రెండు డాలర్లే ఉన్నాయి. దయ చేసి బొమ్మ ఇస్తారా?"

"ఫో ఫో, నీవిచ్చే డబ్బు చాలదు అని కసురుకోగానే జానీ దగ్గరకు వచ్చి "అయ్యా, మా చెల్లికీ బొమ్మ చాల యిష్టము." ఆమె పుట్టిన రోజు రాబోతుంది. యిది మాఅమ్మ ద్వారా చెల్లికి అందజేయాలి. ఎందుకంటే మా చెల్లి యీలోకంలో లేదు. నన్ను వదిలేసి దేవుడి దగ్గరకెళ్ళింది. అమ్మ కూడా అక్కడికే వెళ్తాదని నాన్న చెప్పారు. కానీ, మా నాన్నతో నేను అన్నాను కదా, "డాడీ, అమ్మను అపుడే చెల్లిదగ్గరకు వెళ్లవద్దని చెప్పండి. కొంతకాలమైనా, నాతో ఉండమని చెప్పండి. యీ ఫోటో చూచారా? నన్ను మర్చిపోరాదని మా చెల్లికి పంపాలి. నాకు అమ్మంటే, చెల్లంటే చాలా ప్రేమ, చాలా యిష్టం. నానుండి దూరంగా అమ్మ వెళ్లకపోతే బాగుండును" జానీ అంతా విన్నాడు.

ఎదురుగా నున్న బాలుడి దీనస్థితికై జాలి కల్గింది. "ఉండు బాబు. పర్సులో ఎంత డబ్బుందో చూస్తాను." జానీ పర్సులో బొమ్మ కొనగల్గిన సొమ్ముంది. అంతేకాదు కాస్త అదనంగా కూడ సొమ్ము మిగిలి ఉంది. "సరే బాబు యిదిగోఈ బొమ్మ తీసుకో." అని జానీ బాబుకిచ్చాడు. "చాలా వందనాలండి. నేను రాత్రి యేసుప్రభువును ప్రార్థించాను. "ప్రభువా! బొమ్మ కొనడానికి సొమ్ము, ఒక గులాబీ తెల్లనిది అమ్మకు యిచ్చు పరిస్థితి కలిగించండి" మిమ్ములను రెండు బహుమతులు అడగాలంటే సిగ్గుగానే ఉంది. కానీ దేవుడిని అడిగాను కాబట్టి మీకు దేవుడే నాకు కొని యిచ్చే లాగున మంచి మనస్సు యిచ్చి నాకోరిక తీర్చాడు.

జానీ హృదయం ఆనందంతో తృప్తితో నిండిపోయింది.

అభాగ్యుని పట్ల దయకల్గి యుండుట దేవునికి అప్పు యిచ్చినట్లే అన్న దైవవాక్యం గుర్తు వచ్చింది. ఆకలి గొని యున్న వానిని ఆదుకోవడం, క్రైస్తవుని ప్రధాన కర్తవ్యం కదా! జానీ మెల్లగా యిల్లు చేరి కుర్చీలో కూర్చుని ఆలోచింపసాగాడు. వార్త పత్రిక తిరగేస్తూ ఉండగా, ఆక్షణంలో వార్తల్లో విశేషం జానీని ఆకర్షించింది.

"త్రాగిన మైకంలో కారు నడిపే వ్యక్తిని మరొక కారు ఢీకొనగా అక్కడే ఒక పాప మరణించగా ఆ పాపతల్లి చావు బ్రతుకుల్లో ఉంది. రెండవరోజు పేపర్లో ఆ స్త్రీ కూడా చనిపోయినట్లు చదివాడు.

చనిపోయిన స్త్రీని పెట్టిన సమాధిపెట్టె ఉంచిన స్థలం (funeral home) అడ్రసు ఉంది. జానీ మంచి క్రైస్తవుడు. క్రీస్తుప్రేమ అతనిని బలవంతం చేయగా, తెల్లని రోజాపుష్పాలు చేతపట్టుకొని చనిపోయిన స్త్రీ సమాధిపెట్టె సమీపించాడు. ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాడు. జానీ, తీసుకొని యిచ్చిన బొమ్మ ఆమె గుండెపై నిలిచింది. ఒక తెల్లగులాబీ, జానీ యిచ్చినది ఆమె చేతికి అమర్చి పెట్టారు. ప్రశాంతత నిండిన ఆమె ముఖాన్ని చూస్తూ దుఃఖంతో తలవంచాడు. ఆమె చేతిలో మరొక వస్తువును చూచి ఆశ్చర్యపడ్డాడు. తను షాపులో కలిసిన బాబు నవ్వుతూ ఉన్న ఫోటో ఉంది. మనస్సులో రోదిస్తూ ఆ స్థలాన్ని వదిలి భారహృదయంతో యిల్లు చేరాడు. భార్యను వాళ్ల బాబును గుండెలకు హత్తుకున్నాడు. మౌనంగా కళ్లుమూసి ప్రార్థించాడు.

ప్రభూ, యీ దినము మాత్రమే కాదు ప్రతిదినము నీది. ఉత్సహించి, ఆనందించి నీకు కృతజ్ఞత చెప్పవలసిన వారమై యున్నాము.

అనుదినం క్షణం నీకాపుదల లేనిదే మా జీవితాలు శూన్యము. మాకిచ్చిన గాలి, వెలుతురు, వృక్షాలు, జంతువులు, ప్రకృతి, బంధువులు, స్నేహితులు, ముఖ్యంగా మంచి కుటుంబము నీ దానము. నీకు చెల్లించవలసిన స్తుతి, కృతజ్ఞత పట్ల నేను

# దు:ఖితులకు ఓదార్పు ఉంది.

*కెన్, యు.ఎస్.ఎ. గారి అనుభవం.*

అమెరికాలో సంఘ కాపరిగా నున్న కెన్‌హార్న్‌గారు మంచి కాపరి. గొర్రెలు కాచేకాపరి ఎన్నో రకాలుగా సంరక్షిస్తాడో బైబిలులో ఎన్నో సంఘటనలున్నాయి.

దావీదు గొర్రెలకాపరిగా దేవుడు పిలిచి రాజుగా అభిషేకించారు. అతని గొర్రెలను నమ్మకంతో శ్రద్ధగా కాపాడి, దుష్టమృగాల నుండి తప్పించి, ముందుకు ముందు నడుస్తూ సంరక్షిస్తాడు. ఒకనికి 100 గొర్రెలుంటే ఒక్క గొర్రె తప్పిపోతే 99 గొర్రెలను వదలిపెట్టి ఒక్క గొర్రెకొరకు వెళ్ళి వెదకి రక్షించగలడు. నా బాలు గొర్రెలను కూడా అతి శ్రద్దగా దావీదు కాపాడాడు. కాపరిగా మన దేవుడుంటే ఏంచేస్తాడో అందరికీ తెలుసు.

అయితే కీర్తన ఎందరికో కంఠతరావచ్చు కాని కాపరితో స్వీయానుభంగా కీర్తన తెలియుటకాదు. కాపరి తానుగా తెలియాలి.పాస్టరుగారు తన సంఘంలోప్రతి వ్యక్తి అవసరాల పట్ల అవగాహన కల్గినవారు. సభ్యులు కూడా పాస్టరు గారి ఆశయాలకు ఆదేశాలకు అణుగుణంగా ఆత్మల పట్ల ప్రత్యేక శ్రద్ధ భారంతో మెలిగేవారు. ఒకరోజు పాస్టరు గారికి ఒక ఉత్తరము వచ్చింది.

"అయ్యా, నేనెవరినో గుర్తించగలరా? మీరు నాకు సహాయపడతారనే నిరీక్షణ ఉంది. నేను మీ సంఘంలో ఒక సభ్యుడనే. నాకు ఒక అంకుల్‌గారు రక్షణ లేనివాడుగా ఉండి చావసిద్ధమై యున్నాడు. నాకు చాలా దు:ఖముగా ఉంది. ఎందుకనగా అతని

ఆత్మ నిత్యనరకానికి వెళ్ళుటకు సిద్ధంగా ఉంది.

ఏ ఒక్కనాడు చర్చి ఆరాధన ఎట్లుంటుందో తెలియని అజ్ఞాన స్థితిలోనున్నాడు. మరణించే ముందుగా అంకుల్ రక్షణ పొంది పరలోకం చేరాలని నాకు ఆపేక్షగా ఉంది. మీరు మీ వాక్యపరిచర్యలో ఎందరినో ఆత్మీయాభివృద్ధికి నడిపించారు. యీ ఆత్మ గూర్చిన భారాన్ని మంచికాపరిగా మీరే వహించాలని వినయముతో ప్రాధేయపడుతున్నాను. నా అభ్యర్ధన కాదనకండి.

విధేయతతో... **చార్లీ**

ఉత్తరము చదివి పాస్టరు గారు తన ఆశయము దైవసేవ గనుక తప్పక రోగిని దర్శించాలని నిర్ణయించుకొని దేవుని సన్నిధిలో ప్రార్ధించి సిద్దపడ్డారు.

సాధారణంగా దేవుని ఎరుగని వారు దైవవాక్యాన్ని అందించగా నిరాకరించే వారుంటారు. కొందరు విధేయతతో అంగీకరించి పరలోక వారసులగు భాగ్యాన్ని ఆఖరు క్షణంలో క్రీస్తు ప్రక్క సిలువ వేయబడిన దొంగవలె మారవచ్చు. సువార్త అందించు బాధ్యత ప్రతి విశ్వాసానికి ఆవశ్యకమే, పాస్టరు గారు తన కర్తవ్యాన్ని గ్రహించి ఆస్పత్రికి ఫోను చేశారు. రోగి రూమునుండి జవాబు వచ్చింది. "రోగి మాత్రం మన స్పృహలో లేడు. మీకిష్టమయితే వచ్చి చూడండి". మరొకసారి పాస్టరు గారు మోకరించి ప్రార్ధించి సిద్ధపడ్డారు. రెండవసారి ప్రార్ధన కేవలము దు:ఖ భారంతో సత్ఫలితాలు పొందాలనే తపనలో వేదనతో మొఱ పెట్టారు.

"ప్రభూ, నాకు రెండు అద్భుతాలు కావాలి. మొదటి జవాబు ఏమనగా రోగి బిల్, తన కోమాస్థితి నుండి సువార్త వినుస్థితికి చేరాలి. రెండవదిగా వినిన వాక్యం అంగీకరించి రక్షణానుభవం పొందాలి.

పాస్టరుగారు సుదీర్ఘ ప్రయాణం ప్రయాసగా తలంచక త్వరితముగా ఆస్పత్రి చేరుకున్నాడు. తలుపుకొట్టగానే బిల్ కుమారుడు తలుపుతీసి ఆప్యాయంగా ఆహ్వానించాడు.

పాస్టరుగారు ఒంటరిగా తన తండ్రిని పలుకరించగలరని బయటకు వెళ్ళాడు. బిల్ మగతగా ఉన్నాడని తలంచిన పాస్టరుగారు చాలా బిగ్గరగా అరిచి పలుకరించాడు. క్లుప్తంగా ప్రార్ధించారు. పాస్టరుగారు బిగ్గరగా మాట్లాడిన స్వర తీవ్రతకు బిల్ వెంటనే మేల్కొని కళ్ళు తెరచాడు. వెంటనే సమయము సద్వినియోగమ చేస్తూ సువార్త సూటిగా చెపుట ప్రారంభించారు. చివరిగా "బిల్, క్రీస్తు మిమ్ములను ప్రేమిస్తున్నారు. మీ

హృదయములోకి క్రీస్తును చేర్చుకొని స్వంతరక్షకునిగా క్రీస్తును అంగీకరించగలరా?"

"ఆహా, ఆపుడే కాదు వెండి". పాస్టరుగారు ఒక్కసారిగా ఆమాటకు ఉలిక్కిపడ్డారు. వెంటనే బిల్ మరొక మాట చెప్పారు.

"పాస్టరుగారు నా కుమారుని దయతో లోపలికి పిలుస్తారా? ఎందుకంటే నాతోపాటు వాడుకూడ క్రీస్తును అంగీకరించాలని కోరిక." పాస్టరుగారి సహాయంతో బిల్ పాటుగా తన కుమారుడు వినయంతో తలవంచారు. సంకరి ప్రార్ధన వలె క్లుప్తంగా ప్రార్ధించాడు.

"ప్రభువా, పాపినైన నన్ను కరుణించు. నీ చిత్తమైతే నాకు స్వస్థతనీయండి. నీ బిడ్డగా నుండి నీకుసాక్షిగా జీవిస్తాను". ఆమెన్ పాస్టరు గారు కళ్ళు తెరచి చూచూసరికి తండ్రి కుమారుల కళ్ళనిండా నీరు నిండాయి. ముఖంలో ప్రశాంతత నెమ్మది ఆనందం స్పష్టంగా కన్పించింది. ప్రభువు రక్షణానందం యిచ్చారు.

పాస్టరుగారు ఎంతో ఆనందంతో దేవుని మనస్సుతో స్తుతించారు. గతంలో రెండు అద్భుతాలు అడిగారు. దేవుడు ప్రార్ధనా ఫలితంగా మూడు అద్భుతాలు ముందుంచారు. పాస్టరు గారి పరిచర్యను దేవుడు దీవించారు. చార్లీ వాళ్ళ అంకులు పరలోక ప్రవేశానికి చేరుటకు పడిన తపన ఫలించింది.

1. బిల్ స్పృహలో సువార్తవినుట.
2. రక్షింపబడుట.
3. తండ్రిలో కుమారుడు కూడా కలిసి రక్షింపబడుట.

రెండు కాసులకు మూడు పిచ్చుకలనిచ్చు గొప్ప దేవుడు మనకున్నాడు.

బిల్ రక్షనానుభవం వల్ల సంతోషంగా పరలోకంలో దూతలు ఆహ్వానాన్ని అందుకొని శృంగార నగరంలో స్తుతిగానాలు చేయుస్థలంలో శుద్ధుడు పరిశుద్ధుడంటు దేవుని పొగడుచుండగా పాపినైన నన్ను రక్షించావా ప్రభూ – నేను కూడా నన్ను చేరిస్తుతిస్తాను అంటూ ప్రభువునందు నిద్రించిన బిల్ జీవితాన్ని చూచి కుమారుడు ఆనందించాడు. ఆ తర్వాత రోజు కుమారుడు పాస్టరు గారు అహ్వానంలో చార్లి వెళ్ళిన సంఘంలో పాల్గొన్నాడు.

పాస్టరుగారి ప్రసంగము బిల్ కుమారుని ఆకర్షించింది. కీర్తనలు 121:1

కొండలతట్టు నా కన్నురెత్తుచున్ననూ సహాయమెక్కడనుండి వచ్చునా? యెహోవా

వలననే ఒక్కొక్కసారి కొండలకు బదులు కుండల తట్టు కన్నులుంచుచున్నాము.

కుండలో ఆహారం, నిత్యావసరాలు కొరకు ఆశిస్తాము దేవుని వైపు చూడాలి. సాధారణంగా సంఘంలో నాల్గురకాల గొర్రెలుంటాయి. 1) గుడ్డి గొఱ్ఱెలు 2)గొడ్డుగొఱ్ఱెలు 3) అడ్డు గొఱ్ఱెలు 4) దొడ్డ గొఱ్ఱెలు.

గ్రుడ్డిగా ఏదీ నమ్మరాదు. గొడ్డుగా ఆత్మల భారం లేనివారుగా ఉండరాదు. అడ్డం వచ్చే ఆటంకాలు కల్గించే వారంకారాదు. దొడ్డ అనగా మంచి గొఱ్ఱెలుగా ఆత్మీయబిడ్డలను పొందాలి. అట్టి ధన్యత ప్రభువు మనకివ్వాలని బైబిల్ ప్రార్ధన.

## ఆనలుగురు ఎవరు? వారిలో నీవు ఒకడివేనా?

పాస్టరు జార్జ్, యు.ఎస్.ఎ. గారి అనుభవం.

"కరుణించు వారికొరకు కనిపెట్టుకొంటిని. గాని ఎవరును లేకపోయిరి". కీర్తనలు 69:20, యీ లోకంలో దయకొరకు వేచియుండు వారెందరో గలరు. దయలేని స్థితి ఒక సమస్యయే. యీ దినాల్లో జాలి దయగల హృదయాలు, కోరిన రీతిగా ఆదరించే వారు అరుదైచేయూతనిచ్చే చేతులు అందని వారెందరో అభాగ్యులను గమనిస్తున్నాము.

యీ అనుభవమెందుకు సంభవిస్తున్నాయి? యివి కేవలము హృదయంలో కల్గే కలవరాలు భయాంధోళనలే కారణము.

కనీసం జాలి చూపించినపుడు వారు అర్ధం చేసికోలేక ప్రతిఘటిస్తారనే సంశయము కల్గవచ్చు.

2. కొన్ని పొరపాట్లు సంభవిచవచ్చు.

3. పరిస్థితులు గతం కన్నా మరింత దారుణంగా మారవచ్చు, ఏది ఏమయినా,

దేవుని ఆజ్ఞను పాటిస్తే, ప్రతి క్రైస్తవుడు యితరులను ప్రేమించాలని ఓదార్చాలని బోధిస్తుంది.

## "నా జనులను ఓదార్చుడి యెరుషలేములో ప్రేమగా మాట్లాడండి"

యెషోవా:40:1

బాధితులకు బాధల నుండి కోల్కొనుటకు సమయము కావాలి.

ఎవర్కైనా సహాయం చేయాలంటే ముందుగా పరిశుద్ధాత్మ సహాయాన్ని వేడుకోవాలి దేవుని చిత్తంతో ఉన్న దేవుడు నడిపిస్తాడు, కర్తవ్యాన్ని బోధించగలరు. శ్రమలను అంగీకరించుటతో ప్రతి ఒక్కరూ విభిన్నంగానే ఉంటారు. కొందరు సహాయాన్ని స్వీకరించడానికి జంకుతారు. ఆత్మన్యూనతాభావం అడ్డుగా నిలుస్తుంది. నిదానంగా ఆలోచించి, ఎవరికి ఎట్టి సహాయం అవసరమో డబ్బు, ఉద్యోగము, వస్తువులందించుట మొదలగు అవసరాలు యిచ్చుట ద్వారా క్రియారూపంగా ప్రేమచూపుటకు సిద్ధపడాలి. కొన్నిసార్లు సానుభూతితో వారి హృదయ లోతుల్లో గోడును వినే ఓర్పుగల వారిగా ఉండాలి.

వ్యాధి గ్రస్తులను దర్శించునపుడు వారిని ఆహ్లాద పర్చుటకు పువ్వులు, పండ్లు, ఆహారాన్నందిస్తూ వారి యెడల పరిపూర్ణప్రేమను ప్రదర్శించాలి. కన్నీటిలో ప్రార్థించి ఆదరించాలి. కొన్నిసార్లు కేవలము మౌనం పాటించవచ్చు. వారి దు:ఖాన్ని అర్థం చేసికొనుట అమూల్యమైన అనుభవంగా ప్రేమను కనపర్చుట బాధితులకు ఉపశమనాన్నిస్తుంది. కొన్నిసార్లు మన మాటలు బాధించవచ్చు. ఎదుటివ్యక్తిని మరొకరితో పోల్చి, పోలికలు తేడాలు తెల్పుచూ అర్థం లేని అనుభవాలెన్నో ఏకరవు పెడ్తూ విసిగించుట మంచిదికాదు. చల్లని చిరునవ్వుతో చేసే ఆప్యాయతతో నిండిన ఆలింగనముతో ఆదరణ పుష్కలంగా లభిస్తుంది.

## క్రీస్తు కపెర్నహోములో చేసిన అద్భుతములో ఉన్నత ప్రేమ కన్పిస్తుంది.

మార్కు 2:1-3

అద్భుతములో ఉన్నత ప్రేమ కన్పిస్తుంది. పక్షవాయువుగల రోగికి మంచి స్నేహితులున్నారు. వారు క్రీస్తును ప్రేమించేవారు తమ స్నేహితుని కొరకు శ్రమపడ్డారు. క్రీస్తు రాకతో యిల్లు సందడిగా వ్యక్తులలో నిండిపోయింది. స్థలం లేనందున యింటి

పైకప్పు విప్పి పై నుండి మంచము పట్టిన స్నేహితుని సరిగ్గా క్రీస్తు సన్నిహితంగా దించిపట్టుకున్నారు.

వ్యాధిగ్రస్తునికి అవయవాలన్నీ సరిలేవు. అట్టివారి ఒక చోటనుండి మరొక చోటికి వెళ్ళాలంటే కాళ్ళు చేతులు పనిచేయాలి ఎందరో చక్రాలకుర్చీకి, అంకితమైనవవారు ధైర్యంగా సంతోషంగా క్రీస్తు చిత్తాన్ని గ్రహించిన వారిని చూడగలము. మనకు గల సంపూర్ణ అవయవమని నిర్మాణమునకు జీవితానికి సరిగ్గా స్తుతించగల్గుతున్నామా? జోనిఎరిక్సన్ టాడాగారు, నడుము నుండి క్రిందికి స్పర్శ లేనిస్త్రీగా గత 40 సంవత్సరాలు చక్రాల కుర్చీకు బందీగా ఉంటూ ఎందరికో ప్రోత్సాహాన్ని స్ఫూర్తినిస్తూ జీవిస్తూన్నారు.

www.joniandfriendstv.org ఇందరికో జీవితంపై ఉత్సాహాన్నిస్తుంది. కేవలం కాళ్ళు చేతులు తన మొండెంతో జీవిస్తూ శ్రద్ధగా చదువుకున్న నిక్ జీవితం అద్భుతం!

అమెరికాలో పాస్టరుగా నున్న జార్జిగారు దీనులను సువార్త ప్రకటించాలి. నలిగిన వారిని దృఢపర్చాలి. చెరలో వారికి విడుదల కావాలి. బంధింపబడినవారికి విముక్తికావాలి. వారి అనుబంధంలో 14 సంవత్సరాల రీటాకు ప్రమాదంలో అంగవైకల్యానికి గురైంది. చక్రాల కుర్చీలోనే జీవిస్తున్నప్పటికీ ఆమెకు బోలెడు స్నేహితులుండేవారు. మోషే తల్లిదండ్రులు అమ్రాన్, యెకెబిత్ ధైర్యంగా మోషెను పెంచి దాచి కాపాడుతున్నారు. యీ మాటలు ధైర్యం తెచ్చుకొని పిల్లలను కనవచ్చు పెండ్లి, పిల్లలు దేవుని ఆశీర్వాదమని గ్రహించిన రీటా, వివాహం, యుద్ధం పిల్లలకు తల్లిగా దీవించబడగా వారిపుడు ఆసియాలో గొప్ప మిషనరీ సేవలో ఉంటున్నారు. అనేక స్నేహితులను పొందారు. క్రీస్తు చేసిన అద్భుతంలో కొందరు స్నేహితులుపై కప్పు నుండి దించగా, కొందరు ఆ బరువు అందుకున్నారు. పౌలు శ్రమలకాలంలో స్నేహితుల పేర్లులేవు వారే గంపలో నుండి పై నుండి దించారు. సమయోచిత సహాయము చేసిన స్నేహితుల క్రీస్తుప్రేమ గణనీయమైనది.

షద్రెడ్ వేషక్ అచెద్నగో అను ముగ్గురు దేవుని బిడ్డలు అగ్నికి ఆహుతి చేయబడిన సమయంలో నాల్గవ వ్యక్తిగా దేవుని ఉనికి రాజులను ఆశ్చర్యపరిచింది. దీనికి కారణం ప్రతి సందర్భంలో దానియేలు, స్నేహితులు కలిసి చేసిన ప్రార్ధనా ఫలితమే.

కొందరు దేవుని ప్రేమ, రుచి తెలియవారు బాధలో కృంగిపోతూ నేరభావాలతో, గుబులుగా నున్న బెంగతో కూడిన భావాలతో మగ్గుపోతారు. ఆదరించడానికి చేరిన

స్నేహితులను అవమానించేవారు లేకపోరు. కానీ మంచిస్నేహితులను కాపాడుకోవాలి.

వారిపట్ల దయతో మెలగాలి. చుట్టూ స్నేహితులున్నవారు ఉదారస్వభావులు అండదండలందించి ఆనందింపచేస్తారు. నీలో ఏమి సంఘర్షణ జరుగుతుందో ప్రాముఖ్యత కాదుగానీ, నీకేమి జరుగుతుందో గ్రహించాలి. పెద్ద సుడిగాలి చెట్టును పెకలించి గలదు. లేదా ఆ గాలి పక్షి ఎగురుటకు ఆలంబన నివ్వగలదు. క్రీస్తు స్వస్థతనిచ్చిన ప్రక్షవాయువు గల వ్యక్తిని చేరాలంటే నూతన పథకం కావాలి. ఒక ప్రణాళిక రూపొందింది. వ్యాధి గలవాడు స్వస్థత పొందుటకు సహకారులుగా స్నేహితులు కష్టించి శ్రమించారు. యిదే ప్రతి విశ్వాసి కర్తవ్యము. నీకొరకు ప్రార్థించే వారునీకున్నారా? నీశ్రమలో కష్టించి శ్రమపడే వారున్నారా? నీ కొరకు ప్రణాళిక వేసి, నలుగురిని ప్రోగుచేసి కలసి ప్రేమించే వారున్నారా? నీవు ఆ నలుగురిలో ఒకరివిగా ఎందుకుండరాదు?

క్రీస్తు కొరకు శ్రమ పడుటకు సిద్ధపడు క్రైస్తవునిగా నలుగురిలో ఒకటిగా నేనుంటాను. అను నిర్ణయాన్ని నేడే తీర్మానించుకో ఓ చదువరీ, ఆత్మలకై నీకు భారమున్నదా ఫలితమున్నదా, నీ సేవలో? లెమ్ము తరుణమిదే క్రీస్తు సువార్త చాటించుటకు లేచి రమ్ము స్నేహితుడా, క్రైస్తవా.

## నీ వాక్యమే నన్ను విశ్వాసంలో నిలబెట్టును.

రాండీ సాక్ష్యము యు.ఎస్.ఎ.

**"నీ చిత్తమయితే, నన్ను శుద్ధునిగా చేయుము"** మార్కు .4:1, నా భార్య మిస్సీ నేను మా మూడవ సంతానమైన "విల్"ను యీ లోకంలోకి ఆహ్వానించిన రోజు ఫిబ్రవరి 7, 2007, 8.38 ఎ.ఎం. అమెరికాలో ఒక ప్రముఖ ఆస్పత్రిలో యీ బిడ్డను చూచి అత్యానందభరితులమయ్యాము. బాబుకు అంతలో వింతైన రోగమని జబ్బును వాడిన డాక్టర్లు గుర్తించారు. చిన్నబాబు ఊపిరితిత్తులు గర్భంలోనున్నట్లే పనిచేస్తున్నాయి. రక్తప్రసరణ సరిలేదు. మెదడు, కిడ్నీలు పని సరిలేదు. ఆక్సీజన్ అందుట లేదు. కేవలము. వెంటిలేటర్ల ద్వారా బ్రతకాలి. అంతేకాక హెలీకాప్టర్ల ద్వారా మరియొక గొప్ప వైద్యం జరిగే సెయింట్ లూయిస్ పిల్లల ఆస్పత్రికి తరలించారు. సరిగ్గా గురువారం ఉదయం ఫిబ్రవరి 8, పాస్టరు గారు జాన్ విల్సన్‌గారు బాబును దర్శించారు.

ఎందరో భక్తిగల విశ్వాసులు ఆస్పత్రిలో అనామకులను దర్శించి ఆదరించే కృప విలువైనది. మత్తయి 25:34

రోగినై యుంటిని దర్శించితిరా అనే క్రీస్తుసందేశాన్ని అవలంబించి పాస్టరు గారు విల్ అనే చిన్న బాబును దర్శించారు. వారుగత ఆదివారం సంఘానికిచ్చిన సందేశంలో యోహాను 4:46-53 వాక్యభాగంలో స్వస్థత గూర్చిన వివరాలు తెల్పారు. ఎంతో సానుభూతిలో కళ్ళనిండా నీటితో "అమ్మా నీబాబుకు తప్పక స్వస్థత ఉంది" అమ్మా నిరీక్షణ కల్గివుండు". అంటూ ధైర్యం చెప్పారు. నేను నా భార్య యీ వాగ్ధానాన్ని పూర్తిగా నమ్మాము. అనుకోని రీతిగా 10.30 పి.యం. బాబు విల్‌కి అతి ప్రమాదకరమైన స్థితి ఎదురైంది. రక్తపోటు అధికమైంది. ఏ పరికరాలు పనిచేయలేదు. చివరకు ఐ.సి.యులో ఉంచి ఎన్నో పరీక్షలు చేసారు. గుండె ఆపరేషన్ చేయదలిచారు. దీనివల్ల మెదడులో రక్త స్రావం కావచ్చు. అంతలో మా అమ్మగారు వెళ్ళు సంఘ పాస్టరు

గారుమమ్మూలను దర్శించారు. చాలాదూరం ప్రయాణం చేసి ఎంతో ఆత్మీయతలో బాబు స్వస్థతకై ప్రార్ధించాలని వచ్చి ఒక అద్భుతం జరగాలని పట్టుదలతో ప్రార్ధించారు. యిద్దరం కలిసి ప్రార్ధించాము. అంతే, అద్భుతం జరిగింది. ఎన్నో పద్ధతులో విల్ చిన్నబాబును సజీవంగా ఉంచాలని విశ్వప్రయత్నాలు చేయసాగారు. క్రమంగా బాబు కోలుకోసాగారు.

ఒకరోజు నా భార్య మిస్సీ బైబీలు చదువుకొనసాగింది. సరిగ్గా మార్కు 1:40,41 వచనల్లు ఆమెకు మంచి జవాబు దొరికింది. ఆ వాక్యం ఆమెపై ఎదిగి ఒళ్ళో పడిందా! అనిపించింది. అది నమ్మాలి అనిపించింది. బైబిలు వాక్యం రెండంచుల ఖడ్గం వంటింది. వాక్యము క్రీస్తుగా శరీరాధారంగా మన మధ్య సజీవంగా పనిచేస్తుంది. అది నిత్య సత్యము. ఒక కుష్టువాడు మోకరించి అతి వినయముతో క్రీస్తును ప్రాధేయపడ్డాడు. "ప్రభూ నీకిష్టమైతే నన్ను శుద్ధి చేయగలవు". దయతో జాలితో నిండిన క్రీస్తు ఆప్యాయముగా ఆ పుండ్లుతో నిండిన కుష్టు వానిని తాకాడు. ఆ స్పర్శ అతనికెంతో ఊరటనిచ్చి వుంటుంది.

"నాకిష్టమే నీవు శుద్ధుడవు కమ్ము". పరిశుద్ధాత్ముడు మిస్సీలో గొప్ప శాంతిని నెలకొల్పాడు. ఆ మంచి వాగ్దానాన్ని స్వయంగా స్వతంత్రించుకుంది. నా బిడ్డను బ్రతికిచుటకు క్రీస్తుకు యిష్టమే. శుద్ధుడవు కమ్మని నా బాబుతో చెపుతున్న క్రీస్తు నాతో సూటిగా మాట్లాడాడని నమ్మింది.

క్రీస్తు ఎన్నుకున్న వారిగా నున్న మనము చాలాసార్లు కష్టాల్లో దేవుడ్ని ప్రశ్నించగలము.

"నాకీ శ్రమ ఎందుకు దేవా?"

"నాకే యీ శ్రమ రావాలా ప్రభూ?"

యిలా అడిగే బదులుగా "నాకెందుకు కాకూడదీ శ్రమ?" ఎందుకంటే యీ పాపము లోకంలో జీవిస్తున్నాము గనుక మనకీ శ్రమలు తప్పవు. అయిన పరలోకపు తండ్రి మీద మనము పూర్తిగా ఆధారపడగలము. ఎంత తుఫాను వంటి ఆపదలున్నను క్రీస్తు సంరక్షించగల సమర్థుడు. ఆయనకై స్తుతి మహిమ కలుగుగాక ఆమెన్.

పనిలో నిపుణత గలవాడు రాజుల యెదుట అనగా ప్రముఖుల యెదుట ప్రశంశలందుకోగలరు. లారా, అమెరికా చరిత్రలో కొందరి ప్రముఖ ఈతగాళ్ళతో ప్రత్యేకత సంతరించుకున్న పడతి. అంతర్జాతీయ పోటీలలో ఉత్తీర్ణత సాధించిన మహిళ.

1995వ సంవత్సరం నేషనల్ టీమ్‌లో పాల్గొంది. అంతేకాదు 2005లో ఏకైక మహిళా ఈతగాళ్ళ గ్రూపునందు 10 మీటర్ల ప్లాటుఫారంనందు ప్రగతి సాధించింది. 2004 ప్రపంచకప్పు, 2000 సం॥రంలో ఒలింపింక్ ఆటల్లో, గుడ్‌విల్ ఆట 1998లో ఆమె ప్రతిభ ప్రపంచముల్ గుర్తించింది. 2004లో యీ పనులన్నీ విరమించాలని కోరుకుంది. కానీ చివరిగా ఒలింపిక్ గ్లోరీ చవిచూడాలని ఆశించింది. లారా క్రీస్తును విశ్వసించి క్రీస్తు చిత్తంలో జీవించే మహిళ. ప్రముఖ పత్రికా విలేఖరుల క్రైస్తవ విశ్వాసులు ప్రత్యేకించి ఆమె గతం క్రీస్తును నమ్మిన విశ్వాసంతో సాధించిన ఘన విజయాల వివరాలు, భవిష్యత్తులో ఆమె దేవునిపై ఆనుకొని చేయబోవు కార్యక్రమాలను పుస్తకంలో ప్రచురించదలచారు.

1) ప్రశ్న :- లారా, నీకు ఈతలో ప్రవేశం పట్ల ఎపుడు ఆసక్తి కల్గింది?

నేను బాల్యంలో 7 సంవత్సరాల వయస్సులో క్రీడలలోపాల్గొన్నారు. ఆనాడు గోల్డుమెడల్స్ సాధించిన వారితో పోటీ పడుటకాదు గానీ, నేను చేయదలంచినది సాధించ వలసినది గొప్పగా చేయాలనే నిశ్చయించుకున్నాను. నా హైస్కూలు చదువు పూర్తయిన కాలంలో ఈత ఆటపై ఆసక్తి ఉంది, దీనిలో ప్రత్యేక ప్రగతి సాధించాలనిపించింది.

గతంలో క్రీడలలో నేర్పువల్ల ఈతలో రాణించుటకు కష్టపడలేదు. టెక్సాస్‌లో జీవించిన కాలం గూర్చి నాకెన్నో మధురమైన జ్ఞాపకాలున్నాయి.

లారా స్వీయసాక్ష్యము :-

నేను బాల్యంలోని క్రీస్తును అంగీకరించి ఆయనపై ప్రేమ పెంచుకున్నాను. 8 సంవత్సరాలు వయస్సులో, ఎందుకు దేవుని చాలామంది నమ్మి ప్రేమించడంలేదేమి? దేవునితో జీవనం అదొక వింతైన ఉత్తేజాన్ని కల్గించే జీవితమే. ఎలాగైతేనేమి? హైస్కూలు చదివే రోజుల్లో మాత్రం సంఘాలను మార్చును. యీ మార్పులన్నీ గమనిస్తూ, యవ్వనంలో చాలామంది ప్రవర్తన చాలావింతగా తోచేవి. నాకయితే చాలా సుఖంలేని స్థితిగా తోచేది. ఎలా సర్దుకోవాలో అర్థంకాక తికమకగా ఉండేది. చివరకు సహవిశ్వాసులతో కలసి మెలిసి ఉండడం మానుకున్నాను. అదే నేనుచేసిన ముఖ్యమైన పొరపాటు. నేను కూడా దేవునికి దూరమైన వారివలె మారాను. (Black Slider) దేవుని కొరకు జీవించడం మానవేసాను. నా యిష్టం కొద్దీ జీవించసాగను.

కొంతకాలంలోనే లోతుగా నున్న అవ్యస్థ జీవితానికి కారణం గ్రహించాను.

దేవునినుండి ఎంతదూరంగా జరిగిపోతామో, అంతదూరం తిరిగి చేరాలి. నాజీవితాన్ని గణనీయంగా ప్రభావితము చేసిన వ్యక్తులలో నా తల్లిదండ్రులు మొదలు వారి ఔన్నత్యంతో కూడిన వ్యక్తిత్వం అపూర్వమైనది. వారు ఎన్నడూ ఒట్టుపెట్టుకు ఎరుగరు. త్రాగుడు వ్యసనానికెన్నడూ బానిసలు కాలేదు. వారు తమ కార్యాలేకాక యితరుల కార్యాల పట్ల ఆసక్తితో బైబిలు బోధనలననుసరిస్తూ జీవించేవారు. ప్రేమామయులు, వారు నేటికి కలిసే జీవిస్తున్నారు. వారు మంచి సుమాత్రిక నిష్వగల నేర్పుతో ఆదర్శదంపతులు. చెప్పేటందుకు నీతులుంటాయిగాని చేయువారు అరుదు. కానీ వారు ఏమీ చెప్తుతారో అదే క్రియాత్మకంగా చేసి చూపించేవారు. అట్టి మంచి నడవడి నాకు స్ఫూర్తినిచ్చింది నేనేమయి ఉండాలో అలా ఉండుటకు నా వంతు కృషి మౌనంగా చేసికోగల్గాను. 2000 సం॥రంలో సిడ్నీలో సమ్మర్ ఒలింపిక్స్ అనుభవం నాకు ప్రత్యేకత గలది. బంగారు పథకం సంపాదించుయోగ్యత సామాన్యమైనదేమీ కాదు. ప్రభువు మహా కృపగా నమ్ముతాను. బంగారు పథకాన్ని సాధించుటకు మూడునెలల ముందుగా అవాంఛిత సంఘటన ఎదురైంది. నేనెంతో ఓర్పుతో నేర్పుతో, పట్టుదలతో స్కూలు మానుకొని పూర్తిగా ప్రాక్టీసు చేయుటలో నిమగ్నమయిన రోజుల్లో నా పాదము విరిగింది. నాకున్నది కేవలము ఒకే ఒక ఛాన్సు మాత్రమే. నా బెస్ట్ నేను చేయాలి.

ఆరోజుల్లో దేవుడు నాకిచ్చిన కలను నిజం చేయగలరనే విశ్వాసం నాలో నిలిచింది. నేను కోరింది ఎట్లైనా సాధించాలనే తపనతో ఉండేదాన్ని ఎప్పుడెప్పుడు ఈతకొట్టగలనా? అని ఆశించేదాన్ని.

నీటిలో పూర్తిగా మునుగకుండా ఒడ్డునుండి చేతులు కదిలిస్తూ, కోచ్ యిచ్చిన వీడియో టేపుల్లో మానసికంగా ఈతలో మెళుకువలన్నీ గమనిస్తూ గడిపేదానిని. మనస్సు లోనే ఈత కొట్టేదాన్నన్న మాట అసలు ఆటకు ముందుగా ట్రయల్ ఆట ఆడించుట పరిపాటి. దానికి మూడువారాల ముందు ఈత కొట్టుట తప్పదు. అపుడే ఆటలో పరిస్థితిని బట్టి అసలు క్రీడలో పాల్గొనుటకు ప్రవేశార్హత కల్గుతుంది. చివరకు అసహజంగానే 40 పాయింట్లలో ట్రయిల్ ఆటలో గెలుపొందాను.

ఎట్లయినా దేవుడిదయతో సిడ్నీలో గోల్డుమెడల్ పొందు అర్హత పొంది దేవుని స్తుతించాను. ఆ తర్వాత 2004 ఏథెన్స్ ఆటలో నిరుత్సాహాన్ని ఎదుర్కొన్నాను. 5వ స్థానం చేరాను. ఎందుకనగా నాపాదానికి ఆపరేషన్ చేయవలసివచ్చి సరియైన ప్రాక్టీసు పొందలేదు. యివన్నిటిని మించి నా హృదయంలో నిలుపుకున్న క్రీస్తుకు

ప్రథమస్థానాన్నిచ్చి ఆయన యిచ్చే అనుభవంకావాలిగానీ లోకమిచ్చే ప్రగతి, పొగడ్త, గోల్డుమెడలు నాకు ఎన్నదగినవి కాదు నా నమ్మకము. నాకు మెడల్ రాలేదుగానీ, నా అనుభంతో, పూర్తిగా నిబ్బరంతో నా దేవుని మహిమ పరచిఘనపర్చాను. క్రీస్తు నాకు చాలును. ఏ సమయమైన, ఏ స్థితికైనా, గోల్డ్‌మెడల్సు లేకపోయినా క్రీస్తు ఎల్లప్పుడూ నాకు చాలిన దేవుడు. నేను ఓడిపోయినప్పుడు కొందరు ప్రముఖులు ఇంటర్వ్యూ జరిపారు. నా నోటిలో క్రీస్తును గూర్చిన సాక్షం సూటిగా చెప్పుటకవకాశం లభించింది. దానికి క్రీస్తుకు కృతజ్ఞతలు చెల్లించాను. నా అభిమానులు, ప్రజలు నానుండి కోరుకున్న ఫలితాలు నా అంచనాకు ఏకీభవించేది కాదు. అది నాకు స్పష్టంగా తెలుసు. నాకు గ్రీసు దేశముంటే చాలా యిష్టం. గ్రీస్‌తో ఆటలాడుట నాకు అందమైన మధురానుభూతినిచ్చిన సదవకాశంగా భావిస్తారు. యిటీవల (బీజింగ్)లో జరుగు పోటీలో సిద్ధపడురోజుల్లో చేయి, మడిమ విరిగింది. అదొక ఆటంకమయింది. కానీ అవరోధాలనధిరోహించి పట్టుదలతో నూతన మెళుకువలను ఈత ఆట నేర్చుకుంటూ సాగిపోతున్నాను.

నా స్నేహితులు పెండ్లి చేసికొని పిల్లా పాపలతో కలిసాగా జీవిస్తుంటే నేనేమిటీ కఠిన పద్ధతులలో ఆటలలో లీనమగుట సాధ్యమేనా అనిపించేది. దేవుని మధుర స్వరం మెల్లగా వినిపించింది లారా, యిలా అందరిలాగా జీవించడం నా అభిలాషకాదు. అది నీవు ప్రేమించే లోకం కాదు. నేను నిన్ను యీ పరిస్థితులలో నుంచినది. ఎందుకనగా నేను నిన్ను ప్రముఖ ఆటగత్తెగా నిలిపి నన్ను మహిమ పర్చుటకు ప్రముఖ సాధనముగా ఎన్నుకొన్నాను అని సూటిగా కర్తవ్యాన్ని దేవుడే తెల్పారు.

దేవుని కృప వల్ల 2008 యు.ఎస్.ఎ. పోటీల ట్రయల్ పరీక్షలలో ప్రథమస్థానం సంపాదించుకోగా ఎందరో అభిమానుల ప్రశంసలనందుకుంది. స్త్రీల 10 మీటర్ల ప్లాట్‌ఫారం పోటీలు (ఇండియానా పోలీస్)లో సాధించిన ఘనవిజయం వెనుక క్రీస్తునందు ఆమెకు లభించిన ప్రోత్సాహమే కారణం.

తమ దేవునెరుగువారు శక్తితో గొప్పకార్యాలు చేస్తారు.

లెక్కలేని అద్భుతము మక్కువతో చేయువాడు.

స్వచ్ఛంద సీయోను వాసిమన క్రీస్తు! ఫిలిప్పు 4:13 యిర్మియ 33:3

హల్లెలూయ

# చావు గోతినుండి నన్ను లేవనెత్తిన క్రీస్తు నాదేవుడు

*By : క్రీస్తురాణి (అంజమ్మ), విజయవాడ.*

నాపేరు అంజమ్మ. చాకలి వృత్తి చేసే వారము. కొందరు కుల పనులు చేస్తూ ఉంటారు. యింటింటికి వెళ్ళి పాచిపని చేసికొని జీవించే పేద జీవితాలేమావి. మావూరు నందిగామ. నా భర్త, నామేనబావగారే గనుక అదేవూరిలోనే స్థిరపడ్డాము.

ఊరిలో మైకుపెట్టి యేసుబాబు గూర్చి పాస్టరు గార్లు చెప్పే బోధలు వినేవారము. నాకు, మాకు చదువురాదు. నా భర్త కొంచెం చదువులో బైబిలు చదువుచున్నాడు. ఎక్కువగా వినుట వలననే నా విశ్వాసం స్థిరపడింది. నా భర్త తండ్రి, నాకు మామయ్య వరస గనుక ఆయన మొదటిగా క్రైస్తవ మతము తీసికున్నాడు. యింకా సమీప బంధువులు కొందరు విధవరాళ్ళయినప్పుడు, పిల్లలకు వ్యాధులు కల్గినపుడు దగ్గరున్న క్రైస్తవులు "యేసు ప్రభువే నిజమైన రక్షకుడు విగ్రహాలలో శక్తిలేదు. ప్రార్ధన అనగా దేవునితో దగ్గరగా మాట్లాడుకుంటే మనకేది అక్కర ఉన్నానూ, జబ్బులు వచ్చి దు:ఖం బాధల్లో యేసు ప్రభువా, నాకీ బాధ ఉంది. తప్పించయ్యా, దయ చూపయ్యా అని అరచి అన్నం మానుకొని అదేపనిగా ప్రార్ధన చేస్తే, ఆ దేవుడు ఆలకించగలడు అనేవారు. పోయిన సంవత్సరంలో నాకు జ్వరం వచ్చింది. సరిగ్గా యిప్పటికి ఒక సంవత్సరం క్రితం, జ్వరంతో న్యుమోనియాలోకి దించివాంతులు విరోచనాలు నన్ను బాధించాయి. చాలా ప్రాణాపాయంలోనున్నపుడు, నా అన్నదమ్ములు అత్త, మామ, భర్తగారు అంతా ప్రాణాలు పోతాయని భయపడి చాలా యేడ్చేవారు. చివరకు నా వ్యాధిముదిరి

క్షయవ్యాధిగా మారింది. మంగళగిరి శానిటోరియంలో చేరాను. ఎంతో బాధ, వేదన ఆవరించాయి. డాక్టర్లు పూర్తిగా ఆశవదలుకున్నారు. నా జీవితం ముగిసిపోయిందని బెంగతో ఉన్నప్పుడు నా మామయ్య, అనగా నా భర్త తండ్రి బైబీలు పుస్తకాన్ని నా తల దగ్గరపెట్టి, ప్రార్ధన చేసేవాడు. నా చిన్నమ్మ కూడా దేవుని నమ్మి, నా కొరకు ప్రార్ధనచేసేది. నా చిన్నమ్మ ఒక రెడ్ల యింటిలో పాచిపని చేస్తూ ఉండేది. వారంతా క్రీస్తు ప్రభువుని నమ్ముకున్నారు. ఇంట్లో ఒక్క దేవుడి విగ్రహపూజలేమీ లేవు. వారంతా ప్రార్ధన చేసారు. రెడ్డిగారు మా వాళ్లతో చెప్పినదేమనగా అంజమ్మ, భర్త క్రీస్తును నమ్ముకుంటే, ఆయన ఎందరో రోగులను బాగుచేసారు. తప్పక దయ చూపుతాడు. తిరువూరు చర్చిలో వారం నిద్రచేసి ప్రార్ధించండి అన్నారు.

సరే చేసేదేమీ లేదు కదా, చివరి సారిగా యేసు ప్రభువుని ప్రార్ధన చేయాలని నాకు ఆశ కల్గింది. “అయ్యా, నాకు చావు దగ్గర పడిందని డాక్టర్లు చెప్పేసారు. రెడ్డిగారు, మా మామయ్య, అందరూ నిన్నే నమ్ముకోమన్నారు. పెద్దలమాటలు నమ్ముతున్నాను. తండ్రీ, నీవు నన్ను బ్రతికించితే నేనిక ఎన్నడూ విగ్రహాల జోలికిపోను. నీ సేవలోనే ఉంటాను.” అని పదేపదే అదే మాటలు చెప్పుకు ఏడ్చుట చూచి నా వాళ్లంతా కన్నీళ్ళు పెట్టుకొని అన్నం మాని ఉపవాసముండి ప్రార్ధించారు. ఆయేసు బాబు లోకానికి వెలుగు అన్నారు. నిజంగానే ప్రార్ధన చేసినప్పుడు ఒకరోజు గొప్ప వెలుగుచూచాను. ఆ తర్వాత తిరువూరు చర్చిలోకి నేను నాభర్త, మరొక బంధువు కలసి ఒక వారం పూర్తిగా చర్చిలోకి ఉండి ప్రార్ధించాము. అద్భుత రీతిగా నా జబ్బు తిరిగు ముఖం పట్టింది. 4 నెలలలో పూర్తిగా కోలుకున్నాను.

ఆవారంలో నా విశ్వాసం బలపడింది. తెల్లని ధగధగ మెరిసే వ్యక్తి నాపై చేతులుంచారు. “అమ్మా, లె” అని అన్నారు. నాకు క్రొత్త అనుభవం కల్గింది. సంతోషంతో లేచాను. ఆయనను పూర్తిగా నమ్మాను. ఆయనే నన్ను స్వస్థపర్చారు. నా జీవితం క్రొత్త ఆలోచనలతోమారింది. ఎక్కడ యేసు ప్రభువు మాటలు చెప్తారో అక్కడకు పరుగెత్తి చేరే వాళ్లం. నన్ను చూచి నా భర్త కూడా క్రీస్తునే నమ్మగా, మాకులంలో వారు చాలా తిట్టారు. బంధువులంతా అసహ్యించుకొని మాటలు బాణాలుగా విసిరి బాధించేవారు. మేము మాత్రం ఎంతో నమ్మకంతో యేసునే ప్రేమిస్తూ సేవిస్తూ మా జీవితం గడుపుతున్నాము. తిరువూరు పాస్టరు మాకు గల నమ్మకంను చూచి బాప్తీస్మం తీసికొని

రొట్టె, ద్రాక్షరసం పుచ్చుకొని విశ్వాసుల గుంపులో చేరమన్నారు. అనేకసార్లు కొబ్బరినూనె ప్రార్థన చేసి అదే క్రీస్తు సిలువలో కార్చిన రక్తంగా మారి మనిషిని మార్చుతుంది అని తలపై చేతులు పెట్టి ప్రార్థించేవారు. మా మనస్సు ఎంతో నెమ్మదితో, ఆనందంతో ఉండేది.

సరిగ్గా 6 నెలల క్రితం నేను నాభర్త నీటి బాప్తిస్యం ద్వారా క్రీస్తు విశ్వాస సంఘంలో చేరిపోయాము. ఆ తర్వాత విజయవాడ చేరి చుట్టుగుంటలో అద్దెకున్నాము. నాపేరు అంజమ్మ బదులుగా క్రీస్తురాణిగా మార్చారు. శ్రీను అనే నా భర్త పేరు జాన్‌పాలుగా మారింది. యిద్దరము ఏమాత్రం భయపడక క్రీస్తునే వెంబడిస్తున్నాము.

నా భర్త సమోసాలు అమ్ముతాడు. నేను యింటింటికి వెళ్ళి బట్టలు ఉతుకుతాను. అంటులుతోముకుంటాను. వచ్చే రాబడితో క్రీస్తుమతంలో దేవునికి పదవ భాగము యివ్వాలి కదా! దేవుడు చెప్పిన మాటకద! అందుకో 10 రూపాయలు వస్తే 1 రూపాయి దేవునికిస్తాము. 100 రూపాయల్లో, 10 రూపాయలు దేవునికే యిచ్చేస్తాము.

నేటికి మాకెట్టిలోటు లేదు. పైగా గుండెలనిండా సంతోషం ఉంది. జీవితం ఈ మతంలో గుండె ధైర్యాన్నిచ్చింది.

ఆ దేవుడే నిజమైన దేవుడు, మేమిద్దరం నమ్మిన దేవుడు. మరణం నుండి రక్షించి నన్ను బ్రతికించిన దేవునికి నా కృతజ్ఞతలు ఆమెన్.

మా యిల్లు గల రాజమ్మగారు గ్రేస్ విజయమ్మ గారికి నా విశ్వాసం గూర్చి చెప్పగానే ఆమె నా మాటల్ని పుస్తకాలలో వ్రాస్తానన్నారు. వారికి వందనాలు. రాజమ్మగారు రవిపాస్టరు గారి చర్చికి నడిపించారు.

మా బంధువులందరూ క్రీస్తే దేవుడని నమ్మునట్లు ప్రార్థించండి.

# వృద్ధాప్యం, బంగారు తరుణాల పెన్నిధి.

రోసీ సాక్ష్యము

కుమారుల కుమారులు వృద్ధులకు కిరీటము
తండ్రులే కుమారులకు అలంకారము సామెతలు 17:6
ఆమె కుమారులు లేచి ఆమెను ధన్యురాలందురు.సామెతలు 31:28

ముదిమి వచ్చువరకు ఎత్తుకొనువాడను నేనే అని వాగ్ధానమిచ్చిన దేవుడు సదాకాలము మనతోడుగానుంటారు.

యిటీవల శాస్త్రపరిశోధనలు ఫలితంగా వృద్ధాప్యంలో చాలామంది ఆనందంగా జీవించగల్గుచున్నారు. కొంత నిరుత్సాహము వారితో ఉన్నప్పటికీ, శారీరక బాధలు, నొప్పులు స్వకీయులు, మరణం ద్వారాగానీ, వృత్తిపరంగా దూరం కావడం కారణాన తాత్కాలికంగా బాధపడిననూ, మొత్తము మీద సంతృప్తికరమైన సుఖజీవనము చేయగల్గుచున్నారు. చికాగాలో యంగ్ అనే శాస్త్రవేత్త మానసిక సంక్షేమాధికారి తెల్పారు వృద్ధులు అత్యాశ పేరాశ లేనివారైయుంటారు. వృద్ధులలో కొందరి మనస్సులో మాట ఏమనగా,

"నేను నోబులు బహుమాన గ్రహీతను కానప్పటికినీ ఒక సామాన్య స్కూలు ఉపాధ్యాయునిగా నున్నందుకై దేవునికి కృతజ్ఞతగా ఉంటున్నాను". 88 సంత్సరాల వయస్సులో కూడా సంతోషంగా ఉంటూ, 18 నుండి 20 సంత్సరాల వయస్సు వారితో చలాకీగా గడపగల్గుతున్నారు. 57 నుండి 85 సం॥ వయస్సులో సంఘకార్యక్రమాల ఒత్తిడిలో చాలా బిజీగా ఉంటున్నారు. వృద్ధులు సన్నిహితులలో స్నేహితులతో కలుపుగోలుగా వుంటారు. సాంఘికసేవలో ఆనందంగా ఉత్సాహంగా పాల్గొంటారు. అన్నిటికన్నా మిన్నగా దేవునితో అతి సన్నిహిత సంబంధాన్ని కల్గివుంటారు. క్రీస్తు సమృద్ధి జీవితాన్నిస్తానని వాగ్దానం చేసారు. యోహాను 10:10

అట్టి జీవితాన్ని ఆశించి, పొందుకొని సంపూర్ణ ఆనందంలో ప్రభావితంచేయుట అభినందనీయము. రోస్‌మంచి విశ్వాసి, ప్రతిచోట నీసాక్షిగా ప్రభువా నేనుండునట్లు ఆత్మాభిషేకాన్నివ్వండి ఆత్మీయరూపుడే అంటూ ప్రార్థించు స్త్రీ. రోసీ ప్రభువు ప్రేరణను బట్టి మరణపడకపై నున్న స్నేహితురాలి గూర్చి ప్రార్థించాలని ఆశించింది. ఆమె చేసిన హృదయపూర్వక విజ్ఞాపన ఫలితమును బట్టి విశ్వాస సహిత ప్రార్థన ఆరోగిని స్వస్థపరచును. అతడు పాపము చేసినవాడైతే పాపములకు క్షమాపణనొందును.

ఒక్కొక్కసారి స్వస్థత లేనప్పటికీ పాపి క్షమించబడి పరలోకానికి చేరు భాగ్యం లభిస్తుంది. ప్రార్థన ద్వారా ఏదో ఒక మేలు తప్పక లభిస్తుంది. ప్రతి విశ్వాసికి దేవుని చిత్తంతో ప్రణాళికలో మంచి సేవ ఉంటుంది.

రోసీ తనకు దేవుడు నిర్ణయంచిన సేవను గుర్తించి లోబడింది. తన చిన్న నాటి స్నేహితురాలు మాగీ మరణ పడకపై ఆఖరిఘడియలు ఎదుర్కుంటుందని వార్తవిన్న వెంటనే కారులో ప్రయాణమయింది. కారు నడిపించే సమయాన తనకు కాళ్ళు విపరీతంగా నొప్పించి బాధించాయి. "నడిచి వెళ్ళి మాగీని చూడగలనా". అంటూ ఆలోచించిసాగింది.

మాగీ, ఆమె భర్త జార్జిగారు, రోసీ తల్లిదండ్రులకు వ్యాపారంలో అతి సన్నిహితులు. వీరి బంధంచాలా అప్యాయత గలది గనుక తరుచుగా వివాహాల్లో, పండుగ పార్టీలలో కలిసేవారు. రోసీకి పరిచయము చాలా తక్కువ గానీ తల్లిదండ్రులను బట్టి ప్రేమ కల్గి ఉండేది. 30 సంవత్సరాల అనుబంధంలో ఉన్నారు. మాగీ, చాలా ఉన్నత ఆశయాలు గల మంచి వ్యాపారవేత్త. మంచి గృహిణి, మంచి తల్లి, అమ్మమ్మ మాత్రమే కాక సన్నిహితులకు మంచి స్నేహశీలి. ఆమె భయంకరమైన కీళ్ళవ్యాధికి గురైంది. వయస్సుతోపాటు ఆమె శరీరం క్షీణించి, విపరీతంగా మెలికలు తిరిగిపోయి స్థానం తప్పిన కాళ్ళు, చేతివ్రేళ్ళతో బలహీనస్థితికి చేరింది.

ఆమె ఏనాడూ "దేవుడా నాకీ శ్రమఎందుకిచ్చావు?" అంటూ నిందించి సణుగుట, దు:ఖించుటలో సమయాన్ని వెచ్చించలేదు. మాగీ ఒక స్కూల్లో ఉపాధ్యాయునిగా ఉద్యోగం చేస్తుంది. రోసీ కోసం ప్రార్థించాలని దేవుడు ప్రేరణనిచ్చారు. గతంలో ఆమెతో ఎన్నడూ ప్రార్థించలేదు. ఫిలిప్పును క్రీస్తు నపుంగకుని యొద్దకు వాక్యానికి అర్థం చెప్పి బాప్తీస్యమునకు నడిపినట్లుగా మాగీని రోసీ యెద్దకు నడిపించారు.

మాగీ ఆలోచనలో పడింది. ప్రార్థన చేసే వాతావరణం తనకు లభిస్తుందా? ప్రార్థన చేయాలని ఆశిస్తున్నానని అడిగితే రోసీ బాధతో సరియైన స్పందన నివ్వగలదా యీ రీతిన

ఆలోచిస్తూ రోసీని చేరింది.

మాగీ, రోసీను చూస్తూ ఆనందంతో వంకర్లు తిరిగిన చేతినందించింది. ఆప్యాయంగా రెండు చేతులలో ఆర్ద్రతలో స్మర్శిస్తూ శ్రమతో తీసికున్న ఆలింగంతో వింతనైన సంతృప్తి మాగీ కళ్ళలో కన్పించింది. రోసీ హృదయము జాలితో, ప్రేమతో చలించింది. సన్నగా ఏడుస్తున్న మాగీని చూచేసరికి, ఏదో చెప్పుకోవాలని తపన కనపర్చింది. నర్స్ సహాయంతో మాగీ ముఖానికి తగిలించిన గొట్టాలన్ని తాత్కాలికంగా తొలగించారు. రోసీ తల్లిదండ్రులు మాగీతోనే ఉన్నారు. మాగీ పెదవులు తాకునట్లు రోసీతన చెవులను ఆనించింది.

మాగీ తన మనస్సులో బాధ గూర్చి చెప్పడం కాదుగానీ మంచి భావాలతో మాట్లాడిన తలంపులు రోసిని ఆశ్చర్యపర్చింది. "మాగీ, నీకోసం నేను ప్రార్ధనచేయనా" అని అడిగితే సంతోషంగా తల ఊపింది. కళ్ళు నీళ్లతో నిండాయి. ఆమెలో ఆత్మీయ తపన, ప్రార్ధన కోరిన ఆశకన్పించింది. పరిశుద్ధాత్మ ఉచ్చరింపశక్యముగానీ మాటలతో ప్రార్ధించిన ఆ ప్రార్ధన ఆమె గుండెల్ని చీల్చుకొని వచ్చిందా అనిపించింది. గంభీరమైన ప్రార్ధనా ప్రభావం ఆనందంతో వింతైన శాంతితో నిండింది. అందరి మనస్సులు తెప్పరిల్లాయి.

మాగీ ప్రార్ధనలోని భావం :

"ప్రభూ, దయతో మాగీని దర్శించండి. మీరు సజీవ దేవుడుగా కనపరచుకోండి. ఆమె హృదయంలో కలవరాన్ని తొలగించండి. ఆమెను నీ శాంతితో నింపండి. ఆదరించండి. నిత్యత్వం గూర్చిన నిరీక్షణనివ్వండి. యేసు ప్రశస్తనామమున ప్రార్ధిస్తున్నాను. ఆమెన్".

అద్భుత అనుభవం పొందిన మాగీ కళ్ళతో వింతకాంతితో ఆశ్చర్యంగా చూస్తూ "ఆహా! నేను ప్రభువును ముఖాముఖిగా చూచాను. క్రీస్తు, నాతో యిక్కడేనిలబడ్డారు. రోసీ కూడా యీ అద్భుత దర్శనము గూర్చి విని, ఆనందంతో ఉత్సాహంతో "ఎంత గొప్ప అనుభవం క్రీస్తు మనకిచ్చారు! విశ్వాస సహితమైన ప్రార్ధనలో యింత శక్తి దాగి ఉందా!

తనకు తానుగా క్రీస్తు ప్రత్యక్ష పర్చుకొని జవాబిచ్చుట వల్ల ధన్యులమయ్యాము" అంది రోసి.

మాగీ, ప్రభువు కన్పించారని చెప్పావు. ఏదో సందేశాన్ని నీకు తెచ్చి ఉంటారు. ఆయన నీపట్ల ఏదో గొప్పకార్యం చేయుటకు యిష్టపడుతున్నారని అర్ధమవుతుంది. యీ అనుభవం కొరకే నన్ను ప్రేరేపించి నీదగ్గరకు పంపారు. యిదే అనుకూల సమయం రక్షణ దినం. నీహృదయాన్ని నీ జీవితాన్ని పూర్తిగా క్రీస్తుకి సమర్పించుకో". అంటూ హెచ్చరించింది. అందరిలో క్రీస్తు అందించిన శాంతి చేరింది.

దేవుని చేతులు మన చేతుల ద్వారా పనిచేస్తాయి. అదే రీతిగా దేవుడు తనను మహిమ పర్చుకుంటారు. ఆతర్వాతే కొన్ని రోజుల మాగీ సజీవంగా ఉండి తనను దర్శించుటకు వచ్చినవారితో తన భర్తతో రోసీ తల్లిదండ్రులతో క్రీస్తు తనకిచ్చిన అనుభవాలన్నీ సాక్షమివ్వడంలో ఆనందించింది.

ఆ తర్వాత పరలోక పిలుపుకై సంపూర్ణంగా సిద్ధపడిన మాగీ ఎంతో ప్రశాంతంగా ప్రభువునందు నిద్రించింది. కొన్ని వారాలు ప్రభువు గొప్ప అనుభవంతో సిద్ధపర్చిన రీతి మాగీ భర్త జార్జిగారు రోసీతో చెప్పారు. మాగీ మరణంతర్వాత అంత్యక్రియలు జరిగే సమయంలో మాగీ భర్త రోసీ చేతులను స్పరిస్తూ, "రోసీ" మాగీని గతంలో నీవు దర్శించి ప్రార్థించగా క్రీస్తు దర్శించిన నాటినుండి మరణము వరకు తన గొప్ప అనుభవాన్ని మాతో పంచుకొని, మమ్ములను ఆత్మీయంగా ఉజ్జీవపరచింది. మా జీవితాలు క్రీస్తును ప్రేమిస్తూ వెంబడించుటకు స్ఫూర్తిని ఉత్సాహాన్నిచ్చాయి. ఆత్మీయ జాలరిగా నిలిచింది. ప్రభువును చేరింది.

నా జీవితం తారుమారు చేసి క్రీస్తు సాక్షిగా నిలిపింది. ఆదైవ ప్రభావం తనతో మాట్లాడిన వారందరినీ స్పష్టంగా తాకింది. నీ ప్రార్ధనలో ప్రభావం, యీ అనుభవాలన్నీ దేవుని మహాకృప స్తుతిస్తూ కీర్తిస్తూ పరలోకానికి ప్రియ యేసు రాజునే చూచినా చాలు మహిమలో నేనాయనతోనుంటే చాలు నిత్యమైన మోక్ష గృహము నందు చేరి భక్తుల గుంపులోకి మాగీని దేవునికి సమీపంగా జీవించాలని ప్రభువునందు నిద్రించుట మాకు దుఃఖం బదులు ఆనందాన్నిచ్చింది. నీవు దర్శించి ప్రార్థించిన దీనిని బట్టి మంచి ఫలితాన్ని దేవుడిచ్చారు. ఆయనకే మహిమ ఘనత చెందుతుంది" అన్నారు.

రోసీ తన వృద్ధాప్యంలో క్రీస్తుకు తన తలాంతులైన ప్రార్ధనచేయుట, శ్రమలో వారిని ఆదరించుట అని గుర్తించింది. వృద్ధాప్యంలో నిరాశలోనున్న వారికి రోసీ స్ఫూర్తికాగలదు.

"యేసుక్రీస్తుని మంచి శిష్యులముగా విశ్వాసంలో సాగెదం" హల్లెలూయా.

# నేను కూడా దేవుని దృష్టిలో ఉన్నానా?

## గంగిరెద్దుల కులం నుండి ప్రపథమంగా మారి దేవుని సేవచేస్తున్న దైవజనుడు

నాపేరు గంగిరెద్దుల జోజన్న నేను విజయవాడలోని గుణదల గంగిరెద్దుల దిబ్బ అనే ప్రాంతంలో నివాసముంటున్నాను. నా స్వగ్రామం గన్నవరం దగ్గర తెంపల్లి. నా తండ్రి పేరు వీరభద్రరావు, నా తల్లి పేరు వీరమ్మ. మేము ఏడుగురు అన్నదమ్ములం. నేను ఐదోవాడ్ని మా కులం గంగిరెద్దులకులం. గనుక మావృత్తి గంగిరెద్దులను తీసుకొని ఊరు ఊరు తిరుగుతు బిక్షం అడుక్కుంటూ జీవించేవాళ్ళం. మాకు చదువు అంటే ఏంటో మాకు తెలియదు. నేను అక్షరం కూడా చదువులేదు. ఇలా జీవిస్తు ఉండగా నేను బిక్షం అడుక్కున్న డబ్బులతో బాగా మధ్యం త్రాగే వాడిని. అప్పుడప్పుడు రాత్రి సమయాల్లో గంగిరెద్దుల ఆటను ప్రదర్శించే వాళ్ళం. మద్యం త్రాగి మా సంగీత వాయిద్యాలు వాయిస్తూ డాన్స్ చేస్తుంటే చుట్టూ మూగిన జన ఆనందంతో కేకలు ఈలలు వేసేవాళ్ళు. మేము మాకున్న జ్ఞానంతో సినిమా పాటలు పాడుతూ మేము మా బూరలు, డోలులు, వాయించుకుంటూ సంక్రాంతి సమయంలో ఇంటింటికి తిరుగుతూ బిక్షం అడుక్కునే వాళ్ళం. వచ్చిన ధనంతో బాగా మద్యం త్రాగి రోడ్డు మీద పడి ఒక పంది ఏవిధంగా బురదలో దొర్లుతుందో నేను అంతకన్నా హీనంగా ఎక్కువగా దొర్లుతూ జీవించేవాడ్ని అందరి లాగానే మేము మా యిష్టదైవమైన గంగానమ్మ దేవతకు, కనకదుర్గమ్మ దేవతకు ఇలా అనేకరకాల విగ్రహారాధన చేసే వాళ్ళం. ఇలా కొనసాగుతున్న నా జీవితంలో 50 వేల రూపాయలు అప్పు చేశాను. ఇలా శాంతి సమాధానాలు సంతోషం లేకుండా జీవించేవాడ్ని. ఒక సారి గుణదలలో జరిగే మేరిమాత తిరునాళ్ళకు నేను నా భార్య యేసుప్రభు ఫోటో ఒకటి కొనుకొచ్చి నా పూజగదిలో మా ఇష్టదైవాలతో

కూడా ఆ ఫోటో పెట్టాము. నేను ఒకరోజు మద్యం త్రాగి పూజ చేద్దాం అని పూజగదిలోకి వెళ్ళాను. అయితే ఆరోజు నా పూజగది అంత భయంకరమైన చీకటి కమ్మివేసింది. కొన్ని క్షణాల తరువాత నా జీవితంలో నేను ఎన్నడూ చూడని గొప్ప వెలుగు నాకళ్ళతో నేను చూసాను. అప్పుడు ఆ వెలుగులో నుండి ఒక స్వరము నాతో "నా కుమారుడా నాకుమారుడా" అని మూడుసార్లు పిలిచింది. ఆ వెలుగులోనుండి నాతో మాటాడారు. నాకు తెలియకుండానే నా పెదవులు హల్లెలూయ అని పలికాయి. ఆ తరువాత నాతో మాట్లాడుతున్న స్వరాన్ని నీవు ఏదేవుడవయ్యా అని అడిగాను. అప్పుడు ఆ స్వరము "నేను నజరేయుడైన యేసును, నేను జీవముగల దేవుడను. ఆకాశమందుగాని భూమి మీదగాని నేను తప్ప ఏ దేవుడను లేడు అని పలికెను. ఆ స్వరం వినగానే నాలో భయము ఆనందం చోటు చేసుకున్నాయి. ఆ రోజు నుండి యేసుప్రభువుని నా సొంత రక్షకునిగా అంగీకరించి మారుమనస్సు పొంది విగ్రహారాధన విడిచిపెట్టి ఆ తరువాత ఒక సహోదరి ద్వారా మేము పెంతెకోస్తు ప్రార్ధన మందిరానికి వెళ్ళాం. అక్కడ జరిగిన సభలలో నేను నాభార్య బాప్తిస్మం పొందాము. ఆ తరువాత యేసుప్రభువుని అంగీకరించినందుకు మాకులంవారు మమ్ముల్ని వెలివేశారు. అయినా యేసయ్యను మాత్రం విడిచిపెట్టలేదు. కొంతకాలం తరువాత ప్రబువు తన సేవకు పిలిపించుకున్నారు. ఆ సేవా దర్శనంతో నేను మొదటిగా మా గంగిరెద్దుల కులం మధ్యలోనే సేవా ప్రారంభించాను. వారికి సువార్తను ప్రకటిస్తున్నాను. ఇప్పటికి అనేకులు మార్చబడ్డారు. సంఘు ప్రారంభం అయింది. దేవుడు తన శక్తితో అనేక కార్యాలు మా ద్వారా జరిగించారు. అలా ప్రభువు వాడుకుంటున్నారు. ఇప్పటికి అనేక గ్రామాలలో, అనేక పట్టణాలలో నా రక్షణ సాక్షం చెబుతూ సువార్త ప్రకటిస్తూ ఉన్నాము. మా పరిచర్యలో కొన్ని ఆర్ధిక అవసరతలు ఉన్నాయి. వాటి కోసం మా పరిచర్యకోసం మీరు అనుదినం ప్రార్ధించండి. నాకు నలుగురు పిల్లలు. నలుగురికి వివాహం జరిగింది. ఇద్దరు ఆడపిల్లలు, ఇద్దరు మగపిల్లలు. నాపెద్దకుమారుడు (ఇస్సాకు) కూడా రక్షింపబడినాడు. సేవకు సమర్పించాను. ఇద్దరము కలిసి సేవ చేస్తూ ఉన్నాము. ఇంకా బలంగా దేవుని చేతిలో వాడబడాలని మా కొరకు ప్రార్ధించండి. మీ సంఘాలలో, కూటాలలో, సభలలో సాక్ష్యం వినిపించాలంటే నా అడ్రసుకు సంప్రదించండి.

**పాస్టర్ కొలుసు జోజన్న**

**జెహోవాషమ్మా ప్రార్ధనా మందిరం**

**డోర్.నెం.50-10-9, గంగిరెడ్డుల దిబ్బ,**

**గుణదల, విజయవాడ-8, కృష్ణాజిల్లా.**

**సెల్ : 9849965992**

## స్వస్థతనిచ్చి స్వకీయునిగా నన్ను సంరక్షించిన యేసునా ప్రభువు.

వై : రమణ, విజయవాడ.

నా పేరు యల్లవి రమణారావు. మేము మొదటి నుంచి విగ్రహా ఆరాధికులము. మేము (మాకుటుంబ సభ్యులు) విగ్రహ ఆరాధన వదిలి, ఏసుప్రభువు వారిని నమ్ముటకు గల కారణం నాయొక్క సాక్ష్యం. ఈ నాఅద్భుత అనుభవం నా సాక్షాన్ని మీ ద్వారా మీ ముందు ఉంచుటకు నేను ఎంతో సంతోషపడుచున్నాను. నా యొక్క గొప్ప దేవునికి వందనాలు తెలియచేసుకుంటున్నాను.

సాక్ష్యం : నేను విగ్రహ ఆరాధన చేసే సమయంలో నాకు ఎటువంటి మనశ్శాంతి లేకుండా, ఆరోగ్యపరంగా, ఆర్ధికంగా చితికిపోయి ఎంతో ఆవేదనకు గురయిన్నాను. అదే సమయంలో నాకు కడుపులో నొప్పి వచ్చి నేను డాక్టరుని సంప్రదించగా, నీకు కడుపులో గ్యాస్ పెరిగి తద్వారా కిడ్నీలో రాళ్ళు ఏర్పడి దానివలన నీకు కడుపులో నొప్పి వస్తుంది. దీనికి ఆపరేషన్ చేసి, రాళ్ళు తొలగిస్తే ఆ నొప్పి తగ్గుతుంది అని చెప్పినారు. అప్పటికే ఆర్ధికంగా చితికిన నేను ఏమి చెయ్యాలో తెలియని స్థితిలో ఉన్న నాకు (నిర్మల) అను విశ్వాసి వచ్చి నాకు ప్రార్ధన చేసి "నీవు ప్రభువు అయిన ఏసుని నమ్ముకో, నీకు అంతా మంచి జరుగుతుంది" అని చెప్పి వెళ్ళిపోయింది. కాని ఆ విషయాన్ని నేను పెద్దగా పట్టించుకోలేదు. నా కడుపులో నొప్పి ఇంకా ఎక్కువ అయింది. అదే సమయంలో ఆ విశ్వాసి మరలా వచ్చి నాకు ప్రార్ధన చేసి,గాస్పల్‌హాలులో జరుగుతున్నటువంటి కూటములకు నన్ను బలవంతంగా తీసుకువెళ్ళి, కూర్చోపెట్టింది.

అలా నాలుగు దినములు గడిచిన పిమ్మట, నా ఆరోగ్యంలో తేడా గమనించిన నేను, నా యొక్క బాధను, ప్రార్థన ద్వారా ప్రభువు అయిన యేసుక్రీస్తువారికి విజ్ఞాపన చేసారు. తెలియచేసినారు. నా మొర ఆలకించి ప్రభువు నాకు ఎటువంటి ఆపరేషన్ లేకుండా నా కిడ్నీలో రాళ్ళు తొలగించినారు అని చెప్పుటకు ఎంతో సంతోషిస్తూ, భారంగా ప్రార్ధన ద్వారా దేవునికి వందనాలు తెలియచేసుకుంటున్నాను.

ఆ విధంగా దేవుని నమ్మినటువంటి నేను నా భార్య, కుమారులతో కలిసి విగ్రహ ఆరాధన పూర్తిగా వదలి ప్రభువువారి సన్నిధిలో గడపాలని నిర్ణయించుకున్నాము. అటువంటి సమయంలో మాకు కృపానిధి సంఘంలోని సభ్యులు,వారు మీరు, “మా సంఘానికి రండి, మీకు ఎన్నో అద్భుత కార్యక్రమాలు జరుగుతాయి” అని మాకు చెప్పి మా కుటుంబ సభ్యులను కృపనిధి సంఘానికి నడిపించినారు. అలా ఆ సంఘంలో చేరిన పిమ్మట, పాస్టర్ జేకబ్‌జాన్‌గారి ఆశీస్సులలో వాక్య పరిచర్య, పార్ధనల ద్వారా బాప్తీస్మం తీసికున్నాము. మేము దావీదు, రూతు, కరుణకుమార్ అను నామకరణంతో పేర్లు మార్చుకొన్నాము. కృపనిధి సంఘంలో ఆత్మీయంగా స్థిరపడ్డాము.

ఈ కృపనిధి సంఘంలో చేరినటువంటి నాకు దేవుడు అన్ని విధాలా మమ్ములను దేవుడు దీవించి ఒక గృహమును అనుగ్రహించారు. అంతేకాకుండా నా కుమారుని సన్మార్గంలో నడిపించి, నాయొక్క కుమారునికి దేవునిలో రక్షణానుభవాన్ని పొందినటువంటి బిడ్డలో వివాహం జరిపించారు. అంతేకాకుండా, ఒక్క పూట నడిచే వ్యాపారంలో రెండుపూటలా కొనసాగేలా దీవించి వ్యాపారమును అభివృద్ధి పరచినాడు. దేవుని దీవెనఫలంగా నాకుమారునికి ఒక బిడ్డను ప్రసాదించినారు. మమ్ములను క్రీస్తుప్రేమతో, విశ్వాసముతో అభివృద్ధినిచ్చి క్రీస్తులో ఆనందము, తృప్తి శాంతినిస్తున్నారు. అపో 2:42

క్రైస్తవ విశ్వాసానికి ప్రార్ధన వాక్యధ్యానము, సహవాసం రొట్టె విరిచు అనుభవాలు ఎడతెగక ఉండాలి. కృపానిధి సంఘలో మేము ఉపవాసకూడికలు, సంఘారాధన కార్యక్రమంలో విలువైన దైవవాక్యాన్ని దైవజనుని ద్వారా ప్రభువే మాకందించి విశ్వాసంలో బలపడి క్రీస్తును హత్తుకొని జీవించే కృపనిస్తున్నారు.

మ బంధువులంతా ఈ క్రీస్తు ప్రేమనురుచి చూచి క్రీస్తును నమ్మునట్లు దయతో ప్రార్ధించండి. దేవునికే మహిమ. ఆమెన్.

## ఏ అర్హత లేని నన్ను అద్భుత స్వస్థతలో ఆదుకున్న ప్రభువు అనుచరుడను.

*By : ప్రసాదరావు, విజయవాడ.*

ప్రభువు గొప్ప కృపను బట్టి నా జీవిత సాక్షాన్ని మీరంతా చదువుటకు అవకాశమిచ్చిన మహిమా స్వరూపుడైన యేసు క్రీస్తుకు నా స్తుతి, కృతజ్ఞతలు.

మాది విజయనగరం జిల్లా, హిందువుగానే పెరిగాను. విజయవాడలో సీతన్నపేటకు మా నాన్న తరలివచ్చారు. అయితే నా చిన్న తనంలోనే నేను మా నాన్నను కోల్పోయాను. నాన్న సంరక్షణ లేని నాకు లేని దురభ్యాసం లేదు. సిగరెట్లు, త్రాగుడు, పేకాట యింకా ఎన్నో పాపాల ఫలితంగా ఘోరవ్యాధి నన్ను సోకింది. బైబిలు గ్రంథంలో "అపవిత్రుడను అంటరానివాడనని పాలెం వెలుపల అరచి గోలపెట్టు వ్యక్తులలో ఒకడిగా నిలిచాను". నా తల్లి కూలిపని చేసికొని నన్ను పోషించేది.

కుష్టు వ్యాధి అతి భయంకరమైనది. నా శరీరంలో అవయవాలలో కలిగిన పుండ్లు రసికారుట, చేతులు, చెవులు ముక్కు వాసిపోవుట, నాలో యీ వ్యాధి లక్షణాలను చూచి నా బంధువులు స్నేహితులు, ఇరుగు పొరుగువారు నన్ను అసహ్యించుకొని చూడడానికి యిష్టత చూపలేని దౌర్భాగ్యపు జీవితం కల్గియున్నాను.

ఒక స్త్రీ నన్ను చూస్తూ "ఈ వ్యాధి సరియైనది కాదు. వాడు తిన్నకంచం, గ్లాసును ఎడంగా పెట్టాలి. ఎవరూ తాకరాదని హీనపర్చింది.

నా జీవిత పరిస్థితికై ఎంతో దు:ఖంలో వేదనతో మానసికంగా శారీరకంగా కృంగిపోయాను. ఒంటరివాడనయ్యాను. నాతో మాట్లాడేవారు కరువయ్యారు. నాకు చావే శరణ్యమని తలంచాను. రైలు క్రిందపడి ఆత్మహత్య చేసికోదలచాను. ఆరాత్రి నల్లమందు, గంజాయి, సారాయి విపరీతంగా సేవించాను. రైలు కూత విన్పించింది.

ఇక బయలుదేరాలని వెళ్ళు సమయంలో, నాలో నాకే ఒక ఆలోచన కల్గింది. "నీవు చనిపోవద్దు, ఒకసారి మీ అక్కతో మాట్లాడు, నిద్రలేపు" అని ప్రభోదన కల్గింది. వెంటనే అక్కను లేపాను. అక్కకు యేసు గూర్చి తెలుసు. "తమ్ముడా, యిప్పటి వరకు అనేక దేవతలకు మ్రొక్కాము. వాటినే పూజించాము. ఎవరూ మనకు సహాయపడలేదు. ఈ పరిస్థితులలో యేసు ప్రభువును నమ్ముకో. ఆయన కుష్టు రోగులను ప్రేమతో పరామర్శించి స్వస్థ పరిచినట్లు బైబిలులో ఉన్న సువార్త విన్నాను. ఆయనే ఆరోగ్యమిస్తారు" అని చెప్పింది. అసహాయస్థితిలో నా అక్క మాటలు ఆదరణనిచ్చాయి.

పాయకాపురంలో దైవజనులు బొడ్డిపోగు వందనము అయ్యగారి చర్చికి వెళ్ళాను. నా పరిస్థితి అంతా చెప్పాను. "ప్రసాద్‌గారూ, దేవుడు, ప్రేమామయుడు. నీగత పాపాలన్నీ ఆయన చెంతచేరి ఒప్పుకుంటే, ఆయన క్షమించి మిమ్ములను శారీరకంగా మానసికంగా స్వస్థపర్చి ఆదరిస్తారు. ప్రార్ధన చేయుట ఎట్లనగా, స్వంత స్నేహితునితో మనస్సు విప్పి చెప్పుకోవాలి. అది చేయండిచాలు" చెప్పారు.

నాకిక పరిస్థితి అర్థం చేసికొని వారు చెప్పినట్లు కన్నీటిలో నేను ప్రభువును ప్రార్థించసాగాను. ఒక వ్యక్తిగా ఎదురుగా కుర్చీలో కూర్చుని వింటున్నారన్న భావంతో మనస్సువిప్పి నా గోడంతా వివరించుకొనే సమయంలో గొప్ప వెలుగుతో క్రీస్తు ప్రత్యక్షతను మొదటిసారిగా చూచి ఆశ్చర్యపడ్డాను.

నా పాపాలన్నీ క్షమించబడ్డాయన్న స్థిరనిశ్చయతనాలో కల్గింది. ప్రభువు సూటిగా నాకు దర్శనమిచ్చారు. మనము పాపము లేనివారమని చెప్పుకొనినయెడల, మనలను మనమే మోసపుచ్చుకొందుము. మరియు మనలో సత్యముండదు. మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల ఆయన నమ్మదగినవాడు నీతిమంతుడను గనుక ఆయన మనపాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రంగా చేయును.

ఆరోజే ప్రభువు నాకొక దర్శనాన్ని ఇచ్చారు. పై నుండి ఎన్నో కాగితాలు నా చేతికి అందుతుండగా ఆ కాగితాల్లో గత జీవితంలో నేను చేసిన ప్రతి చిన్న పాపము జాబితా నాకందించారు. నేను వాటిని ఒప్పుకున్నాను. నేనయితే మర్చిపోయాను గాని నా గతంలో ప్రతి సంఘటన ఆయన గుర్తు చేస్తూ కాగితంలో వ్రాసి ఉంచారు. బాల్యదినము నుండి నా జీవితం ఆయన చేతిలో లిఖించబడుట చూచి చాలా ఆశ్చర్యపడ్డాను.

ప్రతి వ్యక్తి అది గుర్తించగల్గితే పాపము యెడల భయం అసహ్యత కలిగి దేవుని వైపు చూచు అవకాశం ఉంటుంది.

నేను ఆరాధించిన హిందూ దేవతల విగ్రహాలన్నీ కన్పించాయి. శివుడు, కనకదుర్గ, రాముడు దేవతలను చూచిన తర్వాత, నాలో నేను ప్రశ్నించుకున్నాను.

“ఎవరు నిజమైన దేవుడు? నేనెట్లు నమ్మగలను?” వెంటనే క్రీస్తు ప్రభువు ప్రత్యక్షమయ్యారు. ఆయన హృదయంలో నుండి వెలుగు ప్రసరించుట చూచాను. విగ్రహాలన్నీ మాయమయ్యారు. ఒక క్రీస్తే నిజదేవుడని గ్రహించాను. ఆదర్శనములో ఒక వ్యక్తి వినయంతో మోకరించి ప్రార్థించుట చూచాను. ఆ వ్యక్తి తలపై చేతులుంచి క్రీస్తు ప్రభువు దీవించునట్లుగా చూచాను. నన్ను ప్రార్ధన చేసికోవాలని, వాక్యం చదివి ధ్యానించాలని దైవజనుడు ప్రార్ధన చేయునపుడు మోకరించాలని కూడా తెల్పారు.

దేవుని సన్నిధిలో ఊరకయే ఉండరాదు అనికూడా తెల్పారు. వెంటనే ప్రార్ధన చేయుటకారంభించాను. నా గుండెలోతుల్లో నుండి గత అనుభవాలలో చేసిన పాపాలన్నీ కన్నీటితో ఒప్పుకొనసాగాను. “బైబీలు వాక్యాధారంగా,

“అటువలె ఆత్మీయ మన బలహీనతను చూచిసహాయము చేయుచున్నాడు. ఏలయనగా మనము యుక్తముగా ఎలాగు ప్రార్దన చేయవలనో మనకు తెలియదుగాని, ఉచ్చరింపశక్యము గాని మూలుగులతో ఆత్మతానే మన పక్షముగా విజ్ఞాపన చేయుచున్నాడు.

ఆ రాత్రి ప్రార్ధనలో నాకు తెలియకనే పెద్ద శబ్ధముతో “దేవా పాపినైన నన్ను కరుణించుము అని ప్రార్ధించసాగాను. వెను వెంటనే గొప్ప దర్శనముతో ప్రభువు నన్ను అత్యానందభరితుడ్ని చేసారు.

“నేను కూరూపిగా మురికిగా నున్న వస్త్రాలలో నిలిచాను. అది ఒక చీకటిగుహ అకస్మాత్తుగా క్రీస్తు ప్రత్యక్షమైనంతనే వింతైన కాంతితో ఆ గుహ వెలుగులో నింపబడింది. ప్రభువు ప్రేమతో నన్ను సమీపించి నన్ను ముట్టి గానే నా స్థితి గతిని మార్చివేసారు.

నా మలిన వస్త్రాలు తీసివేసి ధగధగ మెరిసే తెల్లని వస్త్రాన్ని ధరింపచేసారు. పై నుండి క్రింది వరకు ఒకే రీతిగా ఉంది. నన్ను ఆప్యాయతతో తాకి, నా కుడి హస్తాన్ని పట్టుకొని మధ్యాకాశములోనికి తీసికొనివెళ్ళారు. మృదుమధుర స్వరంతో నాతో మాట్లాడారు. “నాకుమారుడా, నీవు సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికిని సువార్త

ప్రకటించు నీవు సాక్షిగా ఉండు. నేను నీకు తోడైయుంటాను. మరొకసారి నిన్ను మధ్యాకాశానికి తీసికొని వెళ్తానని చెప్పారు. నన్ను తిరిగి క్రిందికి తీసుకొనివచ్చారు. ఆయన చేతిలో విత్తనాలున్నాయి. ఆ విత్తనాలన్నీ నాకిచ్చి విత్తమని చెప్పారు. ఆ దర్శన ఫలితంగా ఆయన నా జీవితాన్ని మార్చారు. ఆ ప్రభువు అమూల్య రక్తంతో నన్ను కడిగి నాకు చెప్పనశక్యమైన మహిమాయుక్తమైన సంతోషమును, ఆనందమును నాకిచ్చారు. నా చీకటి బ్రతుకును, పాత రోత జీవితాన్ని మార్చివేసారు. నూతన హృదయాన్నిచ్చి మార్పు గల మారుమనస్సు అనుభవాన్ని ప్రసాదించారు. క్రీస్తుకే సమస్త ఘనత, మహిమ ప్రభావాలు కల్గు గాక. కాగా ఎవడైనను క్రీస్తునందున్నయెడల వాడు నూతనసృష్టి పాతవి గతించెను. ఇదిగో క్రొత్తవాయెను. సమస్తమును దేవుని వలనైనవి. ఎంతో ఉత్సాహంతో ఆనందంలో బైబిలు చదువుట ప్రార్థిచుటలో నా సమయాన్ని వెచ్చించుటకారంభించాను.

అనేక దర్శనములనిచ్చి ఆత్మీయంగా నన్ను బలపరిచారు. నా యవ్వన ప్రాయంలో వివాహము గూర్చి నేను తలంచకమునుపే దర్శనములో ఒక స్త్రీ పురుషులను మెడలో దండలతో నిలిచియుండుట చూచాను. ముఖములు రెండు మరుగైయున్నాయి. “ప్రభువా, మీరు చూపించిన యీ దర్శనానికి అర్థం తెలుపండి బయలుపర్చండి” అని ప్రాదేయపడి ప్రార్థించాను.

ఆమెను నేను పెండ్లి చేసుకొనబోవు స్త్రీగా బయలుపర్చారు. నా భార్యాశిరోమణిని దర్శనము ద్వారా ప్రభువు నాకు చూపించారు. స్తోత్రం హల్లెలూయ. అయితే యీ విషయం నేనెవరితోనూ చెప్పలేదు.

సరిగ్గా ఆదే రోజుల్లో నా భార్య శిరోమణికి కూడా దర్శనం చూపించారట. కుష్టు వ్యాధిగల వ్యక్తిని నేనెట్లు పెండ్లి చేసికోగలను? అని దేవునికి చెప్పిందట. “అమ్మా శిరోమణీ, నీవు ప్రసాదును వివాహము చేసికోవాలి. లేనిచో, ఆ కుష్టువ్యాధి నీకు రప్పిస్తాను” సరే ప్రభువా నేను వివాహమునకు అంగీకరిస్తున్నాను. అయితే ప్రసాద్ గారికి తిరిగి యీ వ్యాధి తిరగబెట్టినచో నా గతి ఏమి? నా భవిష్యత్తు ఏమగును? అని చెప్పారు. అమ్మా, నేను సర్వశక్తి మంతుడను నా మాటకు తిరుగులేదు. ఈ వ్యాధి ఎన్నటికీ రాదు. నమ్ము అన్నారు. ద్వితియోపదేశకాండము 28 అధ్యాయములో 1–14 వచనాలలోని వాగ్దానాలన్నీ నాకిచ్చారు. నాకు భార్యగా, ప్రేమగల, భక్తిగల దయగల

భార్య శిరోమణిని నాకు సహకారిగా దేవుడే బహుమతిగా అందించారు. దేవునికే వందనాలు.

దైవజనులు గాస్పెల్ హాలు ప్రీచరు గారు, జస్వంతరావు గారు మా యిద్దరి పరిశుద్ధ వివాహాన్ని జరిపించారు. నరుల హృదయం కేవలము చెడ్డవి. వారి ఊహాలు చెడ్డవి. గనుక మమ్ములను మా వివాహాన్ని అభినందించుటకు బదులుగా మీ జబ్బు పరిస్థితి తప్పక మీకు కలిగే సంతానానికి సంక్రమిస్తుంది. చూచుకోండి" అంటూ మనస్సు గాయపర్చేవారు, హేళన చేసేవారు.

జనులు మమ్ములను నిందించి హింసించి మీమీద చెడ్డమాటలు పలుకునపుడు మీరు ధన్యులు. సంతోషించి ఆనందించుడి. పరలోకమందు మీ ఫలము అధికమగును. మేము దేవుని వైపు చూస్తూ విశ్వాస యాత్రను కొనసాగించాము. సర్వశక్తిగల దేవుని మహిమనుకన పరచుటకే చక్కని పాపను ప్రధమ పుత్రికగా మాకిచ్చారు.

మా పాపకు ఏ పేరు పెట్టాలో తెలియలేదు. వినయంతో 3 నెలలుగా ప్రార్థించాము. ఒకరోజు ప్రభువు నిలువైన దర్శనమిచ్చారు. ఒక కాంతివంత మైన జ్యోతి వెలుగులో కదులుచూ నన్ను సమీపించింది. దేవుడు ఈ జ్యోతి ద్వారా 'జ్యోతి' అనే పేరు పెట్టామని హెచ్చరించారు గ్రహించాను. వెంటనే, "ప్రసాద్, నీబిడ్డకు జ్యోతి అనే నామకరణం చేయి" అన్నారు. ప్రభువే స్వయంగా నా అవసరాల్ని కనిపెట్టి, నాకాలోచన కర్తయై బోధించి నడిపిస్తున్నారు. నాకు తరువాత పుట్టిన బిడ్డకు కృపావతి కృప గలది అనే భావంగల పేరిచ్చారు. మూడవ సంతానం మగబిడ్డ కాగా, నిత్యానందం అని పేరు పెట్టారు. నిజంగానే మా గృహంలో నిత్యము ఆనందము సంతోషం తాండవిస్తూనే ప్రభువు స్తుతించసాగాము. నాల్గవ సంతానం అమ్మాయి గనుక శాంతితో దేవుడిచ్చిన శాంతితో మమ్ములను నాటి నుండి నేటి వరకు నడిపించుచున్న ప్రభువుకే మహిమ ఆఖరి పాప పేరు 'శాంతి'.

పాపకూపములో నశించిపోవుచున్న నన్ను వెదకి రక్షించి, నా జీవితంలో చీకటిని పారద్రోలి, వెలుగుతో నింపి ఒక జ్యోతిని వెలిగించారు. కేవలము ఆ ప్రేమగల దేవుని ఉచిత కృపవల్ల నిత్యము ఆనందంతోను, శాంతి సమాధానంతో దేవుడు వర్ధిల్లచేశారు.

ఆయన మహాకృప దయను బట్టి ఉన్నతమైన పిలుపునిచ్చి ఆయన పాదసేవ

చేసికొనే భాగ్యాన్నిచ్చారు. నేడు విజయవాడలో సత్యనారాయణపురము, రాజారాజేశ్వరీపేట, వాంబేకాలనీలో సత్యసువార్తను జరిగించు భాగ్యమిచ్చారు. నా సేవలో మంచి ఫలితాలను చూపించి ప్రభువే మహిమ పర్చుకుంటున్నారు.

అనేక మంది రోగులు స్వస్థపడుచున్నారు. సైతాను శక్తుల నుండి విడుదల పొందుచున్నారు. సంతానం లేనివారికి మంచి బిడ్డలను ప్రసాదిస్తున్నారు. ఎంతో మందికి ఆత్మీయ రక్షణనను గ్రహిస్తున్నారు. ఆయనకై స్తుతి మహిమ ఘనత ప్రభావము చెల్లునుగాక అని స్తుతిస్తున్నాను.

నా పెద్ద కుమార్తె జ్యోతికి మంచి విశ్వాసాన్నిచ్చారు. దర్శనములనిచ్చి ఆత్మీయంగా బలపరిచారు. వాగ్దానాలను పట్టుకొని విశ్వాసంతో యవ్వనకాలంలో ప్రభువుని ప్రేమించుటను బట్టి దేవుడే తనకు ప్రభువుని ప్రేమించే మంచి విద్యావంతుల కుటుంబంలో నా బిడ్డను చేర్చుట, కేవలము ప్రభువు అపారకృప అని భావిస్తూన్నాను. యిరు పక్షముల కుటుంబాలు దర్శనాల ద్వారా ప్రార్ధన నడిపింపుతో నా కుమార్తె జ్యోతి వివాహాన్ని దేవుడే నిర్ణయించి అతి వైభవంగా, సాక్ష్యార్ధంగా ది.11.02.2008 జరిపించారు. నా విశ్వాస జీవితంలో నన్ను బలపరిచి ధైర్యపరచిన దైవజనులు వందనముగారు, మరియమ్మ గారు గాస్పెల్ హాలు అధ్యక్షులు బందెల యేసు పాదంగారు, జస్వంతరావు గార్లకు నా హృదయాపూర్వక కృతజ్ఞతలను యీ సాక్షము రూపంగా అంద జేస్తున్నాను. ప్రప్రధముగా నా సృష్టికర్త రక్షకునికే స్తుతి మహిమ ఘనత సదా చెల్లు గాక దేవునికి స్తుతిస్తోత్రములు.

“ పాడెద హల్లెలూయా – మరనాతా హల్లెలూయా
సదా పాడెద హల్లెలూయా – ప్రభుయేసుకు హల్లెలూయా
స్తోత్రం చెల్లింతును – యేసునాధుని మేలుతో తలచి
ఎల్లప్పుడుస్తుతి చెల్లిస్తాను. ఆమెన్.

## ముస్లిం మతంలో నుండి మారిన జీవితంలో మార్పులేని క్రీస్తుప్రేమను పొందాను.

ఎస్తెరు గుల్షన్ (ఫాతిమా), పాకిస్తాన్.

నిష్ఠ గల చందనాచారాలతో గొప్పవంశంతో, ధనవంతుని యింటిలో జన్మించాను. నా పేరు గుల్షన్ ఫాతిమా. మాది పాకిస్తాన్. ముస్లిం వారంతా దేవుడు (అల్లా) గా పూజించే మహమద్ అల్లుడు ఆలీగారి వంశీయురాల్ని.

బాల్యంలో పసిపిల్లగా 6నెలల ప్రాయంలో నాకు విషజ్వరం సోకింది. దాని ఫలితంగా ఎడమకాలులో జీవం లేక పెరుగుట ఆగిపోయింది. అనగా చచ్చుబడిపోయింది.

ప్రపంచవ్యాప్తంగా ప్రముఖవైద్యుల వైద్యమేమీ ప్రయోజనం పొందలేని నిస్సహాయురాలిగా మిగిలాను.

నా యవ్వన ప్రాయం అనగా 18 సంవత్సరాల వరకు నాకు సరియైన నడకలేదు. మా మతంలో అయిదు నిష్టలు గల ఆచారాలను క్రమంగా పాటించేదాన్ని గొప్పగౌరవంతో, నమ్మకంగా దేవుని స్మరించేదాన్ని. పరిశుద్ధ ఖురాను, అరాబిక్ భాషలోనే కాక ఉర్దూలోనే చదివేదాన్ని. నాయింటికి వచ్చి విద్యాభ్యాసం చేయు ఉపాధ్యాయుల పరిచర్య పొందగల ఆర్థిక స్థోమత ఉంది. గనుక ఎన్నో ఐశ్వర్యాలన్నీ ఉండేవి. ప్రతీక (Ragat) ఆరాధన అవలంభించేదాన్ని. 1996 సంవత్సరంలో నా తండ్రితో (హాజ్) తీర్థయాత్రకు ప్రయాణమయ్యాను. నాకు బాల్యంలోనె తల్లి మరణించింది. నా అక్క, తోబుట్టువులు నాన్నగారు నన్ను అతిగారాబంగా చూచుకొనేవారు. నాకు పరిచర్యకై

యిద్దరు అమ్మాయిలు నిత్యమూ, నా నిత్యావసరాలన్నీ గమనించి పనులన్నీ చేసి పెట్టేవారు. మక్కా, మదీనా, మహమద్దీయుల పుణ్యస్థలమైనందున తండ్రి చెలికత్తెలతో ఆ ప్రాంతాన్ని దర్శించినను నేను ఆశించిన స్వస్థత పొందలేదు. ఆ పుణ్యస్థలము గూర్చిన సంపూర్ణ వివరాలన్నీ నా స్వీయచరిత్రలో వ్రాసికోగల్గాను. 1968 సం॥రంలో నా తండ్రి మరణం నన్ను కృంగదీసింది. నా తండ్రి మతబోధకుడు, పీర్ అంటారు. నా గుండె పగలిపోయింది. నిరాశ ఆవరించింది. తల్లి లేనిలోటు నాన్న ప్రేమలో మర్చిపోయాను. యీ అనుభవం వల్ల నా గుండె భారం ఎక్కువైనందున ఆత్మహత్య నాకు సరియైన జవాబుగా గ్రహించాను. యేసుక్రీస్తు ఎవరో నాకు తెలియదు. మహమద్దీయ మతంలో మక్కా మదీనా పుణ్యక్షేత్రంలో నాకు పుణ్యం లభించగలదనే ఆశ కూడా నిరాశగా మారింది.

అట్టి అసహాయస్థితిలో నుండగా నిజమైన దేవుడు ఎవరో తెలియని స్థితిలోనున్నాను. అకస్మాత్తుగా ఒక మెల్లని స్వరాన్ని విన్నాను. “నిన్ను మరణానికి అప్పగించను.

నీ జీవితాన్ని నేను సంరక్షిస్తాను”. జవాబుగా నేను మాట్లాడాను.

“నేను అంగవైకల్యంతో జీవించే అసాధారణ జీవితం జీవిస్తున్న అభాగ్యురాలను. నా తండ్రికూడా నాకు దూరమయ్యాడు. నేనెందుకు బ్రతకాలి? మరొకసారి అదే తీయని స్వరం పలికింది. “గ్రుడ్డి వారికి కన్నులనిచ్చేదెవరు? రోగులను బాగుచేసేదెవరు? కుష్టురోగులను ప్రేమించేదెవరు? చనిపోయిన వారిని బ్రతికించిందెవరు? ఆ క్రీస్తును నేనే ఖురానులో నా మాటలు వ్రాయబడ్డాయి. నీకు తెలియదా? యిదే మాటలు స్పష్టంగా ఖురానులో నేనుచదివాను.

మరలా ఆ స్వరం నాకు గుర్తుచేసింది. సుర మరియాం చదువమ్మా. దేవునిదూత మరియామ్‌తో చెప్పిన మాటలు గుర్తుంచుకో.

అమ్మా, నీవే సందేశాన్ని బట్టి అల్లా పంపారని ఆనందిస్తావు. ఆయన పేరు క్రీస్తు. మరియ కుమారుడు” ఈ మాటలు ఖురానులోగలవు.

ఈ లోకంలోనే గొప్పవాడు. కానీ రాబోవు లోకానికి కూడా గొప్పదేవుడు. అల్లా కృప నీకు ఎల్లప్పుడు లోడుగా ఉంటుంది. నమ్ము

అంతేకాదు సురా ఇమ్రాన్ అనే మతగ్రంథంలో అల్లా కృపవల్ల గ్రుడ్డివారు

చూపుపొందుతారు. కుష్ఠు వారిని బాగుచేస్తాను. మరణించిన వారికి జీవమిస్తాను. నేను తిరిగివస్తాను". నేనే సజీవుడైన క్రీస్తును."

ఎంతో స్పష్టంగా వివరంగా అర్ధం చేసికోగల మంచిమాటలను నేను నమ్మాను. నాలో నూతన నమ్మిక నిరీక్షణ కల్గాయి. క్రొత్త భావాలతో దీర్ఘాలోచనలో పడ్డాను. ఎన్నో గొప్పకార్యాలను గూర్చి వివరించబడిన క్రీస్తు వివరాలు గుప్తంగా దాగబడినవెందుకు? మరెక్కువ వివరాలు క్రీస్తును గూర్చి ఎట్టు తెలుసుకోవాలి? అనే తపనతో ఆరంభమైంది. యెహో 11:40

నమాజ్ ద్వారా విశ్వాసంతో క్రీస్తును ప్రార్ధించుటకారంభించాను. క్రీస్తును ప్రార్ధించుటకారంభించాను.

"యేసు దేవా, నీవెందరినో స్వస్థపరిచావు. నేటికి సజీవంగా ఉన్నావు. నేను నిన్ను నమ్ముతున్నాను. దయతో నన్ను కనికరించి స్వస్థపర్చండి" నేనీరీతిగా మూడు సుదీర్ఘ సంవత్సరాలు ప్రార్ధించాను. ఎట్టి అవిశ్వాసాన్ని దరిచేరనీయలేదు. పట్టుదలతో, ఆసక్తితో, రాత్రివేళ, గోజాడుచు, కన్నీటితో ప్రాధేయపడేదాన్ని నాకు మరపురాని అద్భుతమైన రోజున ఉదయాన్నే 3 గంటల సమయంలో గుండెభారంతో దు:ఖంలో ప్రార్ధిస్తుండగా నేను నా గదిలో తలుపులు మూసికొని ఉండగా ప్రకాశమైన వెలుగు గదంతా ఆవరించుట చూచాను. ఆ వెలుగు ఉనికిని వర్ణించుటకు నాకు మాటలు లేవు.

క్రీస్తు తన పన్నెండు మంది శిష్యులతో వెలుగ మధ్యలో ప్రత్యక్షమగుట స్పష్టంగా చూచాను. చాలా భయం, ఆవరించి, సన్నగా వణుకుచున్న నన్ను మెల్లగా సమీపించారు.

"భయపడకు నేనే యేసును. నీవులేచి నా దగ్గరకురా" అనే మాట క్రీస్తు నన్నుద్దేశిస్తూ గంభీర స్వరంతో నిండు ఆప్యాయతతో పిలిచారు. నా కాలిలో సంచల మారంభమైంది. అద్భుతశక్తి నన్ను తాకింది.

ప్రతి అణువులో నూతన శక్తి విస్ఫోటమును పోలి విస్తరించి, నూతన బలం పుంజుకున్న పాదాన్ని కదిలించింది. నిర్జీవమైన చలనం లేని కాలితో సంచలనాన్ని నేననుభవించసాగాను. గత 18 సుదీర్ఘ సంవత్సరాల అనుభవంలో నిర్భయంగా ఎడమ కాలిలో సత్తువను బట్టి దానిని లేపి నేలపై మోపసాగాను.

హల్లెలూయా! ఎంత గొప్ప అద్భుతము! కుంటివారిని బాగు చేయు క్రీస్తు గ్రుడ్డివారికి చూపిచ్చు క్రీస్తు నిజముగా సజీవుడైన యేసుక్రీస్తే! ప్రప్రధమంగా బలహీనంగా ఒక్కొక్క అడుగువేస్తూ ఆ తర్వాత ఒక్కసారిగా పరుగుపరుగున క్రీస్తును చేరి ఆయన పాదాలను ఆప్యాయంగా స్పర్శించాను.

ఆ తర్వాత పాదాలను గట్టిగా పట్టుకొని స్తుతించసాగాను. ఆ క్షణంలో, సూర్యకాంతి ప్రకాశమానతేజస్సుతోపాటు, చంద్రకాంతికలబోసిన గొప్ప వెలుగుతో క్రీస్తును గూర్చిన జ్ఞానాన్ని, ఆశీర్వాదకరమైన సత్యాన్ని గతంలో తెలియని విషయాలెన్నో వింతగా అవగాహన కలిగింది. ఆరాధనతో క్రీస్తును ఆత్రతతో ఆశ్రయించాను. యేసుతన అమృత హస్తాన్ని నా తలపైనుంచారు. యేసు క్రీస్తు గోరులలో నుండి ప్రసరించిన దివ్యకాంతి పచ్చని వస్త్రాలను హిమము కంటే తెల్లని వస్త్రాలుగా మార్చింది. క్రీస్తు నాతో మాట్లాడారు.

“అమ్మా, నేను యేసును ఇమ్మానుయేలును నేనే మార్గాన్ని జీవాన్ని, సత్యాన్ని, యీ దినం నుండి నీవు నాకు సాక్షిగా ఉండాలి. నీవు నీకళ్ళతో ఏమి చూచావో అది అనేకులతో చెప్పాలి. నా ప్రజలే నీ ప్రజలు. నేను నీకిచ్చిన తెల్లని రక్షణ వస్త్రాన్ని నా వెలుగు శక్తిద్వారా నీకిచ్చింది. భద్రంగా దాచుకో.

నీ శరీరములో మలినము ఉంచుకోరాదు. నీవు వెళ్ళు ప్రతిచోటునకు నేను వస్తాను” వెనువెంటనే క్రీస్తు స్పష్టంగా నాకు ప్రార్థించు విధము నేర్పించారు. మార్కు 6:9-13

పరలోకమందున్న మా తండ్రీ అని సంభోదించాలని నేర్పారు. ఆ తర్వాత అదృశ్యమయ్యారు. నాకయితే యిదంతా కలా నిజమా? ఏదీ తెలియలేదు. నేనయితే మెల్లగా వంగి నా ఎడమ కాలును తడిమిచూచుకున్నాను. సన్నబడి క్షీణించిన కాళ్లలో బలము వచ్చింది. కాలుమోపి నిలబడగల్గాను. అదే స్పష్టమయిన గుర్తు. నాకాలు స్వస్థపడిన రీతినబడి తడిమి చూచుకొని, అది కేవలము వాస్తవమని గ్రహించి ప్రభువు సృష్టికర్త, సర్వాంతర్యామి నన్ను దర్శించుట సామాన్యమైన విషయమేమీకాదు. ఈ భావంతో అత్యంత ఆనందంతో ఉప్పొంగుతుంది. నా హృదయం ఉత్సాహంతో స్తుతిగానాలు చేయగా” ప్రభువా నీదయ ఎంత గొప్పది! నా దీన వినయప్రార్థన ఆలకించి నన్ను స్వస్థపరిచావు. ప్రపంచములో వైద్య సహాయము అందించలేనిది నీ అద్భుత

ప్రేమ నన్ను తాకి స్వస్థతనిచ్చింది.

పరలోక మందున్న మా తండ్రీ అని సంభోదించాలని నేర్పారు. ఆతర్వాత అదృశ్యమయ్యారు. నాకయితే యిదంతా కలా నిజమా? ఏదీ తెలియలేదు. నేనయితే మెల్లగా వంగి నా ఎడమ కాలును తడిమి చూచుకున్నాను.

నన్నబడి క్షీణించిన కాళ్లలో బలము వచ్చింది.



కాలువెూపి నిలబడగల్గాను. అదే స్పష్టమయిన గుర్తు. నాకాలు స్వస్థపడిన రీతినబడి తడిమిచూచుకొని, అది కేవలము వాస్తవమని గ్రహించి ప్రభువు సృష్టికర్త, సర్వాంతర్యామి నన్ను దర్శించుట సామాన్యమైన విషయమేమీ కాదు. ఈ భావంతో అత్యంత ఆనందంతో ఉప్పొంగింది. నా హృదయం ఉత్సాహంతో స్తుతిగానాలు చేయగా "ప్రభువా నీదయ ఎంత గొప్పది! నాదీన వినయప్రార్ధన ఆలకించి నన్ను స్వస్థపరిచావు. ప్రపంచములో వైద్య సహాయము

అందించలేనిది నీ అద్భుత ప్రేమ నన్ను తాకి స్వస్థతనిచ్చింది. అన్నిటికంటే మించిన నీ మహిమ దర్శనాన్ని చూచాను.

నేను నీ ద్వారా ఆశీర్వదించబడిన నీ బిడ్డను ప్రభువా" అని ప్రభుని ఆరాధించాను. ఉత్సాహంతో గంతులు వేస్తూ గదంతా తిరిగాను. గొంతెత్తి పాటలుపాడుతూ నృత్యం చేసాను. నాకాలు స్వస్థత గూర్చి తెలిసికొని ఆశ్చర్య చకితులై నా స్వకీయులు స్నేహితులెందరో నన్ను దర్శించుటకు వచ్చేవారు.

నేను చాలా ధైర్యంగా క్రీస్తును గూర్చి సాక్షమిచ్చు అవకాశం కల్గింది. "నా క్రీస్తునాకు దర్శనమిచ్చి నా ప్రార్ధన ఆలకించి స్వస్థపరిచారని ధైర్యంగా తెలిపాను. మత్తయి 16:25

క్రీస్తును అంగీకిరించకపోతే మరణమను బహుమానము తప్పదు. నా స్వస్థత చూచిన వారంతా ఎంతో ఆనందించారు. కాని క్రైస్తవుల క్రీస్తుకు మహిమరావడం సహించలేకపోయారు. చాలా అసహ్యతతో నిందించారు. క్రీస్తు మహమద్ ఒక్కరే క్రీస్తు మాత్రమే రక్షించారు అని చెప్పవద్దు.

మహమద్ కన్పించి రక్షించినట్లు చెప్పాలని బెదిరించారు. క్రీస్తు పేరు ఏ మాత్రం ఉచ్చరించరాదని నొక్కివక్కాణించారు. Nabi (Prophect) ప్రవక్త మహమద్ అంటే ప్రజలకు గొప్పభక్తి నన్ను వేధించుట ద్వారా నేను చెప్పిన జవాబు ఒక్కటే, నేను అబద్ధ మేమి చెప్పగలను? నా ప్రార్ధనా ఫలితంగా క్రీస్తు మరలా దర్శనమిచ్చి ఒక దైవజ్ఞుడనని స్పష్టంగా చూపించి, "అమ్మా ఫాతిమా, నీవిక్కడ నుండి 10 మైళ్ళ దూరంలో దక్షణంగా వెళ్ళినచో ఒక భక్తుని ద్వారా ఒక పరిశుద్ధ గ్రంధాన్ని పొందగలవు. అది శ్రద్ధగా చదువుకో". నేను ఆ దర్శనానికి విధేయురాలనై వెళ్లి ఆ భక్తుని దర్శించాను. ఆ దంపతులెంతో ఆదరించి ఆహ్వానించారు.

నాకు ఆపుస్తకమే ఆహారంగా దివారాత్రులు చదువుటకారంభించాను. దాహం, ఆకలి లేదు. ఎంతో తపనతో ఆసక్తితో దైవవాక్యాన్ని పఠించాను. మా బంధువులు, అన్నయ్యలు అంకుల్‌గారు, వీరంతా నాకు గల భక్తిని బట్టి చాలా కోపపడ్డారు. నాకు గల అపారభక్తిని గమనించి "అమ్మా, మనము మహమద్దీయులం మన దేవుడ్ని విడచి యితర దేవుళ్ళను వెంబడించి పొగడుట శ్రేయస్కరంకాదు. క్రీస్తు మహమద్దీయ మతానికి

ద్రోహం చేసినవాడు. మన కుటుంబ గౌరవాన్ని మంట కలుపవద్దు అని విసిగించారు.

ఇపుడే క్రీస్తును ద్వేషించివదలిపెట్టాలి. నీవు చేయకపోతే నిన్ను మేమే చంపి పారేస్తామని బెదిరించారు. ఇస్లాం మతంలో ఇలా ద్వేషం గలవారిని చంపడం ఏమాత్రం తప్పుకాదు అన్నారు. చుట్టూ ఉన్నబంధువులు చూస్తుండగా పిస్టల్ గురిపెట్టి ఫాతిమా తలపై నిలిపారు.

భయంతో పక్షిరాజు ఆహారం కొరకు పొంచియున్నట్లున్నారు. వెంటనే ఫాతిమా బెదిరిపోలేదు. మనసుతో కళ్ళు మూసుకొని యేసును ప్రార్ధించసాగాను. క్రీస్తు సన్నిధి ఆమె అనుభవించింది. ధైర్యంగా వారిని సంభోదించింది. మీతో ఎవరైన మరణించ కూడా బ్రతికి ఉండగలరా? ఏదో ఒకరోజు మరణించగలరు. నేను యేసు కొరకు మరణించకుండా సిద్ధంగా ఉన్నాను. ఆయన నన్ను స్వస్థపర్చారు. మీ కుటుంబానికి చెడ్డపేరు తెచ్చి సిగ్గుపర్చురీతిగా నేనెన్నడూ ప్రవర్తించను.

సరే వారంతా ఒకరితో నొకరు సంప్రదించుకొని, మా దగ్గరున్న నీ ఆస్థి నీకు దక్కదు. ఈ యింటి నుండి నిన్ను తరిమి వేస్తాము అన్నారు. ఇమ్మానియేలు అనగా దేవుడు మాకు తోడు అని అర్ధం. అయనే నన్నుచూచుకోగలరు. ఫాతిమా అన్ని భయంకరమైన పరిశోధనలను నిబ్బరంగా ఎదుర్కోగల్గింది. ఒక తల్లివలె ఆదరించు ఆమెను దేవుడే తెలియని యవ్వనశక్తిగా ధైర్యంగా బయట ప్రపంచంలో బ్రతికే కృపనిచ్చారు.

ప్రతిక్షణం సంరక్షించి ఆదరించి కాపాడి నడిపించారు. క్రీస్తుకు మహిమకరంగా సాక్షిగా జీవిస్తుంది. అనేక వేలమంది మధ్య యితర ప్రాంతాల్లో గొప్ప సాక్షం విని అనేకులు క్రీస్తును వెంబడిస్తున్నారు. పాపక్షమాపణ రక్షణ భాగ్యాన్ని పొందారు. ఒకసారి మా అక్క చాలా ప్రమాదకరంగా ఉందని కబురు తెలిసింది. మొదట నిలవలేనినన్ను స్వస్థతపర్చిన యేసు తన అక్కను స్వస్థపరుస్తారు అని నమ్మి ఫాతిమా వినయంతో ప్రార్ధించాను.

మరణం తర్వాత అంత్యక్రియలకై సిద్ధంగా ఉన్న ఆ పెట్టెలో పెట్టిన అక్కను చేరింది. అచంచల విశ్వాసంతో పునరుద్ధానుడైన క్రీస్తును ప్రార్ధించాను. సమాధికి సిద్ధంగా ఉన్న మృతశరీరంలో జీవమొచ్చింది. అద్భుతంగా లేచింది. బ్రతికింది. ఫాతిమా ప్రార్ధన ఫలముగా అద్భుతంగా శవం సజీవంగా నిలుచుట. ఊరిలో గొప్ప సంచలనం కల్గించింది. ఫాతిమా ఆ తర్వాత పేరు గుల్షన్ ఎస్తేర్గా మారింది. వైరస్ కబంధహస్తాల నుండి అనేకులను క్రీస్తుతో నడిపించే అవకాశాలెన్నో ఎస్తేరు గుల్షన్కి దేవుడిచ్చారు.

# వ్యర్థజీవితం నుండి తప్పించి సమర్థునిగా తీర్చిదిద్దిన క్రీస్తు నా ప్రభువు.

యేసయ్యకు ఘనత మహిమ కలుగును గాక!



పి.సుబ్బారావు అనునేను గుంటూరులో 1963 సెప్టెంబరు 17వ తేదీన హిందూ సాంప్రదాయ కుటుంబములో జన్మించితిని. మా కుటుంబములో విగ్రహారాధన ఎక్కువగా ఉండేది. నాకు 1984 డిసెంబరు 16వ తేదీన చింతలపూడి బుచ్చిరంగారావుగారి కూతురు శాంతితో వివాహం అయినది. నాకు 4గురు బావమరుదుల. నాకు వ్యాపారరీత్యా మందులషాపుపై ఉన్న ఆసక్తితో ఒక పేరు గల మందుల షాపులో తర్ఫీదు పొందుతున్న సమయములో మా అన్నదమ్ముల కుటుంబ కలహాల వల్ల విజయవాడకు రావలసిన పరిస్థితి కలిగింది. అప్పుడు మాకు అన్ని విధములుగా మామగారి కుటుంబంతో నివాసము వుండవలసివచ్చినది. నాకు మందుల షాపు అనుభవం ఉన్నందున మామగారి సహాయంతో హోల్‌సేల్ దుకాణం ప్రారంభించాము. మా ఆఖరు బావమరిది నేను కలిసి ప్రారంభించాము. ఆ సమయంలో కొన్ని డ్రగ్స్‌కు లోబడటం వలన  మా ఇరువురి మధ్య కొన్ని అభిప్రాయ బేధాలురావడం వలన బిజినెస్ నష్టం రావడానికి కారణం అయ్యాను. మామగారి కుటుంబం నన్ను ఎంత ఉన్నతమైన స్థానంలో చూడాలని ప్రయత్నిస్తే మా బావమరుదులు ఎంతగానో, సహాయంచేసి, ఎంతో ఓర్పుతో సహించి, మంచి ఆదరింపుతో చెప్పినా వినిపించుకొనక వారికి పూర్తిగా వ్యతిరేకించాను. అయ్యాను. మా అత్తగారు సొంత కొడుకులా ఆదరించాలని ప్రయత్నించినా నిలబెట్టుకోలేకపోయాను. నావల్ల ఎంతగానో అవమానాల పాలు అయ్యారు. ఆర్థికంగా కూడా నష్టపడ్డారు. ఈ సమస్యలు మొదలవుతున్న సమయంలో అమెరికాలో ఉన్న మా బావమరిది ప్రభువుని రక్షకునిగా అంగీకరించినారు. ఆయన ప్రార్థన ద్వారా దేవుడు మామగారు, అత్తగారిని ఏర్పాటు చేసుకున్నారు. తదుపరి నా భార్య శాంతిని కూడా దేవుడు తన మార్గంలో ఏర్పరుచుకున్నారు. ఆ తరువాత నా

నలుగురు బావమరుదుల కుటుంబలను యేసుప్రభువారు తన మార్గంలోకి ఏర్పరుచుకున్నారు. డాక్టరు గిరి గారు, మా బావమరిది గారు. డాక్టరు కోర్సు చదివేటప్పుడు డాక్టరు జోయల్‌గారు క్రైస్తవునిగా సాక్ష్యమును బట్టి ప్రభువు విశ్వాసంతో డాక్టరు గిరిగారిని స్థిరపర్చారు. వారి ద్వారా నేడు 22 మంది విశ్వాసులమయ్యాము. నేడు డాక్టరు జోయల్, వారి సతీమణి డా॥ లీల గారు అమెరికాలో దేవునికి సాక్షులుగా ఉన్నారు.

తదుపరి నా తోడబుట్టిన బ్రదర్‌తో కలిసివ్యాపారం చేశాను. అందులో కూడా నష్టపడ్డాను. నేను ఇంకా ప్రభువుని తెలుసుకోవాలని, ప్రార్ధనకు వెళుతూ, బాప్టిజం తీసుకొని, బలహీనతలనుండి బయటపడలేకపోయాను. సాతానుబందకాల్లో చిక్కుకుని కుటుంబం నుండి దూరంగా వెళ్ళిపోయాను. కొద్దిరోజుల తరువాత మళ్ళీ మాకుటుంబంలోకి వచ్చి హైదరాబాద్‌లో ఉద్యోగం రీత్యా వెళ్ళాము. అక్కడ కొద్ది వాళ్ళకు కంపెనీ వేరే వాళ్ళకు షిఫ్ట్ అవటం వలన ఆ పరిస్థితిలో ఒక పేపర్ మిల్‌లో జాబ్ చేయటానికి సిద్దపడి వెళ్ళాము. అది ఒక అడవిలాంటి ప్రదేశము. పాపులేషన్ చాలా తక్కువ (బీబీనగర్ ప్రాంతం) ఏది కావాలన్నా 5 కి.మీ. దూరం వెళ్ళాలి. అది ఒక నక్సలైట్ ఏరియా, అదీ నచ్చలేదు. భయంకరమైన స్థలము. అక్కడ పరిస్థితి చూసి నా భార్య, అత్తగారు ఎంతగానో దేవునికి మొఱ్ఱపెట్టి ప్రార్థించాము. దేవుడు మార్గం తెరచి తరువాత పదిరోజులకు సామానులు అన్నీ మా బావమరిది సాయంతో వారిని పంపించారు. ఆ ఫ్యాక్టరీ యజమాని కర్కోటకుడు. నేను వెళ్ళటానికి ఒప్పుకొనక మీరు కొన్నాళ్ళు ఉండండి తరువాత వెళ్ళవచ్చని చెప్పారు. నా భార్య పిల్లలను పంపివేశాను. కొన్నాళ్ళకు వెళ్ళతానని చెప్పాను. వెళ్ళటానికి ఒప్పుకొనలేదు. మరి నేను ఒక్కడినే ఉండవలసి వచ్చినది. నేనెక్కడ వెళతానో అని కావలివారిని పెట్టి వెళ్ళకుండా చేశాడు. ఇక్కడ జరిగింది మాకుటుంబ సభ్యులకు తెలియజేసాను. అప్పుడు వారు దేవునికి మొఱ్ఱపెట్టి కన్నీటితో ప్రార్థించారు. నా భార్య ఈ విధంగా ప్రార్థించారు. మేము ఆ అడవిలోనికి వెళ్లకుండా ఆయనే సిటీలోకి తీసుకొని వచ్చి విడిచిపెట్టాలని ప్రార్థించారు. అప్పుడు దేవుడు ఒక అద్భుత కార్యం చేశారు. అది ఎట్లనగా ఆ ఫ్యాక్టరీ మీదికి అధికారులను రైడింగ్‌కు పంపినారు. అక్కడ నన్ను వారు అన్ని వివరాలు తెలుపమని అడిగినారు. నేను అన్ని వివరాలు జరిగినవన్నీ తెలియచేశాను. ఆ ఫ్యాక్టరీ ఓనర్‌ను రప్పించి నన్ను వెంటనే పంపించేయమని వారికి వార్నింగ్ ఇచ్చారు. దాంతో భయపడి

ఆ యజమానే స్వయంగా సిటీకి తీసుకొని వచ్చి, కొంత డబ్బు ఇచ్చి మరీ ఒదిలిపెట్టారు. మా కుటుంబ సభ్యుల ప్రార్ధనకే దేవుడు ఇంతగొప్ప కార్యంచేసారు. ఒక గ్రద్ద తన పిల్లలను రెక్కల మీద కూర్చొపెట్టుకొని ఎలా సురక్షితంగా తీసుకువెళుతుందో ఆ విధంగా యేసయ్యా నన్ను నాకుటుంబాన్ని బయటకు తీసుకువచ్చారు. యేసయ్య ఇన్ని గొప్పకార్యాలు చేస్తున్నా మళ్ళీ బలహీనతలవల్ల పడిపోతూనే ఉన్నాను.

దేవుడు నాకు ఎఫెసి 5:3 ద్వారా హెచ్చరించినా, దేవుడు నా పట్ల ఎన్ని మేళ్ళు చేస్తున్నా దారితప్పుతూనే, నువ్వు పరిశుద్ధంగా ఉండాలి. పవిత్రంగా ఉండాలి. ఇవి నీకు తగినవి అని దేవుడు హెచ్చరించినా నేను లోబడలేదు. అలా కుటుంబానికి 7 సంవత్సరాలు దూరమై పోయాను. నేను లోబడలేదు. 107 కీర్తనలో తెలిపిన విధంగా దేవుని ఆజ్ఞలకు లోబడక ఆయన తీర్మానము తృణీకరించినందున బాధచేత ఇనుపకట్లచేత బంధించబడిన విధంగా, చీకటిలోనూ మరణాందకారములోనూ నివాసము చేయవలసి వచ్చినది. ఎక్కడ ఉద్యోగం చేసిన, నిలకడ లేక ఎన్నో ప్రదేశములు తిరిగినా ఆకలిదప్పుల చేత నా ప్రాణము సొమ్మసిల్లి పోయేది. నివాసం ఉండటానికి ఒక స్థలం కూడా దొరికేది కాదు, అవసరము కూడా దొరికేది కాదు, అటువంటి పరిస్థితులతో ఒక ఫైర్‌స్టార్ రెస్ట్‌హౌస్, ఇన్‌ఛార్జిగా జాబ్‌లో జాయిన్ అయ్యాను. అక్కడ శాంతి సమాధానమే లేదు. బాగా డిప్రెషెన్‌కు లోనయ్యాను. నా స్వకీయ పాపముల వలననే అర్థికబలంవుండిననూ, రక్త సంబంధీకులు ఉండి కూడా, దేవుడి మాటను వ్యతిరేకించినందువల్లనే త్రోవలేని ఎడారి జీవితం చితికిపోయింది. ఆ పరిస్థితులలో మా అత్తగారు దేవునియందు నిద్రించారు. తన కుమార్తె కుటుంబం ఇలా అయిందని ఎంతో వేదనను అనుభవించారు. కుటుంబ సభ్యులు కూడా ఎంతగానో మొరపెట్టి నేను మారు మనస్సు పొందాలని ప్రార్థించారు, వారి ప్రార్ధన ఫలితమే, సంఘుకాపరి సంఘ విశ్వాసుల ప్రార్ధనకి ఘోరపాపిగా తిరిగినా నన్ను దేవుడు తన కనికరముతో నన్ను సురక్షితముగా తిరిగి తీసుకొని వచ్చారు. రెండుసార్లు మరణ పరిస్థితుల్లో వున్నానని సంఘానికి దేవుడు తెలియపరచి సంఘ ప్రార్దన ద్వారా దేవుడు తనవాక్కు ద్వారా ఆ మరణాపయాల్లో నుండి దేవుడు నన్ను తప్పించారు. అపుడు ఫోన్‌లో నా భార్య ఎంతగానో వేదనతో దేవుని వాక్యము, ప్రేమ, విశ్వాసముల గురించి చెప్పేది. మీరు మారు మనస్సు పొందాలని, పాప క్షమాపణ పొందాలని చెపుతూ ఉండేది. (ఆ డ్రగ్స్‌కు లోనైనపుడు తెలిసిన వారి వద్ద నుండి డబ్బు తీసుకొని వ్యర్ధమైన ఖర్చులు చేసేవాడిని) ఇవన్నీ తీర్చాలని చెప్పేది. పాపాన్ని

ఒప్పుకొని విడిచిపెట్టాలని చెప్పేది. “ఇది జరిగేదికాదు, నాతో జీవించాలని ఇష్టం లేకనే ఇవన్నీ చెప్తున్నావు” అని నేను తనను నిందించే వాడిని, ఇవన్నీ నేను చచ్చినా సరే జరిగేవి కావు అని అరిచేవాడిని ఒక్కోసారి 2,3 నెలలు కనీసం ఫోన్ చేసే వాడినికాదు. ఒకసమయంలో దేవుని మందిరంలోనే వుండి కూడా దేవునికి లోబడకుండా తప్పు చేశాను. ఆ సమయంలో మా అత్తగారు ప్రభువునందు నిద్రించారు. మా అత్తగారు మానసిక వేదనను మరణమునకు నేను ముఖ్యంగా కారణమాయ్యను. అపుడు నాలో ఒక మార్పు సంభవించింది, నా భార్యకు ఓదార్పు కావాలని, నాపిల్లలకు తోడువుండి అన్నీ దగ్గరుండి చూసుకోవాలని ఒక భావన కలిగింది. మద్రాసులో ఒక పెద్ద హోటల్‌లో జాబ్ వచ్చింది. అంత పెద్ద రెస్టారెంట్‌లో ఉన్న ఏదికావాలన్నా తినవచ్చు, కానీ ఏదీ సహించేదికాదు. నిద్ర ఉండేది కాదు. శాంతి, సమాధానము లేదు. తినేఆహారం అసహ్యంగా ఉండేది. ఇక యేంటి దేవుడా నా పరిస్థితి, ఇక నాకు మార్పు లేదా, కలుగదా, కుటుంబంతో కలిసి జీవించలేనా? అని ఎంతగానో రోధించాను ఆస్తి ఉండి అందరూ ఉండి ఏమినా దౌర్భాగ్యము అని ఎంతగానో దుఃఖించాను. ఆ సమయంలో నా భార్యకు 1 పేతురు 2:10 ద్వారా మాట్లాడి ఇప్పటి వరకు కనికరించలేదు, ఇప్పుడు కనికరిస్తాను అని వాక్యము ద్వారా దేవుడు మాట్లాడారు. అప్పుడు నా భార్యకు దర్శనం ద్వారా దేవుడు నేను వెళ్ళి ఆయనను పంపిస్తాను అని చెప్పారు. అదే సమయంలో నేను అచట నుండి తిరిగిరావటం జరిగింది, అలవాట్లనుండి బయటపడాలని నేనొక నిర్ణయానికి వచ్చాను. ఆ తరువాత 6 నెలలుగా అన్ని విధాల విడుదల ఇచ్చి దేవుడు నాయందు కనకరం చూపి గొప్పవిడుదల ఇచ్చి మార్చి 26వ తేదీన నన్ను తీసుకొని వచ్చి కుటుంబముతో కలిసి జీవించగల భాగ్యాన్ని ఇచ్చారు. ఉండటానికి నివాసం, ఉద్యోగం ఇచ్చారు. ఉద్యోగం ద్వారా వచ్చే ప్రతిఫలంతో చేసిన తప్పులను ప్రక్షాళన చేసుకునే భాగ్యాన్ని నాకు అనుగ్రహించారు. ఎక్కడైతే డబ్బుతీసుకున్నానో వాటి నుండి విముక్తి ఇవ్వగల అనుగ్రహాన్ని నాకు ఇస్తున్నారు. ప్రభువైన యేసయ్య ద్వారానే మహిమ నా జీవితం పట్ల జరిగిందని నేను గర్వంగా చెప్పుకోగలుగుతున్నాను.

ముగింపు

దేవుడు తన బిడ్డగా మార్చిన నాజీవితం

7 సంవత్సరాలు అనాధగా ఒంటరిగా భార్యాబిడ్డలకు దూరమై ఎంతో దుర్భరమైన జీవితాన్ని గడిపాను, కొన్ని చెప్పనలవి కాని పరిస్థితులు, అయినా దేవుడు

నన్ను ఎంతో ఉన్నతంగా వుంచారు. యేసు రక్తమే పాపమరణ బందకములో కొట్టుకులాడుతున్న నన్ను యేసుజీవమే నన్ను ప్రతి పాపము నుండి విడిపించింది. నేను కుటుంబ బాధ్యత వహించకపోయిన, ప్రభువే మామగారు బావమరుదుల సాయంతో ప్రతి అవసరతలా పిల్లల చదువుల్లో ఆహార పానీయ వస్త్రాలతో ఎంతో గొప్ప సహాయం దేవుడు వారి ద్వారా అందించారు. నా వల్ల ఎన్ని అవమానాలు పొందినా ఇంకా మా కుటుంబము కట్టబడాలని ప్రార్థిస్తూనే ఉన్నారు. దేవుడు మార్చి, విజయవాడకు, నా భార్యా బిడ్డలవద్దకు 26వ తేదీన నన్ను తీసుకువచ్చారు. అనంతపురం అను ప్రదేశంలో ఉన్నపుడు తప్పటడుగు వేయుచున్న సమయంలో తప్పటడుగు వేస్తున్న బిడ్డను తల్లి ఏవిధంగా తప్పిస్తుందో, ఆసమయంలో యేసయ్య నన్ను పట్టుకుని గొప్ప అద్భుత మార్గంలో నడిపించారు. తిరుగి నేను విజయవాడకు రావటానికి మార్చి 26న సహాయం చేశారు. నా భార్య కుటుంబ సభ్యులు నాగత పరిస్థితి వల్ల నన్ను అంగీకరించుటకు ధైర్యం సరిపోలేదు. అపుడు దేవుడు నా భార్యకు దర్శనం ద్వారా, ఇల్లు తీసుకో, ఉద్యోగం వచ్చింది అని దర్శనం ద్వారా తెలియపరచడంతో నా భార్యకు నా పట్ల ధైర్యం నమ్మకం లేకపోయినా దేవుని మాటకు లోబడి దేవుని కృపతో నన్ను ఆదరించినారు. దేవుని సన్నిధిలో నా పాపములు అన్ని ఒప్పుకొని విడిచిపెట్టి నీ బిడ్డగా జీవిస్తానని ఒక నిబంధన చేసుకున్నాను. సంఘములో, కుటుంబంలో, సొసైటీలో ఎంతగానో యోగ్యంగా నన్ను ఉంచారు. 2007వ సంవత్సరంలో ఉపవాస ప్రార్థనలో మా గురించి ఫిలదెల్ఫియా సంఘములో కృపానిధి సంఘములో ప్రార్థన చేశారు. ఆ ప్రార్థనకు సాతాను బంధకంలో నుండి విడిచి వచ్చే 2008 సంవత్సరంలో ఉపవాసప్రార్థనలో నేనూ పాల్గొనే ధన్యత నాకు ఇచ్చారు. ఉపవాస ప్రార్థన ఆఖరు దినములో దేవుడు నాతో సేవకుని ద్వారా మాట్లాడి నన్నెంతగానో బలపరిచారు.

దేవుడు ఒక దినాన 49:9 కీర్తన ద్వారా నాతో మాట్లాడారు. దేవుడు తన రక్తాన్ని క్రయధనంగా చెల్లించి, నా ప్రాణాన్ని విమోచించానని స్వయంగా నాతో చెప్పారు. అప్పుడు దేవుని యందు ఎంతగానో విశ్వాసం బలపడింది. నేను దేవునితో ఇంకా బలపడాలని సంఘంలో సాక్షిగా నిలబడాలని, వాక్యానుసారంగా జీవించాలి. కుటుంబ యాజమనిగా అన్ని బాధ్యతల్లో పాలు పంచుకోవాలని నూతన జీవితం లోకి, అడుగు పెట్టాను.

నేను నా యింటి వారును యెహోవాను సేవించే వారిగా ఉండాలని

ఆశిస్తున్నాను.

దేవునికి నా ద్వారా మహిమ ఘనత కలగా నా ఆత్మీయ జీవితం మెరుగుపడాలని దయతో ప్రార్థించమనవి. ఆమెన్.

నావలన భాదపడిన ప్రతి ఒక్కరు దేవుని నామమున నా తప్పులు క్షమించమని ఈ సాక్ష్యం రూపంగా మనవిచేస్తున్నాను.

క్రీస్తు

“శిల్పిచేతిలో శిలనునేను. నీ చిత్తరూపంలో మలిచి నీవు కోరినట్లుగా నన్ను వాడుకో ప్రభూ. ఆమెన్!. జ/

## ముక్తి ఆశ్రమ అనాధల పట్ల క్రీస్తు ప్రేమ ప్రభావం



దుష్టశక్తులబారి నుండి రక్షించిన క్రీస్తు నిజమైన దేవుడు
రోమా 8:38

**By :** నిషా, పూనా

నిషా వయస్సు ఏడు సంవత్సరాలు. ఆమె అన్నయ్య కాస్త పెద్దవాడు. తల్లిదండ్రులు వీరికై కాయకష్టం చేస్తూ, అనారోగ్యంతో లేమితో కృంగిపోతూ ఓర్పుగా కుటుంబ పోషణ జరుపుకోసాగారు. వారికున్న ఆస్తి కొంత పొలము మాత్రమే. అది పంట కొచ్చిన సమయంలో వారి సమీప బంధువు, ఆ పొలాన్ని కాజేయాలనే స్వార్ధంతో, ఒకరోజు వారింటికి ఆహ్వానించాడు. వారి భోజనం తర్వాత విషము నిండిన ద్రవాన్నిచ్చి నిషా తండ్రిని మరణానికి గురిచేసాడు.

నిషా తండ్రి మరణము తర్వాత విజయ్ వారసుడని, అతనినికూడా విషప్రయోగంలో మరణం కోరారు. అద్భుతంగా తగిన సమయానికి వైద్య సహాయ మందించారు. విజయ్ బ్రతికాడు. యీ రెండు సంఘటనలో ఎదుర్కొన్న నిషా తల్లి మానసికంగా కృసించి మరణించింది. విజయ్ చాలా దుఖించాడు.

చెల్లెలు నిషాకు పసిపిల్ల భారం బరువైంది. "అయ్యో, నా చెల్లి అమాయకురాలు ఈ క్రూరమైన ప్రపంచంలో బ్రతికించుట నాకు అసాధ్యము. నేనేమి చేయగలను? అంటూ కలవరంతో కృంగిపోయాడు.విజయ్ తోటివిద్యార్ధికి జాలి కల్గింది. విజయ్ కష్టాలు కన్నులారా చూచి విచారించాడు. బాధితులకు విముక్తిని ప్రసాదించి క్రీస్తు ప్రేమలో నడిపించబడిన ముక్తి ఆశ్రమము అభాగ్యులకు పెన్నధిగా తెలుసుకున్న విజయ్ స్నేహితుడు సలహా యిచ్చాడు.

"విజయ్, మన మెలాగన్నా సాహసం చేసి పండిత్ రమాభాయిగారి అవధి. ఆశ్రమానికి వెళ్ళి నిషా భాద్యత వారికి అప్పగించి ప్రాధేయపడి వద్దాము" అనుకున్నట్లే

వారు ఆశ్రమాన్ని చేరారు. అలసటలో ఆంధోళనలో గుండె బరువెక్కింది. మన మాశించినట్లు వారు చేర్చుకుంటారో లేదో అంటూ దిక్కులు చూస్తూ వుండగా సుదూరంగా వందలకొలదీ విద్యార్థులు చక్కని వస్త్రాలతో సంతోషంగా భోజనానికి తరలి వస్తున్న దృశ్యాన్ని చూచారు.

ఈ అద్భుత స్థలంలోని చిన్నారి చెల్లికి స్థానముంటుందా? లేదా? విజయ్ ఆలోచించసాగాడు. నాశనకరమైన గుంటలో నుండి జిగట గల ఊబిలో నుండి సంరక్షించి రక్షించి పాదాలను బండపై నిలిపి స్థిరపర్చుగల దేవుడు గొప్ప రక్షకుడు. మంచి కాపరి. నేర్పుగల మేపరి. ప్రభువు దయ దిక్కులేని వారికి ఆదరణనిస్తుంది. తల్లి మరచినా, తండ్రి విడిచినా కనుపాపగా కాపాడే ప్రేమస్వరూపి, నిశాకు ఆశ్రయ దుర్గమైనాడు. ఆ దైవ ప్రేరణతో ఆసంస్థ అధికారులు నిషాకు ఆశ్రయము కల్గించారు. దుష్టశక్తులెన్నో విజయ్ నిషా తల్లిదండ్రులను దూరం చేసినా గొప్ప రక్షకుడు నిశాను ఆ చెడు వాతావరణం నుండి అగ్నిలో నుండి లాగినట్లు లేవనెత్తి ఆశ్రయమిచ్చారు. నిషాకి ఆదరణనిచ్చి ఆప్యాయముగా పెంచుటకు దాదులుగా ప్రవీణ్ దంపతుల సంరక్షణ దేవుని గొప్ప కృపయే. ఆ హాస్టలు మేట్రిన్ గారైన వందన తల్లి ప్రేమలు నిషాని లాలిస్తూ పోషించుట ప్రభువు అద్భుత ప్రణాళికయే. నిషా పసి హృదయ ఆనందంతో ఉప్పొంగింది. గత బాధాకరమైన చేదు అనుభవాల నుండి కోల్కొని దయగల చల్లని ఆప్యాయత గల వ్యక్తుల హస్తాల స్పర్శతో ఊరట చెందింది. అలసినవారికి ఆదరణ, నలిగిన వారిని ధృఢపర్చుటకు క్రీస్తు భక్తులను ఎన్నుకోని వారికి దయగల హృదయాన్నిచేది ఈ క్రీస్తు ప్రభువు రక్షకుడు దేవుని కుటుంబంలో ఒక సభ్యురాలిగా క్రీస్తు ప్రేమను అనుభవిస్తున్న నిషా భవిష్యత్తులో క్రీస్తుకు దాసురాలిగా స్వచ్ఛంద సేవకు అంకితం కావాలనే ఆకాంక్ష. నిషా తన భవిష్యత్తులో క్రియకు అర్ధం తెలిసిన స్త్రీగా యేసేబు పక్కన మధుర వాక్కులు పలుకుతుందని ఆశిద్దాం.



**2. అనాధలకు ఆదరణ, ఆప్యాయతనిచ్చే మంచి దేవుడు మనకున్నాడు అత్యవసరము మంచిప్రేమను చూపిస్తారు. – రోహిణి, పూనె.**

మంచి దేవుడు మనకున్నాడు. ఒక నిరుపేద కుటుంబంలో జన్మించిన రోహిణికి ఎడమచేతి వ్రేళ్ళు లేవు.

నిజానికి కడుపు నిండా తిండిలేక బలహీనమైన దేహం కనుక పెన్సిలు పట్టుకోవడానికి శక్తి లేనిదైన నీర్సమైన కాళ్ళు కల్గి బలహీనంగా ఉంది. రోహిణి నడవలేని స్థితిలో నేలలో మట్టిపై ప్రాకుట వల్ల చేతులు పుండ్లయి, రసి రక్తంకారుట వల్ల సరియైన వైద్యం చేయించట పేదరికం కారణాన చేయి పాదయి విషపూరితమై వైద్యులు కత్తిరించేసారు. రోజుకు ఒక డాలరు సంపాదనయే తండ్రి తన బిడ్డకు కడుపునిండా అన్నంపెట్టి నడిచే శక్తి, అందుచేత అసహాయుడయ్యాడు. రోహిణి కటుంబంను తెలిసిన ఒక గ్రుడ్డివాడు సెలవుల్లో తమప్రాంతానికి విచ్చేసినపుడు ముక్తి అనాధ ఆశ్రమములో సుఖజీవనం చేయడం గూర్చి వివరించాడు.

రోహిణిని ఎంతో ప్రయాసతో ఆశ్రమంలో చేర్పించారు. రోహిణికి ఆ క్రొత్త ప్రాంతంలో అలవాటుకాలేక చాలా విసిగించి ఎదురు తిరిగి మొండిగా ప్రవర్తించేది.

ఆంటీ జోలీ కెనడా నుండి ఆశ్రమ సేవలు చేయడానికి దేవుని ప్రేమచే ప్రేరేపించబడి రోహిణి భాద్యత స్వీకరించింది. ఆమెను తల్లిప్రేమతో ఆదరించి మొండితనాన్ని తొలగించేందకు శాయశక్తులా ప్రయాసపడింది. జాలిచేరి ఆప్యాయతతో 5 సంవత్సరాల హృదయాన్ని తాకింది. ప్రేమ మెల్లగా మానసికంగా కోలుకుంది. కేవలం జూలీ ఆప్యాయత వల్లనే నేడు రోహిణి ఎంతో ఆనందంతో ఉత్సాహంగా ఉంది. క్రీస్తును గూర్చిన పాటలు పాడుగలదు. ఆసక్తితో క్రీస్తు సువార్తవింటుంది. నేడు నడువగలదు అనుటకన్నా పరుగెత్త గలదు. రోహిణి చుట్టూ క్రీస్తు ప్రేమతో మైమరచే మంచి స్నేహితుల చుట్టూ ఉంటారు.

ఆమెను పెంచిన జూలీ నిరంతర ప్రార్ధన ప్రభూ రోహిణిలో యిచ్చిన నిరీక్షణకై నిండు కృతజ్ఞతలు. ఆమె పరుగు నీకొరకు పరుగెత్తేలాగ దీవించండి. గురియెద్దకు ఓర్పుతో పరునెత్తు ధన్యతనివ్వండి.

అవధులకు నీప్రేమను చవిచూస్తూ ఆత్యున్నత శిఖరాలందుకునే ప్రగతిని సాధించి అనేక అనాధాలకు అండగా నిలచేధన్యతనివ్వండి. ప్రభూ నీవు రోహిణిపై చూపున ప్రేమ అనేకులకు ఆశీర్వాదకరంగా గొప్పసాక్షిగా నిలుపండి. రోహిణి కృతజ్ఞత ప్రార్ధన "ప్రేమించి నన్ను వెదకితివి ప్రీతితో నన్ను రక్షించితివి. పరిశుద్ధముగా జీవించుటకై పాపిని నను కరుణించితివి"

## క్షమను పొంది క్షమించుట నేర్చుకొన్న సవిత



Savita: early days at Mukti... and Savita today

సవిత చాలా గర్వముతో విసిగించే బాలిక. కఠిన హృదయముతో, క్షమించలేని మనస్సుతో తన చుట్టూ వుండే వారికందరినీ చలా బాధపెట్టేది. తల్లిదండ్రి నిరుపేదలు మాత్రమే కాదు. అసఖ్యతకు గురై అశాంతితో విచ్చిన్న కుటుంబ భారంతో నున్న సమయంలో దైవజనులు తల్లిదండ్రుల అశాంతి జీవితంలోదైన చిన్నారి పోషణకై ఆమెను అనాథ ఆశ్రమాన్ని పసితనంలో చేర్చారు. తన యింటిలో అమ్మానాన్న తల్లి ఒడిలో పెరగాలని ఆశించిన సవిత తనుకోరిక ప్రేమపొందక పోవుటచే చాలావింతగా ప్రవర్తించేది. ఎవరినీ దగ్గరకు చేరనిచ్చేదికాదు. అరుపులతో చిరాకుతో అసహనంతో చేరిన సవితకు ఆశ్రమ జీవితం వింతగాతోచింది. అక్కడ తనవలె జీవించే చిన్నారులతో చిరునవ్వు చూచింది. వారందరి మూగ భాషలో తొణికిసలాడే క్రీస్తు ప్రేమను గమనించింది. వారు పాడు పాటలలో చేయుప్రార్ధనలలో అర్ధాన్ని గ్రహించింది. యేసేబు కథలో అన్నయ్యల ద్వేషాన్ని ఓర్పుతో భరించి క్షమించిన వైనం ఆమెను ఆకర్షించింది. నయమగు స్వస్థతకై నిలిచిన చిన్నారి ధైర్యం ఆకర్షించింది. దానియేలు కథలో ఆంత భక్తిని ప్రార్ధన జీవితాన్ని సింహపు బోనులో చూపిన ధైర్యం యిట్టి కథలు ఆమెను సంతోషపర్చాయి.

క్రీస్తు చిన్నప్లిలను కౌగిలించి ప్రేమించి యిటువంటివారిదే పరలోక రాజ్యం అన్నిమాటలు ఆకర్షించాయి. కఠిన హృదయంమెల్లగా కరిగింది. చివరకు హృదయం సున్నితంగా మారి అందరిలో కలుపుగోలుగా మెలిగే కృపనిచ్చింది. మెల్లగా ఆమె ప్రార్ధన నేర్చుకుంది. "ప్రభువా నా హృదయంలోకి ఆహ్వానిస్తున్నాను. నా రక్షకునిగా నన్ను కాపాడండి. నీవంటి స్వభావాన్ని నాకు ప్రసాదించండి. నీకిష్టమైన సవితగా దీవిచండి. ఆమెన్

యిలా ప్రార్ధించగా ఆమెలో వింతైన శాంతిసందేశాలు నెలకొన్నాయి. సవిత ముఖంలో మార్పు అనేకులను ఆశ్చర్య పర్చింది. క్రూరంలో చూచే చూపులు మారియి. ఆప్యాయతతో శాంతితో ప్రేమతో చిరునవ్వుతో పలుకరించే సవితను చూస్తూ క్రీస్తు ప్రేమను రుచిచూచి ఎరిగిన అనుభవానికి దేవుని స్తుతించేవారు.

అందరినీ క్షమించడం నేర్చుకుంది. నేడు 17 సంవత్సరాల వయస్సు ల యువతిగా మారింది. తన కన్నా చిన్నవారు దయతో చూచుటలో నేర్పు పొందింది. బైబిలు కథలు ఆకర్షణీయంగా చెప్పి అందరినీ ఆనందంలో ముంచేయగలదు.

ఆమె ప్రతి ప్రవర్తనలో క్రీస్తుతో సన్నిహితంగా ప్రార్ధనద్వారా క్రీస్తు ప్రేమను జీవితంలో చూపించేగొప్ప సాక్షజీవితం జీవిస్తుంది. తనుచేసే ప్రతిపనిలో అంకితభావం నమ్మకం, కనపర్చుతుంది.

గతంలో సోమరితనం వల్ల చదువులో వెనుకబడింది. అందుకై ఎంతో శ్రమించి మంచి మార్కులను పొందింది. తనలో గణనీయమైన మార్పుకై, హృదయ పరివర్తనకై దేవుని కీర్తిస్తుంది. శ్రావ్యంగా పాడు తలాంతులో పాటు డ్రమ్స్ అనే మ్యూజికల్ వస్తువులు ఉపయోగించటంలో నేర్పరిగా నిలిచింది.

సవిత యేసు క్రీస్తుకి శిష్యురాలుగా విశ్వాసముతో సాగిపోవాలని ఆమె క్రీస్తును అనుకరించి గొప్ప సాక్షిగా అనేకులకు సహకారిగా ఉండాలని ప్రార్ధన కోరుకుంటుంది.

కఠిన హృదయంతో క్రీస్తును తెలియని హిందూ బాలిక క్రీస్తు సేవకు తర్ఫీదు చేసిన అనాధ ఆశ్రమము ముక్తి ఆశ్రమము సేవలు ప్రశంసనీయాలు.



"ప్రేమ ప్రేమ ప్రేమా యేసయ్యా దివ్యప్రేమ నాయేసుని మారని ప్రేమ హానికరుడను హింస కరుణను నన్ను క్షమించిన యేసు ప్రేమ.

## 4. స్వస్థత నిచ్చు దేవుని సన్నిధి పెన్నిధి

బై జిజియాబాయి, పూనె.

స్వస్థపర్చుయోహోవాను నేనే. "నేనే మార్గాన్ని సత్యాన్ని జీవాన్ని అని క్రీస్తు చెప్పారు. యేసు ఒక్కరే పరలోకానికి మార్గం చూపించగలరు. వెయ్యిమంది దేవతలందరూ మట్టిబొమ్మలు మాత్రమే వారిలో జీవంలేదు కదా. జీవించుచున్నాడు యేసుప్రభు. నాహృదయంలోనున్నాడు. కష్టములలో సహాయుడై నిత్యము దీవించును. నేను నమ్మిన క్రీస్తు నిన్ను కూడా దీవించి సంరక్షించగల సమర్ధుడు." యీ మాటలన్నీ తెల్పి క్రీస్తుగూర్చి సాక్ష్యము చెప్పిన చిన్నారి ఎవరో కాదు జిజియాబాయి అనే హిందూబాలిక స్నేహితురాలు.

ముక్కోటి దేవతలను నమ్మే భారతీయులలో హిందూ మతాచారాలలో పూర్ణులైన జిజియాబాయికి, ఒకే దేవుడిని నమ్మే మేరీ మాటలు తనకు కాదు. తన కుటుంబానికి కాదు అని నమ్మి, నిర్లక్ష్యగా ఉండేది. కొన్ని రోజులకు ఆచిన్నారి తండ్రి ఆకస్మికంగా మరణించాడు. తల్లికి మతిస్థిమితం లేదు. యింట్లో వంటచేసిపెట్టేందుకు తల్లికి డబ్బులేదు. మనస్సులేదు ఆకలితో అల్లాడిపోతున్న పసిపాపపై జాలిపడి, వారి సమీప బంధువులైన పిన్నిగారు జిజియాబాయిని అనాధాశ్రమానికి తెచ్చింది. నేటికి 11 సంవత్సరాల క్రితం యీ చిన్నారి ఆశ్రమంలో క్రీస్తు ప్రేమను చవిచూచింది. తల్లిదండ్రులు లేని వారెందరో ఉన్నారని గ్రహించింది. కడుపునిండా అన్నం పెట్టే ప్రేమగల వారి ఆప్యాయతను గ్రహించింది. విచారం చిరాకులు లేక ఎల్లప్పుడు లేనందువలన జీవిస్తున్న పిల్లలు పెద్దలు గల వాతావరణంలో గల దు:ఖ దినాలన్నీ మర్చిపోయింది. శ్రద్ధగా చదువులో లీనమయింది. క్రైస్తవ పద్ధతులన్నీ పాటించుట నేర్చుకుంది. చిన్నప్పుడు స్నేహితురాలు చెప్పిన మాటలన్నీ అక్షర సత్యాలుగా నమ్మి ఆక్రీస్తు రక్షకుడని ఆసక్తితో సువార్త వింది. కొన్ని సంవత్సరాల క్రితము పూనెలో విద్యార్థినుల క్రైస్తవ రిట్రీటులో తన పాపజీవితాన్ని, అవిశ్వాసానికి స్వస్థిచెప్పి క్రీస్తును స్వంత రక్షకునిగా అంగీకరించింది. నూతన జీవితం ఆనందంగా శాంతిలో ఆరంభించింది. విద్యాభ్యాసంలో ఆమె వినయముగా చేసుకున్న ప్రార్ధనలు ఫలితంగా మంచి మార్కులు వచ్చాయి. ఫార్మసీ కోర్సులో జాయిన్ అయింది. నేడు 20 సంవత్సరాల వయస్సులో క్రీస్తుకు సాక్షిగా జీవిస్తూ తన గదిలో నివసిస్తున్న మరొక ముగ్గురు హిందూ యువతులకు క్రీస్తు గూర్చి సాక్షిమివ్వడంలో ఉత్సాహం కనపరుస్తుంది.

నేను ప్రభువు నిజ రక్షకునిగా తెలిసికొన్నందుకు ఎంతో కృతజ్ఞతకల్గిఉన్నాను. క్రీస్తే దేవుడు తనే మార్గమై పరలోకవారసుల్ని చేస్తాడన్న మాట బాల్యంలో విన్నాను గాని స్వయంగా బైబిలు చదివి గ్రహించాను క్రీస్తు మాటలు నాకే కాదు ప్రతి వ్యక్తికి చెందినవి. అవసరమైన అమూల్య సంపదయే.

బహిరంగ సాక్షిగా బాప్తీస్మాన్ని తీసుకున్నతర్యాల్, నాకు చాలా ధైర్యం కల్గింది. పేతురు వలె ధైర్యంగా సాక్షమివ్వడానికి సాహసిస్తున్నాను. నావంటి అభాగ్యులకు క్రీస్తు చాలా అవసరమైన దేవుడు నన్ను రక్షించాడు. ఎందరికో ఆశ్రయమిచ్చి గొప్పస్థితిలో వస్త్రాహారాల్చి మంచి క్రీస్తు మాటలు వింటూ జీవించే గొప్ప ధన్యతనిచ్చారు. క్రీస్తు అనుచరులెందరో క్రీస్తు ప్రేమను చూపించే వారి సాహచర్యంలో విలువైన జీవిత పాఠాలు

నేర్చుకొనే ధన్యతనిచ్చారు. క్రీస్తు మాటలు గల బైబీలులో గొప్ప సత్యాలు గ్రహించే విజ్ఞానమిచ్చారు. నా పిచ్చితల్లి నన్ను పెంచలేక వదిలిపెట్టినసూ నా దేవుడు నన్ను చేరదీసి గొప్పగా బ్రతికించి విద్యావంతురాల్ని చేయడానికి ఎన్నుకొన్నారు. నా తల్లి స్వస్థతకై నేనిపుడు నిరీక్షణలో ప్రార్థిస్తున్నాను. నేడు అమ్మలో మార్పును చూస్తున్నాను. తనను చూడడానికి వచ్చేపిన్నికి కూడా క్రీస్తులో మాధుర్యాన్ని వివరించడానికి యిష్టంగాను ఉంటుంది. నేడు నవజీవన సమాజంలో యువకులెదుర్కునే పాత సమస్యలలో, విభిన్న వ్యక్తుల స్నేహాలలో క్రీస్తు కొరకు లోకేచ్ఛలకు దూరంగా పవిత్ర జీవితం జీవించుట. సవాలుగా నిలిచింది. ఆయనను క్రీస్తునునమ్మి క్రీస్తును బట్టి సమాప్తం చేయగలను. అమ్మ వ్యాధిని బట్టి అనేకులకు వైద్య సహాయం కావాలనిపించింది. అనేకులకు మందుల గూర్చి తెలిసికొని సహాయపడాలని, మరి ముఖ్యంగా క్రీస్తుకు గొప్ప సాక్షిగా బోధించాలని నాకు చాలాకోరిక. నేటి ప్రపంచంలో, దేశాలలో అశాంతి, అరాచకము కలుగుచున్న యీ సమాజంలో అనేకుల ఈ బాధల్ని తొలగించాలన్నా, అనేకులు పాపజీవి తలనుండి విముక్తి పొందాలన్నా, ప్రతి పాపము నుండి క్రీస్తును రక్షకునిగా స్వీకరించాలన్నా, ఎవరైనా క్రీస్తుసువార్త నందించాలి. అట్టి క్రీస్తు సాక్షులలో ఒక సాక్షిగా ఉంటూ ప్రతిచోట క్రీస్తు సాక్షిగా నిలుచుటయే నా ధ్యేయం.

॥నిన్నే ప్రేమింతును... నిన్నే సేవింతును....
నీ సన్నిధిలో మోకరించి నీ నామములోసాగెదన్
నిరంతరము సాగెదన్ నేను వెనుతిరుగను.

**4. ఆకలి, కరవు బాధలలో ఆదుకున్న నా ప్రియస్నేహితుడు యేసుక్రీస్తు**

విలాప 3:22, 27, By : సంధ్యాయి, పూనె.

నిజజీవితంలో ఆకలి, కరువు, బాధలున్న రీతిగా ఆత్మీయులుగా దైవవాక్యానికి తపన గలవారున్నారు. వాక్యానికి కరువుగల ప్రాంతాలెన్నో ఉన్నాయి. దేవుని వాక్యాన్ని ప్రచురించడానికి సుందరమైన పాదాలు గల క్రీస్తు సాక్షులు కావాలి. మారుమూల గ్రామాల్లో నిరుపేదలకు క్రీస్తు ప్రేమను రుచిచూపు వారెందరో ఉన్నారు. కోత విస్తారము పనివారుకొద్ది మంది మాత్రమే ఉన్నారు. దైవ వాక్యానికి కరవు, మంచి జీవితాన్ని జీవించే అవకాశాల కరువు, మంచి విద్యకై కరవు, ఉన్న ప్రాంతాలున్నాయి. కానీ యివన్నీ లేని అద్భుతమైన మంచి స్థలములు అదే ముక్తి అనాధాశ్రమము. నాపేరు సంధ్యాయి. చాల పేదకుటుంబములో జన్మించాను. నాకు చాలామంది ఋజువులున్నారు.

ఎన్నోతరాలుగా మేము చాలాపేదవారిగానే జీవిస్తున్నాం. అక్షరంరాని విద్యావిహీనులుగానున్నాము. నాలో ఉన్న ఉత్సాహాన్ని తెలివిని గమనించిన నా తల్లిదండ్రులునాపై ఎన్నో ఆశలు కల్గిఉండేవారు. ఏదైనా మంచి అవకాశం లభిస్తే గొప్ప వాడవుతాడేమోనని కలలు కనేవారు. మా ఊరికి కాస్తంత దూరానా ఉన్న చట్టీఘర్ అనే ప్రాంతంలో మా తల్లిదండ్రులకు ఎవరో యాత్రికుల ద్వారా ముక్తి ఆశ్రమం ఉందని తెలిసింది. వారు క్రైస్తవులుకానప్పటికీ, చదువు చెప్పించాలనే పేరాశతో నాకు అవకాశం కల్గించాలని ప్రయాసపడి నన్ను ఆ ఆశ్రమంలో చేర్పించారు. అత్యద్భుతంగా నా బాల్యమంతా ఆ సంస్థలో ఒకటవ తరగతి నుండి చదువనారంభించాను. జగత్పునాది వేయించబడకముందే నా పట్ల దేవుని సంకల్పం ఉందని నేను దేవుని స్తుతిస్తాను. ఎంతగా కృతజ్ఞతతో క్రీస్తు నుస్తుతించాలో అర్ధంకాలేక మాటలు చాలవన్నంత గొప్ప ప్రేమ నాలో క్రీస్తుపట్ట ఉంది. ప్రతి చిన్న వారిని సంరక్షించి ప్రేమతో స్వంత తల్లిదండ్రుల వలె ఆదరించే మేట్రిన్లుయీ ఆశ్రమంలో ఉంటారు. ఆధ్యాత్మిక శారీరక అవసరాల పట్ల స్వంత తల్లిదండ్రులను మించి ప్రేమించి పెంచుతారు. మంచి విద్యాభ్యాసావకాశాలెన్నో యిస్తారు. ఆటలు పాటలు ప్రార్ధనలు, సండేస్కూలు కార్యక్రమాల్లో ఎన్నో బైబిలు సత్యాలను నేర్చుకునే అవకాశాలిస్తారు. వయస్సు మార్పులతో పాటు నా సహజ పాపస్థితిని గుర్తించి, క్రీస్తును స్వీయ రక్షకునిగా స్వీకరించే సందేశాలు నన్నుతాకాయి. ఒంటరి ప్రార్ధనలో క్రీస్తు ముందునన్ను తన బిడ్డని చేర్చుకోమ కన్నీటితో ప్రార్ధించాను. ఆ క్రీస్తు భాధల్ని నమ్మాను. నిత్య జీవితానికి వారసుడిననని నమ్మి క్రీస్తు ప్రేమతో సాగిపోయాను. యీ అనుభవాలను బట్టి దేవుని జీవిత కాలమంతయూ నేహోవాను స్తుతించెదను, కీర్తించెదను. అనేక రీతులలో ప్రగతి సాధించుటకు అన్ని విధాల ప్రోత్సాహాన్ని సహకారాన్ని మూక్తి ఆశ్రమమునకు అందిచింది. ఎన్నో సవాళ్ళు ఎదుర్కునే స్థైర్యాన్నందించింది. దేవునిపై అత్యంత విశ్యాసాన్నించు కృపనిచ్చింది. ఎన్ని అవరోధాల నెదుర్కొనే ధైర్యాన్నిచ్చింది. నా భవిష్యత్తుకై దేవుని సంపూర్ణ చిత్తం కొరకై ప్రార్ధన చేస్తున్నాను. నేనిపుడు 12వ తరగతిలో ఉన్నాను. క్రొత్త సమస్యలు ఎదుర్కొనుటకు సిద్ధంగా ఉన్నాను. కాని ఒక్కోసారి వెనక్కి తిరిగిచూసే కఠిన కరువులో పేదరికంలో తరతరాలుగా బ్రతుకుచున్న మారు మూల గ్రామాల్లో మగ్గిపోయి ఒక పొలంలో కూలీగా నశించి పోయే వాడినైన నన్ను క్రీస్తు వెదకి రక్షించి నన్ను గొప్ప స్థితికి వారసుడిని చేసిన యీ మంచి సంస్దకు అధికారులకు శ్రీ పండితరామాచాయి గారికి సదా

కృతాజ్ఞుడిని.

దేవునికి నా పత్యుప్రత్యేక ప్రణాళిక ఉంది. ఆదేవుని నేను తప్పక మహిమ పర్చుటకు నమ్మకమైన సాక్షిగా నిలవాలనే నిశ్చయత ఉంది. పండిత రామాబాయి గారి ఒంటరిపోరాటం నా జీవితానికి స్ఫూర్తి. నేను కూడా క్రీస్తు సమయమును బట్టి సంఘ సంక్షేమ కార్యక్రమాలు తలపెట్టి చేయాలనే గొప్ప కలలున్నాయి. అనేక మందికి నిత్యావసరాలు ఈ లోకంలో జీవించటానికి వనరులు కావాలి. దానితోపాటు మరణించాక నిత్యజీవవారసులగులకు నిరీక్షణ కావాలి. అది కేవలము ఎవరి వల్లా సాధ్యంకాదు. క్రీస్తుద్వారా మాత్రమే సాధించగలము. నా తల్లిదండ్రులు కూడా యింత గొప్ప ప్రేమకు క్రీస్తును దేవుడిని స్వంత రక్షకుని స్వీకరించాలనే కోరిక. వారు నా కోరికలతో త్యాగం చేసారు. దీన స్థితిలో ఉన్నారు. నాకు వారి గూర్చిన చింత ఉంటుంది. నా పేద గ్రామము పై నక్సలైటు ప్రభావం ఉంది. వారంతా ఎపుడో విపరీతమైన ఒత్తుడులు భయాలు, పోరాటాలు, వారి బెదిరింపులతో నలిగిపోతున్నారు. నా జీవితం వీటన్నింటికి దూరంగా నిలిచి క్రీస్తు ప్రేమగల రెక్కల నీడలో దాగియుండు భాగ్యం దేవుడే నాకిచ్చారు. అనుదినం క్షణం నా వారంతా భయభీతులలో కరువులో సుఖజీవితాలకు దూరంగా జీవిస్తున్నారన్న సత్యంగా గుండెల్ని పిండేస్తున్నంత బాధ కల్గుతుంది. కానీ దేవుడుకున్న అనుభవం ఆయన కృపలలో బలపర్చుకున్నారు. ఆయనే నా కోట దుర్గము నేను నమ్ముకొను దేవుడు. నా జీవితం సాఫీగా క్రీస్తు ప్రేమగల సాక్షిగా సాగిపోవునట్లు మీరంతా ప్రార్ధించగలరా? నా పేద తల్లిదండ్రులు, నా గ్రామప్రజలు క్రీస్తును తెలిసి కొనునట్లు ప్రార్ధించగలరా?

"ప్రీతిగల నా యేసు ఎంతో గొప్ప మిత్రుడు మితిలేని దయచేత నన్ను అతిగా ప్రేమించాడు. దు:ఖ శ్రమలాది మోయలేని భారములన్నీ తేల్చి ప్రీతితో ప్రతి ప్రార్ధనను ఆలకించును".



**క్రీస్తే నా పునాది**

క్రిష్టీనా (పూజ), పూనె

1993 సంవత్సరంలో నాకు ఊహతెలియని పసివయస్సు 4వ సం॥లో అనాధ ఆశ్రయము చేరాను.

తండ్రిచాలా మూర్ఖుడు. చాలా నిరాదరణ చూపిన తనతల్లి ముందుగానే మరణించింది. ఎవరో దయగల హృదయంతో అనాధలకు అండంగా ఉండే క్రైస్తవ సంస్థలలో పూజారిని చేర్పించారు. కాలం గాయాల్ని మాన్పుతుంది. నాన్న కూడా 2000 సం॥రంలో చనిపోయాడు. తల్లిదండ్రులు విడిచిన మరచిన మరువని క్రీస్తుపై ప్రేమను పెంచుకొని, క్రీస్తు బోధలకాకర్షణ కల్గి క్రీస్తును స్వీయరక్షకునిగా అంగీకరించింది.

వి.బి.యస్. వంటి కార్యక్రమాల్లో ఆత్మీయంగా బలపడింది. పూజ పేరు బాప్తీస్మం తర్వాత క్రీస్టీనాగా మార్చుకుంది. ఆమె జీవితం ఆమెకు నేర్పిన విలువైన పాఠాలను బట్టి, తనవలె అండదండలు లేని వారికి, సమాజంలో తృణీకరించిన వారిపట్ల కరుణతో సేవ చేయాలనే ఆకాంక్ష కల్గివుంది. నేడు బి.ఎ.చదువుకుంది. ఆమె కిష్టమైన వాక్యం కీర్తనలు 8:4. క్రీస్తినా ఎల్లప్పుడూ స్తుతించుమనస్సుకల్గి ఉంటుంది. అసహాయ స్దితిలో నుండి సంరక్షించాడని, పాపంనుండి విమోచించి రక్షణ భాగ్యానిచ్చి క్రీస్తు స్వరూపంలోకి తనను రూపొందిస్తున్న తీరునుబట్టి కృతజ్ఞతలో క్రీస్తును నిత్యం ఆరాధిస్తుంది.



## అధ్బుత స్వస్థతనిచ్చు దేవుడు నా రక్షకుడు

By : అనిత, పూనె.

నా పేరు అనిత దిక్కులేని స్ధితిలో యీ క్రైస్తవ సంస్ధలో చేరాడు. విలువైన విద్యాభ్యాసాన్ని ఉచితంగా పొందాను. దేవుడు కృపనాపై ఉంది. మంచి పోషణ విద్యాభ్యాసమిచ్చింది.

క్రీస్తు ప్రేమ, అభాగ్యులపై దయ చూపించి ఆదరించు, ప్రేమగా గ్రహించాను. ఆ క్రీస్తును నా ప్రియ కాపరితో, రక్షకునిగా స్వీకరించి, నా విద్యలో సహాయపడాలని కన్నీటితో ప్రార్ధించి, క్రీస్తు పరిచర్య చేయుటకు ఒక వినయం గల నర్సు చదువు చదివి ఆనేకులకు పరిచర్య చేయాలని నా ఆకాంక్ష ముక్తి ఆశ్రమములో మరాటీలో హైస్కూలు విద్యాభ్యాసం పూర్తయిన వెంటనే ఇంగ్లీషులో పాఠాలు చెప్పు నర్సుకోర్సు చదువుటకు $3^1/_2$ సం. పడుతుందని తెలిసికూడా చేరాను. ఆరంభంలో నాకీ చదువు చాలా క్లిష్టంగా ఉండేది. తెలియని భాషలో విద్యనేర్చుకొనుటయేకాక తోటివిద్యార్ధి

నుంచే ఎదుర్కున్న కొన్ని శోధనలు బాధలు శ్రమలతో బెంబేలు పడి ఏడుస్తూ గడిపేదాన్ని. నేనిక యీ విద్యకొనసాగించలేననే పిరికితనం ఆవహించింది. నా అసహాయదిశలో రోగులను శ్రద్ధతో మెళుకువలతో వైద్యసేవలందించుటకు చేతకాని స్ధితిలో ఉండగా, తోటి విద్యార్థులు ఎంతో ఓర్పుతో నా కెన్నో విషయాలు ప్రేమతో నేర్పించి, ధైర్యపరిచి నిలబెట్టారు. రోజూ దేవునికి ఏకాంతంలో మొరపెట్టి ప్రార్ధించుకున్నాను. దయగల దేవుడు నన్ను కనికరించి మంచి మార్కులతో ఉత్తీర్ణురాలినగు భాగ్యమిచ్చారు. నా స్వంత జ్ఞానమును బట్టి కాక దేవుని దయవల్ల నేను సమర్ధురాలిగా నిలిచాను. దేవునికే స్తుతి మహిమ.

ఒకరోజు ఆస్పత్రిలో ఒక రోగి చాలా ప్రమాదకరమైన స్ధితిలో ఇంటెన్సివ్ కేర్‌లో నుండగా నాడ్యూటీ సమయంలో నేను యేసుక్రీస్తు స్వస్థపర్చుదేవుడనియు, చనిపోయిన లాజరును, నాయను విధవరాలి, కుమారుని ప్రాణం నుండి బ్రతికించారు. రోగులకు స్వస్థతనిచ్చు అద్భుత శక్తిగల దేవుడుయేసు క్రీస్తేనని సాక్ష్యమిచ్చాను. ప్రార్ధన చేసుకోమని, హెచ్చరించాను. మరణావస్థలో ఏ చిన్న సలహానైన పాటించే ఆశావాదం ఉన్న ఆవ్యక్తి వెంటనే క్రీస్తును నమ్మాడు. క్రమంగా ఆరోగ్యానికి స్వస్థత దొరికింది. క్రీస్తు ప్రేమను బట్టి విశ్వాసిగా మారి క్రమమున క్రైస్తవ ఆరాధనలలో పాల్గొనుటను బట్టి ఎంతో దేవునిలో ఆనందిచాను. దేవుని కొరకు ఆత్మలను సంపాదించాలనే ఆసక్తి పెంపొందింది. నా పరిచర్యకు అర్ధం దొరికింది. దేవుని అద్భుత ప్రేమలు చాటిచెప్పే అవకాశాలెన్నో దొరుకుననే నిరీక్షణ కల్గింది. బి.యస్సీ.నర్సింగ్ కోర్సు కూడా చదవాలని నిర్ణయించుకున్నాను. దానికి ఒక రెండు సంవత్సరాలు చదవాలి. నా కలలన్నీ దేవునికే సమర్పించాను. నా జీవితం ద్వారా దేవునిస్తుతి మహిమలు చెందాలని నా కోరిక దేవునికి అసాధ్యమైనదేమీ లేదా ప్రేమ నమ్మకం గల క్రీస్తు నారక్షకుడు.




### అడ్డంకులను తొలగించేది క్రీస్తు నామము

*By :* సుకు, పూనె.

సుకు అనే చిన్నారి ఏడు సంవత్సరాల వయసస్సులో ఆశ్రమాన్ని చేరింది. ఆమె తల్లిదండ్రులు హిందూ మతాన్ని ఆచరిస్తారు.

పేదవారైనందువల్ల బిడ్డను విద్యావంతురాల్ని చేయాలని ముక్తి ఆశ్రమంలో స్కూలులో చేర్పించారు. దేవుని వాక్యం రెండింతలు ఖడ్గమే. ఆచిన్నారి సుకు, ఆసంస్థలో నేర్పించాలి. దైవ వాక్యం శ్రద్ధగా విని, క్రీస్తును నమ్మింది. క్రీస్తు గొప్పకాపరిగా స్వస్థపర్చు అద్భుతము చేయువాడని నమ్మింది. తల్లి ఆమెను దర్శించాలని హాస్టలు వద్దకు వచ్చిన సమయంలో, సుకు తను నేర్చుకొన్న క్రీస్తు సువార్త, బైబిలు కథలు ప్రార్థన చేయువిధము, యిట్టి కబుర్లెన్నో ఉత్సాహంతో చెప్పడం తల్లి విని ఎంతో ఆనందించింది. సుకు తల్లి యింటికి తిరిగి వెళ్ళింది – ఆమె ప్రక్కింటి స్నేహితురాలి భర్త అనారోగ్యంతో చాలా కృషించిపోతున్నాడు. చూచుటకు వెళ్ళింది సుకు తన తల్లితో చెప్పిన విషయాలన్ని వివరించింది.

సుకు చదివే స్కూలులో నేర్పే పాఠశాలతో పాటుగా మంచి దేవుడు వివరాలు చెప్పింది.

సజీవుడయిన దేవుడట. మన ఊరంతా మ్రొక్కు మట్టి విగ్రహం కాదట. ఆదేవునికి వింత శక్తుల కూడా ఉన్నాయట. దేవుడు ప్రేమయై యున్నాడనియు, శరీరంలో గల బలహీనతలన్నీ రూపుమాపుతారు. ఆత్మీయులుగా మనస్సుకు ఊరట కల్గిస్తాడు.

సుకుకు ఆ దేవుడికి ఎలా ప్రార్థించాలో తెలుసునట. నీ భర్త ఆరోగ్యం బాగాపడాలని సుకు నమ్మక దేవుని ప్రార్థించమని చెపుదాము" అని చెప్పింది. అప్పటికే హిందూ పద్ధతుల్లో పూజలు చేసి అలసిపోయారు. ఏ విఫలాలు కాదు సరికదా మరింతగా వ్యాధి ముదిరిపోయింది. ఆ స్నేహితురాలు భర్త చిక్కిపోతున్న దీనస్థితికై అందరూ విచారించసాగారు. వారందరికీ క్రీస్తు అంటే వూరిలో ఎవరో తెలియదా, వారు పూజగానే దేవతల ఉగ్రతకై భయపడేవారే గనుక క్రీస్తు పేరు మాట్లాడాలంటే సుకు తల్లి చాలా భయపడింది. కానీ చాటుగా సుకు పరిచయం చేసిన క్రీస్తును ప్రార్థిస్తూనే ఉంది. కాస్త నమ్మకం ఏర్పడింది. సెలవులకు సుకు వారి గ్రామము చేరింది. సుకు తల్లీ ప్రక్కంటి స్నేహితురాలు భర్త … గూర్చి చెప్పి ప్రార్థించాలి అని కోరగా అందరూ కలిసి ప్రార్థన ప్రారంభించారు.

విశ్వాస సహిత ప్రార్థన రోగిని, స్వస్థపరుస్తుంది.

సుకు ప్రార్థనకు జవాబుగా, రోగికి క్రమంగా స్వస్థత దొరికాయి. స్వల్ప వ్యవధిలో మామూలు ఆరోగ్యం పొందాడు. గొప్ప అద్భుతరీతిగా సుకు, తల్లి నమ్మి దేవుని స్తుతించింది. కాని కొంతకాలానికి ఆ వ్యక్తి చనిపోయాడు. యీ సారి సుకు చాలా

దు:ఖ పడింది.

సమయం వీలు కానప్పుడే క్రీస్తు గూర్చిన సువార్త అన్యులకు బోధించి నరకం నుండి తప్పించి పరలోక పౌరసుగుటకు క్రీస్తే నిజదేవుడు, తన గ్రామస్తులకు తప్పక సువార్త చెప్పాలి? దృఢంగా నిర్ణయించుకున్నది.

“తలుపులు తెరచి యుండగనె విరిగిన మనస్సులో సాగిపోవాలి. కాలము ఆపాయముగా నున్నది. సమయం సద్వినియోగం చేయాలి. బీడు భూములు అధికంగా నున్నాయి. సాగు చేయాలి. క్రీస్తును చూపించాలి. హిందూదేశపు వీధులలో క్రీస్తు సజీవుడు అని చాటాలి. సుకు హృదయంలో నిరంతరం జ్వాల వలె వెలిగే తపన, ప్రార్ధన యిదే. ఓ ప్రార్ధన సుప్రార్ధనా, నీ ప్రభావమును మరతునా? మరతునా!”.

కొన్ని గ్రామాలలో పురుషుల ఆధిక్యత అధికం. కనీసం తండ్రిలో బిడ్డలు ధైర్యంతో మాట్లాడలేరు. చిన్నవయస్సులో వివాహాలు జరిపిస్తారు. సుకు వివాహం గ్రామం పద్ధతులలో హిందూ సమాజంలో యువకినీ చేయు ప్రయత్నాలు చూస్తూ ఎదిరించలేని దుస్తిలో ఉంది. అందరి ప్రార్ధనలు కోరుకుంటుంది. చిన్న వయస్సులో వివాహాలు చేయటం వల్ల సంతానం త్వరగా కల్గుటంవల్ల పొలము పనులకు బిడ్డలను ఉపయోగపడ్తారని గ్రామస్తులు నిరీక్షణ. ఈ సవాళ్ళు ఎదుర్కొనుటకు గొప్ప విశ్వాసం కావాలి, ప్రార్ధించండి.

## నాకు శైలము, అభయము క్రీస్తే

By : మనీషా,పూనె.

అందరి బాలికలవలె పేదరికము విద్యనివ్వలేని అసహాయ తల్లిదండ్రులు విద్యాభ్యాసంకై ముక్తి ఆశ్రమములో చేర్పించిన రీతిగా మనీషా కూడా బాల్యంలో క్రైస్తవ సంస్థలో చేరి నిజదేవుని రక్షకునిగా స్వీకరించి మంచి బోధినలు, ప్రార్ధనల ఫలితంగా విద్యలో ప్రతిభ గల విద్యార్ధిగా మారింది.

బి.ఎ. డిగ్రీ ఫస్ట్‌క్లాసులో పాస్ అయింది. బిజినెస్ మేనేజ్‌మెంట్ కోర్సులో చేరింది. యిది పొందుటకు ఒక నెల ఉపవాస ప్రార్ధనలు చేసింది.

ప్రత్యేక శిక్షణ కోర్సులు చేరుటకు 150 మంది విద్యార్ధులు అప్లికేషన్లు పెట్టుకోగా 50 మంది ఎన్నుకోబడ్డారు. మనీషా కూడా 50 మందిలో ఒక విద్యార్ధిగా ఎన్నుకున్నారని తెలిసి, సంతోషించాలో బాధపడాలో అర్ధంకాదు. ఎందువలననగా అదిచాలా ఖర్చుతో కూడిన పని. కనీసపు ఖర్చు తప్పనిసరిగా వాడాలి. “ ప్రభువా, నేను ఎదుర్కొనే ఆర్ధిక

సమస్య గొప్ప పర్వతం వలె నా ముందుంది. దానిని ఆరోహించు అవకాశంనాకు లేదు. క్లిష్టపరస్థితిలోనున్నాను. నీవే నా కొరకు అద్భుతంగా మార్గం చూపించగలవు. నీ మీద నిండు నమ్మకం కల్గియున్నాను. నాకు దిక్కుతోచక నీవేనాకు మార్గం చూపండి. నీనామంలోకి బ్రతిమిలాడుచున్నాను. ఆమెన్ అని ప్రార్ధించితిని.

అదేరోజు సండే స్కూలులో ఒక కథను విన్నది.

ఒక సంఘ పాస్టరుగారు అనుబంధ చర్చి నిర్మాణముకై ప్రణాళిక వేసారు. స్ధానిక చర్చి స్థలం చాలటంలేదని వెనుకనున్న చిన్నకొండ త్రవ్వి తీసిన స్థలం రాదు. ఉపవాసప్రార్ధన చేస్తున్నారు. 300 మంది సభ్యులో 50 మంది హాజరయ్యారు. నమ్మకంతో ఈ పర్వతాన్ని తొలగించు ప్రభూ స్థలం సిద్ధపర్చండి". యీ ప్రార్ధించిన తర్వాత రోజూ ఒక సంస్థకు సంబంధించిన పెక్కు నిండా వ్యక్తులు పాస్టర్‌గారిని దర్శించారు.

అయ్యా, మా కంపెనీ స్థలంలో పెద్ద గుంట గల ప్రాంతాన్ని పూడ్చి, స్థలము లెవెల్ చేయుటకు మట్టికావాలి. మీ వెనుకనున్న చిన్నకొండ మేమే త్రవ్వుకొని మట్టిని తీసుకొంటాము. ట్రక్కు మట్టికి కొంత సొమ్ము చొప్పున చెల్లించగలము. మీరు అనుమతి నివ్వగలరా? పాస్టరు గారు, సంఘ పెద్దలు ప్రేయిజ్‌ది లార్డ్ అని అరిచారు. అద్భుతాలు చేయు ప్రభువు మన మధ్యనే ఉన్నారు. నమ్మకంతో ప్రార్ధిస్తే జవాబు తప్పక పొందగలము. అంతేకాదు ఒకసారి పాస్టరు గారు వర్షం కోసం ప్రత్యేక ప్రార్ధనలు చేద్దాం అని ఒక రాత్రి కూడిక పెట్టారు. అందరూ హాజరయ్యారు. ప్రార్ధించుట ఆరంభించి పూర్తి చేయగానే వర్షం ఆరంభమయింది. ఎవరిళ్ళకు వారు ప్రయాణమయ్యారు. ఎవరి చేతిలో గొడుగు లేదు. 6 సంవత్సరాల వయస్సుగల పాప ఒక్కచేతిలో గొడుగు చిన్నపిల్ల ఉంది. ఆపాప విశ్వాసము గొప్పది. వాక్యం గొప్పది పసిపిల్లలకున్న విశ్వాసం ప్రేమను క్రీస్తు యిష్టపడతారు. యీ అనుభవాలన్నీ మనిషి హృదయంలో భద్రపరచుకుంది. అత్యద్భుతంగా అధికారులు మనీషాను ఆ 50 మందిలో ఒక విద్యార్ధిగా ఎన్నుకురు. అంతేకాదు ముక్తి అనాధ శరణాలయము సూపరింటెండెంట్‌గారు మనీషాను ఆఫీసుకు పిలిచి ఎవరో దాతలు యీ సంస్థను దర్శించి ఆవసరమైన ధన సహాయంచేసి పేద విద్యార్ధినిని ఆదుకోదలచారని వివరించారు.

ఒక్కసారిగా మనీషా హృదయం ఆనందంతో ఉప్పొంగింది. దేవుడు దయగలవాడు. సంతోషంతో చేసి అందరి యెదుట సాక్ష్యము చెప్పింది.

మనీషా క్రొత్త కోర్సులో చేరిందేగాని అది చాలా కష్టముగా ఉన్న విద్యగనుక

శ్రమపడింది. ఆశ్రమలో మరలా ప్రార్ధనచేయసాగింది. అంతేకాదు ముక్తి ఆశ్రమంలో ప్రార్ధనాగుంపు వారిని విజ్ఞాపన చేయమని ప్రాధేయపడింది. వారంతా మనిషా కొరకు భారంతో ప్రార్థించరు. ఆ మొదటి సంవత్సరము చాలా మంచి మార్కులలో పాస్ అయింది. మార్కుటెలిన్ కంపెనీవారు మంచి ఉద్యోగంతో ప్రయనిలను అవకాశాలిచ్చారు.

దీనివల్ల నేను చాలా నేర్చుకోగల్గాను. పూర్తయిన వెంటనే అసిస్టెంటు మేనేజర్‌గా ఉద్యోగం లభించింది. నా కృషికి నా తలాంతుల ను ప్రశంసిస్తూ సిఫారస్ ఉత్తరం కాల్‌కవరు అందించారు. ఈ గొప్ప అనుభవాలన్నీ క్రీస్తును కల్గియుండుటను బట్టి దేవుని దయగల హస్తం నాపై ఉండి దీవించుటయే కారణం దేవునికే స్తుతి మహిమకల్గుగాక. మనీషా తన జీవితాన్ని దేవుని చేతుల్లో పెట్టి నిశ్చంతగా నిండు విశ్వాసంతో నిలిచింది. అన్ని సమస్యలకు జవాబు క్రీస్తు యిస్తారని నమ్మింది. దేవుడే నన్ను దీవించారు అని సాక్షిమిస్తుంది.

“అబ్రహాము బదులు మనీసా 6 పేరు పెట్టి ఆ దీవెనలన్నీ నావేనని నమ్మాను. క్రీస్తు సజీవుడైన నేనునమ్మిన దేవుని కుమారుడు నా ప్రాణప్రియుడా యేసురాజా అర్పింతునున్ హృదయార్పణ విరిన కలిగిన ఆత్మలో హృదయపూర్వకంగా ఆరాధిస్తాను”.

**దు:ఖముకు ఓదార్పునిచ్చి కారు చీకట్లో కాంతిరేఖయే ముక్తి ఆశ్రయము.**



ముక్తా, పూనె

ముక్తి ఆశ్రయము వివిధ స్వచ్ఛంద సేవాకార్యక్రమాలు మొబైల్ ఆస్పత్రి ప్రముఖ సేవా కార్యక్రమములు నిర్వహిస్తుంది. ఒకసారి వ్యానులో ఒక గ్రామంలో చేసే పరిచర్యలు ముక్తకు కాలులో ముల్లు గ్రుచ్చుకొని చాలా భాధ పడుచూ కన్పించింది. ఆరికాలు మోకాలి వరకు కోసిపారేయ్యాలని డాక్టర్లు నిర్ణయించారు. అవిటి కాలితో పిల్లను పెంచుకోలేని అసహాయముతో ముక్త తల్లిదండ్రులు దు:ఖించసాగారు. ముక్తా తల్లిదండ్రులు హిందువుల క్రీస్తు గూర్చి తెలియదు. కానీ ఆసంస్థవారు ముక్త పోషణ భారాన్ని ఆనందంతో స్వీకరించారు. కఱ్ర మోకాలు అమర్చి సరిగ్గా నడిచే రీతిన సపర్యలు చేసి ఆదరించారు. యిది ఆప్యాయతలందుకున్న 2003లో

ముక్త క్రీస్తును అంగీకరించింది. క్రీస్తు కృపలో సాగిపోయింది. దేవుడే ఆమెకు యితరులను ఎలా ప్రేమించాలో నేర్పించారు. అవధులు లేని ప్రేమను, క్రీస్తు అనుచరుల ప్రేమను పొంది ఆనందతో క్రీస్తు ప్రేమలో సాగిపోతుంది. క్రీస్తే దేవుడు తల్లిదండ్రులకు తోబుట్టువులకు చెప్పటకు ఆసక్తి చూపుతుంది. భావి తరాలకు తనవంతు వ్యాపారం చేస్తూ సేవచేయాలని ముక్త ఆశ.

ఆమెకంటి అసహాయస్థితి గలవారిపై అంతులేని ప్రేమచూపించే దయగల ముక్త ఎల్లప్పుడూ ఆనందంగా ఉంటుంది. యీ ముక్త హృదయవాంఛలు తీరి క్రీస్తుకు నమ్మకమైన సాక్షి జీవించాలని ప్రార్ధనలను కోరుతుంది. నీ చిత్త స్వరూపంలోకి నన్ను మార్చితివి. ప్రతి చోటనీ సాక్షిగా నిలిచి నీ ప్రేమనుచాటు కృపనీయుడి. హల్లెలూయా, ఆమెన్.

## నా నూతన జీవితం నాకేక

బై : తాయప్పన్ మద్రాస్

తాయప్పన్‌గారు హిందూమతంతో నిష్టగల విద్యావంతుడిగా పూజలు అర్చనలు, యజ్ఞాలు చేస్తూ ప్రతి పూజారోజుల్లో కాషాయ వస్త్రాలు ధరిస్తూ యింటిల్లిపాదీ భజనలు చేస్తూ ఉండేవారు.

విగ్రహారాధన అసలు సిసలైన ఆరాధనగా భావించేవాడు. 63 సంవత్సరాల వయస్సు గల తాయప్పన్ ఆదిపరాశక్తిని ఆరాధించేవాడు. ఉత్తర యిండియాలో ఎయిర్‌ఫోర్సులో ఉద్యోగం చేసేవాడు. వీరితల్లి ఆయన ఏ దేశాలు తిరిగినా ఆదేశంలో దేవతలను దర్శించి పూజించాలని ఆజ్ఞ యిచ్చింది. తమిళదేశంలో మురుగన్, మధురైలో కన్యాకుమారి, మమయాపురము, రామేశ్వరం, తిరుపతి, వారణాసి దర్శించేవారు. చంఢీఘర్ మురుగన్ దేవాలయముండేది. శక్తిదోలి డ్రామాలు, నాటకాలు, 10 సార్లు హరికథలు ప్రదర్శిస్తూ, అన్నదానాలు చేస్తూ, దివిటీలు వెలిగించేవారు. క్రైస్తవులన్నా, వారి దేవుడన్నా, చాలా చిన్న చూపుచూచేవారు. విదేశీమతంగా తలంచేవారు. షెడ్యూలు జాతివారిగా చూచేవారు. క్రైస్తవ భక్తులను ప్రశ్నలలో విసిగించేవాడు. ఆయన అక్కయ్య కుమారుడు క్రైస్తవ సంస్థలో విద్యాభ్యాసం చేస్తూ, ఆ మతాన్ని స్వీకరించగా, ఆజాతి అమ్మాయిని వివాహమాడదలచాడు. అట్టి నిర్ణయం చేసికుంటే, అంగవైకల్యం చేసి బాధిస్తానని బెదిరించాడు. తాయప్పన్ గార్కి ముగ్గురు సంతకం మురుగన్, కార్తికేయన, గాయత్రి. అందరి పేర్లు దేవుడిపేర్లు పెట్టుకున్నారు. 2000 సంవత్సరం జూన్ నెలలో 24వ తేదీ ఆయన పెద్ద కుమారుడు అట్లాంటాలో సాఫ్ట్‌వేర్ యింజనీరుగా వెళ్ళాడు. నెలకు $2^1/_2$ లక్షల జీతం. దేవుని పట్ల భయం కల్గియుండుటచే ఆ హిందూ దేవతల ఆశీర్వాదబలమని భ్రమించాడు.

ఆ దినము శ్రమయు శిక్షయు, దూషణము గల దినము. యెషయా 37:3

సరిగ్గా సెప్టెంబరు 13, 2000 సం॥నాటికి మధ్యరాత్రిలో ఫోన్ వచ్చింది. తాయప్పన్ కుమారుడు అమెరికాలో ప్రమాదస్థితిలో ఉన్నాడన్నారు. పోర్టుల్యాండ్ విన్‌సెంట్ ఆస్పత్రిలో ఇంజనీరుగా పనిచేస్తున్న అబ్బాయి చాలా ప్రమాదకరమైన వ్యాధితో ఆసుపత్రిలోనున్నాడనియు, తలనరాలు దెబ్బతిని పక్షవాతం వచ్చి, కోమాలోకి వెళ్తున్నాడు. అర్జంటుగా బ్రెయిన్ ఆపరేషన్ చేయాలి అన్నారు. మీరంతా అబద్ధము చెప్తున్నారు అని అన్నాడు కాని అతను సాధించిన ప్రగతిని బట్టి అసూయచే చేతబడి ప్రయోగం జరిగిందా? అని త్యాయప్పన్ గారు తలంచారు.

పరార్తకర్మ, సింజితక్‌కర్మ, అహమ్యకర్మ, వీటిని ఎన్నటికీ తప్పించుకోలేమని పంచాంగం చదివిస్తే తెలిసింది. కొందరైతే గ్రహదోషం పట్టిందన్నారు. దేవతలకు పాలాభిషేకం చేయాలన్నారు. 40 రోజులు శివలింగపూజలు చేయాలన్నారు.

అసత్యమైన వ్యర్ధ దేవతల లక్ష్యముంచువారు తమ కృపాధారములను విసర్జించెదరు. యోనా 2:8. అసలు తాయప్పన్ గారి కుమారునికి ఉద్యోగమిచ్చిన వారిని సంప్రదించగా కుమరుని బ్రెయిన్‌కు వెళ్ళిన ట్యూబు పనిచేయనందున మరలా బ్రెయిన్ ఆపరేషన్ చేయాలి. తండ్రిగా మీరు తప్పక రావాలని తెల్పారు. ఎన్నో పూజలు వ్రతాల ఫలితం మీదేనా అని ఉగ్రతతో ఊగిపోయాడు. గలతి 4:8

“అకాలమందైతే మీరు దేవుని ఎరుగనివారై నిజమునకు దేవుళ్ళు కాని వారికి దాసులైయుంటిరిగాని యిపుడు మీరు దేవుని ఎరిగిన వారును మరి విశేషముగా దేవుని చేత ఎరుగబడిన వారునైయున్నారు” ఎట్లైనను బాబు చూడాలని వెళ్ళిన తాయప్పగారు శవమువలె పడియున్న కుమారుని చూస్తూ కృంగిపోయారు. ఆయన నోటికి వచ్చిన మంత్రాలు వల్లించసాగాడు. Kandha Sasti Kavasane 108, 1008, Om saksti manthras sivayya mantram miruthuryeya mantran

జీవమిచ్చే మంత్రాలనే మూఢనమ్మకంలో వల్లించాడు. కీర్తనలు :18:4. “మరణపాశములు నన్ను చుట్టుకొనగను, భక్తి హీనులు వరదపొర్లువలె నా మీదపడి బెదిరింపగను నా శ్రమలో దేవునికి ప్రార్ధన చేసితిని, 2000 సం॥రం నవంబరు 2వ తేదీ తాయప్పన్ గారి జీవితానికి ఒక గొప్ప మలుపు దొరికింది. అతని సమీపంలో ఒక అనామకుడు కలసాడు. అమెరికాలో ఆప్యాయంగా మాట్లాడే వ్యక్తులు దొరుకుట ఆనందాన్ని ఆదరణను కల్గించగా

"అయ్యా, ఇండియానుండి అమెరికాకు క్రొత్తగావచ్చారా! ఏంప్రాంతం నుండి వచ్చారు? అని క్రొత్తవ్యక్తి ప్రశ్నించారు. "మాది మద్రాసండి" అన్నారు. అప్పటికే తాయప్పన్‌గారు హిందూ పద్ధతిలో పోల్చినరీతిగా పూజలుజరిపారు. పుణ్యక్షేత్రాలలో దాచి తెచ్చిన నీరు వారి అబ్బాయి నోటిలో పోసాడు. విభూది వ్రాసాడు. ఏదీ పనిచేయకపోవటం వల్ల మెర్సీ కిల్లింగ్ పోవుటకు ఆమోదాన్నిచ్చి చంపుట ఏర్పాటుచేయసాగారు. ఆ సమయంలో క్రొత్తవ్యక్తి క్రీస్తును నమ్మి దేవుని సేవిస్తున్న గొప్ప విశ్వాసి. "అయ్యా, మీబాబును చూస్తే చాలా బాధకల్గుతుంది. మా దేవునికి ప్రార్ధన చేయమంటారా? అని దీనంగా అడిగాడు. ఆయన పేరు జేకబ్‌జార్జిగారు. కేరళ నివాసి. అమెరికాలో ఒక సంఘ కాపరిగానున్నారు. ఆయన బాబు చెంతచేరి మౌనంగా కన్నీరుకార్చారు. తండ్రయిన తాయప్పగారిని ఆలింగనం చేసికొని ఓదార్చారు.

ఒక్కసారిగా తాయప్పన్ కఠిన హృదయం ద్రవించసాగింది. క్రీస్తు ప్రేమ మెల్లగా ఆయనను తాకింది. అతనిలో గణనీయమైన మార్పుకల్గింది. దేవుని వింతైన ప్రసన్నత వారిద్దరి మధ్య ఆవరించింది. దు:ఖభారంతో జార్జిగారు చేసిన విజ్ఞాపన ఎంతో వింతగా తోచింది. హిందూవుడనైన నేను నా జీవితంలో యితరులకోసం కన్నీరు కార్చలేదు. యితరులకు దూషిస్తూ శపించగలము. యిది క్రైస్తవులకు చేతనైన అనుభవమిదేనా! యితరుల బాధలు తమవిగా భావించే వారెందరున్నారు? యీ రీతిగా తాయప్పన్ ఆలోచిస్తూ ఉండగా, మరికొందరి విశ్వాసులను ఆహ్వానించి, అనామకుడైన కోమాలోనున్న వ్యక్తికై ఆసక్తితో ప్రార్ధించసాగారు.

"మీలో ఎవనికైనను శ్రమ సంభవిచెనా? అతడు ప్రార్ధన చేయవలెను. యాకోబు 5:13:14. ఎవనికైనా సంతోషము కలిగినా? అతడు కీర్తనలు పాడవలెను. రోగియైయున్నాడా అతడు సంఘపు పెద్దలను పిలిపించగా నూనె రాసి ప్రార్ధన చేయాలి. విశ్వాస సహిత ప్రార్ధన రోగిని స్వస్థ పరుస్తుంది. దైవికమైన సున్నితమైన ప్రేమగల వారే క్రీస్తును ప్రేమించే క్రైస్తవలుని నమ్మాడు. ఇతరులను క్షమించి ప్రేమించే మంచి వ్యక్తులు, యితరులకై కన్నీరు కార్చి మేలుకోరే వారేకద! క్రైస్తవులను అసహ్యించుకొని ఎంత పొరపాటు చేసాను అని తలంచాడు.

సంఘ ప్రార్ధన ద్వారా జార్జిగారు ఆప్యాయంగా చూపిన ఆదరణ, కన్నీటి ప్రార్ధన హృదయంలో నుండి దూసుకొని వచ్చిన పదునైన పదాల సొంపు తాయప్పన్

గార్కి ఆశ్చర్యపర్చింది. మత్తయి 18:20.

"యిద్దరు ముగ్గురు నామమున ఎక్కడ కూడియుందురో అక్కడ నేను వాని మధ్యన ఉందునని చెప్పెను. (మత్తయి 18:20)

"నేను మోషెకు తోడైయుండినట్లు నీకును తోడైయుండును. నిన్ను విడువను. నిన్ను ఎడబాయను. నిన్ను ఎడబాయను, నిబ్బరము కల్గి ధైర్యముకల్గియుండును. యెహోషువా 1:5

సైతాను కబంధహస్తాల నుండి మరణస్థితి నుండి విడిపించబడిన కార్తీక్, తాయప్పన్ కుమారుడు 3 నెలల తర్వాత చక్రాల కుర్చీలో జార్జిగారి చర్చికి రాగల్గాడు. తండ్రిని గుర్తించాడు. హల్లెలూయా 200 సం నవంబరు 5వ తేదీ 20 లేదా 25 కుటుంబాలన్నీ ఏకమనస్సుతో ఎడతెగక కార్తీక్ స్వస్థతకై ప్రార్థిచసాగారు. వారి ప్రార్థనా విధమమేనగా "ప్రభూ, కార్తీక్ తండ్రి కొరకు ప్రార్థిస్తున్నాము. దయచూపండి ఆశీర్వదించండి. పునరుద్దాన శక్తిని అందించండి. గాయపడిన హాస్తాలు చాచి స్వస్థతనిచ్చి అతనిని బాగుచేయండి. సంపూర్ణ స్వస్థతనీయండి. సంఘ ప్రార్థన ఫలితంగా కార్తీక్ కళ్ళల్లో జీవమొచ్చింది. ఎన్నో లక్షల ఖరీదు గల ఇన్సూరెన్సు లభించింది.

మధ్యతరగతి కుటుంబానికిది అసాధ్యమే. గత 58 సంవత్సరాలు సేవించిన హిందూ దేవుళ్లంతా దయచూపలేనపుడు తాయప్పన్ గారు ద్వేషించిన క్రైస్తవులే ప్రేమచూపారు అని ఆనందించాడు.

"మన రక్షకుడైన దేవుని యొక్క దయయు మానవుల పట్ల ఆయనకున్న ప్రేమ ప్రత్యక్షమైనపుడు.... నూతన స్వభావము కలుగుట ద్వారా మనలను రక్షించెను. (తీతుకు 3:4)

తాయప్పన్‌లో సంపూర్ణ మార్పురాలేదు. క్రైస్తవమతంలో దించాలని యీ రీతిగా ప్రేమ చూపిస్తున్నారని చిన్నమనస్సుతోనే ఉన్నారు. ఒకసారి జార్జిగారి బృందంతో చర్చించాడు. "హిందువులమైన మేము ఒక్కదేవుడు కాదు. అనేక దేవుళ్ళున్నారు. శివుడు, పార్వతి కుమారుడు ఓంశక్తిగా గణేష్, వాడి అన్నమురుగన్, అతని యిద్దరు భార్యలు, వెంకటచలపతి, భార్య లక్ష్మి, చెల్లి సరస్వతి, హనుమంతుడు, సాయిబాబా, శంకరాచార్య, భానుగారు డిగాల్, వీరితోపాటు క్రీస్తును కూడా అతనితోపాటు చేర్చుకున్నారు. నేడు చివరిస్థానాన్ని మార్చి ప్రప్రథమంగా క్రీస్తుకు స్థానమువచ్చుట యాదృచ్ఛికము క్రముగా

అద్భుతాలు ఆరంభమయ్యాయి. ఆస్పత్రిలో డయఫర్ వాడుతున్న కార్తీక్ యూరిన్ పాస్ చేయుట ఆగిపోయినందున, తండ్రి క్రీస్తును ప్రార్థించమని జార్జిగారి సలహాపాటించగా, వెంటనే అద్భుత స్వస్థత దొరికింది.

తాయప్పన్‌గారు జార్జిగారితో ఒక నిబంధన తెల్పారు.

"నా కుమారుడు 2001 జనవరి 15 నాటికి బాగుపడితే క్రీస్తును నమ్ముతాను" జార్జిగారు వెంటనే ఒక సలహాయిచ్చారు.

"సరేనండి.. మీరేమాత్రం విగ్రహాల జోలికి పోరాదు". తాయప్పన్ గారు స్వయంగా ప్రార్థించుటకారంభించారు. అతి స్వల్పవిషయాల్లో జయాన్ని చూచేవారు.

1.ఇండియాకు ఫోను దొరకనపుడు ప్రార్థించగానే లైన్ దొరికేది. 2.కనీసం కుక్కరుమూత రానప్పుడు సహితం ప్రార్థించేవారు. 3. ఎవరైన ఆస్పత్రి నుండి అపార్టుమెంటుకు కారులో లిఫ్ట్ ఇస్తారేమోనని ఆశించి ప్రార్థించగానే జవాబు పొందేవారు. యోహాను 14:25. శాంతి మీకనుగ్రహించి వెళ్ళుచున్నాను. నా శాంతినే యిస్తున్నాను. లోకమిచ్చు రీతికాదు. కలవరము వద్దు".

ఒక్కసారి విదేశస్తులు గ్రహాలు చేరుటకు అనేక సంవత్సరాలు నాసా వారికి పడ్తుంది. కుమారునికి స్వస్థత ఆయన క్రీస్తును నమ్మాక కొన్నినెలలో పొందుట ఆశ్చర్యపడు విషయముగా తాయప్పన్ గారు గ్రహించారు. తాయప్పన్ గారి మనస్సులో మార్పుతో ఆయన తానను తానే ఆశ్చర్యపడ్డారు.

ఏమి ప్రతిఫలాన్ని ఆశించకయే ఓర్పు, ప్రేమతో ప్రార్థించే జార్జిగారు వారి సంఘ సభ్యుల వారి ఆప్యాయత మరువలేము. జార్జిగారు సంఘస్తుల ప్రేమ క్రీస్తు ప్రేమకు ప్రతిబింబం వీరు క్రీస్తు ప్రతినిధులు, క్రీస్తు అనుచరులు.
ఫిలిపి 2:13

ఏలయనగా మీరు ఇచ్ఛయించుట కార్యసిద్ధి కలుగచేసికొనుటకు తన దయాసంకల్పము నెవరేరుటకై మీలో కార్యసిద్ధి కలుగచేయువాడు దేవుడే. అమూల్య సంపదను వెలగలముత్యాలకంటే విలువైన పెన్నిధి. క్రైస్తవ మతంలో త్యాయప్పన్ గారు కనుగొన్నారు. బైబీలు ఏంచేయగలదో త్యాయప్పన్‌గారి వివరణ ఎంతో అమూల్యభావాల నిధిగా కన్పిస్తుంది. కీర్తనలు 119:11

నీ ఎదుట నేను పాపము చేదుకుండునట్లు నాహృదయములో నీవాక్యము

ఉంచుకొనియున్నాను. బైబిలు ద్వారా పొందువిజయాలు. 1.పాపాల్ని జయించే శక్తినిస్తుంది. 2. శోధల్ని జయించే కృపనిస్తుంది.

3. తగిన ధైర్యాన్ని, ఆత్మీయ బలాన్నిస్తుంది. భయాన్ని పోగొడుతుంది.

4. నిత్యమార్గంలో నడిపిస్తుంది.

5. ఆరోగ్యంగా పవిత్రంగా సంతోషంగా సంతృప్తిగా, శాంతియుతంగా, అర్ధవంతంగా జీవించే కృపనిస్తుంది. క్రైస్తవులు అవలంబించేది మతం కాదు. అది నిత్యమైన సన్నిహిత వ్యక్తిగత సంబంధాన్ని సృష్టికర్తతో నెలకొల్పేనిజమార్గం.

అనేక మార్గాలు లేవు గానీ ఒకేమార్గం క్రీస్తు మార్గం. అదే వినయం ఓర్పు చూపేది. క్రైస్తవ జీవితములో ప్రతి విషయంలో కృతజ్ఞత చూపే ఔన్నత్యం గల వ్యక్తిత్వం సంస్కారము వీరికే ఉంది. అభినందించగల క్షమాగుణం, అడుగడుగునా దేవుని చిత్తాన్ని తెలిసికొని ప్రార్థించే అవకాశం కల్గించుకోగల క్రమం క్రైస్తవులకే ఉంది. అచంచల నిరీక్షణలో ఎన్నో తప్పులు చేసిన వారినైనా బాధించువారిని కూడా చిరునవ్వుతో క్షమించి ప్రేమించే నేర్పుఓర్పు ఉంటుందని తాయప్పన్‌గారి ధృఢంగా నమ్మిసాక్షమిస్తున్నారు.

కుటుంబ ప్రార్ధనలలో ఏకీభవించి ప్రార్థించే తీరులో స్వల్పకలతలు రూపుమాసిపోతాయి.

ఉమ్మడి కుటుంబాల ఐక్యత చూచుకొలది, ఆశ్చర్యంతోచకితుల్ని చేస్తుంది. ప్రతి విశ్వాసి, కుటుంబాలతో, క్రమంగా ఆదివారం ఆరాధనలలో పాల్గొని పరిశుద్ధాభిషేకంతో ఉంటే, మైమరిపించే తన్మయత్వంతో నిండిన ఆనందాన్ని దేవుని సన్నిధిలో అనుభవించే క్రైస్తవులంతా ధన్యులు. నిర్గ 15:11

యెహోవా, వేల్పులలో నీవంటి వాడెవడు? పరిశుద్ధాత్మను బట్టి నీవు మహనీయుడవు" తాయప్పన్ గారి దృక్పధంలో విద్య, జ్ఞానము, ధనం, సంరక్షణ ఒకొక్క విభాగానికి ప్రత్యేక దేవత గతంలో ఉండేవారు.

క్రీస్తు బోధలు క్రొత్త నిబంధన అనుభవంలో వింతైనవి. క్రీస్తు లక్షణాలు, నీతి, న్యాయాలు, వాగ్ధాన నిబంధనలు, స్వస్థత, పునరుద్ధానశక్తి అపారమైనవి. క్రీస్తు దేవునిలో ఐక్యమగురీతి ఎన్నదగినది.

క్రీస్తుతో సములెవరు? అత్యున్నతమైన స్థానంలో నిలుపగల వ్యక్తి రాజులకు

రాజు క్రీస్తు మాత్రమే. యిర్మియా 10:6-7

"నిన్ను పోలినవాడెవడూ లేడు. నీ శౌర్యమును బట్టి నీ నామము ఘనమైనదాయెను" తాయప్పన్ ఉద్దేశ్యము హిందూ దేవాలయంలో అభిషేకం జరిగించునపుడు కొన్ని మంత్రాలు ఉచ్చరిస్తారు. చెప్పే పూజారికి తెలియకపోవచ్చు లేక వినేవారికి అని సంస్కృతంలో ఉంటాయి.

Om Brahma Puthirayamaha. 1.Brahma = Father (తండ్రి), 2. Buthiraya = Son (కుమారుడు), 3.Nahaha = We worship, we exalt pray and worship Jesus Christ the son of the Supreme God.Om Kanni Suthaya Namaha means, Oh Lord Who is born of the virgin, we worship you.

ఓ ప్రభువా, నీవు కన్యకు జన్మించావు. ఏదేవుడూ అట్లు జన్మించలేదు గనుక నిన్ను ఆరాధిస్తాను.

Om Pancha Kaayanamaha. Oh Lord you borefire wounds in your body for our sake we adore and worship you.

యెషయా 53:5 దేవుని మాట ఏదనగా నేను ప్రాణాన్ని యిచ్చుటకు తీసికొనుటకు అధికారము కల్గియున్నాను.

Om Viruchasoola arundhaya namaha. Oh Lord, you were hungon the Cross for us. for all our sins and sicknesses . We glorify you.

నీ దేవుడు మానవుల స్వేచ్ఛరక్షణ కొరకు చనిపోలేదు. అపోస్తు॥ 4:12 1 యోహాను 2:2, హెబ్రీ 9:22, యెషయా 25:8

యే దేవుడు మరణించి తిరిగి లేవలేదు. సమాధులన్నీ మూసివేయబడ్డాయి. క్రీస్తు శకముగా ప్రపంచములో ఆయన పేరు నేటికి వ్యవహరిస్తుంది.

Om Mirutham Jeyaya Mahaha Oh Lord who scored victory and triumph over death and hell, we hail you. Om naam Sivaya mahaha. Shivam = Love. Oh Loving God, we uphold you name and praise you.

నీ నామాన్ని ఎత్తిపెట్టి నిన్ను ఘనపరుస్తాము. 1కొరింధి 13:4-8

Om Sathaa Sivayanamaha, Oh Lord, you always love us we lift up your

name and magnify it.

ఓ ప్రభూ నిన్ను ఎల్లపుడూ ప్రేమిస్తున్నాము. నీ నామము ఘనపర్చబడి పరిశుద్ధపరచబును గాక. తమిళ ప్రపంచంలో విగ్రహాల దేవుళ్ళను పొగడుచు ఎందరో కవులు రచనలు చేసారు. వారిలో మునియార్ సిద్ధ్‌హార్ పంచాటీ సిద్దార్, కొరక్కమనియార్ అజున్నిసిద్దార్ మొదలగువారు యీ వ్యక్తుల పొగడ్తలు, దేవతలన్నీ శూన్యమైనవనియు క్రీస్తే నిజమైన దేవుడని తాయప్పన్‌గారు దృఢంగా విశ్వసించి, విశ్వాసంతో సాగిపోగా, సైతాను మరలా తనకుమారునిపై దాడి చేయగా 2001 జూన్ 31 కార్తీక్ పట్ల ఎన్నో ఆపరేషన్లు చేయవలసి వచ్చింది. బ్రతుకుట క్లిష్టమైన స్థితి బ్రతికిన దేనికి పనికిరాడు అని డాక్టర్లు తెలిపారు. తాయప్పన్ గారు మాత్రం. " నేను సజీవుడైన క్రీస్తును నమ్మాను. ఆయనే నా కుమారుని బ్రతికించగలరు" అన్నారు.

దేవుడే డాక్టర్లకు తగిన జ్ఞానాన్నివ్వమని ప్రార్థించారు. అమెరికాలో నివసించాలంటే అద్దె భరించుట క్లిష్టపరిస్థితిగా ఉండేది. $7^1/_2$ లక్షలు సొమ్ము ఖర్చయింది. ఆర్థికంగా సరియైన స్థితిలేని తాయప్పన్ గార్కి ప్రార్థనయే జవాబు అసాధ్యమును సుసాధ్యము చేయగల వాడు ఆ క్రీస్తు అనినమ్మాడు.

కార్తీక్ స్వస్థత పూర్తిగారానప్పటికీ ఇండియాలో స్వస్థత ఉంటుంది. అనేకులకు సాక్షార్థము నిలుస్తాడు అనే వాగ్దానం వచ్చింది. ఇండియా చేరారు. కార్తీక్ క్రమంగా కోలుకుంటున్నాడు. క్రీస్తులో విశ్వాసం గూర్చి సాక్షం వివరిస్తూ, 40,000 కాపీలు అరవంలో ప్రింట్ చేయించారు.

ఇండియాలో ఒక భక్తుడు కార్తీక్ ఇండియా రాకముందే ప్రవచనం తెల్పారు. "ఇండియా వచ్చే ఇండియా అబ్బాయికి స్వస్థత లభిస్తుంది. వేలాదిమందికి సాక్షిగా ఉంటారు. నేడు కార్తీక్ ప్రభువుని విశ్వసించి క్రమంగా కోలుకుంటున్నాడు.

యింటి వారందరూ విశ్వాసంతో స్థిరపడ్డారు. కార్తీక్ తమ్ముడికి అసాధ్యమైన కాలేజీసీటు లభించుట, కుమార్తెకు ఆపద నుండి రక్షింపబడుట ప్రభువు కృపలో విశ్వాసుల సహవాసంలో బలపడుచున్నారు. నేడు కార్తీక్ నాకీజబ్బు యిచ్చిన దేవునికి వందనాలు. నిజదేవుని తెలిసికోగల్గాను అన్నాడు. ఈ లోకంలో జీవించుకాలము చాలా స్వల్పమైనదే కానీ నిత్యత్వం పరలోకంలోనే ఉంది. క్రీస్తును రక్షకునిగా స్వీకరిస్తే ఆయన రక్తంలో పాపాలు క్షమించబడితే ఈ లోకంలోనే పరలోకానందం ఉంటుంది. క్రీస్తుతో

సదా జీవిస్తూ నేను జీవించడానికి కృపనిచ్చారు. నా స్వకీయలందరకు రక్షకుడైన క్రీస్తే మా నిజదేవుడని కేకవేసి చెప్పగలను. హల్లెలూయ

ప్రతివ్యక్తి క్రీస్తులో నూతన జీవిగా మారాలి. అదే నా కేక ప్రభువు దీవెన కల్గుగాక ఆమెన్.

"నే కేకవేసి పాడెదన్
నా రక్షకుని స్తుతించెదన్
నా పాపభారమంత తీర్చి మోక్షభాగ్యమిచ్చిన
క్రీస్తును వెంబడించెదన్. హల్లెలూయ.

# దురలవాటు నుండి రక్షించి ఈ తరంలో సాక్షిగా నిలిపిన యేసు నా రక్షకుడు



By తిమోతి ప్రణీత్

నేను హిందూ ఆచారాల్లో నిమగ్నమైన వ్యాపారం చేయు కులంలో జన్మించాను.

నా బాల్యంలో నా ముందు పుట్టిన యిద్దరు సంతానము కోల్పోయినందున, నా తల్లిదండ్రులు నన్ను అతి గారాబంతో అల్లారుముద్దుగా పెంచేవారు. నాకు ఎపుడూ అనారోగ్యంగా ఉండేది. కాకినాడ మా గ్రామానికి 26 మైళ్ళ దూరమైననూ తరచుగా వెళ్ళి వైద్యం చేయించేవారు.

నేను చాల ఈ మూర్ఖుడనైనను దేవుని దయ గల హస్తం నాపై ఉందని విశ్వసిస్తాను. నాకు జెఎన్‌టియు నవోదయ విద్యాసంస్థలో సీటు దొరికింది. తల్లిదండ్రుల అంగీకారంతో వారికి దూరంగా హాస్టలులో ఉండేవాడిని. నాకు ఆరోగ్యం క్షీణించింది. టైఫాయిడ్ జ్వరంతో పీడించబడేవాడ్ని. క్షయవ్యాధి నన్ను చేరి బలహీనపర్చగా తోటివారు నాపై జాలిపడేవారు. నాసీనియర్సు కూడా నాకు సహాయపడేవారు. ప్రతిరోజు హాస్టలులో నున్న నా కొరకు గ్రుడ్లు, పండ్లు, జీడిపప్పు వంటి బలమిచ్చు ఆహారాన్ని అమ్మ పంపగా, నాన్న తెచ్చి యిస్తే అందుకొనేవాడ్ని. వారు నా ఆరోగ్యం కొరకు చేయు పూజలు, వ్రతాలు, అభిషేకాలు అనేకములు. వాస్తు పండితులను, జ్యోతిష్కులను సంప్రదించి నా ఆరోగ్యం గూర్చి కనుగొనేవారు. నేను కూడా నా శాంతి కొరకు హోమాలు చేయమని ప్రాధేయపడేవాడిని.

నాది అల్లరి చేసే తుంటరి మనస్తత్వం కావున నాకన్నా చిన్నవారిని ఏడ్పించుటకై వారి ఆహారాన్ని దొంగిలించేవాడిని. దానిని ర్యాగింగు అంటారు. సినిమా పిచ్చి ఉండేది.

వ్యర్ధంగా చెత్తకబుర్లు (గాసిప్) తో సమయాన్ని వ్యర్ధపరచేవాడిని.

నా హృదయం దుష్టతలంపులు పాపాలతో నిండియుండేది. చెడు స్నేహాల వల్ల, సెక్స్ సినిమాలు (బ్లూ ఫిల్మ్) ప్రభావంతో నేను వింత ఆసక్తితో కాలం గడిపేవాడిని.

కీర్త 1 : 1 : దుష్టుల ఆలోచన చొప్పున నడుస్తూ పాపాల మార్గంలో నిలిచి, అపహాసకులు కూర్చుండు చోటుల్లో కూర్చొని పాపాలు చేస్తున్నానని తెలిసి కూడా నన్ను నేను నిందించుకొనేవాడిని.

స్నేహితులతో అసభ్యంగా గడిపేవాడిని. నిద్రకు దూరమయ్యేవాడిని. నా ప్రవర్తన గూర్చి ఆలోచిస్తే నాకు నేనే అసహ్యపడేవాడిని. కానీ ఆ రొంపినుండి బయటకు రాలేకపోయేవాడిని.

కంప్యూటర్లు చూచి (ప్రోనోగ్రఫీ) దురలవాట్లులో గడుపుట యిష్టంగా భావించేవాడిని. వ్యభిచారపాపాలు చేయాలనే కోరిక ఉండేది గానీ దేవుని దృష్టి నాపై వుండుటను బట్టి ఆయన ప్రత్యేక ప్రణాళికలో ఒక భాగంగా నన్ను నేను భ్రష్టుడను కాలేదు.  దేవుడే రక్షించారు.

చదువులో చాలా మంచి మార్కులు పొందుటను బట్టి రెండు మెడికల్ కాలేజీలలో ప్రవేశం లభించింది. మంచిపేరున్న కాలేజీ నిర్ణయించుకొని దూరప్రాంతమైనను ZIPMER (జిప్మర్) కాలేజీలో చేరాను. నా దురభ్యాసాలకు అంతం లేదు. నాతోటి విద్యార్ధులంతా నాలాటివారైనందున పాపం చేయుట అతి సామాన్యమైన ప్రక్రియగా మారింది. పాపంతో రాజీపడ్డాను. దేవుని మహాకృప వల్ల క్రైస్తవ స్నేహితుల ప్రభావంతో క్రైస్తవ విశ్వాసంతో నన్ను నిలబెట్టాలని నా స్నేహితుల నిరవధిక కృషి, ప్రార్ధనా ఫలితంగా నాకు దయామయుడైన క్రీస్తును గూర్చిన అవగాహన కల్గింది. వారు క్రైస్తవ మందిరానికి ఆహ్వానించారు. అక్కడ చెప్పిన దైవారాధన లేమెన్స్ ఎవాంజిలికల్ ఫెలోషిప్ ఆధ్వర్యాన జరిగేది. ప్రతి శనివారం హాస్టలులో బైబిలు స్టడీతో వాక్యం పరిచర్య చేసేవారు. మా స్నేహితులలో గుర్తింపు కొరకు వారితో చేరేవాడిని కానీ అంతరంగంలో పవిత్రత రాలేదు. నేను డాక్టరు కోర్సులో ప్రవేశించిన మొదటి సంవత్సరంలోనే నాకు వింతైన వ్యాధి సోకింది. కాలి మడమ భాగాలు బలహీనముగా మారి, విపరీతమైన నొప్పి ఆవరించింది.

(Ancylosing Spondylitis) ఈ వ్యాధి వెన్నెముక జాయింట్లలో కల్గి అతి

భయంకర వ్యాధిగా ముదిరిపోయింది.

ఆలోపతి వైద్యంతో కుదరనిదని డాక్టర్లు చెప్పారు. నాకు కూడ తెలుసు. ఈ వ్యాధి ఫలితంగా 30 సంవత్సరాల వయస్సులో అంగవైకల్యం తప్పదు. హోమియోపతి, ఆయుర్వేదం, నేచురోపతి, న్యూరోపతి, యీ విధంగా ఎన్నో వైద్యాలు చేయించుకున్ననూ సత్ఫలితాలు రాలేదు. మోకాళ్ళలో విపరీతమైన నొప్పి వల్ల నడవలేక 1 1/2 సంవత్సరాలు చంక కర్రలలో నడిచేవాడిని. అప్పటికి నా కోర్సులో 3వ సంంత్సరంలో ప్రవేశించాను. నా స్నేహితుడైన జాషువా ఒకసారి నా ఆత్మీయ దుస్థితి గ్రహింపజేసాడు. ప్రవీణ్, నీవీస్థితికి రావడానికి నీ పాపపు స్థితియే కారణమని గ్రహించు. క్రీస్తు మన రక్షకుడు సమస్త పాపాలను క్షమించి, స్వస్థతనిచ్చువాడు ఆయనే." అని తెల్పాడు. నాకు ఆ మాటలన్నీ నచ్చాయి. వినుట వలన విశ్వాసం కలుగుతుందని గ్రహించాను. ఈ అనుభవం వల్ల నా ఆరోగ్యంలో గణనీయమైన మార్పు లభించింది. మనస్సు నెమ్మది కల్గింది. కానీ, హిందూ సదాచారాలతో నున్న తల్లిదండ్రులు, నా విశ్వాసాన్ని అంగీకరించలేరు అనే భయం ఆవరించింది. ఏది ఎట్లున్నా, నూతన విశ్వాసంలో ఎంతో శాంతి, నెమ్మది దొరికించి, మనస్సులో క్రొత్త ధైర్యం కల్గి, నా తల్లిదండ్రులకు వ్యతిరేకంగా నా విశ్వాసంలో స్థిరంగా నిలబడే ధన్యత కల్గింది. ఒక వైపు నూతన విశ్వాసం కలిగినప్పటికీ పాతరోత అలవాట్ల నుండి సంపూర్ణంగా విడుదల పొందలేక పోయాను. నా జీవిత వలయంలో పాపం చేయుట, దేవుని చేరడం, క్షమాపణ అడగడం, తిరిగి పాపంలో పడడం పరిపాటయింది. ద్వంద మనస్సుతో నలిగిపోయే వాడిని. నా స్నేహితులై విశ్వాసం ప్రార్థనాబలం నన్ను నిలబెట్టింది. నిరీక్షణతో పూర్తి మార్పు చెందాలని తలంచాను. దేవుని ప్రత్యేక ప్రణాళికలో నా జాయింట్లు బాధ చివరికి భుజాలకు నడుము వరకు వ్యాపించింది. మరొక్కసారి నిరుత్సాహం నిరాశ ఆవరించాయి. సైతాను కృంగదీసింది. ప్రార్ధన ద్వారా వెనువెంటనే స్వస్థత పొందాలని తపించాను. దేవునిపై అలక సాగించాను. దేవునికి వ్యతిరేకంగా గుండెల్లో బాధపెట్టుకుని మధనపడసాగాను. నన్నెరుగని విశ్వాసులెందరో నాకై కన్నీరు కార్చి ప్రార్థించుట నన్ను చలింపచేసింది. క్రీస్తు ప్రేమ ఎంత గొప్పది! క్రైస్తవులెంత దయా స్వభావులో కదా! అట్టి ప్రేమనిచ్చిన క్రీస్తు తప్పక దయామయుడే. నేను క్రీస్తును ప్రేమించాలని ఆశించాను. ఆసక్తితో వాక్యాన్ని వినుటకారింభించాను. సూటిగా బైబిలు వాక్యం నన్ను తాకింది.

యిర్మీయా 40 : 10 – వేసవి కాలఫలములను తైలము సమకూర్చుకొని మీ

పాత్రలలో వాటిని పోసుకొని కాపురముండుడి. ఈ మాటలో క్రీస్తు యిచ్చే ఆత్మీయ ఫలాలు తైలము వంటి ఆత్మాభిషేకంతో హృదయమనే పాత్రలో నిండైన అనుభవాలతో జీవించాలని దేవుడు ఆదేశిస్తున్నాడు తలంచాను. స్వస్థత లభించాలని కోరగా క్రీస్తు క్రమంగా నాలో ఆరోగ్యాన్ని కల్గించి, నన్ను మార్చుటకు నా మనస్సు స్థిరపర్చారు.

నీ వాక్యమే నన్ను బ్రతికించెను. బాధలలో నెమ్మదినిచ్చెను. కృపాసత్యదయాసత్య సంపూర్ణుడా, పరమ వైద్యుడా, నీకే వందనమయ్యా అంటూ మనస్సుతో పాడుకుంటూ దేవుని స్తుతించుటకు యిష్టపడేవాడిని.

డాక్టరు స్థెఫను గారు నన్ను ఆత్మీయతతో హెచ్చరించి, నా విశ్వాస జీవితం స్థిరపడాలంటే పాత జీవితంలో అలవాట్లన్నీ మానివేయాలని, ఎల్లపుడూ స్తుతిస్తూ, క్రీస్తును తలస్తూ జీవించాలని నొక్కి వక్కాణించారు. నా హృదయ వేదనంతా ఏకాంతంగా క్రీస్తు పాదాల చెంత కన్నీటితో ప్రార్థనరూపంగా క్షమాపణ కోరాను. నేను తెలిసి చేసిన పాపాలన్నీ వివరంగా ఒప్పుకొన్నాను. వింతైన శాంతి, నెమ్మది, ఆనందం నాలో ఉద్భవించింది. ఇదే రక్షణానుభవమని స్నేహితులు నన్ను దృఢపర్చగా, నా తల్లిదండ్రులకు, గత స్కూలు స్నేహితులకు క్షమాపణ ఉత్తర రూపంగా తెల్పాను.

అద్భుత స్వస్థత ఆశించాను. కాని పొందుకోలేకపోయాను. దేవుని ఉద్దేశాలు వేరుగా ఉన్నాయి. నా నడుముకు ఆపరేషన్ తప్పనిసరిగా చేయాలని డాక్టర్లు తెల్పారు. మరలా నా విశ్వాసం సడలింది. ఒక బైబిలు వాక్యభాగం నన్ను నిలబెట్టింది. ఆరోగ్యంగా ఉంటూ నరకానికి వెళ్ళే బదులు అంగవైకల్యముతోనైనా పరలోక భాగ్యం పొందుట శ్రేష్టమైన అనుభవంగా భావించాను. ఏ పరిస్థితిలోనైనా స్తుతించి ప్రార్థించుట అనే భావాన్ని క్రీస్తు నేర్పించారు.  విశ్వాసం ద్వారా కన్నీటి ప్రార్థనలో నేను సంపూర్ణ సమర్పణతో రక్షణానుభవాన్ని స్వీకరించాను.

క్రీస్తు తన సంపూర్ణ శక్తితో పరిశుద్ధాత్మని ఉనికిని నాలో ఉంచారు. నా నాలుకు క్రీస్తును స్తుతించులాగున నేర్పారు. ఆయన చేసిన అద్భుత మహాత్యమును ప్రచురించుటకు నన్ను నమ్మకమైన క్రైస్తవ విశ్వాసిగా నిలబెట్టారు. క్రైస్తవ సహవాసం ద్వారా అనేకమంది సోదరీ, సోదరులను నాకిచ్చారు. ప్రేమంతా దైవ రాజ్య వారసులమని నమ్మి క్రీస్తును కీర్తించుచున్నాము. జీవమై యున్న క్రీస్తు నాకీ జీవాన్నిచ్చారు. నేను విశ్వాస మూలంగా జీవిస్తున్నాను. దేవుని ప్రతిక్షణం స్మరిస్తూ ఆయన చిత్తప్రకారం జీవించాలని ఆశిస్తున్నాను. నా స్వకీయులంతా క్రీస్తును నమ్మునట్లు దయతో ప్రార్థించండి.

క్రీస్తే స్వస్థత నిచ్చువాడు దురభ్యాసాల నుండి జయమిచ్చువాడు కీర్తనీయునికి మహిమ ఘనత చెల్లుగాక. ఆమెన్.

**ముగింపు**

నా స్వకీయులంతా క్రీస్తు సాక్షులుగా రక్షణానందం పొందినట్లు దయతో ప్రార్థించండి.

"సంతోషం పొంగింది
సంతోషం పొంగుచున్నది
యేసు నన్ను రక్షించిన నాటినుండి
నేటివరకు సంతోషం పొంగుచున్నది.

# ఈయన ఎవరో? ఎట్టివాడో?

భవానీ ప్రభాకర్ రాయ

కొన్ని సంవత్సరాల క్రిందటి మాట. అవి నేను ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న దినాలు. ఒక దినము మా స్టాఫ్ రూములో ఒక విషయము చర్చనీయాంశముగా మా పాఠశాలకు అప్పటి వరకున్న ప్రధానోపాధ్యాయురాలు పదవీరమణ చేయబోతుంది. నూతనంగా ప్రధానోపాధ్యాయురాలిగా యింకొక అనుభవశాలి, విద్యావేత్త రాబోతుందని వినికిడి. అదే ఆ దినపు చర్చనీయాంశము. "అబ్బో ఆవిడ చాల క్రమశిక్షణ పరురాలని మా పొరుగింటామె చెప్పింది. లెక్కల టీచరంది. ఎందుకంటే ఆమె పాఠశాలకు సమయానికి రావాలంటే ఎంత యిబ్బంది." మా చిన్నాయన కూతురికి రాబోయే ఆమె తెలుసు మనము దిద్దిన పేపర్లు భూతద్దంలో చూచినట్లు తిరిగి చూస్తుందని" మా కజిన్ చెప్పిందని అక్కడ ఉన్న ఇంగ్లీషు టీచరంది. ఆమెకు మనసుపెట్టి పేపర్లు దిద్దాలంటే మహాబద్ధకం ఇదంతే మూల నుండి గమనిస్తూ తనమానాన్న తను పనిచేసుకొంటున్న సైన్సు టీచరు "ఆపండిక మీ వ్యాఖ్యానాలు. మన స్కూలులో ఆవిడ కాలుపెట్టనేలేదు అప్పుడే ఆవిడ ఎవరో, ఎలాటిదో అని మీ ఊహాగాలకు అంతులేదు. వచ్చాక ఆవిడ ఎలాటిదో చూద్దురుగాని. ఇప్పుడప్పుడే ఒక నిర్ణయానికి రావద్దని" మందలించింది సైన్సు టీచరు. అందరిలో పెద్దది, ఆవిడ మాటను గౌరవించి యింకెవరము నోరెత్త లేదు. మేము ఎవరి గురించి యింత చర్చించుకొన్నామో! ఆవిడ వచ్చారు. పదవీ

స్వీకారము చేసారు. కొన్ని దినాలలో మంచి కార్యదక్షత కల్గిన స్త్రీ అని పేరు తెచ్చుకొన్నారు. మా అంచనాలన్నీ తారుమారు చేసి అందరి మన్ననలు పొందారు. ఇట్టే తుది నిర్ణయానికి రావడము మన బలహీనత సత్యాన్ని గ్రహించక ముందే ఒక నిర్ణయానికి తొందరపడి వచ్చేస్తాము.

పరిశుద్ధ గ్రంథమైన బైబిలు చదివినప్పుడు ఎన్నో సత్యాలు మనము గ్రహించవచ్చును. కొన్నిసార్లు ఏకాగ్రతతో వాక్యము చదవము. ఏకాగ్రత లేనప్పుడు అందులోని లోతైన విషయాలు అర్థము కావు, గ్రహించము కూడ. సువార్తలు చదువు తున్నప్పుడు ప్రభువు కాలములోని వారికి వచ్చిన తలంపులే. మనకు కూడ రావచ్చును. యేసుక్రీస్తు పరిచర్యలోనున్న మూడున్నర సంవత్సరాలు ఆయనను గురించి వివిధ వ్యక్తులు వెలిబుచ్చిన అభిప్రాయాలను దేవుని వాక్యము నుండి పరిశీలిద్దాము.

మార్కు 4:41 మత్తయి 8:27, లూకా 8:25 యీ మూడు లేఖన భాగాలలో ఆయనకు అతి సన్నిహితులైన శిష్యులే తన కండ్లముందు జరిగిన అద్భుతాన్ని చూచి "ఈయన ఎవరో! గాలియు, సముద్రమును యీయనకు లోబడుచున్నవని యొకనితో యొకడు చెప్పుకొనిరి" "ఈయన ఎవరు?" అన్న ప్రశ్న ప్రభువు పరిచర్యలో ప్రతిధ్వనించిన ముఖ్యాంశము. లూకా 5:21లో పక్షవాయువు గలవాని స్నేహితులు అతనిని మంచముతో ఇంటిపై కప్పు తీసి దింపిన సమయములో క్రీస్తు వానిని స్వస్థపరుస్తాడు. అక్కడే ఉన్న శాస్త్రులు పరిసయ్యులును – "దేవదూషణ చేయుచున్న యితడెవ్వడు? దేవుడొక్క తప్ప మరియ ఎవడు పాపములు క్షమింపగలడని" ఆలోచించుకొనసాగిరి. మనము లూకా 7:49 క్షుణంగా పరిశీలిస్తే తన కన్నీళ్ళతో ఆయన పాదములు కడిగిన స్త్రీని ప్రభువు క్షమించినప్పుడు "పాపములు క్షమించుచున్న యితడెవ్వడని" ఆయన భోజన పంక్తిలోనివారు ఆలోచించుకొన్నారు. లూకా 9:9 చదివినప్పుడు క్రీస్తు చేయుచు కార్యములను గూర్చి విన్న హేరోదు రాజు "ఎవని గూర్చి యిట్టి సంగతులు వినుచున్నానో అతడెవ్వడో అని చెప్పి" ఆయనను చూడగోరాడు. మత్తయి 21:10లో "ఆయన యెరూషలేములోనికి వచ్చినప్పుడు పట్టణమంతయు – ఈయన ఎవరు అని కలవరపడెను. ప్రభువు చుట్టూ ఉన్నవారిని కలవరపెట్టిన మూడు సంఘటనలను వాక్యాధారముగ పరిశీలిద్దాము.

## తుఫానును అణచిన యీయన ఎట్టివాడో?

*(మత్తయి 8:18, 23:27, మార్కు 4:35-41, లూకా 8:22-25)*

పై చెప్పిన సువార్తలోని వాక్యాలను, మనము పరిశీలించినప్పుడు తుఫాను సంఘటనను చూస్తాము. మన ప్రభువు గలిలయ సముద్రపు తూర్పు తీరానికి వెళ్ళినట్లు మార్కు తన సునవార్తలో పేర్కొన్నాడు. ఈ సంఘటనకు ముందు ఉపమానాల ద్వారా ప్రజలకు ప్రభువు బోధించినట్లు చూస్తాము" వారు జనులను పంపివేసి ఆయనను ఉన్నపాటున చిన్న దోనెలో తీసికొనిపోయిరి" అంటే సిద్ధపాటులేకుండ, భోజన పదార్ధాలు సిద్ధపరచుకోకుండా, చూచుకోకుండా వెళ్ళిపోయారన్నమాట మానవ మాత్రునిగా ఉన్న యేసుకు కొంత విశ్రాంతి అవసరము అంతి వరకు అలసిసొలసిన ప్రభువు సముద్రము మీద వచ్చే చల్లగాలికి త్వరలోనే నిదురపోయారు. (లూకా 8:23) కపెర్నహోము నుండి గెరాసీనుల దేశానికి అడ్డంగా వెళ్ళిపోతే కొద్ది మైళ్ళే. వాతావరణం అనుకూలంగా ఉంటే రెండు మూడు గంటలు. గలిలయ సముద్రములో యిటువంటి తుఫాను అనుభవాలు అక్కడున్నవారికి తరచూఎదురవుతుంటాయి. "దోనె నీళ్ళతో నిండినందున వారు అపాయకరమైన స్థితిలో యుండిరి" లూకా 8:25. ఆ నావలో ఉన్న వారిలో కొద్దిమంది చేపలు పట్టేవారే. వారు అది ఎట్టువంటి తుఫానో గ్రహించి భయపడ్డారు. ఇంత జరుగుతున్నా ప్రభువు నిద్రిస్తునేయున్నారు. శిష్యులు కలవరపడ్డారు. ఆపద ముంచుకొస్తున్నప్పుడు ప్రతి ఒక్కరు నిస్సహాయతతో వేసిన ఆర్తనాదమే శిష్యులు చేసారు. యేసునుండి వారు ఏమి పొంద తలచారో మనకు తెలియ నీటిని ద్రాక్షారసంగా మార్చుడమే వారు చూచారు కాని సముద్రాన్ని గద్దించడము వారెదగరు. ఆపదలలో ఉన్న బిడ్డలు తండ్రి దగ్గరకు సహాయాన్ని అర్ధించడానికి వెళ్ళినట్లయింది వారిస్థితి. గనుక ఆయన యొద్దకు వచ్చి, "ప్రభువా, ప్రభువా నశించిపోవుచున్నామని చెప్పి ఆయనను లేపిరి. ఆయనలేచి గాలిని నీటిపొంగును గద్దింపగానే అవి అణగినిమ్మళమాయెను." లూకా 8:24 గాలి, గాలితోపాటు తరంగాలు కూడ ఒక్కసారే ఆగిపోయాయి. ఈ వింతైన అనుభవానికి అందరూ అమితంగా ఆశ్చర్యపోయారు. ఆ సమయంలో "ఈయన ఎవరో ఈయనకు గాలియు సముద్రమును లోబడుచున్నవని చెప్పుకొనిరి". మన ప్రతి ఒక్కరి జీవితాలలో యిట్టి అనుభవాలు ఎప్పుడో ఒకప్పుడు

ఎదురౌతుంటాయి. ఆ కాలపు శిష్యులు వేసిన ప్రశ్న మనము కూడ వేస్తాం "మా పరిస్థితి యింత అల్లకల్లోంగ ఉంటే నీకు చింతలేదా అని కేకలు పెడ్తాము. ప్రతి క్రైస్తవ విశ్వాసి హృదయ కల్లోలాన్ని ఆపగల శక్తి మన ప్రభువు ఒక్కరికే ఉంది.

## దేహములను, ఆత్మలను బాగుచేయు ఈయన ఎట్టివాడో?

*(మత్తయి 8:28-34, మార్కు 5:21, లూకా 8:26-40)* యేసు ఆయన శిష్యులు చివరకు గమ్యానికి చేరుకొన్నారు. మత్తయి మార్కు లూకా యీ సంఘటనను పేర్కొన్నారు. గలిలయ తూర్పు తీరాన యీ గ్రామముంది. అలసిపోయిన ప్రభువు యీ ప్రాంతంలో విశ్రాంతి తీసుకోవాలనుకొన్నాడు. ప్రభువు ఆశించిన యీ చిన్న కోరిక ఆవిరియైపోయింది. దయ్యములు పట్టిన యిద్దరు మనుష్యులు అపవిత్రాత్మలను వెళ్ళగొట్టాడు. అవి కొండ దిగువనున్న పందుల గుంపులోకి వెళ్ళడానికి సెలవిమ్మని కోరాయి దయ్యములు ఆ గుంపులోనికి ప్రవేశించినప్పుడు అవి వేగముగా కొండ దిగువనున్న సముద్రములోనికి వెళ్ళి మునిగి చచ్చాయి. ఈ విషయాన్ని విన్న జనులు ప్రభువును ఆ ప్రాంతాన్ని విడిచి పొమ్మని కోరారు. (వారి వ్యాపారం దెబ్బ తింటుందని భయపడి వుండవచ్చు) దయ్యములు పట్టి స్వస్థత నొందిన యిద్దరిలో ఒకడు ప్రభువుతో ఉండాలని కోరాడు. అయితే ప్రభువు వానితో "నీవు నీ యింటివారి యొద్దకు వెళ్ళి ప్రభువు నీయందు కనికపరబడి నీకు చేసిన కార్యములన్నింటిని వారికి తెలియచెప్పవలెను" (మార్కు 5:19) స్వస్థత పొందిన వ్యక్తి వెంటనే విధేయత చూపాడు. దీనిని బట్టి ప్రభువు తిరిగి ఆ ప్రాంతాలకు వచ్చినప్పుడు గొప్ప ఆహ్వానము లభించింది. ఈ సంఘటన మన ప్రతి ఒక్కరి హృదయాలను హత్తుకొనే సంఘటన. "ప్రేమించబడని ప్రేమకు నోచుకోని వారి ఆత్మలను దేహాలను బాగుచేసే ఈయన ఎవరో అని ఎంతోమంది తలచి తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. దానికి జవాబు కనికరముగల కరుణామూర్తి యేసుప్రభువఉరి మనకు ఎట్టి వారమైన క్రీస్తు మనలను ప్రేమించుచున్న సత్యమే.

## పాపులతో భోజనము చేయు ఈయన ఎవరో

*మత్తయి 9:1,10-17, మార్కు 2:15-29-39,*

ఈ సంఘటనలన్ని జరిగిన తరువాత ప్రభువు కపెర్నహోముకు తిరిగి వచ్చారు. ఇది తెలిసికొన్న ప్రజలు తమన అవసరతలకొరకై ప్రభువును సమీపించారు. ఆ సమయంలోనే యేసు యాయీరు కుమార్తెను లేపారు. (మత్తయి 9:1, మార్కు 5:22-24, లూకా 8:41-44) లేవి (మత్తయి) ప్రభువు గౌరవార్ధము తన యింట గొప్ప విందు చేసి ఎంతో మందిని ఆహ్వానించారు. సుంకరులు పాపులు అనేకులు యేసు సహపంక్తిని ఉన్నారు. అది చూచి పరిసయ్యులు సణగనారంభించారు. (లూకా 5:30). "పాపులతో భోజనము చేసే యితడెట్టివాడో" అన్న అనుమానము వారికి వచ్చియుండవచ్చును. ప్రతి ఒక్కరి హృదయ తలంపులు ఎరిగిన ప్రభువు యీ విధముగా జవాబిచ్చారు. "మారుమనస్సు పొందుటకై పాపులను పిలువవచ్చితిని గాని నీతిమంతులను పిలువరాలేదని" చెప్పాడు. లూకా 5:32. ఇంకొక చోట తాను "నశించిన దానిని వెదకి రక్షించుటకు మనుష్య కుమారుడు వచ్చెనని" చెప్పెను. (లూకా 14:16)

"ఎంత పాపినైనను
యేసు చేర్చుకొనును
అంచు నీ సువార్తను
అంతట చాటించుడి"

పై కీర్తన (పాట) మనందరికి సుపరిచితమైనదే. తన చుట్టూ ఉన్నవారికి ప్రభువైన యేసు మూడు విధాలుగా ఆశ్చర్యపరచినట్టు చూచాం.

తుఫానులు అణచిన యీయన ఎట్టివాడో? శక్తిగల మహనీయుడు

దేహములను ఆత్మలను బాగుచేయు ఈయన ఎవరు? కనికరముగల కరుణామూర్తి

పాపులతో భోజనము చేయు ఈయన ఎవరో? - పాపులకై ప్రాణము పెట్టిన ప్రేమామయుడు

అన్యులకు రక్షణలేని వారికి నీవు సువార్త పంచుకొన్నప్పుడు ప్రభువు ఎవరని వారు నిన్ను ప్రశ్నిస్తే "ఆయన మనలను ప్రేమించి తన్నుతాను మన కొరకై మరణించిన మాన్యు ఉన్న సత్యాన్ని వెల్లడి చేయు ఆ భావన వారి హృదయాలను మార్చగలదు.

# ఆనంద కుటుంబ రహస్యములో తల్లిపాత్ర

దైవభక్తి గల తల్లిదండ్రుల స్ఫూర్తి కుటుంబాన్ని ప్రభావితం చేస్తుంది. ముఖ్యంగా తల్లి పాత్ర గణనీయమైంది. ఆ స్త్రీ బలమైన స్త్రీ అగుట కన్నా దైవభక్తితో నిండిన స్త్రీ కావాలి.

1. రోజంతా యింటి పనుల్లో తదితర పనులలో తన శరీరాన్ని పటిష్టంగా అందంగా ఆకృతిని మలుచుకోవచు&చ కాని భక్తి గల శక్తిగల స్త్రీ మోకాళ్ళ జీవితంలో తన ఆత్మను పుష్టిగానుంచుకొని మంచి ఆత్మీయ ఆకృతిని పొందగలదు. నిర్గమ 15:2 దేవుడి నా బలము, నా గానము, అంటుంది.
2. సాధారణ స్త్రీ దేవునికి భయపడక పోవచ్చును గానీ భక్తిగల స్త్రీ భయమున్నను ధైర్యంగా నిలుస్తుంది.
   2 తిమోతి 1:7 పిరికితనం రానీయక శక్తితో నుంటుంది.
3. సాధారణ స్త్రీ తనలో శక్తియుక్తులను స్వార్థంతో తనకే పరిమితం చేసుకోగలదు. శక్తి భుక్తి గల స్త్రీ దేవుడిచ్చిన వరాలను గుర్తించి అవి సమగ్రంగా అందరితో పంచుకొని దేవుడి మహిమపరుస్తుంది. మత్తయి 5: 14616 మీ వెలుగు ప్రకాశింపనీయడు అనే మాట పాఠిస్తుంది.
4. సాధారణ స్త్రీ కొన్ని పొరపాట్లు చేసినపుడు అవి తిరిగి చేయకుండా భవిష్యత్తులో జాగ్రత్త పడుతుంది. భక్తిగల స్త్రీ తన తప్పులెందుకు చేయగల్గిందో గ్రహించి తఅవే తప్పులను సోపానాలుగా ఆశీర్వాద కరంగా సర్దుకొని దైవాశీర్వాదాలను కోరుకొంటుంది. కీర్తనలు 103:3 ఆయన నీ దోషమ్మలన్నిటినీ క్షమించువాడు. నీ సంకటములన్నిటిని కుదుర్చువాడు.

5. సాధారణ స్త్రీ నిర్భయంగా స్థిరంగా తన అడుగులను గమనించి వేస్తుంది. భక్తి గల స్త్రీ అడుగులు దేవునిచే నిర్దేశింపబడినట్లు భావించి నిర్భయంగా నడుస్తూ, ఒకవేళ అడుగు తడబడినా, జారినా సరే దేవుడే తన చేతులు చాచి గుండెలపై చేర్చుకోగలరని నమ్ముతుంది.

నిర్గమ 19:4 మిమ్మును గద్ద రెక్కల మీద మోసి నాయొద్దకు మిమ్మును ఎట్లు చేర్చుకొంటినో మీరు చూచితిరి.

6. సాధారణ స్త్రీ తన చూపుల్లో నిబ్బరాన్ని కనపరుస్తుంది. శక్తి భక్తి గల స్త్రీ దైవ కృపు కన్నులలో ప్రదర్శించగలదు. ఆమె చూపుల్లో ఆర్ద్రత సౌమ్యత కనిపిస్తుంది.

7. సాధారణ స్త్రీ తన జీవిత యాత్రలో విశ్వాసము కల్గి బలము గలదై ప్రయాణాన్ని కొనసాగిస్తుంది. శక్తి గల స్త్రీ తన యాత్రలో విశ్వాసము కలిగియుండి మరింత దైవసన్నిధి తోడైనందున అమితశక్తిని పుంజుకొని జీవనయాత్ర ధైర్యంగా నిబ్బరంగా నిరీక్షణతో కొనసాగిస్తుంది.

యేషయా 30:15 మీరు ఊరకుండ నమ్ముకొనుట వలన బలము కల్గును. యెషయా 40:29 సొమ్మసిల్లు వారికి బలమిచ్చువాడాయనే.

2 కొరింధి 12:9 నా కృప నీకు చాలును. బలహీనతయందు నా శక్తి పరిపూర్ణమగుచున్నది అని ఆయన నాతో చెప్పెను.

శక్తిగల స్త్రీకి ప్రకీతి సిద్ధంగా అందమైన సఉందరమైన దరహాసం (నవ్వు) సహజ సౌందర్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది.

Audrey Hepburn (ఆడ్రీ హెప్బర్న్) అనే ఒక భక్తిగల స్రీతి కొన్ని కిటుకులు తెల్పింది.

1. తన అందమైన పెదవుల సొంపు దయ గల మాటలు మాట్లాడుటను బట్టియేనని తెల్పింది.

సామెతలు 25 : 11 సమయోచితముగా పలుకబడిన మాట చిత్రమైన వెండి పళ్ళెములో నుంచబడిన బంగారు పండ్ల వంటిది.

2. అందమైన సుందరమైన కండ్ల చూపుల సొగసునకు రహస్యమేమనగా, ఆ స్త్రీ చూచిన చూపుల్లో ఇతరుల మంచితనాన్ని స్పష్టంగా చూచుటయే.

3. సరిపడిన అంగసౌష్టవమునకు కిటుకేమనగా తన ఆహారాన్ని ఆకలిగొన్న వారికందించుటయే.

మత్తయి 25 : 24 ఆకలి గొన్న వారికి అన్నం పెట్టుట.

4. ఒక్కసారైనా పసిపిల్లల చేతి స్పర్శతో తల చెదరగొట్టడం వల్ల తల వెంట్రుకల అమరికలో అందం కనిపిస్తుందని తెల్పింది. అంటే పసిపిల్లను ప్రేమించాలనియే.

5. ఠీవిగా నడుచుటలో సౌందర్యమేటుల వస్తుందనగా దేవుని హస్తం నిరంతరం తోడుగా నుండి నడిపించుటయే.

6. ఆరు అక్షరాలు గల పదం పట్ల జాగ్రత్తగా వుంటుంది. అతి స్వల్ప వ్యవధిలో కారుచిచ్చువలే విస్తరించే పదం పుకారు (Rumour) దానిని పూర్తిగా ద్వేషిస్తుంది.

7. అతి శ్రమతో సాధించగల ఏడక్షరాల పదము Success. అది పొందటకు ఆకాంక్ష కల్గి ఉంటుంది.

8. అతి శ్రమతో సాధించగల ఏడక్షరాల పదము ఎనిమిది అక్షరాలు కలది అసూయ (Jealousy) అసూయకు అతిదూరంగా మెలుగుతుంది. అందరినీ ప్రేమిస్తుంది గనుక అసూయపడి అవకాశం రానీయదు.

9. అతి అమూల్యమైనది విలువైన తొమ్మిది అక్షరాల పదం Knowledge దానిని పొందుతుంది అందుకే గుణవతిగా పేరు పొందుతుంది.

10. అధికంగా అపేక్షించే అత్యవసర లక్షణం పది అక్షరాలు గలది. నిబ్బరము, నిరీక్షణ కూడా తోడుగా నుంటుంది గనుక నిబ్బరం కల్గి ఉంటుంది. Confidence. ఆమె స్నేహశీలి, ప్రేమగలది అందరూ సమృద్ధి కలవారు కావాలని కాంక్షిస్తూ సంతోషాన్ని జ్ఞానాన్ని నిజాయితీని కాంక్షిస్తూ తన పుట్టినింటికి, మెట్టినింటికి, సన్నిహితులకు, బంధువర్గానికి, సంఘస్తులకు ఆదర్శ యువతిగా వర్ధిల్లుతుంది.

భక్తిగల స్త్రీ నాలుగు క్రొవ్వొత్తుల కథలో నాలుగవ క్రొవ్వొత్తివంటిది. ఒక బల్లపై నుంచిన నాలుగు క్రొవ్వొత్తులు అందంగా వెలుగుతున్నాయి. అవి మాట్లాడగలము.

1. మొదటి క్రొవ్వొత్తి పేరు Peace. ఎవరూ శాంతి కోరుకోలేదు. శాంతితో ఉండలేరు. నన్ను సదాకాలం ఉంచుకొని భరించలేరు గనుక ఆరిపోతాను అని శాంతి కోల్పోయింది.

2. రెండవ క్రొవ్వొత్తి విశ్వాసము. Faith. విశ్వాసంగా ఉన్నట్లే ఉంటారు అల్ప

విశ్వాసులుగా గోల పెట్టేసరికి నేను ఎల్లకాలం నిలిచి ఉండలేను. అదే భావంతో అది కూడా ఆరిపోయింది.

3. మూడవ క్రొవ్వొత్తి ప్రేమ. Love. ప్రేమను గుర్తించలేరు. నా విలువ గ్రహించలేక ఎన్నడూ అశాంతిలో, అవిశ్వాసంలో, ప్రేమ హీనంగా ఉండేవారికి నా ఉనికి అవసరం లేదు. నేనెందుకు వెలగాలి? అంటూ అది కూడా వెలుగు కోల్పోయింది. అదే సమయానికి ఒక పసిపాప ఆ గదిలోనికి ప్రవేశించింది. మూడు క్రొవ్వొత్తులు ఆరిపోవడం చూచి ఏడ్పు అందుకుంది. క్రొవ్వొత్తులు వెలగడానికి కదా ఎందుకు ఆరిపోయారు? అని ఏడ్వసాగింది.

4. అంతలో నాల్గవ కొవ్వొత్తి Hope నిరీక్షణ మాట్లాడసాగింది. "చిన్నపాప, నేను వెలుగుతూనే ఉంటాను. నా వెలుగు తీసుకోని నీవు మిగిలిన మూడు క్రొవ్వొత్తులను తిరిగి వెలిగించగలవు." అని అంది. వింత కాంతి నిండిన కన్నులతో అధికోత్సాహంతో మిగిలిన క్రొవ్వొత్తులను వెలిగించి ఇక ఎన్నటికీ శాంతి విశ్వాసం, ప్రేమను నిలుపుకొని ఉండుట వల్ల దేవుడు తోడుగా ఉంటాడు. పరలోక దర్శనభాగ్యాన్నిస్తాను. కుటుంబ రహస్యాలన్నీ పాటిస్తే సిద్ధపర్చిన స్థలంలో నిత్యం జీవించే పరలోక భాగ్యన్నిస్తారనీ నిరీక్షణ కల్గియుంటారు.

ఓ స్త్రీ నీ భర్తను రక్షించుకొందువేమో? ఆనంద కుటుంబ రహస్యములన్నీ అనుకరించే మంచి స్త్రీగా నీవు నేను ఉండుట ద్వారా క్రీస్తు కేంద్రిత కుటుంబ జీవితంలో విజేతగా నుండి, మంచి ఆదర్శ కుటుంబ వ్యవస్థ, ఆదర్శ సంఘ జీవితాన్ని ఉత్తమ సమాజాన్ని పరలోక వీరులుగా తీర్చిదిద్దగలదనీ నిరీక్షణ నీకూ నాకూ కల్గునట్లు ఆ దేవుని వినయంగా ప్రార్థించుదాం.

"వెండి బంగారము ఉన్నా లేకున్నా ఆ దేవుని సన్నిధి నిత్యం
తోడుంటే చాలును యేసన్నా"

**– సేకరణ : గ్రేస్ విజయ**, TS.

**న్యూజెర్సీ, అమెరికా.**

# దేవుడు వెక్కిరింపబడడు

*రచన : శ్రీమతి భవానీ ప్రభాకర్ రాయ*

**న్యూజెర్సి**

అది ఫిబ్రవరి నెల చివరిదినాలు. చలి తగ్గి వాతావరణం క్రమంగా వేడెక్కుతుంది. ఆ రోజు శుక్రవారం. ఏదో పండుగ సందర్భంగా స్కూలుకు సెలవు. ఎప్పటినుండో ఇల్లు దులిపే కార్యక్రమం వాయిదా వేస్తూ ఆ దినానికి పనిమనిషి రంగమ్మ సాయంతో పూర్తిచేసేసరికి ఎక్కడలేని అలసట ఆవరించింది. అక్కడేవున్న ఏకైక సుపుత్రుడు అమ్మా ఏం జరిగిందో తెలుసా అంటూ హడావిడిగా లోపలికి రావడంతో ఉలిక్కిపడి లేచాను. అయ్యో. చీకటి పడిపోయినట్లుందే అనుకుంటూ 'ఏమిట్రా అలా అరిచావ్? పని అలసట వలన నిద్ర ముంచుకొచ్చింది. యూత్ మీటింగ్ అయ్యిందా? పాట్లక్ డిన్నర్ ఎలా జరిగింది? నేను వండిన కూర ఎలా వుందిరా? నాన్నగారు ఇంకా చర్చిలోనే వున్నారా? ఇలా ప్రశ్నల వర్షం కురిపిస్తుంటే మా జాన్ అవాక్కయ్యాడు. ఇలా మా అమ్మ నిద్రలో కలవరిస్తుందా అన్నట్లు నా వైపు క్వశ్చన్ మార్కు ముఖంతో 'అమ్మా, నీ ప్రశ్నలకు సమాధానాలు తరువాత చెపుతాను కాని, ముందీ ఫెయిత్ వండర్ విను. ఈ రోజు మా యూత్ యూనివర్శిరీ కదా! అందులో ముఖ్య ప్రసంగీకునిగా మా యూత్ సెక్రటరీ హేమంత్ ఒకాయన్ని పరిచయం చేసారు. ఆయన ప్రసంగం ఎంత అద్భుతంగా వుందో చెప్పలేను. గంటసేపు చెప్పినా అప్పుడే అయిపోయిందా అనిపించింది మా కందరికీ. గలతి 6:7లో దేవుడు వెక్కిరింపబడడు" అనే అంశం. "మోసపోకుడి. దేవుడు వెక్కిరింపబడడు." అని తన సాక్ష్యం కూడా మా యూత్‌ని చాలా ఆకట్టుకుంది. అంటూ ఇంకా ఏమేమో చెప్పబోతున్న వాడి మాటల మధ్యలోనే అడ్డుకొని ఏమిట్రా ఏదో ఫెయిత్ వండర్ అన్నావు. ఇంతకీ ఎవరా ప్రసంగీకుడు? అన్నాను విసుగ్గా. నా స్వభావమే అంత. ఎదుటి వాళ్లు చెప్పేది సొంతం

వినకుండానే అడ్డుతగులుతాను. ఎప్పుడూ ఈ విషయంలో మా వాళ్ళకు నాకు వాగ్యుద్ధమే. పాపం జాన్ నా విసుగును లెక్కచేయకుండానే ఉత్సాహంగా చెప్పడం మొదలుపెట్టాడు. 'అమ్మా, అసలు సంగతికి వస్తున్నాను. కొంచెం ఓపిక పట్టు మరి. ఆ ముఖ్యప్రసంగీకుడు ఎవరో కాదు. పదేళ్ళ క్రితం మనం అభ్యుదయ నగర్ అద్దెయింట్లో ఉన్నప్పుడు మన వెనుక పోర్షన్‌లో ఉండేవారు నీకు గుర్తుందా? ప్రభుదాసు అంకుల్. ఎస్తేరు ఆంటీ! ఆ అంకులే యీ దినం వచ్చిన గెస్ట్ స్పీకర్. అప్పుడు నేను చిన్నవాడిని కావడంతో ఆయన నాకు అంతగా గుర్తులేరు గాని, ఆయనే నా దగ్గరికి వచ్చి ఆప్యాయంగా పలకరించారు. నిన్ను, నాన్నగారిని మరీ మరీ అడిగానని చెప్పమన్నారు. వాళ్లబ్బాయి నా కంటే కొంచెం పెద్దవాడు కదా. ప్రస్తుతం థియాలజీ చదువుతున్నాడట! ఆయన సాక్ష్యం. వాక్యం చెప్పిన తీరు చూస్తే ఆయన మారి దైవసేవకుడవ్వడం నాకు ఫెయిత్ వండర్ అనిపించింది. సర్లే. నేను మా ఫ్రెండు యింటికి వెళ్ళి బుక్ తెచ్చుకోవాలి గాని, నువ్వు తలుపు వేసుకో అంటూ ఏకధాటిన మాట్లాడి బయటకు వెళ్ళిపోయాడు. ఇల్లంతా నిశ్శబ్దంగా వుంది. గోడగడియారం శబ్దం తప్ప యింకేమీ శబ్దాలు దరిదాపుల్లో లేవు. మా వాడు చెప్పిన ప్రభుదాసు పేరే నాకొక షాక్. అటువంటి వ్యక్తి మారి దేవుని సేవ చేపట్టడమా! ఒక వ్యక్తి మారడం అసంభవమని ఎందుకనుకోవాలి? "నాకు అసాధ్యమైనది కలదా?" (ఆది : 18:14) అని దేవుడే నన్ను ప్రశ్నిస్తున్నట్లనిపించింది. నా జ్ఞాపకాల పుటలను వెనక్కి తిప్పాడు.

అది పదేళ్ళ క్రితం సంగతి. మేం అభ్యుదయ నగర్ లో వుండేవాళ్ళం. ఆ దినాలలో జీతాలు స్వల్పమైనా జీవితం ఆనందంగానే గడిచిపోయేది. నేను ప్రయివేటు స్కూల్లో టీచరుగా పనిచేసేదాన్ని. మావారు గవర్నమెంటులో పని. మాకొక్కడే సంతానం. వాడే జాన్. వాడికపుడు ఎనిమిదేళ్లు. చర్చిపనుల్లో ఆసక్తి కనపరుస్తూ సాదాసీదాగా దినాలు గడిపేవాళ్ళం. మాది రెండు పోర్షనులున్న యిల్లు. మా వెనుక పోర్షను మేము దిగిన చాలాదినం వరకు ఖాళీగానే వుంది. మంచినీళ్ళు పట్టుకోవాలంటే కుళాయి మావైపు ఉంది. మా భాగానికి కొంచెం ఖాళీస్థలం కూడా వుంది. వెనుక పోర్షనుకు యివిలేవు సరికదా వెంటిలేషను కూడా తక్కువే. ఓనరు ఈ కారణం వలన అద్దె తగ్గించాడు. ఎంతోమంది చూచి వెళ్ళేవారు కాని దిగేవారు కాదు. చాలారోజుల తరువాత ఒక రోజు ఆ పోర్షను నుండి శబ్దాలు వినిపించాయి. హమ్మయ్య, ఇంతకాలానికి ఎవరో ఒకరు దిగారు కదా అని సంతోషించాం. కాని చాలాకాలం వరకు ఎవరు దిగిందో తెలియలేదు. వాళ్లు క్రిష్టియన్సయితే బాగుండును అనుకునేదానిని. మేము పనులకి వెళ్ళిపోయాక వాళ్ళు నీళ్లు

పట్టుకునేవారేమో! అందుకే నాకెదురుపడలేదు. కాని ఒక రోజు నేను స్కూలు నుండి వచ్చి వంట చేస్తున్నాను. అంతలో ఆ పోర్షను నుండి ఒక స్త్రీ మూలుగుతున్న శబ్దం వినిపించింది. కొంచెం సేపు వెయిట్ చేసాను. ఆ మూలుగు తగ్గకపోగా ఎక్కువైంది. ఇక ఆలస్యం చేయడం సబబు కాదనిపించి అటువైపు వెళ్ళాను. అది మగవాళ్ళు ఆఫీసుల నుండి వచ్చే టైం. మొట్టమొదటిసారి ఆమెని ఎలా పలకరించాలా అన్న సందిగ్ధంతో గుమ్మం దగ్గరే కొంచెంసేపు నిలబడిపోయాను. చివరికి ఎలాగోలా తెగించి లోపలికి అడుగేశాను. మంచం మీద నాకంటే వయసులో కాస్త చిన్నది కావచ్చు.. ఒకామె కాళ్ళు ముడుచుకొని పడుకొని యుంది. గోడమీద ఫోటోలని బట్టి క్రిష్టియన్సని తెలుస్తోంది. ఆమె దగ్గరికి వెళ్ళి చూస్తే స్పృహ లేకుండా పడిపోయింది. చెయ్యి పట్టి చూస్తే సలసల కాలిపోతోంది. ఇంట్లో మరో మనిషి అలికిడి లేదు. కొంచెం సేపు చూశాను. ఎక్కడా వచ్చే సూచనలు కనిపించలేదు. ఇంతలో మా వారు ఆఫీసు నుంచి వచ్చారు. విషయం వివరించి, ప్రక్కవీధిలో డాక్టరును పిలుచుకు రమ్మన్నాను. డాక్టరు వచ్చి, ఇంజక్షను చేసి, మరికొన్ని మందులు వ్రాసి వెళ్ళాడు. ఆ మందులు తెప్పించి, ఆమెని నెమ్మదిగా లేపి మందు వేసి, త్రాగడానికి వేడివేడిగా హార్లిక్స్ ఇచ్చాను. ముఖ పరిచయం కూడా లేని నాతో యీ పనులు చేయించుకోడానికి ఆమె చాలా ముఖమాటం పడింది. నేను సర్ది చెప్పి బలవంతంగా మందు మింగించాను. జ్వరం తగ్గడానికి దాదాపు గంట పట్టింది. అప్పటికీ ఆ యింటి యజమాని యిల్లు చేరలేదు. అది ఎస్తేరుతో నా మొదటి పరిచయం. అది కాస్తా క్రమేపి పెరిగి మేము ఇక్కడ యిల్లు కట్టుకుని మారేవరకు పెరిగి పెద్దదయింది.

ఎస్తేరు, ప్రభుదాసులు మా యింటివెనుక పోర్షనులో దిగిన దంపతులు. అతను ఏదో ప్రయివేటు కంపెనీలో పనిచేసేవాడు. ఎస్తేరు ఉద్యోగం చేసేది కాదు. కుట్టుపనిలో మంచి నైపుణ్యం ఉండేది. ఇంట్లోనే ఒక కుట్టుమిషను పెట్టుకుని జాకెట్లు కుట్టేది. పెద్ద పెద్ద టైలర్ల కంటె తక్కువ తీసుకునేది. ఆమె పనితనాన్ని బట్టి ఎంతోమంది యింటికి వచ్చి కుట్టమని యిచ్చి మరీ వెళ్ళేవారు. తనకు కూడా నాలాగే ఒక్కడే కొడుకు. పేరు జయంత్. మా వాడికంటే రెండేళ్ళు పెద్దవాడు కావచ్చు. ఎందువలనో వాడిని ప్రక్కవూర్లో తన తల్లి దగ్గర వుంచి చదివించింది. అన్నిపనులు తనే చేసుకునేది. భర్త సంపాదన అతని తాగుడికే సరిపోయేదేమో, కనీసం యింట్లో బాధ్యత గల మనిషిగా కూడా వ్యవహరించలేకపోయేవాడు. ఎప్పుడూ యింటిపట్టున వుండేవాడు కాదు. ఐనా ఎస్తేరు గొంతు ఎప్పుడూ వినబడేది కాదు. నేను గమనించినంతవరకు ఎస్తేరును చూచినప్పుడల్లా

బైబిలులోని దోర్కా గుర్తుకు వచ్చేది. ఖాళీ సమయంలో ఇరుగమ్మ, పొరుగమ్మలతో ముచ్చట్లు పెట్టేది కాదు. ప్రార్థన చేసుకుంటూనో, బైబిలు చదువుకుంటూనో సమయం గడిపేది. తను, నేను వేరు వేరు సంఘాలకు వెళ్లేవాళ్ళం. ఎస్తేరు బైబిలు మిషను చర్చికి వెళ్లేది. ఆ సంఘానికి సంబంధించిన ఉపవాస ప్రార్థనల్లో, సువార్త దండయాత్రలో సంతోషంగా పాల్గొనేది. ప్రభుదాసు మాత్రం ఏనాడు ఆమెతో కలిసి చర్చికి వెళ్ళినట్లు నేను చూడలేదు. ఒకసారి ఇంటి ఓనరు అద్దెకోసంకాబోలు వాళ్ళ పోర్సను ముందు నిలబడి గట్టిగట్టిగా అరవడం మా యింటివరకు వినిపించింది. '8ఏంటమ్మా, మూడు నెలల అద్దె బకాయి పెట్టాడు? ఎప్పుడు వచ్చినా కనిపించడు? ఆయనకు ప్రభుదాసన్న పేరు ఎవరు పెట్టారోకాని, బీరుదాసో, బారుదాసో అని పెడ్తే సరిపోను. గుర్రాల పందేల్లో జాక్‌పాట్ కొట్టాక యిస్తాడా నా అద్దె? నీవు గట్టిగా వుండాలి. దేవుడే మారుస్తాడని చేతులు ముడుచుకు కూర్చుంటే కుదరదు. రేపు ప్రొద్దుటే వస్తాను, వుండమని చెప్పు." ఎంత వద్దనుకున్నా ఆ అరుపులు నా చెవిని బడ్డాయి. ఎస్తేరు ఒంటరిగా ఎందుకు అంత కష్టపడుతుందో నాకు అర్థం అయ్యింది. వెంటనే నేను వెళ్లే ఆమె సిగ్గుపడుతుందని ఏమీ తెలియనట్లే వుండిపోయాను. ప్రతి శుక్రవారం నేను, ఎస్తేరు ఉపవాస ప్రార్థన చేసుకొనేవాళ్ళం. ఒకసారి ప్రార్థనానంతరం ఎస్తేరుతో తన భర్తగురించి కదిపాను. అప్పుడు తెలసింది ఆమె విశ్వాసంలో ఎంత దృఢమైనదోనని. తన కన్నీటి ప్రార్థనలు వ్యర్థం కావని, దేవుడు తప్పక తన భర్తను మారుస్తాడని చెప్పింది. విశ్వాసులకైతే బాధలు, బాధలతో పాటు దేవుని వాక్యం ద్వారా ఆదరణ ఉంటుందని 119 దా.కీ. 50 వచనం చదివి వినిపించింది. "నీవాక్యం నన్ను బ్రతికించి యున్నది. నా బాధలో ఇదే నాకు నెమ్మది కలిగించుచున్నది."

ఇలా రోజులు గడిచే కొద్దీ ఎస్తేరు నుంచి ఎన్నో ఆత్మీయ సత్యాలను తెలుసుకున్నాను. పాపం రాత్రనక, పగలనక కష్టపడి కుట్టుమిషను మీద పనిచేసి వచ్చిన ఆదాయంతో ఇల్లు గడుపుకునేది. కొడుకు ఖర్చులకి కొంత పంపేది. అంత కస్టంలో ఉండి కూడా ఎస్తేరు నా దగ్గర ఎప్పుడూ చేయి చాపలేదు. ఒక సంవత్సరం ఈష్టరుకు అనుకుంటా వాళ్ళ కొడుకు జయంత్ వచ్చాడని, వాళ్ళని భోజనానికి పిల్చాను. ప్రభుదాసును దగ్గర నుండి చూడడం కూడా అదే మొదటిసారి. వచ్చినప్పటినుండి చాలా రెస్ట్‌లెస్‌గా కూర్చున్నాడు. అధికమైన త్రాగుడు వలన కాబోలు, వయసుకు మించి కనిపించాడు. భోజనాల తరువాత ఆవిషయాలు. ఈ విషయాలు మాట్లాడుతూ దేవుని రాకడ గురించి, దాని సూచనలు ఎలా నెరవేరుతున్నాయో అన్న విషయాన్ని గురించి మావారు చర్చించడం

మొదలుపెట్టారు. మా ఆయన చెప్పేది పూర్తిగా వినకుండానే ప్రభుదాసు మధ్యలోనే అడ్డు తగులుకుని 'సార్, మా తాత ముత్తాతల నుండి దేవుడు యిదిగో వస్తున్నాడు. అదిగో వస్తున్నాడు అంటున్నాడు. ఎప్పటినుంచో ఈ మాట వింటున్నాను. నేనైతే నమ్మను. ఈ సూచనలు మనుష్యులు కల్పించుకున్నవి. సృష్టిలో మార్పులు మాత్రమే" అన్నాడు. ఆ అనడంలో నాకు హేళన ధ్వనించింది.

ఎప్పుడూ నోరెత్తి భర్తకు ఎదురు చెప్పని ఎస్తేరు "అయ్యయ్యో. అలా అనకండి. దేవుని వాక్యం యదార్థం. దేవుడు వెక్కిరింపబడడు." అని దృఢంగా శాంతంగా అంది. నేను మాత్రం వెంటనే కాస్త అసహనంగానే యిలా అన్నాను "చూడండి ప్రభుదాస్. దేవుని యందు భయభక్తులు కలిగియుండి ఆయన కట్టడల ననుసరించి నడుచుచుండవలెను. మానవ కోటికి యిదియే విధి. ఒకసారి బైబిలు తీసి ప్రసంగి 12:13 చదవండి. జీవితంలో ఏది ముఖ్యమో మీకు అప్పుడు తెలుస్తుంది." అన్నాను చురుగ్గా. అతనికి నా మాటలు తలకెక్కాయో లేదో నాకు తెలియదు కాని, ఎస్తేరు శాంతంగా అన్నమాటలు మాత్రం నా మనసులో చాలాకాలం నిలిచిపోయాయి. ఒక్కొక్కసారి ఎస్తేరు తన భర్తకోసం చేసే ఉపవాస ప్రార్థనల వలన ఫలితమేమైనా ఉంటుందా అని నాకే అపనమ్మకం కలిగేది. ఎస్తేరు మాత్రం నా ప్రార్థనా జీవితాన్ని బలపరిచిందని చెప్పగలను. మేమిద్దరం నెలలో రెండుసార్లు బైబిలు స్టడీ చేసేవాళ్ళం. దానివలన నేను బైబిలులోని లోతైన సత్యాలను గ్రహించగలిగాను.

ఎన్నాళ్ళీ అద్దెయింట్లో వుండడం, స్వంత యిల్లుంటే మంచిది. అద్దెకు కట్టే డబ్బు లోనుకు కట్టవచ్చని ఊరికి దూరంలో ప్లాటు కొని యిల్లు కట్టుకున్నాం. ఎస్తేరు ఆత్మీయ సహవాసం విడిచి వెళ్ళడానికి చాలా బాధనిపించింది. తాను కూడా అంతే బాధపడింది. మా చనువు పెరిగి తను నన్ను అక్కా అని పిలిచేంత దగ్గరయ్యింది. మా స్వంత యింటికి వచ్చాక రెండుసార్లే ఎస్తేరును కలవగలిగాను. ఒకటి నా ఉద్యోగం. రెండవది దూరాభారం. ఆ రోజుల్లో ఇంత ఫోను సౌకర్యం కూడా లేదు. చివరిసారిగా ఎస్తేరును కలిసినప్పుడు యింటికి రమ్మని ఆహ్వానించాను. 'అక్కా, మీ క్రొత్త యింటికి మా ఆయన మారాకే వస్తానంది." నేను పైకినవ్వినా అది యింతలో జరిగే పనేనా అని మనసులో అనుకున్నాను. ఆ తరువాత రెండేళ్ళు గడిచిపోయాయి. ఒకరోజు బజారులో అప్పట్లో మా యింట్లో పనిచేసిన రమణమ్మ కనిపించి, మాటల్లో 'అమ్మా, మీ వెనుక పోర్షనులో ఉండే ఎస్తేరమ్మ పచ్చకామెర్లు వచ్చి చనిపోయారు. చివరి వరకు జబ్బు బయట పడలేదట." అని చెప్పింది. అది వినగానే నా దుఃఖం ఆగలేదు. అది బజారు అన్న విషయం కూడా మరిచిపోయి

ఏడ్చేశాను. జబ్బుగా వున్న ఎంతమంది కోసమో ఎస్తేరు పట్టుదలగా ప్రార్థన చేసేది. దేవుడు తనను ఎందుకు బ్రతికించలేకపోయాడని పదేపదే అనుకునేదానిని. వెంటనే 116 దా.కీ. 15 వచనం గుర్తుకు వచ్చింది. 'యెహోవా భక్తుల మరణం ఆయన దృష్టికి విలువ గలది." ఎస్తేరు భర్త దేశదిమ్మరయ్యాడేమో అన్న ఊహ అప్పుడప్పుడు నాలో మెదిలినా దానికి నేను పెద్ద విలువ నీయలేదు.

"లైటు వేసుకోకుండా, తలుపు లోపల గడియ వేయకుండా నిద్రపోతున్నావా? తొమ్మిది దాటింది. చర్చిలో ఆ పని ఈ పని చందాలెక్కలు అన్నీ అయ్యేసరికి ఇంత లేటయ్యింది. మన బాబు చెప్పుంటాడు. ఈ రోజు గెస్ట్ స్పీకర్ గురించి. ఆయన కూటాలకు సంబంధించిన కాగితం తెచ్చాను. నా బైబిలు మీద ఉంది చూడు. కాళ్ళు కడుగుకుని వస్తాను. భోజనం పెట్టు." అన్న మా వారి మాటలు నన్ను వాస్తవం లోనికి తెచ్చాయి. బైబిలు మీద కాగితం, దానిమీద ప్రింటు చేయబడిన అక్షరాలు, ఒక్క నిముషం నా అవిశ్వాసానికి సవాలుగా అనిపించింది.

"పుట్ట క్రైస్తవుడు
తదుపరి నాస్తికుడు
ప్రస్తుతము ప్రభుదాసుడు"

"రండి, వినండి, రక్షణ పొందండి! ప్రసంగీకుడైన ప్రభుదాసుని సాక్ష్యము వినరండి" తప్పక రేపు ప్రభుదాసు కూటానికి వెళ్ళాలన్న దృఢనిశ్చయంతో వంటగడిలోనికి నడిచాను.

# మానవ విధి

శ్రీమతి గ్రేస్ విజయ
న్యూజెర్సీ

యౌవ్వనస్థులు దేని చేత తమ నడతను శుద్ధిపరచుకొందురు? నీ వాక్యమును బట్టి దానిని జాగ్రత్తగా చూచుకొనుట చేతనే గదా?(కీర్తనలు. 119:9). నీ యెదుట నేను పాపము చేయకుండునట్లు నా హృదయములో నీ వాక్యము నుంచుకొని యున్నాను. (కీర్తనలు 119:11). దైవగ్రంథంలో యీ వాక్యాల నెరవేర్పు ఎస్తేరు, యోసేపుల జయజీవితంలో చూడగలం. వారి ప్రవర్తనలో, క్రియలలో, తలంపులలో దేవుని జ్ఞాపకం చేసుకున్నారు. మానవ విధి అని దేవుడు నియమించిన కట్టుబాటుకు లోబడి నారు. దేవుని మాటలు సత్యమైనవి. శక్తిగలవి, అధికారం గలవి, సమస్యలకు పరిష్కారం సూచించగలవి అని నమ్మారు. కన్నీటితో, రోదనతో, ఆసక్తితో, పట్టుదలతో, ఉపవాసంతో, ప్రార్ధనలో పట్టుదల కల్గి వున్నారు. మన జీవంగల దేవుడు పాపంనుండి, చింతలనుండి, చీకటినుండి, మరణభయం నుండి విడుదల చేయునని నమ్మారు. మనస్సులో, యింటిలో, పట్టణంలో, దేశంలో నెమ్మది కేవలం దేవుడే యివ్వగలడని నమ్మారు.

**ఎస్తేరు వినయం :** ఎస్తేరు అనాథ. పెంపుడు తండ్రి పెంపకంలో బహు వినయంతో ఆయనను హత్తుకొని, ఆయన సలహాలు శిరసావహించి తన జాతిని కాపాడుకున్న ధీర వనిత! ఎస్తేరు ఆదర్శ యువతి. ఆమెకు విలువైన బాల్య స్మృతులు లేవు. ఖరీదైన వస్త్రాలు, ఆభరణాలు ధరించిన ఆధారాలు లేవు. పరిమిత వసతులతో మొరెటకై యిచ్చింది పుచ్చుకున్న అనుభవంతో రాజ నపుంసకుడు హేగే యిచ్చిందే పుచ్చుకుని అతని దయను పొందగల్గింది. అకస్మాత్తుగా రాజభవన ప్రవేశం, ఆరునెలల సిద్ధపాటు, ఏడుగురు చెలికత్తెలు, అంతఃపుర జీవనం ఉక్కిరిబిక్కిరిని తట్టుకున్న మంచి కన్య, ఎస్తేరులోని దైవభక్తి,

వివేచనలో, సాత్వికంలో నిర్మలమైన వినయ ప్రవర్తన వలన ఆమెను చూచిన వారందరికి దయ పుట్టించింది (ఎస్తే. 2:15)

**ఆమెలోని పెద్దలకి లోబడే స్వభావం :** ఆమెలోని పెద్దలకి లోబడే స్వభావం గణనీయమైనది. నేటి యువత తలిదండ్రుల మాటను, పెద్దల సలహాలను పాటించే స్థితికి దూరమౌతూ గొప్ప భవిష్యత్తును కోల్పోతున్నారు. ఎస్తేరు జీవితం అందరికీ ఆదర్శం కావాలి. వాక్యంలో దేవుని దృష్టియందు, మానవుల దృష్టియందు దయనొంది మంచివాడ వనిపించుకుందువు (సామె. 3:4), దయను సత్యమును నిన్ను ఎన్నడును విడిచిపోనియ్యకుము (సామె. 3:3), దయగల వారిపై దయ చూపించే దేవుడు (కీ. 18:25), దైవ వాక్కుతో సహవాసం చేస్తే ఆ దైవం, నీవు దయకల్గి ప్రవర్తించేటట్లు నిన్ను మారుస్తుంది.

**మాట విని పాటించే స్థితి :** నీ జాతి, నీ వంశం బైట పెట్టరాదని చెప్పగా అంగీకరించి పాటించింది (ఎస్తే. 2:10). నీకు మేలు కల్గునట్లు నీ తల్లిదండ్రులను సన్మానింపుము అనే మాట పాటిస్తూ మొర్దెకైకి లోబడి వినయాన్ని చూపించింది. అందుకే ఏమీ లేని స్థితి నుండి ఘనమైన రాణిగా దేవుడు ఆమెని దీవించాడు. దేవుని మాటకు లోబడుట ఎంతో ఉత్తమమైనది. దేవుడు పైనుండి ప్రతి ఒక్కరిని గమనిస్తున్నాడు. దావీదు, యోసేపులు కూడా ఆ కోవకు చెందిన వారే!

మృదువైన మాట : ఎస్తేరు మాట మృదువైనది. సమయోచితమైన మాట ఎంత మనోహరము (ఎస్తేరు దయగలమాటలు ఆయన దృష్టికి పవిత్రములు (సామె. 15:26). నీతిమంతుని మనస్సు యుక్తమైన ప్రత్యుత్తరమిచ్చుటకు ప్రయత్నించును. (సామె. 15:28). మనము ఈ వాక్యానుసారంగా మంచి మాటలు, మంచి ప్రత్యుత్తరం ఇవ్వడానికి ప్రయత్నించాలి.

**విజయువానికి మెట్టు :** గొప్ప విజయానికి కొన్ని మెట్లుంటాయి. మొర్దెకై, యూదుల సంరక్షణలో భాగంగా మొదటి మెట్టుగా ఎస్తేరును వినియోగించుకున్నాడు. ద్వారపాలకులిద్దరు రాజును చంపుటకు వారిలో వారు మాట్లాడుకుంటున్నారు. ఈ సంగతి పసిగట్టిన మొరకై ఎస్తేరు ద్వారా రాజుకి ఈ విషయం తెలియజేయగా, విచారణలో నిజమై వారికి ఉరిశిక్ష విధించబడింది. ఆ రోజు రాజ్య సమాచార గ్రంధంలో సవివరంగా దాఖలైంది. మొర్దెకై, హామానుకు వంగక నమస్కరించక ఉన్నందున హామాను కేవలం మొర్దెకై మీద మాత్రమే కాక యావత్ యూదజనాంగం అంతటిమీద కోపగించుకున్నాడు. వారిని సమూలనాశనం చేయడానికి పూనుకున్నాడు. ఇప్పుడు యూదుల రక్షణ భారం మొరకై తన మీద వేసుకున్నాడు. ఎస్తేరుకు కబురు పెట్టాడు. కాని ఆమెనుండి రాజదర్శనం సులభం

కాదని జవాబు వచ్చింది. ఇది రెండవ మెట్టు. ఇందులో మొర్దెకై 'నీవు ఈ సమయమందు ఏమియు మాట్లాడక మౌనంగా నున్నయెడల యూదులకు సహాయం, విడుదల వేరొక దిక్కునుండి వచ్చును. నీవు, నీ తండ్రి యింటివారు నశించుదురు. ఈ సమయమును బట్టియే నీవీ రాజ్యమునకు వచ్చితివేమో ఆలోచించుము (ఎస్తే 4:10-14). నీవు చేయలేకపోతే ఎవరో ఒకరు చేస్తారు సుమా అనే సవాలు ఎస్తేరును గొప్ప నిర్ణయం తీసుకొనేలా పనిచేసింది. ఎస్తేరు చెలికత్తెలతో కలిసి ఉపవాసంలో మౌనంగా రోదించిన విజ్ఞాపన దేవుని చెవులను సోకింది. ఆమె పట్టుకున్న త్రాడు బరువును చెలికత్తెలు అందుకున్నారు. మరణించినా సరే రాజుతో మాట్లాడాలని దృఢమైన నిర్ణయాన్ని తీసుకుంది. అవును, మనలను ప్రోత్సహించి, హెచ్చరించే భక్తుల ప్రసంగాలు కావాలి. అవి ఆధ్యాత్మిక ఎదుగుదలని మనకి కలిగిస్తాయి. ఎస్తేరు రాజుతో మృదువుగా మాట్లాడి తన స్వకీయులను తన నోటిమాటతో సంపాదించుకుంది (ఎస్తే 4:10-14). ఆమె గొప్పనిర్ణయం వలన నూటఇరవయ్యేడు సంస్థానాలోల ఉన్న యూదా జనాంగాన్ని మరణం నుండి తప్పించగల్గింది. మాసిపోని ఘనకీర్తిని పొందింది.

**అలంకరణ :** పెండ్లి కుమార్తె సిద్ధపాటులో హేగే నిర్ణయించిన అలంకారము గాక మరేమియు ఆమె కోరుకొనలేదు (ఎస్తే 2:12) ఆరునెలలు గోడ రసతైలం, ఆరునెలలు సుగంధవర్గంవంటి సిద్ధపాటు ఆమెకు కావలసి వచ్చిందని భావం. మరి మన రారాజు క్రీస్తుయెదుట నిలువబడడానికి మనలో ముడత, మచ్చ, డాగు లేని పవిత్రజీవితం జీవించాలి. అలా సిద్ధపడిన ఎస్తేరును చూడగానే, రాజు అందరికంటే ఆమెని ఎక్కువగా ప్రేమించాడు. ఆ తరువాత యూదుల మరణశాసనాన్ని సహితం రద్దుచేసుకొనేంతగా ఆమె మాటని గౌరవించాడు. శ్రమల చీకటిలో మందుడవై మంచంపై పరుండక మోకరిల్లి ఎస్తేరు వలె ఉపవాసంతో ప్రార్ధించు.

**యోసేపు :** యోసేపు తన స్వశీయుల కోసం త్రాడు పట్టాడు. ఆ కలలను గట్టిగా విశ్వసించాడు. శోధనల్ని జయించాడు. ఒక్కొక్క స్థాయిలో ఒక్కోరీతిగా ఒక్కొక్కరి సహాయంతో ఆపదలని తప్పించుకుంటూ అత్యున్నత స్థితిని చేరుకున్నాడు. అతనిలోని దైవభక్తి, నమ్మకత్వం, శోధనలపై జయం, దేవుని అనుగ్రహం, దేవుని పట్ల దర్శనంతో అన్నల తప్పును క్షమించాడు. వారిలో నేరభావం వద్దని స్పష్టం చేసాడు. గతమంతా దేవుని చిత్తానుసారంగా జరిగిందని వారికి నచ్చచెప్పాడు. అటువంటి త్రాడు పట్టే యువత నేడు మనకి కావాలి.

పౌలును యూదులు హింసించినందుకు, చంపాలనే ప్రయత్నం చేసినపుడు అతని శిష్యులు అతని గంపలో ఉంచి, గోడమీదుగా క్రిందికి దింపారు. యౌవనస్థుడైన పౌలు బరువును వారు మోసారు. అద్భుతంగా ప్రమాదాన్ని తప్పించారు. ఆ కటిక చీకటిలో వారు తమ ప్రాణాలని తెగించారు. వారి పేర్లు మనకి తెలియదు. అయినా వారికి రావలసిన దీవెనలు తప్పక పొందియుంటారు.

హేబేలు విశ్వాస సమర్పణ, హనోకు విశ్వాసపు నడక, నోవహు విశ్వాస విధేయత, ఇస్సాకు విశ్వాస దర్శనం, యాకోబు విశ్వాస విచక్షణ, యోసేపు విశ్వాస నిరీక్షణ మనందరం కల్గియుండాలి. ఫీబీ వలె సహాయం చేయు స్త్రీలు, మరియ వలె వాక్యాసక్తి గల స్త్రీలు, లూదియ వలె అపోస్తలుల వలె ప్రయాసపడు స్త్రీలు, యునీకె వలె మంచి తల్లులు కావాలి. స్వకీయులగు తమ తరం వారి కోసం భారం మోసేవారు కావాలి. వీరందరు మానవ విధులను పాటించారు. మరి నీవు ఆ కోవలోనికి వస్తావా? ఒక్కసారి నిన్ను నీవు తరచి చూచుకో.

**ఫ్యామిలీ కాన్ఫరెన్స్ న్యూజెర్సీ సావనీర్‌లో**
**2007లో ప్రచురణలో భాగం**

# (1) దయగల దేవుని దానము



# శ్రీమతి దయామణిగారు

***గుణవతియైన భార్య దొరుకుట అరుదు : సామెతలు 31 : 10,11,28***

చెరగని చిరునవ్వు ధనముగా గల సోదరి దయామని దయామయుని దయను ఆశ్రయించిన దయనీయమైన సాక్షి. ఎన్నో అవరోధాలను అధిగమించి ఆత్మీయ శిఖరాలను అధిరోహించి, చేదు అనుభవాల్లో మధురిమను ఆస్వాదించగల మధురిమను ఆస్వాదించగల అనుభవాల సంపద గల వీరవనిత. క్రైస్తవ నారీమణులకు ఆదర్శమహిళ దయామణిగారు. 7

ఆమె క్రియలన్నీ భర్త, బిడ్డలు పొగడుచు ధన్యురాలనుటకు నోచుకున్నందుకు ధన్యురాలు. 2008 సం॥ జూలై 7వ తేదీ ఆమె ప్రభువు సన్నిధి చేరిన వార్త ఆమె కుటుంబీకులను, బంధువులను, రెండు సంఘ సభ్యులను, ఆయా రాష్ట్రాలలో తెలుగువారిని దుఃఖ సాగరంలో ముంచింది. ఆమె స్త్రీ జాతికి గర్వకారణంగా క్రైస్తవ పద్ధతిలో భక్తిగల జీవితాన్ని జయకరంగా జీవించారు. శారీరకంగా సుదీర్ఘవ్యాధికి గురైననూ క్రీస్తును ప్రేమిస్తూ తన ప్రభుని ప్రేమగల హస్తానికే తన జీవితాన్ని వినయంగా సమర్పించారు.

నీతిమంతులను జ్ఞాపకం చేసుకోవడం ఆశీర్వాదకరము. క్రీస్తును ఆరాధించి, ప్రేమించి, ఆదర్శంగా జీవించే దయామణి గారి జీవితం మంచి జ్ఞాపకాలను చిరస్మరణీయంగా మిగిల్చాయి. అది అనేకులకు స్ఫూర్తిని ఇవ్వగలవు.

ఆమె అసలు పేరు గ్రేస్ దయామణి. శ్రీ నీలాంబరము గారు రాజమణి

గార్లకు 1947 సంవత్సరము గుడివాడలో ఆగస్టు 5న జన్మించారు. ఏలూరులో థెరిస్సా కాలేజీలో విద్యాభ్యాసము చేయు సమయాన శ్రీ కళ్యాణపు థామస్ గారిని వివాహమాడారు. అదియే నాలుగవ తేదీ 1966 సం. నేటికి 44 సంవత్సరాల సుదీర్ఘ వివాహజీవితంలో గణనీయమైన క్రైస్తవ విలువలతో ఆదర్శ గృహిణిగా జీవించారు. తమ బిడ్డలను రక్షణానుభవంలో పెంచిన గొప్ప తల్లిగారు. దాదాపు ప్రతి యేడాది కాన్పులతో 1971 నాటికి నలుగురు బిడ్డలకు తల్లిగా బాధ్యత వహించారు. 1973లో బిడ్డలతో, భర్తతో అమెరికా ప్రవేశించారు.

భాష తెలియని, విభిన్న ఆచార వ్యవహారాలలో క్రొత్త అనుభవాలనెదుర్కొని ఆర్థిక యిబ్బందుల నెదుర్కొంటే నిబ్బరంగా సాహసంగా ఓర్పుతో శ్రమించారు. భర్తకు సాటియైన సహకారిగా నిలిచారు.

వీసా సమస్యల కారణంగా నలుగురు బిడ్డడలతో తిరిగి యిండియా ఒంటరిగా స్వదేశానికి తిరిగి ప్రయాణమయ్యారు.

పసిబిడ్డల పాలనను దైవధ్యానంలో దైవ భయంతో, ప్రీతితో కొనసాగించారు దయామణిగారు.

భక్తిగల తల్లిదండ్రుల పెంపకములో యవ్వనప్రాయంలో క్రీస్తును తన స్వీయరక్షకునిగా స్వీకరించారు. క్రీస్తు అడుగు జాడల్లో నమ్మకంగా నడిచారు.

జ్ఞానవంతురాలు తన యిల్లు కట్టుకుంటుంది. కేవలము క్రీస్తనే బండపైననే వరదలు వచ్చినను యిల్లు కూలిపోదు. ఆమె బిడ్డల పెంపకములో, ఆంధ్రప్రదేశ్‌లో ఒంటరిగా జీవించే రోజులలో తీవ్రవ్యాధి సోకింది. లూపస్ అనే వింత కీళ్ళవ్యాధి మరణం వరకు ఆమెను వెన్నంటి వుంది. చివరి సంవత్సరాలలో ఆక్సిజన్ సిలిండర్ మోస్తూ శ్రమపడేవారు. ప్రతి ప్రాంతం పయనించడానికి తిరిగా ఆమె ఒంటరిగా బిడ్డలతో 1981 సం. రోడయలాండనే అమెరికాలో ఒక ప్రాంతంలో 11 సంవత్సరాలు గడిపారు.

ఎన్నో సుదీర్ఘ సంవత్సరాలు మెలికలు తిరిగే శారీరక బాధతో తన జీవిత కార్యక్రమాలకు ఎట్టి లోపం లేకుండా సమర్ధంగా జీవించారు. సంఘ కార్యక్రమాల్లో ముందంజ వేసేవారు.

1998 జూలైలో ఉద్యోగరీత్యా థామస్ గారితో టెక్సాస్‌లో జీవించిన కాలంలో అచంచల భక్తి విశ్వాసంతో మిల్లర్ రోడ్డు బాప్టిస్టు విశ్వాసులతో కలిసి సేవ చేసేవారు.

అనారోగ్య స్థితిలో చెరగని చిరుమందహాసంతో సంఘస్తుల ప్రేమనందుకొని ఆమెకు క్రీస్తుపట్ల సేవాసక్తికై అభినందనల నందుకొంటూ స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో, స్త్రీల కూడికలు, బాధితుల గృహ దర్శన మొదలగు క్రైస్తవ సేవలకెన్నో సదవకాశాలు ఉపయోగించుకోగల్గారు. ఆ సంఘస్తులు, ఆమెకు అండగా నిలచి, మంచి క్రైస్తవ మహిళగా తర్ఫీదు నిచ్చారు.

అదే స్ఫూర్తితో 1998 జూలైలో న్యూజెర్సీలో చివరిగా వారి కుటుంబం స్థిరపడింది. స్థానికంగా Scotch Plains Baptist Church Scotch Plain field బాప్టిస్టు సంఘంలో సభ్యులుగా నిలచి గణనీయ సేవలందించి, అనేకుల మన్ననలు పొందారు. దయామణి గార్కి, పుస్తక పఠనముపై ఆసక్తి ఉండేది. వంట చేయడం, కళాత్మక కార్యక్రమాలు, బిడ్డలకు దైవవాక్య బోధన వారి విద్యాభ్యాసంకై ప్రత్యేకశ్రద్ధ వహించుట మొదలగు బాధ్యతలు నమ్మకంగా చేసారు. శరీరంలో ముల్లుగా కీళ్ళనొప్పులు నిరంతరము బాధించిననూ ఉపేక్షించి జీవించిన సహనశీలి. జీవితంపై దీక్ష కల్గి, గురి గల్గి జీవించుటలో ఆమె అనేకులకు మార్గదర్శి.

ఆమె మాదిరిగా జీవించుట ద్వారా ఎందరో జీవితాలను ప్రభావితం చేసారు. మరపురాని మంచి మమతల మూటగా మిగిలారు.

తన భర్తను అధికంగా ప్రేమించారు. అతి సన్నిహితంగా మెలగి, కీడులో, బాధలో, వ్యాధిలో పెండ్లి ప్రమాణాలను జీవం పోసిన దంపతులు ఆమె ఎన్నడూ నిరుత్సాహం దిగులు, చింతను చేరదీయలేదు. గత 10 సంవత్సరాలుగా యునైటెడ్ ఎవాంజిలికల్ క్రిష్టియన్ ఫెలోషిప్ వారు నిర్వహించు తెలుగువారి సహవాసానికి శాశ్వత సభ్యత్వం తీసికొని అందరితో ఆప్యాయతలు పెనవేసుకొని చిరస్మరణీయులయ్యారు.

ఆమె ఉనికి, ఆప్యాయతతో నిండిన పలుకరింపు, ఉత్సాహంగా సంభాషణలను అలంకరించుటలో నేర్పును బట్టి సభ్యులందరి ప్రేమకు పాత్రులయ్యారు. ఆమె మరణ సమయములో భూస్థాపన కార్యక్రమాల్లో వీరిందరూ భక్తితో చూపిన శ్రద్ధాంజలి ప్రశంసా యోగ్యము.

పువ్వు తన సహజ పరిమళాన్ని వెదజల్లినట్లుగా అది వాడినా, సుగంధాన్ని వీడనట్లుగా ఆమె అందరి హృదయాల్లో మంచివ్యక్తిగా మిగిలిపోయారు.

యిట్టి గొప్ప విశ్వాసయాత్రకు స్ఫూర్తి, ఆమెకు క్రీస్తుపైగల అచంచల ప్రేమ, ఘాటు విశ్వాసముతో, క్రీస్తు స్వరూపంలోకి ఎదిగి , సాక్షి జీవితాన్ని జీవించుటయే.

ఆమెకు క్రీస్తుయందు గల నిరీక్షణ, ఆమె పాడిన పాటలలో, నేర్పిన క్రైస్తవ జీవిత పాఠాలలో తన బిడ్డలిచ్చిన సాక్ష్యాలు, తల్లిపై కనపర్చిన ప్రేమానురాగాలు నేటి యువతరానికి మేల్కొలుపుగా నిలుస్తాయి.

ఆమె విశ్వాసాన్ని సమర్థతతో సక్రమంగా కాపాడుకున్నారు. బాధల్లో జీవితపరుగు పందాన్ని పరుగెత్తారు. గురి చూచి జీవించారు. అద్భుత బహుమానంగా మాకు దేవుడిచ్చిన అపురూపవ్యక్తి అని భర్త, బిడ్డలు, తోబుట్టువులు, బంధువులు, సంఘస్తులు, ఆమెకు సుపరిచితులెందరో కొనియాడారు. ఆత్మవిషయం దీనులైనవారు ధన్యులు. పరలోకరాజ్యం వారిది. క్రీస్తు కోరిన జీవితాన్ని జీవించి అద్భుతంగా ముగించి పరలోక వారసురాలుగా ప్రభువు చెంత సదా జీవిస్తున్న ధన్యజీవి దయామణిగారు ధన్యురాలు.

# శ్రీమతి దయామణి శిరోమణియే

## కుమార్తె లీలా, రోడయిలాండ్, USA.

దర్శనము లేక ప్రజలు నశిస్తారు. గొప్పగా కలలు కనాలి. జీవిత ధ్యేయాన్ని గురి చూచుకుంటూ బ్రతకాలని పెద్దలు చెప్పుట సత్యము. అమ్మ ఆకస్మిక మరణం దేవుని చిత్తంలో ఉన్నదని నమ్మాను.

ఆ అమ్మకు భయంకర కీళ్ళ వ్యాధి అనే శ్రమ రాబోవుచున్నట్లుగా దేవుడే కలద్వారా తెలియచేసారని గత సంవత్సరము నాతో స్పష్టంగా చెప్పింది. ఎన్నో సంవత్సరాల క్రితం జరిగిన కలను గూర్చి కేవలము గత సంవత్సరము మాత్రమే నాకు తెలిసింది.

అవి 1980 సం॥లో నాన్నగారు అమెరికాలో ఉండవలసి వచ్చింది. అమ్మ పసిబిడ్డలు నలుగురితో ఒంటరిగా ఇండియా తిరిగి వచ్చింది. ఒకసారి అమ్మ కలలో పాము కరిచినట్లు కనిపించిందట. ఆ కాటు విషప్రయోగం. తనలో చాలా అనారోగ్యం కల్గించిందని అదంతా కలలో చూచానని చెప్పారు.

రెండవ కలలో అమ్మ మరణానికి ముందుగా నీర్సంగా ఉన్న రోజుల్లో దేవుని సందేశాన్ని విన్నారు.

అమ్మ మరణము పొందునంతగా బలహీనపడబోవుచున్నారనియు, నిరీక్షణ కోల్పోరాదనియు, నిరుత్సాహపడరాదనియు, సంపూర్ణ స్వస్థత నిస్తానని వాగ్దానము

చేసినట్లు తెల్పారు.

నేనయితే అమ్మకు స్వస్థత ఉందని నిరీక్షణలో కనిపెట్టసాగాను. ఒకరోజు నాన్నగారు అర్జెంటుగా రమ్మని అమ్మ పరిస్థితి సరిగ్గా లేదని ఫోను చేసారు. నా ప్రియమైన తల్లి స్థితిని బట్టి ఆందోళనతో న్యూజెర్సీ చేరాను. నాతో పాటు నా తోబుట్టువులంతా నాన్నగారితో సహా భయాందోళనలో నుండగా నాకు అమ్మ చెప్పిన కలలు రెండింటినీ వివరించాను.

ఆమెకు దేవులపట్ల గల ప్రేమ, విశ్వాసము నిరీక్షణలో ఏమీ లోపం రాకుండా దేవుని కృపకొరకు కనిపెట్టి ఆనందంగా జీవించాలని, అది దేవుని చిత్తమయి వుంటుందని నా చెల్లి వివరించింది.

అమ్మ ఏనాడూ నిరీక్షణ కోల్పోయి దేవునిపై విసుగుదల చూపలేదు. చాలామంది యిట్టి శ్రమలో దేవుడు నన్నెంతో కఠిన పరీక్షలకు గురి చేసాడని, దేవుని ప్రేమించలేక నిరాశలో జీవిస్తారు. అయితే నా తోబుట్టువుల భావాలను బట్టి "అమ్మకు యీ లోకంలో సుఖం లేదు. ఒక పరలోకంలోనే నిత్యవిశ్రాంతి దొరుకుతుంది. యిహలోక శ్రమలన్నింటికీ దూరమయి ప్రశాంతంగా మరణము తర్వాత ప్రభు సన్నిధిలో, నొప్పి బాధ తెలియని లోకంలో జీవించగలదు. యిదే దేవుని చిత్తము." అని భావించాము.

యీ భావాలన్నీ విన్న నాకు ఆశ నిరాశయింది. అమ్మ మా అందరి సమక్షంలో ప్రభువు నందు నిద్రించి ప్రశాంతంగా క్రీస్తు కౌగిలి చేరింది. నా ప్రియమైన తల్లిని నేనిక చూడలేను. గనుక ఆమెను చాలా మిస్ చేస్తున్నాను. ఆమె లేనిలోటు నాకు చాల బెంగగా బాధగా ఉంటుంది. గొప్ప ఉత్సాహాన్ని ప్రోత్సాహాన్ని అందించిన నా తల్లి ఆదర్శాలు గలదై మాకు మార్గదర్శిగా ఉండింది. నా సుఖదుఃఖాలు మనసు విప్పి చెప్పుకోగా ఓర్పుగా వినే నా తల్లి, అమృత వాక్కులలో చెరగని చిరునవ్వుతో ఆమె సహజ హాస్యధోరణి గల వాక్కులు ఎన్నటికీ మరువలేను. ఆమెతో కలసి బైబిలులో కంఠత వాక్యాలు నేర్చుకొని వల్లించిన అనుభవాలు అపురూప ఘట్టాలు ఆమెతో నాకే కాదు. నా తోబుట్టువులతో బాల్యం నుండి నేటివరకు గల మధురస్మృతులలో లోతైన భావాలు దాగిన జీవిత సత్యాలన్నీ మరపురాని మరువలేని తీపిగుర్తులు.

మా అమ్మ గొప్ప ప్రార్ధనా యోధురాలు. ఎడతెగని ప్రార్ధన చేస్తూ ఉండేది. అంతేకాదు. మమ్ములనందరినీ అన్ని సమయాల్లో ప్రార్థించమని హెచ్చరించేది. దేవుడిచ్చిన అనుభవాలన్నీ ఆయన చిత్తప్రకారము ప్రసాదిస్తాడు గనుక దేవునిపట్ల

ప్రసన్నంగా ఉండాలని సణుగుడు మంచి లక్షణము కాదని ఖచ్చితంగా వక్కాణించి తెలిపేది.

ఆమె మూడు దశాబ్దాలుగా అంతములేని ఎముకల నొప్పితో ఆనందంగా జీవించింది.

ఆమె సందేశాలలో దైవము పట్ల భయం భక్తి కనబడేవి. దేవుడు మన అవసరాల్లో సహాయపడుటకెల్లపుడు సిద్ధంగా ఉంటారని ఎన్నటికీ నిరీక్షణ కోల్పోరాదని తెల్పేది. దేవుని చిత్తంలో ఎన్నో పొందుకోగలమని, ఎన్నో అనుభవాల రూపంలో సుబోధలెన్నో చేసేవారు.

గొప్ప కలలు కనాలని, ఆ కలలు నెరవేర్చుకోటానికై పట్టుదలతో ప్రతిపని సాధించాలని, జీవితాన్ని తన వాళ్ళు ఎదుర్కొనడానికి నిబ్బరంగా ఉండాలని బోధించేది. బైబిలు సారాంశాన్ని క్లుప్తంగా తెల్పేది. క్రీస్తు మనలనెంతో ప్రేమించి, మరణించి తిరిగి లేచి సజీవుడై సదా మనలో జీవిస్తున్నారని, ఆయనే మనకు సదా ఆశ్రయమని, పరలోక ధ్యానం ప్రతి విశ్వాసికి అత్యవసరము నేర్పించారు. నేనే కాదు. అమ్మ సంతానమంతా క్రీస్తును ఎరిగినవారమై, మంచి క్రైస్తవ తల్లిదండ్రుల ఆదర్శాలతో నిరీక్షణ కల్గిన మేము అమ్మను చూస్తామని ఆశిస్తున్నాము. ఎంతో విలువైన ప్రేమ, అనురాగాలు, మమతల పెన్నిధయిన అమ్మ దూరం కావడం మాకెంతో దుఃఖకరము, కానీ మేము ప్రేమించే దేవుని సన్నిధిలో నేడు జీవిస్తుంది. నిత్యత్వంలో అంతా కలుస్తాం. అమ్మ నేడు బాధ ఎరుగని స్థానంలో ఆనందంగా ఉంది. అయినా అమ్మ అని పిలవాలంటే, పలకాలంటే దగ్గరగా లేదు అందుకే దేవునితో ప్రార్థన ద్వారా మాట్లాడగలను. ప్రార్థించగలను. “అమ్మా, నేను నిన్ను చాల మిస్ చేస్తున్నాను. ఎంతో గొప్ప ఉన్నతమైన ప్రేమ, దైవప్రభావాన్ని నాపై చూపావు. ఎంతో గొప్ప తరగని ఆత్మీయ ఆస్తిని నాకు మిగిల్చావు. ఎంతో గొప్ప అనుభవాన్ని నీవలె అనుకరించగల నేర్పునిచ్చావు. నిన్ను మరలా చూడాలనే తపనతో నేను నీవు కోరినట్లు క్రీస్తును ప్రేమిస్తూ నీవు కోరిన భక్తి జీవితాన్ని జీవించడానికి ప్రయత్నిస్తాను. ఎంతో ప్రేమ గల అమ్మను యిచ్చినందుకు దేవునికి సదా కృతజ్ఞురాల్ని. నా గుండెల్లోనుండి పలికే దీన ప్రార్థన యిదే.

“ప్రభువా! పరలోకపు తండ్రీ! అద్భుతప్రేమమూర్తిని నాకు అమ్మగా యిచ్చినందుకై వేలాది స్తోత్రాలు. అమ్మ నేర్పిన జీవిత సత్యాలన్నీ బైబిలులో పరలోకం, నిత్యజీవం ప్రతి విశ్వాసికి శాశ్వత గమ్యమని నమ్ముతున్నాను. నా జీవిత యాత్రలో నీ

పిలుపు నందుకున్న తరుణంలో నేను అమ్మలో మీలో చేరి స్తుతించగలను. ఆ నిరీక్షణ క్రీస్తే.

అమ్మ పాట యిదే.

"అంత్య దినమందు దూత
బూరలూదుచుండగా
నేను కూడ చేరియుందునచ్చటన్.

**ముగింపు :**

దయామణిగారి జీవితానుభవాలు తన బిడ్డలు స్పష్టంగా తెలియజేయు వైనం ఎంతో ఎన్నదగినది. నేటితరంలో ఒక తరానికి మరొక తరానికి పొంతులేనంత దూరం కన్పిస్తుంది. అనురాగ రహితులు, ద్వేషులుగా నిలిచి తల్లిదండ్రుల ఎండిన గుండెల్లో సన్నని బాధ మిగిల్చే నేటితరానికీ భావాలు స్ఫూర్తినిచ్చి, తల్లి ప్రేమదాహాన్ని తీర్చాలనే తపనతోను, ప్రతి బిడ్డ తల్లి వాంఛలనెరిగి క్రీస్తు రాజ్యవారసులు కావాలని, పరలోకంలో సంపూర్ణ కుటుంబంగా స్తుతిగానాలు చేయు ధన్యత పొందాలనేది నా ఆకాంక్ష. దయామణిగారి గూర్చిన రచన ద్వారా వారికి నా శ్రద్ధాంజలి వినయముగా సమర్పిస్తున్నాను.

**అనువాదం, సేకరణ, గ్రేస్ విజయ.**

## ప్రభువైన యేసుక్రీస్తు పరిశుద్ధ నామమున ప్రియమైన పెద్దలకు, పిన్నలకు శుభములు.

## అమ్మ, అయ్యా మా అగాధమైన గాధ - గతంలో నా తల్లి, తండ్రి మేము పడిన బాధ.

## మా అద్భుత సాక్ష్యం

మోపిదేవి సుబ్బారావు, నాగరత్నమ్మ వీరికి నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు, నేను (కోటేశ్వరరావు) ఆఖరివాడను. మా ఊహ తెలిసన దగ్గర నుంచి మా తల్లిదండ్రులు ఎంతో బాధపడ్డారు. రేయి పగలనక ఎంత కష్టపడిన, ఎన్ని వ్యాపారాలు చేసిన, ఎన్ని దేవుళ్ళకు, దేవతలకు మ్రొక్కినను కడుపునిండ తిండిలేక, కంటినిండ నిద్రలేక రేయింబవళ్ళు కష్టపడినను చివరకు మిగిలింది దరిద్రం. ఇదిగో చివరకు విజయవాడ మల్లిఖార్జునపేటలో ఉన్నప్పుడు అప్పుల వారి వలన ఎదురైన తిట్లు, తన్నులు మా మేనమామలు చూడలేక కృష్ణలంక స్మశానం దగ్గరకి తీసుకువచ్చి పడేశారు. అప్పుడు మేము చెట్టుకొకరం పుట్టకొకరంగా ఎవరు ఎక్కడున్నారో తెలియని పరిస్థితి. ఆ సమయములో (దుర్గ) అనే మా రెండో అక్క గవర్నమెంటు హాస్పటల్ దగ్గర వంతెన మీద చనిపోయి ఉంది. ఆ పరిస్థితిలో మా ద్గర చిల్లి గవ్వ కూడా లేని పరిస్థితి. మేము మా అన్నదమ్ములం గొయ్యి తీసి ఆ శవాన్ని పాతిపెట్టాం.

ఇటువంటి దుస్థితి, దరిద్రం ఏ మానవునికి రాకూడదని నా తల్లి దిగులుతో వేదనతో మంచం ఎక్కింది. నా తల్లి ఏడ్చిన రోజే కానీ ఏడవని రోజు లేదు. ఇంకా చెప్పాలంటే ఎన్నో కష్టాలు, బాధలు ఉన్నాయి. ఈ కష్టాలు, బాధలు, దరిద్రం ఇవన్ని తీసివేసిన వారెవరు? నిజమైన దేవుడు యేసుక్రీస్తు. ఆ తరువాత కూడా నా తల్లితో

పాటు మేము కొంతకాలం ఎన్నో కష్టాలు పడుతూ ఉండే వాళ్ళం. నిజమైన దేవుడు యేసుక్రీస్తే అని తెలుసుకొని ఆయనను విడువక ఆయన పాదాల దగ్గర మా అమ్మ కన్నీటి ప్రార్థన చేయడం మొదలు పెట్టింది. మాకు అనేక కష్టాలు వచ్చినా దేవుడు మాకు తోడైయున్నాడు. దీనంతటికి కారణం నా తల్లిదండ్రులు, దైవజనులు సంఘం చేసిన ప్రార్థన అన్నిటికంటే ముఖ్యంగా యేసుక్రీస్తు కృప. ఆ తర్వాత నా భార్య (వెంకటేశ్వరమ్మ) ఫైర్ యాక్సిడెంట్‌లో బ్రతకదు అని డాక్టర్లు అన్నారను. నా కుమార్తె (బ్లాండీనా) గుండె ఆపరేషన్ విషయంలో కూడా మేము ఎంతో కలత చెందాం. శ్రమలలో నేను నీకు తోడైయుందును అని చెప్పిన దేవుడు మా ప్రతి బాధలో కూడా తోడైయున్నాడు. నిజంగా మా పరిస్థితిని చూచిన మా బంధువులు, స్నేహితులు - ఇక వీరి దరిద్రం ఇంతే అని అనుకొనేవారు.

అయితే - లేమిగలవారిని పెంటకుప్పమీది నుండి లేవనెత్తువాడు ఆయనే. 1 సమూయేలు 2:8 అను బైబిల్ వాక్య ప్రకారం ప్రభువైన యేసుక్రీస్తు మా బాధలన్నీ కొట్టివేశాడు. ఇదిగో ఈ రోజున మా తల్లి కన్నీటి ప్రార్థనను బట్టి దేవుని యొక్క మహాకృప, దయను బట్టి నేను నా భార్య, పిల్లలు మా అన్నదమ్ముల కుటుంబాలు క్షేమముగా ఉండగలుగుచున్నాము. ఇంత మేలు చేసిన దేవునికి ఏమి చెల్లించుదును? ఇదిగో మా బాధలన్నీ, శ్రమలన్నీ, దరిద్రాన్ని కొట్టివేసిన యేసునాధునికి ఏ మిచ్చి ఋణం తీర్చగలం? దేవుని యొక్క వాక్యం వినుటకు, నిజమైన దేవుని దీవెనలు పొందుటకు మమ్ములను వాడుకున్నారు.

ఇట్లు

మోపిదేవి డేవిడ్‌రాజు (కోటేశ్వరరావు)

" బత్షెబ (వెంకటేశ్వరమ్మ)

# విషమ పరిస్థితుల ఎడారిలో క్రీస్తు ప్రేమ అనే ఓయాసిస్సు ఉంటుంది.

అమ్మ అన్నది ఒక కమ్మని పిలుపు. ఆప్యాయతల మూట. తల్లిని మించిన ప్రేమ చూపువారు దైవం తప్ప మరెవ్వరీలోకంలో ఉండరు. కుమార్ ఒక గొప్ప విశ్వాసి తన 17వ సంవత్సరంలో తల్లిని అకస్మాత్తుగా కారు ప్రమాదంలో కోల్పోయాడు. ఆ తీరని మాయని గాయం పచ్చిపుండులాగా తనను బాధిస్తూనే ఉండేది. తల్లి మరణఘడియలలో ఎవరైనా ఉన్నారా? అనాధగా దారిలో మరణించిన అమ్మను (తబిత) ప్రేమించి ప్రార్ధించిన వారున్నారా? అనే ప్రశ్నకు జవాబు దొరికింది. పసితనంలో అమ్మ ఒడిలో చేరి చెప్పుకున్న ఊసులు, పాడుకున్న అందమైన పాటలు మురిపించే మాటలతో అందించిన గోరు ముద్దలు, అలిసిపోయిన వేళలో అమ్మ చెంగుతో ఆమె ముఖాన్ని స్పర్శించిన అనుభవాలు, అమ్మతో సండేస్కూలు పయనాలు, స్కూలు ప్రొగ్రెస్ రిపోర్టులో తక్కువ మార్కులతో అవమానంతో కృంగినప్పుడు సున్నితంగా తాకి ఆదరించిన రోజులు, కష్టపడి చదడానికి ప్రోత్సహించి, తోడున్న సమయాలు, ఎన్నో విలువైన జ్ఞాపకాలతో 20 సంవత్సరాలు గడిచాయి.

హైదరాబాదు నుండి విజయవాడకు బంధువులు ప్రయానము చేస్తున్న అమ్మకారు ప్రమాదానికి గురై సూర్యారావుపేట సమీపంలో ఘోరప్రమాదానికి

దారితీసింది. త్రాగుబోతైన లారీ డ్రైవరు అజాగ్రత్తవల్ల జరిగింది. ఆ సందర్భంలో దారిలో దూసుపోతున్న చిన్నకారు అగి రక్తసిక్తమైన ఆ ప్రయానీకుల్ని ఆదుకుందని పేపరు వార్త మాత్రమే రోహాన్‌కు తెలుసు. ఆనందంతో బయలు దేరిన అమ్మ తబితను శవపేటికలో చూడడం జరిగింది.

యాకోబు 4:14, రేపేమి సంభవించునో తెలియదు మీ జీవమేపాటిది? మీరు కొంతసేపు కనబడి అంతలో మాయబగు ఆవిరి వంటివారే. కీర్తన 31:14-15, నా కాల గతులు న వశంలో ఉన్నాయి. ఈ భావం ఎల్లప్పుడు ప్రార్థనలో గుర్తుంచుకొనుట అతిశ్రేష్టమైన దృక్పథం. ప్రార్థనా పూర్వకముగా మనము మరణంనకు సిద్ధపడి ఉండిన యెడల నిజముగా బ్రతుకుదుము.

నా కలలన్నీ చెల్లా చెదురైనప్పుడు కష్టాల మంటలు కాల్చివేస్తున్నప్పుడు నా కోరికలన్నీ నీరుగారి నిరీక్షణ లేనప్పుడు "నన్ను చంపినా" అనగలమా, భవిష్యత్తులో నల్లని మేఘాలు కప్పేసినప్పుడు నీకు ప్రతికూల పరిస్థితులెదురైనప్పుడు సణిగిగొణిగి, తిరుగుబాటు చేయకు. ప్రతి శోధనలో శ్రమలో దేవుని నమ్మడం నేర్చుకో. విశ్వాసం పెరిగి వర్ధిల్లగల మంచి కల శ్రమలు శోధనలు అని తెలిసికో.

అమ్మపోయిన రోజుల్లో సంఘకాపరి, బంధువులు, స్నేహితులు దేవుని వాగ్ధానాలు విశ్వాసి అయిన అమ్మ మరణం ఎంతో ధన్యమైనదని నిత్య నివాసిగా ఆనందయాత్రలో స్తుతి గీతాలను పాడుతూ, నెమ్మదితో ఉంటుందని ఆదరణ కల్గించారు. ఈ లోకంలో కదలలేనంతగా కూరుకుపోకు ఎందుకంటే తెల్లవారగానే మన ప్రయాణం ప్రారంభమవుతుంది. దైవ ప్రణాళికలో నీవున్నావు నీ ప్రణాళికలో దేవుడున్నాడు. నీ వుండలేని చోట నీకు అందరి ప్రార్థనా సహకారం ఉంటుంది. నీకు ధైర్యాన్నిస్తుంది. పరంలో క్రీస్తుతో ఉండే వారికి ఇహంలో ఏదీ సాటిరాదు. ప్రతి ఎడారి వేదనలో దేవుడు ఒక ఓయాస్సీసును అనే కృపనుంచాడు.

అమ్మ మరణం ఆమెకు పరలోకం ప్రవేశద్వారమయిందని గుర్తుంచుకో అని ఓదార్చారు. బంధుమిత్రుల ప్రేమ బంధాలు ఉన్నంతవరకే. నిత్య ప్రేమ బంధం యేసులో ఉంది. చీకటి కమ్ముకున్నప్పుడు ఆకాశంలో నీతి సూర్యుడు తిరిగి వస్తాడన్న వాగ్ధానమే ప్రకాశవంతమైన నిరీక్షణ లేఖ.

రోమన్ తేరుకున్నాడు. చదువుపై తన ప్రగతిపై ధ్యాస పెట్టాడు అత్యున్నత స్థానాన్ని అలంకరించాడు. చాలా కాలం గూడు విడిచిన పక్షిలా విదేశాల్లో సంచరించి చాలా కాలం తర్వాత స్వదేశం చేరాడు. అమ్మ జ్ఞాపకాలు మరలా రేగాయి. ఒకే ఒక్క ప్రశ్న అతనిని బోధించేది. “అమ్మ చనిపోయినప్పుడు ఎంత ఒంటరి తనం అనుభవించిందో? ఎవరైనా మరణసమయంలో ఆదరించి ప్రార్థించి ఉంటే ఎంత బాగుండేది. అమ్మకు ప్రార్థన అంటే ఎంతో యిష్టం కదా! అని తనలో తాను కృంగిపోయేవాడు.

రోహన్ విదేశాలలో అందుకున్న గౌరవ పురస్కారాల దృష్ట్యా సన్మానము చేయాలని అతను సాధించిన ప్రగతిపై ప్రసంగించాలని నిర్ణయం జరిగింది. హైదరాబాదు నుండి విజయవాడ ప్రయాణం చేస్తున్న అమ్మకూడా యిదే దారిలో మరనించింది కదా అని ఆ స్థలాన్ని గుర్తించి అక్కడే మోకరించి ప్రార్థించి కన్నీరు కార్చాడు. ఆ తర్వాత విజయవాడ హోటల్లో దిగాడు కాన్ఫరెన్స్ హాలు అతిథులతో కల కల లాడింది. ఆ కోలాహలంలో శ్రీమతి ప్రిస్కిల్లా గారు మాటల్లో కలిసారు. ప్రిస్కిల్లా గారితో రోహన్ మాటలు కలుపుతూ “అమ్మా, మీరు ఢిల్లీ నివాసులు కదా, మీరు ఈ ప్రాంతానికి ఎందుకు వచ్చారు? అని అడిగాడు. “బాబూ రోహన్, నా బాల్యమంతా ఈ ప్రాంతంలోనే ఉన్నాము. అమ్మానాన్నలతో నా గతం హైదరాబాదు విజయవాడ ప్రాంతం తరుచుగా తిరుగుతూ బంధుమిత్రులతో చాలా సర్దాగా గడిపేవారం అని తెల్పారు. “నేను మీలాగే అమ్మతో గడిపిన ప్రాంతమిదే” అని రోహన్ జవాబిచ్చాడు. “నాలుగు నెలల క్రితం మా అమ్మ చనిపోయింది. ఈ సభ అనంతరం ఆమె సమాధి దర్శించాలనే ఆశతో వచ్చాను” అని ప్రిస్కిల్లా చెప్పారు.

“బాబూ రోహన్ అది 1973 సంవత్సరం నవంబరు నెలలోనేనా మీ అమ్మగారి మరనం సంభవించింది? ప్రిస్కిల్లా ప్రశ్నించారు. “ఔనండి మీకెలా తెలుసు?” రోహన్ ఆశ్చర్యంగా అడిగాడు. వెంటనే తల్లి ప్రేమతో ప్రిస్కిల్లా రోహన్‌ను రెండు చేతులు పొదివి పట్టుకొని ఆప్యాయంతో భుజము తట్టింది. “రోహన్, ఆనాటి ప్రమాదంలో ప్రత్యక్ష సాక్షిని నేనే. మేము మా కుటుంబం ప్రయాణం చేస్తున్న సమయంలోనే ఈ దుర్ఘటన జరిగింది. మా గూర్చి పేపరులో కూడా ప్రకటించారు. చివరి క్షణాల్లో మీ

అమ్మగారు కొన ఊపిరిలో నున్నప్పుడే నేనామెను స్పర్శించాను. ఏదో చెప్పాలని తపించారు గాని ఆమెకు మాట రాలేదు.

నేను ఆమె చేయిపట్టుకొనగానే నెమ్మదిగా నొక్కి కళ్ళనీళ్ళు పెట్టుకున్నారు. ప్రార్థించమని సైగ చేశారు. నేను ఆమెకోసం ఆమె స్వకీయులకోసం ఎంతో భారంతో విజ్ఞాపన చేస్తూ ఉండగానే ఆమె శాశ్వతంగా కన్నుమూసింది. అంబులెన్స్ వచ్చి వారిని ఆస్పత్రికి తరలించేవరకు నేను అక్కడనే ఉన్నాను." రోహాన్, ఆమె ఒంటరిగా లేరు, నేను, ప్రభువూ ఆమెతోనే ఉన్నాము" అని అన్నారు. ఒక్కసారిగా రోహాన్ దేవునికి స్తోత్రం, హల్లెలూయా అని పెద్దగా అరచి చెప్పాడు. ఆ రోజు రోహాన్ గుండెల్లో మంట చల్లారింది. 20 సంవత్సరాల తర్వాత తన ప్రశ్నకు పూర్తి జవాబు దొరికింది. ప్రిస్కిల్లా గార్ని మరొక సారి గాఢంగా అలింగనం చేసికొనగా "థ్యాంక్యూ ఆంటీ, థాంక్యూ మీరు నాకొక మంచి అనుభవాన్ని అందించారు. నా హృదయం ఆనందంతో ఉప్పొంగింది. దేవునికే మహిమ" అని తనదారిన వెళ్ళిపోయాడు.

హెబ్రీ 9:27, మరణం తర్వాత తీర్పుంది. మరణం అనే సత్యాన్ని ఆకళింపు చేసికున్నవాడు జ్ఞాని, సిద్ధపడేవాడు గొప్ప జ్ఞాని. దేవుని కొరకు గడిపిన జీవితం నిత్యత్వంలో లెక్కకువస్తుంది. అమ్మను చేరాలంటే దేవుని సన్నిధిలో స్తుతించాలంటే ఆ రాజ్యం గురించి ధ్యానిస్తూ దేవుని స్తుతించడం ప్రతి క్రైస్తవుని కర్తవ్యం అని రోహాన్ దృఢంగా నమ్మాడు.

# అల్లిక ద్వారా ఆదరణ వినూత్న నిబంధన

ఆది 9:13, నిరీక్షణ అనే యింద్ర ధనుస్సు. శ్రీమతి ఆనీకి చాలా యిష్టం. చిన్నప్పుడు పాఠాలలో ఇంద్రధనస్సు అనేక రూపాలలో ఉంటుదనీ ఒక్కోసారి ఒక్కొక్క విధముగా కనిపించి వింత అందాలనిస్తుందని తెలిసికున్నారు. ఇద్దరూ ఒకే రకమైన

యింద్రధనుస్సు చూడలేరు. అనగా ప్రతి ఒక్కరికీ ఒక్కొక్క వింత అందాల్నిస్తుంది. ఇంద్రధనుస్సు సృష్టికి రెండు కారణాలున్నాయి. ఒకే ఒక్క సూర్యుడు, ఒకే ఒక్క వర్షధార ఇంద్రధనుస్సు నిస్తుంది. అట్లే ఒకొక్కరము వేరువేరు కోణములలో నుంచి సూర్యుని చూడడమే కోటి ధనుస్సుల సృష్టికి కారణము.

జీవితం కూడా అంతే ప్రతి ఒకరము ఒకే రకమైన కష్టాలనే తుఫానులను ఎదుర్కొంటున్నాము. అయితే కష్టాల తుఫానులలో కూడా దేవుని కృప ప్రకాశించడం మనకు అనుభవమే. మనలో ఆశ నిరీక్షనలను పునరుద్దీకరించగల అనుభవాల ఇంద్రధనుస్సులు వేర్వేరుగా ఉంటాయి. గాఢతుఫానుల్లో నిరీక్షణ అనే ఇంద్రధనుస్సు మన విశ్వాసాన్ని బలపరుస్తుంది. దేవునికి మనకు నిత్య నిబంధనగా నిలిచిన, నిరీక్షణ అనే ఇంద్రధనుస్సు జీవిత తుఫానులో కొట్టుకొనిపోతున్న మనకు ఆ నిబంధన గుర్తు చేసికొని, నిరంతరము నిలిచే ప్రేమనీయుమని ప్రార్థించుకోవాలి.

బాగున్నారా? అని యధాలాపనగా అడగడం, బాగున్నాము అని ముక్తసరిగా జవాబివ్వడం సమాజంలో ఆనవాయితీ. ఇతరుల జవాబు విని దేవుని ప్రేమను వ్యక్తపరిచేలాగ మనం సంభాషించాలి. ఇతరులకు మన సమయం వెచ్చించి వారిని క్రీస్తు ప్రేమలో మనస్ఫూర్తిగా తపనతో పరామర్శించగల్గుటకు మన జీవిత గమనవేగాన్ని తగ్గించుకొని ప్రయత్నిస్తూ, ప్రేమించాలి.

శ్రీమతి ఆనీ వయస్సు మళ్ళిన స్త్రీ. అల్లికలంటే అభిరుచిగలది. ఖాళీ సమయాల్లో అందమైన గళ్ళు నింపుతూ పోతే చక్కని ప్రకృతి దృశ్యాలు, యిళ్ళు, వాక్యాలు, క్రాస్‌కుట్టు పని ద్వారా ప్రత్యేక వస్త్రంపై అల్లడము ఆమెకు అత్యంత ప్రీతి.

తను కళాత్మకంగా కుట్టిన వస్త్రాలన్నీ ఫ్రేమ్ కట్టించుకొని అలంకరించడం ఆమెకు అలవాటు. ప్రతి కుట్టుదారంలో ఆమె ప్రేమగల భావముంది. ఏకాగ్రత క్రమపద్ధతిలో కుట్టడం ఆమెకు ఆధ్యాత్మికంగా విలువైన పాఠాన్ని నేర్పిస్తున్న దేవునికి స్తుతిపాటలు పాడుతూ ప్రార్థిస్తూ, ఏకాంతంగా ఎన్నో గంటల దైవ ధ్యానంలో గడిపే సదవకాశంగా భావిస్తుంది. ఒక ప్రత్యేక గణనతో అదుపులో అల్లే అల్లిక ఎటువంటిదనగా జీవితంలో అదుపు తప్పే అనుభవాలను ఎదుర్కోవడానికి ఎలా తోడ్పడగలదో ఆనీ గారి జీవితం ఒక ప్రత్యక్ష సాక్ష్యము.

అది 1991 సంవత్సరం. ఆనీ భర్త తీవ్ర రోగంతో బాధపడ్తున్నారు. వైద్య పరీక్షల ఫలితంగా కడుపులో పేగుల్లో కేన్సరు ఉనికి తెల్సింది. ఈ భయంకర సత్యాన్ని ఎదుర్కోవడం సులభంకాదు. ఎందుకిలా జరిగింది? అని కన్నీటి ప్రవాహంలో ఆనీ కళ్ళు నిండాయి. ఎంతో ఆనందంగా అన్యోన్యంగా ప్రశాంతంగా సాగే సంసార జీవితం ఒక్కసారిగా స్థంభించిపోయింది. స్థిరత కోల్పోయింది. దేని మీద ఆనుకోవాలో ఆధారం లేక, తన కిష్టమైన క్రాస్‌కుట్టు అందుకుంది. "ప్రభువా నాకు సహాయకుడవు నీవే నా భర్త విలియమ్‌ను ఆదరించి ధైర్యమివ్వడానికి నన్ను నిలబెట్టు" అని మౌనంగా ప్రార్థించింది.

నిజమే ప్రార్థన విశ్వాసికి ఊపిరినిస్తుంది. ప్రాణంపోస్తుంది. దేవునితో దినదినం మాట్లాడుతూ, ఆయన మాటలు వింటూ జీవించడమే ప్రార్థనా జీవితము. మానక, ఎడతెగక, విసుగక, ఎల్లప్పుడూ మెళకువగా ఉండి ప్రార్థించాలనీ యేసు నామమున రక్షింపబడిన ప్రతి వ్యక్తి పట్ల దేవుని చిత్తం. గనుక ప్రార్థన లేమి పాపం అని తెలుసు ఆనీకు. తను క్రమంగా హాజరయ్యే ప్రార్థనా సమావేశాలలో దైవజనుల వాక్య పరిచర్యలో కొన్ని సత్యాలు నేర్చుకుంది. ప్రార్థనతో అగ్నిగుండాలు చల్లార్చబడతాయి. సింహాలనోరు మూయబడుతుంది, మృతులు లేచారు, ఎన్నో అద్భుతాలు మరెన్నో మహత్కార్యాలు జరుగుతాయి. బహుబలమైన ప్రార్థన ఏదనగా గెత్సెమనే ప్రార్థనయే. "నీ చిత్తమే సిద్ధించునుగాక", ప్రతి అనుభవం మన ఆత్మీయ మేలుకే అని గ్రహించాలి.

ఆనీగారు గుండెల నిండా దిగులు బెంగ పుట్టెడు దుఃఖంలో తోచని స్థితిలో కుట్టుకోవాలని ఆశించగా, అనుకోనిరీతిగా దారం, సూది వస్త్రం సరిపోలేదు. క్రొత్తవి కొనాలని బజారుకు వెళ్ళి ఒక షాపులో ప్రవేశించింది. "మీకేమయినా సహాయము చేయగలనా?" అని ఎంతో వినయంతో షాపులో పనివాడు ప్రశ్నించాడు. "ఆ పర్వాలేదు, అంతా సరిగ్గా చూడనీ" అంది ఆనీ. ఒక్కసారి నడక నిలిచింది. ఎదురుగా అందమైన పటం కన్పించింది. అదే తనకిష్టమైన కథలో నోవా ఓడ కమ్మని కనువిందు కల్గించిన పటందలో అందమైన జంతువుల జంటల తరలిరావడం. భక్తుడైన నోవా చేతులెత్తి ఆకాశమందున్న దేవునికి కృతజ్ఞతారాధనచేయు అపూర్వ దృశ్యం.

ఆ పటంలో ప్రత్యేకాకర్షణ రంగుల ఇంద్ర ధనుస్సు ఆ పటం చుట్టూ పచ్చని

ఆకులు, వాటి మధ్య రంగురంగుల పుష్పాలతో కళాత్మక కళాఖండం, ఆనీ చూపు త్రిప్పుకోలేనంత అందంగా ఉంది. క్రొత్త కిట్ అంతా సెట్‌గా కొనడం అవసరమా? ఆనీగారున్న పరిస్థితుల్లో నేనీపటంలో అల్లిక సెట్‌కొని పని పూర్తి చేయగలనా అంటూ ఆలోచనలోపడి, యింటికి దారి తీసింది. గేటువరకు వచ్చి కూడా మరొక్కసారి ఆ సుందర దృశ్యాన్ని చూడాలని వెనుకకు మరలింది. అంతలో ఆది 9:13, వాక్యం కూడా పటంలో గమనించింది. “మేఘములో నా ధనుస్సును ఉంచితినికదా, అది నాకును భూమికిని మధ్య నిబంధనకు గురుతుగా ఉండును. ఆది 9:16, నేను దాని చూచి దేవునికి భూమి మీదనున్న సమస్త శరీరులలో ప్రాణముగల ప్రతి దానికిని మధ్యనున్న నిత్య నిబంధనను జ్ఞాపకంచేసికొందుననెను. నిత్య నిబంధన జ్ఞాపకం క్రీస్తు కూడా “యిదే నా శరీరం నా రక్తము నిబంధన” అని క్రీస్తు చెప్పారు. సిలువలో త్యాగాన్ని కృపని స్వభావాని ప్రభురాత్రి భోజన సమయం నిబంధన గుర్తు చేసికొంది.

Viloet – ఊదారంగు – క్రీస్తు రాజరికము.

Indigo – జేగురు రంగు – క్రీస్తు పొందిన శ్రమకు

Blue – నీలి రంగు – క్రీస్తు యిచ్చే నిత్యత్వము

Green – ఆకుపంచ రంగు – క్రీస్తు మానవత్వము

Yellow – పసుపురంగు – క్రీస్తు దైవత్వము

Orange – నారింజ రంగు – మన పాపములకై తీర్పు పొందిన క్రీస్తు.

Red – ఎరుపు రంగు – క్రీస్తు అనుగ్రహించు విమోచన అగును.

ఆనీగారి మనస్సునిండా ఇంద్ర ధనస్సు రంగుల నిబంధనా భావాలు ఉక్కిరి బిక్కిరి చేసాయి. ఈ అద్భుతమైన కళాఖండాన్ని వదులుకుంటే అంత విలువైన వస్తువు తిరిగి ఆమె అందుకోలేకపోవచ్చు. పదే పదే ఆది 9:13 వాక్యం తన హృదయంలో పనిచేస్తుంది. దేవుడు నోవాతో నిబంధన చేసికున్నారు. ఇక ఎన్నటికి భూమి మీద యిట్టి ప్రళయం జరగదని నిబంధన చేసిన దేవుడు ఆనీ భర్తకు తనకు తప్పక నిబంధన చేయగలడని దృఢంగా నమ్మింది. ఈ వాగ్ధానం స్వతంత్రించుకుంటున్నానని ధైర్యపడి భర్త కేన్సర్ చికిత్సకు అంగీకరించింది. అతి స్వల్ప వ్యవధిలో ఆనీ భర్తకు ఉపశమనం కల్గి వ్యాధి నుండి కోలుకున్నప్పుడు ప్రభుని నిండు మనస్సుతో నేడు ఆరాధిస్తూ

సేవిస్తున్నారు. క్రమేపీ సంపూర్ణ స్వస్థత పొందిన భర్తతో ఆనీ 13 సంవత్సరాలుగా క్రీస్తు ప్రేమలో సాగిపోతున్నారు.

ఆనీగారు కుట్టిన ఆ నోవా ఓడ పటం భోజనాల బల్ల వద్ద వ్రేలాడుతూనే నా నిబంధన గుర్తు చేస్తుంది. మీ ఊపిరితిత్తులు శ్వాసతో నింపబడడం కాదు. జీవిత విలువలతో విశ్వాసంతో నింపుకోవాలి. లబ్‌డబ్ శబ్దాలు జీవిత నృత్యపు లయకావాలి.

వృద్ధాప్య బాధలో అవి మనల్ని ధనాత్మక భావాలతో ఎత్తిపడుతుంది. ఎంతకాలం జీవించామో కాదు ఎలా జీవించామా? ఏ నిబంధనతో సాగిపోతున్నామో అని ఆలోచించాలి. దైవ కృప లెక్కించుకోవడానికి ఆనీగార్కి బోలెడు అనుభవాలున్నాయి. లెక్కించుటకు ఏమీ లేనప్పుడు మాత్రమే మనిషిని వయస్సుతో లెక్కిస్తారు.

# తండ్రి జీవితాన్ని చదివిన తనయుడు

సామెతలు 10:1, జ్ఞానము గల కుమారుడు తండ్రిని సంతోషపెట్టును.
సామెతలు 11:11, యదార్థవంతుల దీవెనవల్ల పట్టనమునకు కీర్తికలుగును.
సామెతలు 16:17, తన ప్రవర్తనను కాపాడుకొనువాడు తనప్రాణమును కాపాడుకొనును.

టామ్ నేడు ప్రముఖ రాజకీయవేత్త. ఎందరో ప్రశంసించే స్థాయికి ఎదిగాడు. ఒక రోజు టామ్‌ను ఒక పత్రికా విలేఖరి ఈ విధంగా ప్రశ్నించాడు."ఏతరంలోనైనా ఒక గొప్ప ప్రముఖునితో నీకు ఇంటర్వ్యూ కావాలని కోరితే నీవు ఎవరిని ఎన్నుకుంటావు? యేసుక్రీస్తా? అబ్రహాము లింకనా? మరెవరు"? "నాకు మా నాన్నగారు చాలు" అంటూ ఠీవిగా నిబ్బరంగా జవాబిచ్చాడు టామ్. టామ్‌కి వాళ్ళ నాన్నగారు రస్ (రోల్ మోడల్) హీరోగా కన్పించేవారు. గొప్ప ప్రావీణ్యుడిగా ప్రతిభాశాలి అని భావించేవాడు. వాళ్ళ నాన్న గారి సందేశాలు శిరోధార్యాలు. "బాబూటామ్, దైవభక్తితో జీవించు. నీవు చేస్తున్న పని ఏదైనా నీవు చేయగల్గినంత గొప్పగా చేయాలి. నిజాయితీగా ముక్కు సూటిగా వ్యవహరించాలి. ఆశావాదభావనతో ఉండాలి. టామ్ తండ్రి రస్ ఎన్నడూ ఉన్నత చదువులకై కాలేజీలో ప్రవేశింపలేదు. రెండవ ప్రపంచ యుద్ధంలో యిల్లు విడిచిపెట్టవలసి వచ్చింది. విమాన ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ఆ తర్వాత యిల్లు చేరి న్యాయార్కులో భార్యపిల్లలతో స్థిరపడ్డారు.

రెండు విభిన్న ఉద్యోగాలు నిర్వహించేవాడు. మంచి క్రైస్తవునిగా మంచి క్రైస్తవ సహవాసం, క్రీస్తును ఘనపరచ్చి ఆరాధించే సంఘం సభ్యత్వంతో, క్రమంగా హాజరవుతూ, గొప్ప విశ్వాస జీవితంలో క్రీస్తుతో నడిచేవాడు.

ఆదర్శ తండ్రిగా క్రీస్తును పోలి నడిచిన జీవితం జీవించాడు. తండ్రిగా పిల్లల పెంపకం గూర్చి ప్రత్యేక భారం, బాధ్యత వహించాడు. యెషయా 46:3-4, పసితనం నుండి వృద్ధాప్యం వరకు తన ఒడిలో ఆదరించే దేవుడు గొప్ప దేవుడు. బాల్యం తీయనిది, మనోహరమైనది. యౌవ్వనం అందమైనది, చైతన్యవంతమైనది. యీ దశ సృష్టికి అందం గర్వకారణము. దైవ చింతన కల్గి సృష్టికర్తను స్మరణకు తెచ్చుకొనుటకు అనుకూల సమయం సహజముగా బాల్యములో అలవడిన గుణగనములు చాలా వరకు మన జీవితాల్లో నిలిచి ఉంటాయి. మ్రొక్కై వంగనిది మ్రానైవంగునా? తోటమాలికి మొక్కలను పెంచే నేర్పు ఉంటుంది. ప్రతి తల్లి ఒడి బిడ్డలకు మొదటి బడి.

దైవభక్తిని ఉగ్గుపాలతో రంగరించి పట్టిస్తే నీటి కాలువల యోరను నాటబడినదై ఆకువాడక తన కాలమందు ఫలమిచ్చు చెట్టువలె ఉంటారు. బిడ్డలు, పెద్దలు చేయునదంతా సఫలమవుతుంది. తల్లిదండ్రుల మాటలు, జీవిత విధానాన్ని చిన్నారులు గమనిస్తారు. వారి భక్తి జీవితం తప్పక ప్రభావితం చేస్తుంది. తల్లిదండ్రుల చూపు ప్రేమ ఆప్యాయతలు బంధు ప్రీతి యితరులతో మెలిగే తీరు పిన్నలు అనుకరిస్తారు. సామెతలు 22:6, నడువవలసిన త్రోవ సరిగ్గా చూపిస్తే వారు తొలిగిపోయే అవకాశం రాదు. బాల్యం మాలిన్యం లేనిది. పాపరహితమైనది. లూకా 18:16, క్రీస్తు పసిబాలురను తన యొద్దకు రమ్మని పిలిచేవారు ఈలాటిదే పరలోకరాజ్యం అనేవారు.

కీర్తనలు 1వ అధ్యాయంల్లో నాటబడిన చెట్టు ఫలించుటలో కిటుకులు.

1. సారవంతమైన నేల = ప్రార్థించుట, బైబిలు పాఠాలు శ్రద్ధతో వినుట.

2. స్వచ్ఛమైన నీరు = పరిశుద్ధ గ్రంథము పరిశీలనగా చదువుట, ఆత్మీయ ఎదుగుదలకు కారణం.

3. పరిశుద్ధమైనగాలి = తల్లిదండ్రులందించే ప్రార్థనా వాతావరణము పెద్దల సుమాత్రికా జీవితం, వారి ప్రోత్సాహం.

4. సూర్య రశ్మి సమపాళ్ళలో లభించేది = దేవుని దయవల్ల లభించు సమయము యిది

ఆత్మీయ ఆహారం, ఆత్మీయ దీవెనలు పొందు సమయం. పిల్లలకు కుటుంబం క్రైస్తవ జీవితానికి పునాది కుటుంబానికి దేవుని ఆమోదం, ఆశీర్వాదం ఎప్పుడూ ఉంటుంది.

నోవహు కుటుంబాన్ని రక్షించుకున్నాడు. చెరసాలలో అధిపతి కుటుంబంగా రక్షింపబడ్డాడు. మన దేవుడు కుటుంబాల దేవుడు. భక్తిగల అగస్టీను తల్లి ప్రార్ధనాబలంతో రక్షింపబడ్డాడు. ప్రతి వ్యక్తి యేసును కుటుంబ రక్షకునిగా గుర్తించి అంగీకరించాలి.

తల్లిదండ్రులు పిల్లల విశ్వాసానికి ఉద్దీపన కల్గించాలి. విశ్వాసం నుండి అనుభవానికి నడిపించాలి. ప్రార్ధనలకు జవాబు కొరకు దేవుని మీద ఆధారపడే అనుభవాలు నిజ జీవితంలో ఎంతో ప్రాముఖ్యమైనవి. అవి సాహసోపేతమైన క్రియాత్మకమని గ్రహించే రీతిగా తల్లిదండ్రులు వ్యవహరించాలి. గృహసీమలో, నిజ జీవితంలో, చదువులో, ఆటలో అన్ని చోట్ల విశ్వాసము, ప్రార్ధన అనుభవంలోకి వస్తుంది.

1 కొరింథి 10:13, శోధనలను తప్పించుకొనే మార్గం దేవుడు కలుగజేయగలడని పిల్లలు నేర్చుకోవాలి. తల్లిదండ్రులు చెప్పినదానిని బట్టి కాక స్వీయానుభవాలలో ఈ స్వీయ రక్షకుడిగా స్వీకరించే స్థితికి ఎదగాలి. క్రైస్తవ కుటుంబంలో యేసుకి సమర్పణ జీవితాల్లో క్రీస్తు ఆ యింటికి ప్రధాన అధిపతి ముఖ్య అతిధి కూడా. అతిధి మాత్రమే కాదు రాజు. ఆయనదే సింహాసనం. ప్రతి సమస్య ప్రతి తీర్మాణం, వివాదం యేసు దగ్గరకు తేవాలి. యేసు ఆమోదించాలి, పరిష్కరించాలి.

సమయ పాలన, డబ్బు వ్యవహారాలు దేవుని సన్నిధికి తెస్తూ కుటుంబ ప్రార్ధన బలిపీఠం కావాలి. యేసులో కుటుంబ సభ్యులంతా ఏకాంతంగా గడపడానికి అభ్యసించాలి.

పాప మెరుగని బాలలు దేవునికి ప్రీతి పాత్రులు. బాలలు చిరుదివ్వెలు. మురిపాలు కురిపించేగారాల అనుభవాలన్నీ కలబోసి రస్ తండ్రిగా టామ్ జీవితంలో మంచి ప్రభావం చూపాయి. రస్, సామాన్య జీవితం గడిపేవాడు. నగర పరిశుభ్ర వాతావరణ కేంద్రంలో చిన్న పనివానిగా ఉండేవాడు. రాత్రి భోజన వేళ కాసేపు యింట్లో గడిపి వెంటనే పేపర్లు బట్వాడా చేయడానికి వ్యాన్‌లో తరలి వెళ్ళిపోయేవాడు. కష్టించిపని చేసేవాడు.

శని, ఆదివారాలలో కొద్ది సమయం కుటుంబంతో గడిపేవాడు. దానిలో

ప్రాముఖ్యమైన సమయం దేవుని ప్రేమించే కార్యాలకే వినియోగించేవాడు.

రస్, ఎలాటి నీచమైన పనులు ఉద్యోగరీత్యా చేయవలసి వచ్చిన సరే, తలవంచి యిష్టంగా మౌనంగా సమర్ధవంతంగా చేసేవాడు. సామెతలు 16:3, నీ పనుల భారం యెహోవా మీద ఉంచుము, అప్పుడు ఉద్దేశములు సఫలమగును.

పరిపూర్ణంగా సమర్ధవంతంగా పనిచేసే వ్యక్తులను ప్రజలు గౌరవించక తప్పదు. రస్ జ్ఞానవాక్కులన్నీ టామ్ జీవితాన్ని ప్రభావితం చేసాయి. పనిని అసహ్యించుకునే వారిపట్ల చాలా విసుక్కునేవాడట. పనిపట్ల కుటుంబ బాధ్యతల పట్ల, విద్యపట్ల, దైవభక్తి విశ్వాసాల పట్ల నిర్లక్ష్య వైఖరిని సహించేవాడు కాడు. తండ్రి ఆదేశం మేరకు చెత్తకుండీ ఖాళీ చేసే పనికి కుదిర్చడం ద్వారా కొంత సొమ్ము ఆదా చేసికొనే అవకాశం కల్గించి టామ్ విద్యాభ్యాసం కొరకు సమకూర్చే విధంగా ప్రణాళిక వేసేవారు. టామ్ మురికి పనుల్ని, నీచమైన చెత్త ఎత్తేపనులన్నీ ఓర్పుతో చేసేవాడు. తలపై మురికి మోసేవాడు. శారీరిక శ్రమతో పాడువాసన భరించవలసి వచ్చేది. “బాబూ, టామ్ నీవు యీ పనులన్నీ గౌరవిస్తే నీ కుటుంబాన్ని గౌరవించినట్లే, నీవు చేచే సనిని అసహ్యించుకుంటే నీ కుటుంబాన్ని కూడా అసహ్యించుకున్నట్లే” అని అనేవాడు రస్.

టామ్ మాత్రం శ్రద్ధగా పుస్తకాలు చదువుకునేవాడు. నాన్నగారు రస్ మాత్రం విరామమెరుగక, కష్టించి పనిచేసిన విధానాన్ని జ్ఞాపకం చేసికొని ఎప్పుడూ ఆశ్చర్యపడేవాడు. రస్ స్నేహితులొకసారి ప్రశ్నించారు. “ఓ గొప్ప రస్ గారూ, నీ బిడ్డలెలా ఉన్నారు? నీకు గొప్ప మనస్సు గల బిడ్డలున్నారు సుమా, నీ మాట జవదాటరు సరికదా. నిన్న ప్రాణపదంగా ప్రేమిస్తారు. ఔనా?” మీ ప్రశ్న మాకొక గొప్ప ప్రశంస. ఒక మంచి బిడ్డగా ఉప్పొంగే రీతిగా ఆనందానిచ్చేది. దేవునిపై విశ్వాసం, కష్టించి పని చేయడం, క్రమశిక్షణ, బాధ్యత కల్గియుండడం, యితరులు అతని పట్ల గణనీయమైన నమ్మకం కల్గి ఉండేలా ప్రవర్తించడం టామ్ నేర్చుకొన్న అనుభవాలు.

తండ్రి రస్ “విద్య మాత్రమే అన్నిటికి తాళం చెవి సుమా” అని అన్నారు. “న్యాయ శాస్త్రంలో డిగ్రీ పొందాలన్న కోరికతో జడ్జీపదవఇజీ పొందాలని టామ్‌ని శ్రద్ధగా చదువుకో” అని ప్రోత్సహించేవారు. టామ్ తన పనుల భారాన్ని దేవుని కప్పగించాడు. తను చేయునదంతా సఫలమయ్యేలాగా దేవుడు దీవించారు.

అంచెలంచెలుగా ఎదిగి ఉన్నత పదవుల నలంకరించే స్థాయికి ఎదిగాడు. రాజనీతి శాస్త్రంలో గొప్ప పదవి నలంకరించాడు. ప్రెసిడెంట్ కుటుంబ సభ్యులతో ఇంటర్యులు, ప్రముఖులతో పరిచయాలు ప్రశంసలు చుట్టు ముట్టాయి. తోటివారి నుండి పెద్దలనుండి సత్ప్రవర్తన భావాలు గమనించి అలవరచుకొనేవాడు.

పెద్ద పెద్ద కమిటీలలో లావాదేవీలు సంప్రదించే వ్యవహారల్లో టామ్ చూపించే ప్రజ్ఞకు సన్నిహిత మిత్రులుకూడా ఆశ్చర్య చకితులయ్యేవారు. ఒక పర్యాయము టీంవిలో ప్రముఖులతో చర్చలో పాల్గొనే సదవకాశం కల్గింది. వాళ్ళ నాన్న గారితో చెప్పాడు బాబూ టామ్, నీ ప్రత్యేకతనీదే, నీకు నీవుగా ఉండేలా ప్రవర్తించు. ఒక తండ్రితో నీవు ఎంత స్వేచ్ఛగా నీ మనోభావాలు పంచుకోగలవో అదే రీతిలో ధైర్యంగా మాట్లాడు. “భయపడకు” అని సలహాయిచ్చి హెచ్చరించాడు. ఆ టీ.వి. ప్రోగ్రామంతటిలో విశేష ప్రజ్ఞ చూపించి అఖండ విజయాన్ని సాధించి అనేకుల మన్ననలందుకున్నాడు.

వాళ్ళ నాన్నగారితో తన అనుభవాల్ని చెప్పుకుంటూ, “నాన్నా, నీకు నా నిండు కృతజ్ఞత.  గొప్ప దైవ భక్తిగల తండ్రికి కుమారునిగా ఉన్నందుకై నేను దేవదేవుని కీర్తించి, స్తుతిస్తున్నాను. నీవు నా తండ్రివి కావడం నా భాగ్యం. తన పనిలో నిపుణ గలవానిని చూతివా అతడు రాజుల యెదుట ఘనపర్చబడే కృపతో ఆ దేవుడు తప్పక దీవిస్తారు. ఆసక్తిగల్గించే ప్రజలు, ఉన్న తాశయాల పై ఆసక్తి ఉన్నవాళ్ళే. గుణాన్ని కనిపెట్టి చూచుకుంటే అదే సరియైన గమ్యమై ప్రగతి చేకూరుస్తుంది.

# మనోహరమైన ముదిమిలో బెరెండీనా కమ్మని కల

కీర్తనలు 139:14, నీవు నన్ను కలుగజేసిన విధం చూడగా భయమును ఆశ్చర్యమును నాకు పుట్టుచున్నవి.

చాలా మంది వయస్సు మార్పులను అంగీకరించలేని స్థితిలో నిరాశాపరులగుట గమనిస్తాము. లేని స్థితిలో తలాంతులు అవకాశాలు ఉపయోగించి సమర్ధవంతులుగా రూపొందించబడి అనేకులు ప్రశంసలు పొందుచన్న వృద్ధులీవాక్యాన్ని ధ్యానిస్తారు. ముడతలు పోగొట్టుకోవడానికి పేస్ క్రీమ్‌లు వాడతార. అన్ని భావాలకు ఒకే జవాబు వృద్ధాప్య ముఖం అవాంఛనీయం. ఒక్క ప్రశ్న. మీ ముఖాన్ని మీరిష్టపడుతున్నారా? జవాబు "నా ముఖాన్ని ఎంతగానో ప్రేమిస్తాను. ఎందుకంటే అది దేవుడు అనుగ్రహించింది. దాన్ని నేను సంతోషంగా అంగీకరిస్తాను. దేవుడు తన జీవిత దినాలన్నీ లెక్కించాడని దావీదు నమ్మాడు. బలహీనపడుతున్న యవ్వన రూపానికి ప్రయోజనం లేని యుద్ధం కొనసాగించే బదులు శాశ్వతమైన అంతరంగ సుగుణాలను పోగుచేసుకోవడానికి ఉపక్రమించాలి.

యెషయా 46:4, ముదిమి వచ్చు వరకు ఎత్తికొనువాడను నేనే నిరంతరము వాగ్ధానమిచ్చే దేవునియందు ఆ జన్మాంతము విశ్వాముంచడమే. వయస్సు చర్మాన్ని ముడుస్తుందేమో గానీ కలతలు, అపనమ్మకాలు, ద్వేషం, ఆదర్శాలు లేకపోవడం, ఆత్మకు

ముడతలు పడజేస్తాయి. పైబడే మన వయస్సును మనం ఆనందంగా అంగీకరిస్తే దేవుడు మన హృదయ ముడుతలను సరిచేసి బాగు చేయగలడు.

బెరెండీనా అనే ఒక స్త్రీ సహనానికి ప్రతినిధి. చిక్కశల్యమైన శరీరాకృతి, వంకర్లు తిరిగిన వెన్నెముక, విపరీతంగా మెలికలు తిరిగిన చేతులు గలది. ఎట్టి ఆకృతి గలదైతేనేమి? ఆమె కళ్ళల్లో వెయ్యి దీపాల కాంతి, అందమైన చిరునవ్వు, వర్ణనాతీతమైన ఆప్యాయతలొలికే ఆమె స్వరం, ప్రేమతో అతిదులనాహ్వానించే తీరు అద్వితీయం. ఆమెతో పరిచయం గొప్ప భాగ్యమని తలంచి జాన్‌గారు, సంతోషమ్మగారు ప్రయానమై మందుల షాపులో వ్యాపారి చెప్పిన అడ్రస్ వెతుక్కుంటూ బెరెండీనా యిల్లు చేరి తలుపు తట్టారు.

ఆప్యాయంగా ఆహ్వానించిన బెరెండీనా ఆకారం చూచి నోరు తెరిచారు. ముందెన్నడూ చూడని బలహీనతగల అనాకారంలో ఉన్న వృద్ద మహిళ. "ఫోను లేకుండా వచ్చే అతిధులెవరై యుంటారా? అని ఆలోచిస్తున్నాను సుమా, మాకు మా కుక్కీకి యీ అనుకోకుండా అకస్మాత్తుగా ఊడిపడే అతిదులంటే పరమ సరదా కూడా అంటూ తినడానికి బిస్కెట్లు కాఫీ అందించింది. కుక్కీ ఎవరో కాదు బెరెండీనాతో కలిసి జీవించే 91 సంవత్సరాలుగల మరోక వృద్ధ స్త్రీ. కళ్ళు అసలు కనబడవు ఎంతో ఆనందంగా జీవిస్తున్నవారిని చూచి క్రొత్త ఉత్సాహాన్ని పుంజుకున్నారు. బెరెండీనా భర్త మరణం తర్వాత తన సేవాకార్యక్రమాలకు సహవాసిగా కుక్కీని ఎన్నుకున్నారు.

అసలు జానుగారి భార్య సంతోషమ్మ గారు యీ వృద్ధ మహిళలను కనుగొనే కోరిక ఎలా సంభవించిందో ఆశ్చర్యపడక తప్పదు. సంతోషమ్మగారు వృద్ధాప్యంలో కీళ్ళవాతం అనే వ్యాధితో బాధపడుతూ ఉంది. శరీరమంతా విపరీతమైన నొప్పి బాదలు. మందులు కొనుగోలు చేయాలనే ఆశతో ఒక షాపును ఆశ్రయించార. "సంతోషమ్మగారండీ, మీరు చాలా ఆరోగ్యంగా కన్పిస్తున్నారు. ఈ వ్యాధి మిమ్ములను అంతగా బాధించకూడదు. మీకన్నా చాలా బలహీన స్థితిలో ఉన్న 81 సం॥రాల వయస్సుగల బెరెండీనా గార్ని, కుక్కీగారుఅందురాలు. వారిని చూస్తే మీరు నొప్పి అని అనడం మాని వేస్తారు కూడా. ఆమెకు తన 17వ సంవత్సరంలో సోకిన వ్యాధివల్ల అప్పటి నుండి 81 సం॥రా వరకూ నొప్పిలేని గంట లేదు. జారెడు కుర్చీలో పరిమితమయిన ఆమె జీవితం ఎంతో చురుగ్గా సాగిపోతుంది. ఆమె అందమైన

పెయింటింగ్‌లో చిత్రలేఖనంలో పటాలన్నీ అమ్మి పేదబాల బాలికలకు పోషణకై కృషిచేస్తున్న తీరు ఆశ్చర్యచకితుల్ని చేస్తుంది.

ఆమెకు విచారపడే సమయం రాలేదు. ఎల్లవేళలా దేవున్ని స్తుతిస్తూ, తన పనిని పట్టుదలతో నమ్మకంగా చేసుకుంటూ ఆశావాదంతో క్రీస్తు సేవలో తరిస్తున్న ఆదర్శ మహిళ. ఆమెను చూచి నమస్కరిస్తేనే జన్మకీ భాగ్యం చాలనిపిస్తుంది" అని చెప్పారు.

తాపీగా కాఫీలు త్రాగాక బెరెండీనా తన గతాన్ని చెప్పసాగింది. అది 1940వ సంత్సరం. హాలెండులో 17వ సంవత్సర యవ్వనదశలో హాయిగా ఆనందంగా త్రుళ్ళిపడే వయస్సులో చదువుకుంటూ ఒక కుర్చీలో కూర్చుని పరీక్షలకై సిద్ధపడుతున్న రోజుల్లో అకస్మాత్తుగా వెన్నులో సాగిన నొప్పితో దేహమంతా నిస్సత్తువ ఆవరించి, ఒక్క వ్రేలు కూడా కదుపలేని అసహాయత ఆవరించింది. ఆమె తండ్రి ప్రముఖ వైద్యుడు. ఆ తండ్రి చికిత్సలేని ఆ వ్యాధి సోకిన దురదృష్టానికి, తన బిడ్డను చూచి ఘోరంగా విలపించాడు. ఆ వ్యాధికి () చికిత్స కష్టం. 1943లో ఆమె స్థితి దిగజారింది. చనిపోయే స్థితికి చేరింది. విపరీతమైన నొప్పివల్ల జీవితమంతా బాధతో గడుపవలసిందే. ఉపశమనంలేదు. ఈ బాధతోనే ధైర్యంగా జీవించగల్గుతున్నాను.

నా ఆనంద రహస్యం అందమైన కలలను పట్టుకొని వ్రేలాడడమే. దేవుడొక కలను అందిస్తే అది ఫలించే అవకాశాలన్నీ సమకూర్చగలడు. అదే వాళ్ళ నాన్నగారు చెప్పేవారు. ఆమె చిన్నతనంలో బెరెండీనా కళలను పోషించే కళాశాలలో ప్రవేశించినట్లు కలరావడం దాని నెరవేర్పుగా 1945లో రాయల్ అకాడెమీ ఆఫ్‌ఫైన్ ఆర్ట్స్‌లో ప్రవేశించి పట్టభద్రురాలయింది.

వేదికలను కళాత్మకంగా అలంకరించే విలువైన ఉద్యోగం లభించింది. వివాహం కూడా చేసికుంది. పియానో కళాకారుడైన మాజెల్‌తో మంచి జీవితాన్ని గడిపింది. 1956లో న్యూయార్కులో రెండు చక్రాల ఊగెడి కుర్చీలో నిలిచి అమెరికాకు ప్రవేశించే ప్రయత్నం చేయగా వారు ఆమెకు గల అంగవైకల్యం అంటూ వ్యాధికాదని నిర్ధారించి అమెరికా అవకాశాన్ని కల్గించారు. అయితేనేమి? తరచుగా ఆమె ఆస్పత్రిలో చికిత్స కోసం వెళ్ళినప్పుడెల్లా చక్కని అందమైన కలలు ప్రత్యక్షమయ్యేవి. భర్తతో కలిసి ప్రపంచంలో అనేక స్థలాలు దర్శిస్తూ ప్రదర్శనలలో పాల్గొనేది. కళాకారిణిగా అందమైన

దృశ్యాలు చిత్రాకరించేది. అందులో అందమైన తోట, చెట్టులోని పక్షులు, సూర్యోదయాలు, అస్తమించడం, ప్రకృతి వర్ణనలు వర్ణనా తీతంగా చిత్రించిన చిత్రాలు కీర్తి ప్రతిష్టలు గడించి పెట్టాయి.

యింతలో భర్త మరణంతో ఒంటరి జీవితం ఆరంభమయింది. వంకరటింకరగా ఉన్న చేతి వ్రేళ్ళను చూచి ఎంతటి అందాలు సృష్టించే చేతులు ఎంత అంద విహీనంగా ఉన్నాయో చూచి జాన్, సంతోషమ్మగార్లు ఆశ్చర్యపడ్డారు. "ఎప్పటి వరకు మీ కళాత్మక చిత్రాలు గీయగల్గారమ్మా" అని అడిగారు. 30 క్రొత్త కాన్వసుల మీద ఒక ప్రత్యేక ప్రదర్శన కోసం ప్రయాస పడవలసిన బాధ్యత నాపై ఉంది. ఈ రోజు మధ్యాహ్నం వరకు చిత్రాలు గీస్తూనే ఉన్నాను" అని వినయంగా జవాబిచ్చింది.

డబ్బు సంపాదించాలంటే ఆలోచించగల్గినంత తేలికకాద. అతిథులిద్దరినీ బెరెండీనా సహాయపడే పసి పిల్లల వార్డు దగ్గరకు తీసుకొని వెళ్ళింది. "నాలాగే నడువలేని యీ పసి పిల్లల సంరక్షణ ఖర్చుల నిమిత్తము నేను వేస్తున్న చిత్రపటాల ప్రదర్శన ద్వారా లభించే సొమ్మును సమకూర్చి పోషిస్తున్నాను. ప్రముఖ చిత్రకారిణిగా దేవుడు నాకిచ్చిన వరాల్ని ఆయన మహిమార్థమై వాడుతున్నాను.

1996లో 45వ చిత్రకళాఖండాల ప్రదర్శన అంగవైకల్యముగల పిల్లలున్న ఆస్పత్రిలో ఏర్పాటు చేసారు. అన్నీ విక్రయించగల్గారు. బెరెండీనా సంచరించగల ప్రాంతంలోనే ఆమె స్టుడియో నెలకొల్పారు. జాన్ సంతోషమ్మగార్లు దాన్ని తిలకించారు. అక్కడ అందమైన స్థలంలో కాంతి వంతమైన స్థలంలో ఎగిరే పక్షుల దృశ్యాలు, ప్రకాశవంతమైన శోభతో పుష్పగుచ్ఛాలతో కనుల పండువుగా ఉంది. మరొక గొప్ప ఆకర్షణ ఏమిటనగా అక్కడ సౌందర్యం ఉంది. అది నిండైన ఆనందనిధి. 64 సుదీర్ఘ సంవత్సరాలు బాధలో విలవిల్లాడిన జీవి. వంకర చేతులతో గీచిన చిత్రాలేనా యివన్నీ అని ఆశ్చర్య చకితులను చేస్తుంది.

సంతోషమ్మగారి కీళ్ళవాతపు నొప్పులన్నీ ఎగిరిపోయాయని భావనతో, గొప్ప స్ఫూర్తిని పొందారు. బెరెండీనా చదువుతూ స్ఫూర్తిని పొందుతున్న ఆశావాద భావాలు పెంపొందించుకుంటున్న అనుభవాన్నీ సంతోషమ్మగారు కూడా పూర్తిగా అందుకున్నారు. కీర్తనలు 92:14, వారు ముసలితనమందు ఇంకా చిగురు పెట్టుచుందురు. సారము కలిగి పచ్చగా నుందురు. ఒక చెట్ట చాలా ఎండిపోయి చచ్చిపోయినట్లున్నప్పటికీ ప్రతి

ఏప్రిల్‌లో ఈ ముసలి చెట్టు చలికాలపు జ్ఞాపకాలను విదిలించుకొని గుత్తులుగా పూలుపూస్తుంది. ఆ చెట్టు వేర్ల నేలలో లోతుకు పాతుకున్నాయి. కంటికి కనిపించని భూగర్భవనరుల్లో నుండి దానికి బల పోషణ అందుతున్నాయి. పుష్పించి ఫలించడానికి క్రీస్తులో వేరుపారి ఉండడం ముఖ్యం. ఆయన వాక్కులు చదివి ధ్యానించి ప్రార్ధన ద్వారా వాటిని తమ బ్రతుకుల్లో జీర్ణించుకునే వారు వృద్ధాప్యంలో ఆత్మ ఫలాలతో సారం కల్గి పచ్చగానుందురు. ఫలించడానికి ఆశకల్గి ఉండగలవా?

# జైలు సంకెళ్ళు సడలించే తాళం దేవుని కృప

అది ఒక ఆనంద నిలయం. ఎందరో వృద్ధులు, అనాధలు నివసించే చోటు ప్రభువు ప్రేమతో ప్రభావితమైన దైవ సేవకులు నడిపించే స్వచ్ఛంద సంస్థ. అందరికీ విలువైన సేవలందిస్తూ చురుగ్గా సంచరిస్తున్న క్రీస్తు విశ్వాసి జిమ్ అంటే ఆ సంస్థ అధికారి పౌలు గారికి ఎంతో యిష్టం. తిమోతి గారు పేరు మోసిన ప్రసంగీకుడు దైవ సేవకుడు. ఆయన ఒక రోజు పౌలుగారు నడిపించే సంస్థను సందర్శించారు. అంతాకలిసి తాజా ఆత్మ ఫలాలను అనుభవించాలంటే ప్రతి విశ్వాసి ఎట్టి సేవాభారం కల్గి ఉండాలో మెళుకువలన్నీ చర్చించుకున్నారు. పరిచయంలో ఆనందపడిన తిమోతి గారు జిమ్ వాక్చారుతుర్యాన్ని వినయాన్ని, సహృదయితను, నిరాడంబరత్వాన్ని గూర్చి ఎంతో ప్రశంసా పూర్వకంగా అలింగనం చేసికొన్నారు.

జిమ్ జీవితాన్ని గూర్చి తెలిసికోగోరారు. జిమ్ గతంలో ఒక ఘోరమైన హింసలు చేసిన హంతకుడు. యిరవై సంవత్సరాల వయస్సులో అతని భార్యను దారుణంగా తరిమి చంపాడు. 20 సంవత్సరాలు కఠిక కారాగార శిక్షను అనుభవించాడు. జైలు సందర్శించిన దైవ సేవకుల ప్రబోధానికి ప్రభావితుడై “హానికరుడను, హింసకరుడైన నన్ను క్షమించే క్రీస్తు ప్రేమ ఉంది అనే సత్యాన్ని క్షమ, విమోచన క్రీస్తుకే సాధ్యం అనుటకు ప్రత్యక్ష ఋజువు జిమ్ భక్తిగల జీవితం.

తనవలె శిక్షార్హులైన హంతకుల మధ్య గణనీయమైన సేవలందిస్తున్నాడు.

జిమ్ జీవిత సత్యాలను గూర్చిన అవగాహనతో తిమోతిగారు తన జీవితాన్ని సింహావలోకనం చేసికోగల్గారు.

అది తిమోతిగారి అనుభవం. తన 27వ సంవత్సరముల వయస్సులో ఒక ప్రముఖ వ్యాపార సంస్థల స్టోరులో ఎక్కువ జీతంతో మేనేజరుగా ఉత్తమ ఆఫీసరుగా ప్రసిద్ధిగాంచారు. చాలా గొప్పగా ధనము సంపాదించాలని కాంక్ష ఉండేది.

ఆ పేరాశలో నిరాశ మిగిలింది. చాలా నిరుత్సాహంతో ఒక రోజు ఆఫీసు చేరాడు. 1 గంట ఆలస్యం కూడా అయింది. ఆ సంస్థ అధినేత హెలెన్ గారు పిలుస్తున్నారని కబురొచ్చింది. ఆహా! కొనుగోలు సంబంధించిన వ్యాపార విషయాలు సంప్రదించడానికే పిలిచారని తలంచాడు. హెలెన్ నిగర్వి. ముక్కు సూటిగా మాట్లాడే తత్వం.

మెల్లగా అడుగులు తడబడుతూ హెలెన్ గారి ఆఫీసు రూములో ప్రవేశించాడు. హెలెన్ గారి జాడలేదు. అంతలో మెల్లగా ఆఫీసు రూముకు హెలెన్ ప్రవేశించి, ఆప్యాయంగా "తిమోతీగారూ, మీ సేవలు మాకు చాలా అవసరమే. కానీ మీ కోసం చాలా భారంతో ప్రార్థిస్తున్నాను. మీరెందుకో చాలా దిగులుగా నిరుత్సాహంగా ఉంటున్నారు. మీ ముఖంలో జీవకళ ఏమాత్రం కన్పించడం లేదు" అని అన్నారు. అమ్మో, ఏమన్నారు? ప్రార్థిస్తున్నానన్నారా? "అవునండి ఏదో పోగొట్టుకున్న భావం ఏదో సమస్య మిమ్ములను బాధిస్తన్నట్లు తోస్తుంది. అది దేవునికి అసాధ్యమైన మసస్య ఎంతమాత్రమూ కాదు. మీ జీవితంలో దేవుని సంపూర్ణ సహకారంతో ఆయన సన్నిధి చేసి సమస్యలను చింతలను భారాలను అప్పగించగల్గిన మీరు యేసు కోరుకున్న విశ్వాసిగా ఎల్లప్పుడూ ఆనందించే క్రైస్తవునిగా జీవించగలరు. దేవునితో జత కలిపిన సేవానుభవం మీలో లేదు అని అర్థమయింది. అది నిజమేనా?" అని అడిగారు. దేవుడు మెచ్చే సేవ అదే. జిమ్ పని చేసే తీరు, తిమోతి పని చేసే పద్ధతి విభిన్నం కావచ్చు. యిద్దరిలో సేవలో తరించే కృప. ఆ యిద్దరి విశ్వాసుల సేవానుభవంలో క్రీస్తు యిస్తే ప్రతిఫలం ఒక్కటే. పౌలు గారు తిమోతీ గార్ని ప్రత్యేకంగా చేసిన అభ్యర్థన ఒక్కటే, "అయ్యా, జిమ్ నాకెంతో యిష్టం. తన గత జీవితం, ఖైదు అనుభవాలు, హంతకుడు పునీతుడయిన కథనం దయంలో వీరి జీవిత గాథ పుస్తక రూపలో ముద్రించాలని

ఆశిస్తున్నాను. అవి వ్రాయగల నేర్పు ఓర్పు మీ కుందని మిమ్ములను చూచి మాట్లాడిన తర్వాత స్పష్టంగా గ్రహించాను.

దయతో కాదనవద్దు. మీ ముదిమి వయస్సు 70 సం॥ కాలంలో మీ శక్తికిమించిన కృషి చేయాలి గానీ మీరు ప్రభువు పిలుపు నందుకొనక పూర్వం మీకిది అమూల్యమైన సవాలుగా క్రీస్తు సేవలో అంకితం కావాలి" అని దీనంగా ప్రాధేయపడ్డారు. పౌలుగారి విజ్ఞాపన ప్రార్ధన వారి అభ్యర్ధన మేరకు 72వ సం॥లో గ్రంథ రచన కొనసాగించారు. ప్రభువు స్పష్టమైన స్వరాన్ని తిమోతిగారు విన్నారు. "ఇదే మార్గాన పయనించు. ఆత్మీయ శిఖరాలు చేరుకోగలవు. నా హస్తం నీకు తోడుగా ఉంటుంది" జిమ్ గత జీవితంలో అపజయాలు, హింస భీభత్సం, ఒంటరితనము, నేరమూ, శిక్షా అన్ని వివరాలు సేకరించారు. అంతటి హత్యకు దారి తీసిన తన విచ్చిన్న కుటుంబ జీవితం, తల్లిదండ్రుల భక్తిలేని జీవిత పెంపకంలో ఘోరమైన నిరాదరణ కోరిన ఆప్యాయత మమతానురాగాలకు నోచుకోక, అందరిచే తృనీకరించబడిన బాల్యం, యవ్వనం, వివాహ జీవితం, చదువుకు ప్రోత్సాహం లేని దీన స్థితి, భార్య తనకు దూరమవుతుందనే అభద్రతా భావం.

దేవుడెప్పుడూ మనం చేయలేని పనిని మనపై మోపి బాధించరు. పాప బేడీలతో బందీలుగానున్న జైలు దొంగల సంకెళ్ళు సడలించేది. క్రొత్త మలుపు నిచ్చే తాలం దేవుని కృపయే. అదే దేవుని కృప సరిచేసింది. జీవిత గతిని గమనాన్ని గురిని మార్చింది. మనం దేవుని నుండి ఎంత దూరంగా జరిగామో అంత దూరము లెక్క ప్రకారము ఎరిగి అదే గమ్యం చేరవలసిందే. ఎవరినైనా ఏ రకం పాపినైనా ఏ మార్గంలోనున్నను క్రీస్తు సన్నిధికి చేర్చేది దేవుని కృపయే.

# అగ్నిజ్వాలల నుండి బాలుని రక్షించిన ఒక తండ్రి

జీవితాలకు కుటుంబాలకు సంఘాలకు సమాజాలకు అందరికీ పరిచర్య విధానము దేవుని ఆదేశం ఆశయం. దేవుని ప్రతి మాటలలో పరిచర్యయే ప్రతి ధ్వనిస్తుంది. దైవ ప్రత్యక్షతలో పరిచర్య విధానమే ప్రతి బింబిస్తుంది. కొలస్సి 3:17, ఆయన పేర ఆయన నామమున ఏదైనా చేయాలి. ప్రతి విశ్వాసి పరిచర్య విధానాన్ని నమ్మి దాన్ని ప్రకటించి యేసును పోలి జీవించిన వాడే దేవుని వాడు. పరిచర్య విధానం మాత్రమే మానవ మనుగడను పరిపూర్ణతకు నడిపిస్తుంది.

Fathr's Day తండ్రుల ప్రత్యేక దినోత్సవాన్ని ప్రతి సంఘాల్లో యింట్లో జరుపుకుంటారు. ప్రసంగంలో పాస్టరుగారు పరలోక తండ్రి – పరిచర్య విధానం, ప్రతి తండ్రి బాధ్యతలను తెల్పి అదరగొట్టే సందేశము అందరిని అలరించింది. అందరికీ తండ్రి మన దేవుడే తన బిడ్డలను ఒంటరిగా విడిచిపెట్టు తండ్రికాడు. పక్షపాతం చాపక పిల్లల నందరినీ మంచి ప్రేమతో ప్రేమిస్తు, పరిచర్య ప్రథమ కర్తవ్యంగా ఉపకారిగా ఉండే పీటరు గారు గొప్ప విశ్వాసి, మంచి తండ్రి.

పీటరు గారి భార్య ప్రత్యేక వంటకాలు చేసారు. వాళ్ళమ్మాయి సంజీ వాళ్ళ నాన్నగారికి అందమైన పుష్పగుచ్ఛాన్ని అందిస్తూ ఒక టీషర్ట్ బహూకరించింది. ఆఅ చొక్కా మీద చక్కని ప్రింటు (World Coolest Dad) ఉంది. లోకంలో మంచి నాన్నగారు అంటే 'ప్రపంచంలో ప్రేమించే చల్లని మనస్సున్న తండ్రి' అని అర్థం. తండ్రి పీటరు హృదయం ఆనందంలో ఉప్పొంగిపోయింది. ఆహా! ఎంత మంచి మాట. నాకింతటి

కృతజ్ఞతగల బిడ్డను దేవుడు బహుమతిగా ఇచ్చారని దేవుని స్తుతించాడు. ఆ రోజంతా కుటుంబంతో గడపాలని తలస్తూ ఉండే సమయంలో స్నేహితుడు కార్లరేస్ ప్రదర్శనానికి ఆహ్వానించాడు.

పీటరుగారు బయలుదేరే సమయంలో అకస్మాత్తుగా టెలిఫోను మ్రోగింది. Happy Father's Day అని శుభాకాంక్షలు తలంచాడు. గానీ ఆ స్వరంలో ఖంగారు, భయానక సందేశము సంకేతంగా భావించి ఆత్రంగా ఫోను సందేశాన్ని అందుకున్నాడు. పీటర్, జాగ్రత్తగా విను సింసన్ వీధిలో అతి ఘోర అగ్ని ప్రమాదం, అప్రమత్తంగా ఉండు, త్వరపడి రావాలి" పీటరు ఆ పీసరు సందేశం మరిన్ని వివరాలు సేకరించగా, ఒక పని పిల్లవాడు కాలిపోతున్న యింటో చిక్కుకొని పోయాడనీ, రక్షించడం ఎవరి తరం కావడంలేదని తెలిసింది. పీటరు క్షణాల్లో ఆ వీధి చేరాడు. బయటంతా భీకర ధ్వని. పొగమయం, హాహారాలు చేస్తున్న జనాలు మరొక సహోద్యోగి టామ్ స్మిత్తో పాటు మరొక అధికారి కలిసారు. ఆ అధికారి ఆదేశాలమేరకు 253 నంబరు ట్రక్‌లో బృందమంతా పీటరు ఆధిపత్యంతో పనికొనసాగించే రీతిగా ఆజ్ఞను జారీచేసారు. హడావుడిగా అగ్ని దళంలో ఉపయోగించే ప్రత్యేక దుస్తులు, బూట్లు ధరించారు. పీటరు ప్రార్ధనాపరుడు. తను చేయు ప్రతి పరిచర్య ముందు సవినయంగా చేతులు ముకిళించి దేవుని సహాయం కోరడం పరిపాటి. బృందమంతా ప్రార్ధనలో పాల్గొన్నారు. 253వ నంబరు వ్యాన్ శరవేగంతో 907 నంబరు యింటి ముందు ఆగింది. ఆ యింటి వారి హాహారాలు దుఃఖభారంలో జాలిగొల్పేలా ఉన్నాయి. విపరీతమైన పొగమయంతో పాటు రేడియో వార్తల భీభత్సం "అగ్ని మాపక దళాలు రంగంలో దిగారు – పసి బాబు రక్షణకై తీవ్ర ప్రయత్నం. సింసన్ వీధిలో గగ్గొలు.

జీవితపు పెనుతుఫానులలో అగ్నిజ్వాలలో నుండి దేవుడుమనలను భద్రపరచడు కానీ వాటిలో గుండా మనతో కూడా నడుస్తాడు. "నీవు చేయగల్గిన దానినే, నీవున్న చోట నీకున్న సామర్ధ్యములో చేయాలి" నీ విశ్వాసంయొక్క స్పష్టమైన చిహ్నం నీవు చెప్పే మాటలు కాదు, గాని నీవు చేసే పనులు" పీటరు మనస్సులో యీ భావాలన్నీ కదలాడాయి. ఎంతో ఆనందంతో కుటుంబంతో గడిపే సమయంలో పరిచర్య చేయడానికే దేవుని సదుద్దేశ్యమైనదిగా స్పష్టంగా దేవుని చిత్తాన్ని గ్రహించి లోబడి సాగిపోయాడు.

"అయ్యా, దయతో ఏదో ఒకటి చేయాలి. పసి బాబు లోపల చావ సిద్ధంగా ఉన్నాడండీ" అంటూ ఆ బాబు తండ్రి, బంధువులు, స్నేహితుల అరుపుల మధ్య ఆక్సిజన్ గొట్టాలు మార్చుకొని పీటరు అనుచరులతో దూసుకుపోయాడు.

పీటరు బృందం చేరేసరికి గది గోడలన్నీ శుభ్రంగా కాలిపోయి ఉన్నాయి. ఆ మంటలు ప్రత్యక్ష నరకం కనిపిస్తుంది. మరలా పీటరు ప్రార్ధించసాగాడు. "ప్రభూ, ఈ బాధ నుండి మమ్ములను కాపాడి, బాబును కాపాడుటకు మీరే కవచంగా ఉండండి. పసి బిడ్డ ఉనికి మాకు తెలియపర్చండి. మమ్ములను మరణానికి అప్పగించవద్దు యిది Fathr's Day నీవే ఒక గొప్ప తండ్రివి మాకు, షడ్రక్, మేషక్, అబెద్నెగోలు అగ్ని గుండంలో నాలుగవ వ్యక్తిగానిలిచావు కదా. అద్భుతాలు చేసే ప్రేమా మూర్తివి, ఎవరూ నశించుట నీ చిత్తం కాదు. మా దీన పరిచర్యకు అంగీకరించవా దేవా" అని దీనంగా ప్రార్ధించుచూ నీటితో ప్రార్ధన వాక్యాలు గొణుగుతూ బాబును వెదకసాగాడు.

"ఎవరక్కడ? ఎవరైనా ఉన్నారా? సహాయమవసరమా? అంటూ ప్రతి అంగుళము మేరా గాలిస్తూనే ఉన్నారు. మొదటి రెండు గదుల్లో ఎవరూ లేరు. బాబు కనబడలేదు. అకస్మాత్తుగా చేతికొకవస్తువు తగిలింది పీటరు గార్కి బాబేమోనని ఆశగా తాకాడు. అది ఒక బల్లకాలు. ఇక తడుముకుంటూ సాగిపోయారు. పై కప్పు మీద పడే ప్రమాదముంది. అప్రమత్తతలో అది దాటాలని చేసే ప్రయత్నంలో మరలా ప్రార్ధించసాగాడు.

"కొండల తట్టు కనిపెట్టుచున్నాను. ఆపత్కాలములో నమ్ముకొనదగిన సహాయకుడవు నీవే, మాకు దిక్కు నీవే" నీవు మాకు సమీపంగా ఉంటే మేము దేనికీ భయపడనవసరంలేదు" అని ప్రార్ధించసాగాడు. ఆయన నమ్మదగిన దేవుడు. మన వ్యక్తిత్వాన్ని బలంగా కట్టడానికి దేవుడు శ్రమలను వాడుకుంటాడు. దేవుడు మన ఆత్మలను విస్తరింపజేయడానికి మన సాహసాన్ని పరీక్షిస్తాడు అని పీటరుకు తెలుసు.

ప్రభు సేవ, పరిచర్యలో విరమణ లేదని తెలుసు. దేవుని మంచితనం రుచి చూచి ఎరిగిన పీటరు నిరీక్షణతో సాగిపోయాడు. చిమ్మ చీకటిలో పొగ చేతికి దట్టంగా తగులుచుండగా మరొక కర్చికాలు తగలింది. యీ సారి అది చాలా మెత్తగా ఉంది సున్నితంగా చేతిలో గట్టిగా తాకాడు. "అది చిన్నారి బాబు చేయి. ఆహా బాబు దొరికాడు,

దొరికాడు అని అరుస్తూనే ఉన్నాడు. క్షణంలో క్షేమంగా ఉండే ప్రాంతానికి బాబును చేర్చాడు. బాబు మాత్రం అగ్ని ప్రమాదతాకిడికి కమిలిపోయి బూడిదరంగుగా మారాడు. శరీరం వంకలు తిరిగింది, చలనం లేదు. అంతలో ఆదాముకు ఊపిరినిచ్చిన దేవుణ్ణి తలస్తూ నోటి దూదున్న మాస్క్ తొలగించి నోటిపై నోరు పెట్టాడు. పాత నిబంధనలో మేడ గదిలో బాలుని రక్షించిన ప్రవక్తను తలంచాడు. నోటిలో ఊపిరి వదలుతూ కృతిమ శ్వాసకల్పించాడు. బాబులో జీవ కళ ఉట్టిపడిందా క్షణంలో దేవునికి స్తోత్రం, హల్లెలూయా అని బిగ్గరగా అరవసాగాడు పీటరు ఆ అరుపుల గోలకు బాబు తండ్రి వైద్య బృందము తలరివచ్చి బాబుకు తగిన చికిత్స చేయసాగారు. పీటరు గార్కి ప్రశంసలు పరంపర. ప్రత్యేక ఆతిద్యం చేయసాగారు. ప్రపంచంలో చల్లని తండ్రి (Worldr Coolest Dad ) అని ప్రింటు చేసిన చొక్కా ధరించి పీటరు గారి ఆ అక్షరాలపై పడిన నల్లని మరకల్ని తాకుతా మాటలన్నీ మసకలో మళ్ళీ చదువుకున్నాడు.

ప్రతి అనుభవాల్ని చూచే దేవుడు, మాట్లాడే దేవుడు. సాధారణ జీవితాన్ని అసాధారణగా మార్చే శక్తిగల ప్రగతిని పెన్నిధిగా మార్చగల తండ్రి మన దేవుడు. అగ్ని జ్వాలలు మనలను కాల్చలేవు.

ఏ సమయమైనా ఏ స్థితికైనా యేసు చాలును. రక్షించే సంరక్షకుడని అందరూ దేవుని స్తుతించారు. పీటరు గారి ప్రార్థనాపూర్వకమైన పరిచర్యను ప్రత్యేకంగా ప్రశంసించారు. దేవునికే మహిమ. ఆ రోజు నిజంగా తండ్రుల దినాన ప్రమాదంలో ఉన్న బాబు తండ్రికి మంచి తండ్రుల దినాన మంచి తండ్రి పీటరు గారయితే పీటరుకు గొప్ప తండ్రి దేవుడే. దేవునికి స్తోత్రం. హల్లెలూయా!



ప్రభువు నామములో మీ అందరకు శుభములు

"ఈ తరంలో క్రీస్తు సాక్షి సమూహం" స్పందన ముద్రణలో విరబూసిన సుగంధ పుష్పాలలో ఆరవ సుమము. ముచ్చటగా మూడు పుస్తకాలు పూర్తిగా క్రైస్తవ విశ్వాసుల అనుభవ సాక్ష్యాలుగా స్వదేశ విదేశాలలో గుర్తింపు పొందు కృపనిచ్చిన నా ప్రియక్రీస్తుకు వినయంగా కృతజ్ఞతలు చెల్లిస్తున్నాను.

వాక్యం రెండంచుల ఖడ్గమే. నా యీ రచనలు పాఠక లోకానికన్నా నా వ్యక్తిగల విశ్వాసానికి మెరుగులు దిద్ది సానపట్టాయి. విలువైన జీవితానుభవంలో క్రీస్తు సంధించిన రీతిగా యీ సాక్షి సమూహం మనలను మేఘము వలె ఆవరించి, ప్రతి చిక్కుల పెట్టు సమస్యలను ఛేధిస్తూ విశ్వాసమునకు కర్తయు దాని కొనసాగించు యేసు వైపు చూచుచూ సాగిపోవు కృపనందిస్తుంది.

జీవిత చదరంగంలో వివిధ పరిస్థితులనెదుర్కొను సవాళ్ళను సునాయసంగా క్రీస్తందించు ఆత్మీయ శక్తిలో జయించే విజేతలను చేస్తుంది.

యీ ఆత్మీయ సత్యాల అనుభవాలకదంబమాలలోని సమాలన్ని సుగంధాలను విదజల్లుచూ నిందదూషణ యీరుకులలో నిను నన్ను సుగంధంగా మార్చాలని ఆకాంక్షిస్తూ, ఆ దేవుని ప్రార్థిస్తూ.....

సదా మీ సేవలో

ప్రభువు నందు

సోదరి,

**గ్రేస్ విజయ Ts.**

Spandana Offset Printers, VJA. Cell: 94402 80158